Estd 1938

ఆంధ్రప్రభ

www prabhanews com

Journalism first!

సంపుటి: 56 • సంచిక: 111 • మంగళవారం 1 ఆగస్టు 2017 • హైదరాబాద్ * పేజీలు: 12+4 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం శ్రీ హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి: శుద్ధ నవమి మ. 12.39 వరకు, అనంతరం దశమి; నక్షత్రం: విశాఖ మ. 2.06 వరకు, అనంతరం అనురాధ; అమృతకాలం: తె. 5.10 నుండి (మరుసటి ఉదయం) 6.55 వరకు; వర్జ్యం: సా. 6.30 నుండి 8.16 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుండి 9.08 వరకు; రా. 11.00 నుండి 11.45 వరకు; రాహుకాలం: మ. 3.00 నుండి 4.30 వరకు; యమగండం: ఉ. 9.00 నుండి 10.30 వరకు

వంట గ్యాస్‌పై ఇక బాదుడే

నెలనెలా రూ.4 పెంపు



సబ్సిడీ ఎత్తివేత దిశగా కేంద్రప్రభుత్వం అడుగులు

2018 మార్చి వరకు ప్రతినెలా సిలిండర్‌పై పెంపు

పెట్రోలియం మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ: ఇకపై నెలనెలా వంటగ్యాస్ సిలిండర్ ధర రూ. 4 మేర పెరగనుంది. ఈ మేరకు సోమవారం కేంద్రం ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. వచ్చే మార్చి నాటికి ఈ సిలిండర్లపై ఉన్న సబ్సిడీలన్నీ లేకుండా పోవాలన్నది లక్ష్యమని పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. గతంలోనే ప్రభుత్వం ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హెచ్‌పీసీఎల్‌లను 14.2కేజీల సిలిండర్‌పై ప్రతి నెలా రూ. 2 పెంచాలని ఆదేశించింది. అయితే సబ్సిడీని తగ్గించడమే కాకుండా అసలు లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ఆ మొత్తాన్ని రెట్టింపు చేసామని లోక్‌సభలో మంత్రి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఏటా ప్రతి కుటుంబానికి 12 సిలిండర్లు సబ్సిడీ ధరతో లభిస్తాయి. అంతకు మించి కావాలంటే మార్కెట్ రేటుకు కొనుక్కోవాల్సిందే. జూలై 1, 2016 నుంచి నెలా నెలా రూ. 2 పెంచుకోవడానికి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) అధికారంఉంది. అప్పటి నుంచి సిలిండర్ ధరను ఓఎంసీలు 10 సార్లు పెంచాయి. కాగా.. ఈ ఏడాది మే 30న జూన్ ఒకటో తేదీ నుంచి సబ్సిడీ పూర్తిగా పోయేవరకూ లేదా మార్చి 2018 వరకూ నెలకు రూ.నాలుగు మేర పెంచుకోవచ్చంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తాజా ఆదేశాల తరువాత ఓఎంసీలు సిలిండర్ ధరను రెండు సార్లు పెంచాయి. అయితే.. అప్పటికి గ్యాస్ సిలిండర్ ➪ 2వ పేజీలో...



గిరిజన ప్రాంతాల రోడ్లకు

మహర్దశ

మూడేళ్ల ప్రణాళికలో పూర్తి చేయాలంటూ సీఎం కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాలకు రోడ్లను నిర్మించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. రోడ్డు సౌకర్యం కల్పించడం మౌలిక సదుపాయాల్లో ప్రధానమైనదని స్పష్టం చేశారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురవుతున్న వర్గాల ఎదుగుదలకు, ➪ 2వ పేజీలో...

మంచి పనికీ అడ్డుపుల్లలేనా!





9

పిల్‌పై నేడు విచారణ

• కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పిస్తే అది తప్పా..?

• కుట్రలతో ఉద్యోగుల కడుపు కొట్టడం సమంజసమా?

• కాంగ్రెస్ పిల్ రాజకీయాలపై గళమెత్తుతున్న విద్యుత్ సిబ్బంది

మల్లన్న సాగర్ నుంచీ.. వారసత్వ నియామకాల దాకా

అడుగడుగునా కాంగ్రెస్ కుట్రలే

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న దాదాపు 20వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం కావడంపట్ల ఉద్యోగులు, కార్మికుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 25 ఏళ్ళుగా విద్యుత్ సంస్థల్లో అరకొర జీతాలతో 20 వేల మంది ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగులు, కార్మికుల గోడును ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. సర్వీసుల క్రమబద్ధీకరణ చేసేది లేదని అప్పటి ప్రభుత్వాలు తేల్చిచెప్పాయి. అనేకమార్లు ఈ అంశంలో ఉద్యమించినా ప్రయోజనం లేకపోయిందని ఉద్యోగులు అంటున్నారు. సొంత రాష్ట్రం ఏర్పడ్డాక అంధకారంగా ఉన్న తమ జీవితాలలో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నించారని అందులో భాగంగానే 25 ఏళ్ళుగా పనిచేస్తున్న కార్మికులను గుర్తించి వారి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నారని విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. అయితే తమ సర్వీసుల క్రమబద్ధీకరణకు సంబంధించి సీఎం కేసీఆర్ అనేక దఫాలు ఉన్నతాధికారులతో సమీక్షలు జరిపి ప్రభుత్వంపై ఆర్థికభారం పడినా ఉద్యోగులకు తానిచ్చిన హామీని నిలబెట్టుకుంటానని ➪ 9వ పేజీలో...

ఎస్టీ నిరుద్యోగులకు శుభవార్త

665 ఉద్యోగాలకు నోటిఫికేషన్

సింగరేణి చైర్మన్ శ్రీధర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల నిరుద్యోగయువత కోసం సింగరేణి సంస్థ ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసింది. సంస్థలో ఒకేసారి 665 బదిలీ వర్కర్ ఉద్యోగాలను ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులతో భర్తీ చేయడానికి సంస్థ నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు చైర్మన్ శ్రీధర్ తెలిపారు. జనవరి1, 2017నాటికి 18 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాలు దాటని తెలంగాణ రాష్ట్రానికి చెందిన ➪ 2వ పేజీలో...

ఇందుకేనా మేం తెలంగాణ ఇచ్చింది?

రాష్ట్ర ప్రభుత్వానికి మీరాకుమార్ ప్రశ్న

10



ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాలు వందలవేల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. నష్టనివారణా చర్యలు చేపడుతున్నాయి. బాధితులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్నాయి. ఇది వాటన్నింటి కంటే మించిన ప్రభుత్వ బాధ్యతగా సామాజిక నిపుణులు సూచిస్తున్నారు. వీటివల్ల ఓట్లు రాలవు. రాజకీయ ప్రయోజనాలు ఉండవు. కానీ దీన్నొక సామాజిక బాధ్యతగా గుర్తెరగాలని సూచిస్తున్నారు. ప్రభుత్వానికున్న మానవతాదృక్పథం ఇలాంటి చర్యల్లోనే ప్రజలకు, వ్యవస్థకు వెల్లడౌతుందని కూడా నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం పెంచాలి

• రెండున్నర వేల పింఛన్ ఏమూలలకు? • నెలకు పది వేలన్నా ఇవ్వాలి • మానవతా దృక్పథాన్ని ప్రదర్శించాలి

• ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సామాజిక నిపుణుల సూచన

(అమరావతి, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ఆదాయాలు అనూహ్యంగా పెరిగిన నేపథ్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కల్పిస్తున్న సంక్షేమంపై మరింతగా దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. సుమారు మూడు దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో దాదాపు ప్రతి ఇంటి నుంచి ఓ వ్యక్తి మూత్రపిండ వ్యాధితో మరణం పాలౌవడమో.. లేదా మరణశయ్యపై ఉండడమో జరుగుతుంటే ఇన్నాళ్ళకు స్పందించి నెలనెలా 2500 రూపాయల్ని పింఛన్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వారు ఎదుర్కొంటున్న సమస్యతో పాటు బాధ నివారణకు చేస్తున్న వ్యయంతో పోలిస్తే ఇవి ఏమూలకు కొరగావు. అలాగే రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి పీడితుల సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతున్నది. ఈ రెండూ నివారణలేని రోగాలే. మరణం తప్పదని తెలిసినా జీవనకాలం, ప్రమాణాల్ని కొంతకాలం పెంచేవెసులుబాటు మాత్రం ఉంది. అలాగే అత్యంత భయంకరమైన వ్యాధి బారిన పడకుండా ఉపశమనం కల్పించే సరికొత్త ఆరోగ్య వైద్య విధానాలు అందుబాటులో కొచ్చాయి. ఇవన్నీ కూడా భారీ వ్యయంతో కూడుకున్నవే. పేద, మధ్యతరగతితో పాటు ఎగువ మధ్య తరగతి ప్రజలు కూడా ఈ ఖర్చుల్ని భరించలేరు. ఈ దశలో నెలనెలా రూ.2500 పింఛన్‌తో కిడ్నీ వ్యాధిగ్రస్తులు బాధ నుంచి ఉపశమనం పొందే అవకాశాలు ఏమాత్రం లేవు. పైగా రాష్ట్రంలో సుమారు 93వేల మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులుండగా వీరందరికీ వైద్య సేవలు అందించే స్థాయిలో నెఫ్రాల జిస్టులు అందుబాటులో లేరు. ప్రస్తుతమున్న ప్రభుత్వ డయాలసిస్ కేంద్రాలు గరిష్టంగా రోజుకు 1100 మందికి మాత్రమే సేవలు అందించగలవు. ఈ దశలో ➪ 3వ పేజీలో...



ఎలక్ట్రానిక్స్ క్లస్టర్‌కు అనుమతి

తెలంగాణ మరో ముందడుగు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రాబట్టి పారిశ్రామికీకరణను మరింత వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం మరోసారి తన సహకారాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో అనేక పారిశ్రామిక హబ్‌లు, పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తెలంగాణలో రూ.667 కోట్ల పెట్టుబడి వ్యయంతో 600 ఎకరాల్లో టిఎస్-ఐఐసి ప్రతిపాదించిన ఈఎంసీకి అనుమతి రావడంతో రాష్ట్రం మరో అడుగు ముందుకు వేసినట్లయింది. హైదరాబాద్‌లో ఈ క్లస్టర్‌ను ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం ➪ 2వ పేజీలో...

అక్టోబర్ నుంచి జనంలోకి..!

రెండొంతుల టైం కేటాయిస్తా

సమాజాన్ని విభజించే రాజకీయాలు వద్దు

రెచ్చగొట్టే రాజకీయం మంచిది కాదు

బీసీలకు నష్టం జరిగితే పూడ్చాలి

చేనేతలను ఆదుకోవాలి: పవన్‌కల్యాణ్



3



చైనా నెత్తిన సోలార్ బాంబ్

కాలం చెల్లిన సౌర ఫలకాల నుంచి ప్రమాదకర వ్యర్థాలు

వచ్చే రెండు దశాబ్దాల్లో చైనాకు ఇదొక పెనుసవాల్

విష వ్యర్థాల నియంత్రణపై బీజింగ్ సర్కార్ మల్లగుల్లాలు

పునరుత్పాదక ఇంధన భవిష్యత్‌పై నీలినీడలు

కాంతివిపీడన నిర్ణయ ప్రధాన కార్యదర్శి లూ ఫాంగ్ నివేదిక

బీజింగ్: పునరుత్పాదక విద్యుత్‌లో అగ్రగామిగా నిలిచిన చైనాకు ఇప్పుడదే పెద్ద సమస్యగా మారబోతున్నది. ఏళ్లు నిండిన పాత సౌరఫలకాల నుంచి విడుదల అవుతున్న ప్రమాదక వ్యర్థాలు ఆ దేశ పర్యావరణంపై దుష్ప్రభావం చూపనుందన్న తాజా నివేదికలు బీజింగ్ సర్కార్‌ను ఆందోళనకు గురిచేస్తున్నది. పునరుత్పాదక విద్యుత్ సమాఖ్యలోని కాంతిపీడన నిర్ణయం ప్రధాన కార్యదర్శి లు ఫాంగ్ తాజా అధ్యయనంలో భవిష్యత్ ప్రమాదంపై ముందే హెచ్చరికలు చేశాడు. కాలం చెల్లిన సౌరఫలకాల నుంచి విడుదలయ్యే ప్రమాదకర వ్యర్థ్యాల మూలంగా వాతావరణంలో సంచిత సామర్థ్యం 2034 నాటికి 70 గిగాబైట్లకు చేరుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ➪ 9వ పేజీలో...



మళ్లీ హద్దు దాటిన చైనా

ఈసారి ఉత్తరాఖండ్‌లోకి

బారాహూటిలోకొచ్చిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ

అడ్డుకున్న ఐటీబీపీ • వెనక్కి మరలిన పీఎల్‌ఏ





న్యూఢిల్లీ: పక్కదేశం చైనా కుయుక్తులు మరోసారి బయటపడ్డాయి. పైకి శాంతియుత చర్చలు అంటూనే లోలోపల చైనా చేస్తున్న కుట్రలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. సిక్కిం సరిహద్దులోని డోకలాం ప్రాంతంలో రోడ్డు నిర్మాణం ప్రారంభించి అగ్నికి ఆజ్యం పోసింది. ఆ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతుండగానే ఉత్తరాఖండ్ సరిహద్దులో మరోసారి చొరబాటుకు యత్నించింది. చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్స్ ఆర్మీకి చెందిన దళాలు భారత్‌లోకి ఒక కిలోమీటర్ మేర చొచ్చుకొచ్చాయి. జూలై 25న ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారాహోతిలోని సరిహద్దు ప్రాంతంలో చైనా దళాలు చొరబాటుకు ప్రయత్నించాయి. అయితే భారత దళాలు వారి ప్రయత్నాలన్నింటినీ తిప్పికొట్టాయి. చైనా దళాలు చొరబాటుకు యత్నించిన రోజు ➪ 9వ పేజీలో...

కాలుష్య రహిత వినాయక చవితి

• మంత్రి కేటీఆర్ పిలుపు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాలుష్య నుంచి బయటపడేందుకు గణేష్ చతుర్దిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.ఇందులో భా గంగా నగరంలో ఉచితంగా మ ట్టి వినాయకులను ప్రజలకు అం దచేయాలని సూచించారు. జీహె చ్ఎంసీ, హెచ్ఎండిఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్తంగా వీటిని పంపిణీ చేయనున్నారని మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు సైతం జోరుగా సాగుతున్నాయని తెలిపారు. వాలంటీర్ల సాయంతో ఎకో ఫ్రెండ్లీ గణేష్లను తయారు చేస్తోందన్నారు. సుమారు ఎనిమిది అంగుళాలు పొడవు ఉంటే వాటిని తయారు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వీటిని ఆగస్టు 16వ తేదీ నుంచి పంపిణీ చేస్తామని తెలిపారు.

విజయ్‌ప్రకాష్ సేవలు వినియోగించుకుంటాం

• ఈఎన్‌సి పదవీ విరమణ సభలో మంత్రి హరీష్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ ఏర్పడిన తర్వాత రాత్రీ పగలు ఇంజనీర్లు పనిచేస్తున్నారని, ఈఎన్‌సిగా సోమవారం పదవీవిరమణ చేసిన విజయ్ ప్రకాష్ సేవలను ప్రభుత్వం మరో రూపంలో వినియోగించుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం జలసౌధలో జరిగిన ఈఎన్‌సి పదవీవిరమణ సన్మాన కార్యక్రమంలో మంత్రి అతిథిగా పాల్గొన్నారు. విజయ్ ప్రకాష్ సౌమ్యుడని, అందరికీ తలలో నాలుకలా మెదిలారన్నారు. ఈ శాఖ పటిష్టం కోసం ఆయన పనిచేశారన్నారు. ఆయన సేవలను ప్రభుత్వానికి అవసరమని, మరో రూపంలో వీటిని వినియోగించుకుంటామన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ పెద్ద శాఖ అని, రానున్న రోజుల్లో ఆ శాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే రైతుల దీవెనలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా విజయ్ ప్రకాష్ దంపతులను మంత్రి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్, ఐడిసి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, స్పెషల్ సిఎస్ జోషి, ఈఎన్‌సి మురళీధర్, ఓఎస్‌డి శ్రీధర్ రావు దేశ్‌పాండే పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ అడవులకు 2709ఎకరాల భూసేకరణ

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సేకరించిన అటవీభూములకు గాను ప్రత్యామ్నాయంగా అడవుల పెంపకం కోసం 2709ఎకరాలను యుద్ధప్రాతిపదికన సేకరించాలని మంత్రులు హరీష్ రావు, తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆదేశించారు. సెక్రటేరియట్‌లో సోమవారం మంత్రులు దీనిపై సమీక్షించారు. ప్రత్యామ్నాయ అడవుల పెంపకం, భూసేకరణ సమస్యలపై చర్చించారు.

ఓటే... వజ్రాయుధం

• రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ బన్వర్ లాల్



అలంపూర్, (కెఎన్ఎన్): దేశ, రాష్ట్ర భవిష్యత్‌లను నిర్దేశించేది ఒక ఓటు హక్కు అని, యువతకు ఓటుహక్కు అనేది వజ్రాయుధంలాంటిదని రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ బన్వర్‌లాల్ అన్నారు. సోమవారం అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిషనర్‌తోపాటు జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్‌షైనీ హాజరై విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటుహ క్కు చాలా విలువైనదని, ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉండి దేశ, రాష్ట్ర భవిష్యత్‌లను నిర్దేశించే బాధ్యత ప్రతి ఒక్కరిపై వేసుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఓటు ద్వారానే ఒక మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటుహక్కు అని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, దేశ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. విద్యార్థులు గ్రామాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఓటుహక్కు యొక్క విలువను వారికి తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు జయరాముడు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం పనులు హైస్పీడు

ఫలితాల దిశగా కేసీఆర్ కలల ప్రాజెక్టు

• బ్యారేజీలు మొదలుకాకుండానే నీరందించేందుకు ఇంజనీర్ల ప్రత్యామ్నాయ ప్రణాళికలు • సీఎం సూచనలతో ఏకకాలంలో బహుముఖ పనులు • ప్రగతిభవన్‌ను నుండే నిరంతర పర్యవేక్షణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాళేశ్వరం ఎత్తిపోతల పథకం తొలి ఫలితం అందించేదిశగా పరుగెడుతోంది. ముఖ్యమంత్రి కెసిఆర్ తాజాగా ప్రాజెక్టుపై సమీక్ష జరిపి.. చేసిన సూచనలు, పనుల వారీగా డెడ్‌లైన్లు విధించుకుని సమాంతరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆదేశాలివ్వడంతో ప్రాజెక్టు స్పీడు పెరిగింది. రూ.80వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును తెలంగాణకు జీవనాడిగా ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి.. ఎన్నో సమస్యలు.. ఆందోళనలు, విమర్శలను తోసిరాజని.. అహోరాత్రులు ఇంజనీర్‌లా శ్రమించి రూపకల్పన చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఈ ఏడాదే జలసవ్వడి మొదలుకానుండగా, వచ్చే ఏడాది ఖరీఫ్ నాటికి మొత్తం ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముందుగా ప్రకటించినట్లుగానే.. రికార్డుసమయంలో మూడు ప్యాకేజీల పనులను కొలిక్కితెచ్చిన ఇంజనీర్లు ఈ ఏడాది చివరికల్లా నీరందిస్తామని ధీమాగా చెబుతున్నారు. ప్రాజెక్టు అంటే.. పదేళ్ళు.. పదిహేనేళ్ళు అనే అభిప్రాయాలను తుడిచిపెట్టే విధంగా ఈ పనులు పరుగెత్తుతున్నాయి.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళమీదుగా ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, అనంతగిరి, రంగనాయకసాగర్, కొమరెల్లి మల్లన్నసాగర్‌ల ద్వారా నిజామాబాద్ జిల్లా హల్దీవాగుకు నీళ్ళు దుంకనున్నాయి. సోమవారం ప్రాజెక్టుకు సంబంధించిన మోటార్లు, పంపులు తయారుచేసే విదేశీకంపెనీల ప్రతినిధులతో సమావేశమైన మంత్రి హరీష్ వచ్చే మార్చికల్లా మొత్తం పంపుల పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. మరోవైపు ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

మూడుషిఫ్ట్‌లలో పనులు..

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా జరుగుతున్న బ్యారేజీలు, టన్నెళ్ళు, పంప్‌హౌజ్ పనులు నిరంతరాయంగా మూడు షిఫ్టులలో జరుగుతున్నాయి. ప్రాజెక్టుకు సంబంధించిన బ్యారేజీ పనులు పరుగుపెడుతుండగా, పంప్‌హౌజ్ నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. టన్నెల్ నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చింది. అప్రోచ్, గ్రావిటీ కెనాల్స్ దాదాపు పూర్తికావొచ్చాయి. వెరసి వచ్చే రబీకి గోదావరి జలాలు బీడుభూములను సస్యశ్యామలం చేయడం పక్కాగా కనిపిస్తోంది. ఈ డిసెంబర్ నాటికే పాక్షికంగానైనా నీరందించాలని నీటిపారుదల శాఖ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంత్రి హరీష్‌రావు ప్యాకేజీల వారీగా లక్ష్యాలు విధించి పనులను నిరంతరం సమీక్షిస్తున్నారు. ఇటీవల కేంద్రం నుండి వచ్చిన క్లియరెన్స్‌లు, కోర్టులు ఇచ్చిన సానుకూల ఆదేశాలు కూడా ప్రాజెక్టు వేగాన్ని పెంచాయి.

ఇదీ లెక్క...

మేడిగడ్డ నుండి మొదలయ్యే కాళేశ్వరం ప్రస్థానం ఇలా సాగనుంది. మేడిగడ్డ బ్యారేజీ వద్ద నిల్వ ఉండే దాదాపు 20టిఎంసిల నీటి నుంచి అన్నారం వద్ద 6.22 టీఎంసీల బ్యారేజీకి లిఫ్టు చేస్తారు. అన్నారం నుంచి సుందిల్లలో 2.16 టీఎంసీల బ్యారేజీలోకి పంపింగ్ చేస్తారు. సుందిల్ల నుంచి 25 టీఎంసీల ఎల్లంపల్లికి ప్రాజెక్టుకు అక్కడి నుంచి 25 టీఎంసీల మిడ్ మానేరు నీటిని తరలిస్తారు. ఈ నీటిని స్థానిక అవసరాలకు వినియోగించుకుంట పత్తిపాకలో నిర్మాణం చేపట్టే 5.50టీఎంసీల రిజర్వాయర్‌కు, మలక్‌పేట్‌లోని 3 టీఎంసీల రిజర్వాయర్‌కు, అనంతరగిరిలో నిర్మాణం తలపెట్టిన 3.50 టీఎంసీల రిజర్వాయర్‌కు, ఇమామాబాద్‌కు 2.50 టీఎంసీలను, మల్లన్నసాగర్‌కు 50 టీఎంసీలను, కొండ పోచమ్మ రిజర్వాయర్‌కు 21 టీఎంపీలు, బస్వాపూర్‌కు 14.16 టీఎంసీలు, గందమలకు 9.87 టీఎంసీలు, మోతెకు 2.90 టీఎంసీలు, గుజ్జులకు 1.50 టీఎంసీలు, కాటేవాడికి 5 టీఎంసీలు, తడమడ్లకు 5 టీఎంసీలు, తిమ్మక్కపల్లికి 3 టీఎంసీలు, ఖాచాపూర్‌కు 2.50 టీఎంసీలు, ఇసాయిపేటకు 2.50 టీఎంసీలు, మంచిప్పకు 5 టీఎంసీల రిజర్వాయర్లకు, హైదరాబాద్ మంచినీటి సరఫరాకు 20 టీఎంసీలు మొత్తంగా 187.04 టీఎంసీల నీటిని మేడిగడ్డ నీటిని తరలిస్తారు. ప్రస్తుతం బ్యారేజీల పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

2018 డిసెంబర్‌కు పూర్తి!

వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రాజెక్టులో అతికీలకమైన రిజర్వాయర్ల నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలవగా, ఆ రిజర్వాయర్లు పూర్తికాకున్నా దశలవారీగా ఉన్న వనరులు ఉపయోగించుకుని ఆయకట్టుకు నీరందించేందుకు నీటిపారుదల శాఖ ముందుచూపుతో వ్యవహరిస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని.. ఉత్తర తెలంగాణలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఈ ఏడాదే ప్రాజెక్టుకు సంబంధించి తొలి ఫలితం అందించనుండగా.. దశలవారీగా నీరందిస్తూ వచ్చే ఏడాది డిసెంబర్‌కు పూర్తి లక్ష్యాన్ని చేరుకుంటామని చెబుతున్నారు.

గిరిజన ప్రాంతాల రోడ్లకు మహర్దశ

(మొదటిపేజీ తరువాయి)

వారు నివసించే ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకోసం గరిష్టంగా మూడేళ్ళ కాల వ్యవధిలోగా రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు మరింత చిత్తశు ద్ధితో, నిబద్ధతతో పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేక స్థానికులు అత్యవసర సమయాల్లో పడుతున్న ఇబ్బందు లు తన దృష్టికి వచ్చాయన్నారు. ఇవే సమస్యలపై సోమవారం పత్రి కల్లో వచ్చిన కథనాలపై సీఎం స్పం దించారు. ఉట్నూరు ప్రాంతంలోని దొంగచింత - సోనాపూర్ రహదా రిని వెంటనే నిర్మించాలని రోడ్లు, భవనాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. మొదటి ఏడాది నిర్మించనున్న రహదారుల జాబి తాలో దీనిని చేర్చాలని సూచిం చారు. మిగతా ఎస్టీ ఆవాస ప్రాంతా ల రహదారుల విషయంలో కూడా వెంటనే పనులు ప్రారంభించాల న్నారు. సీఎం ఆదేశాలతో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, కమిషనర్ లక్ష్మణ్‌లతో భూపాల్‌రెడ్డి సమావేశమయ్యారు. మొత్తం రాష్ట్రంలోని 1200 ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించే ప్రణాళికపై చర్చించారు. మొదటి ఏడాది రూ.250 కోట్లతో 432 ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. మొదటి విడతలో సుమారు రూ.89 కోట్ల వ్యయం అయ్యే దొంగచింత-సోనాపూర్ రహదారిని నిర్మించనున్నారు.

వచ్చే ఖరీఫ్ కల్లా... పంట కాలనీలు

• స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారి భూములతో ప్రయోగాత్మక కార్యక్రమం • సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, రాయితీలు కల్పించడంలో వారికి ప్రాధాన్యత • ఇజ్రాయెల్ సాంకేతిక సాగు విధానాన్ని అవలంబించే దిశగా కార్యాచరణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : అందుబాటులో ఉన్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ వ్యవసాయ రంగాన్ని సస్యశ్యామలం చేయాలన్న దిశగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తూ చేయూతనిచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా సాధ్యమైనంత మేరకు ఎక్కువగా చిన్న కమతాలను నెలకొల్పాలని, వాటికి ప్రత్యేక సబ్సిడీలు, రాయితీలు అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ యంత్రాంగానికి ఆదేశాలిచ్చారు. వచ్చే ఏడాది ఖరీఫ్ నాటికి అన్ని జిల్లాల్లోనూ పంట కాలనీలను ఏర్పాటు చేసి వ్యవసాయాన్నే నమ్ముకున్న పేద రైతులకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయి. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన రైతుల భూములను మాత్రమే చిన్న కమతాలుగా మార్చి పంటల ఎంపికలో మెళకువలు పాటించనున్నారు. ముందుగా రైతుల ఆసక్తి మేరకే ఈ విధానాన్ని అమలుచేసి, తర్వాత ఆధునిక సాగు వ్యవస్థపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రభుత్వ పరంగా అందించే సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, ఇతర రాయితీల్లో చిన్న కమతాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రైతు సమగ్ర సర్వేలో చిన్న కమతాలపై ఆసక్తి గల వారి సమాచారాన్ని కూడా సేకరిస్తున్నారు. గత కొంత కాలంగా ఇజ్రాయిల్ దేశంలో అవలంభిస్తున్న సాంకేతిక పద్ధతులు, సాగు విధానాలపై అధ్యయనం చేసిన వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులు ఒక నివేదికను రూపొందించారు.

పంటల విస్తీర్ణం పెంపునకు చర్యలు

విపత్తులు, కరువు కారణంగా తగ్గుతున్న పంటల విస్తీర్ణాన్ని పెంచాలన్న లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఒకే ప్రాంతంలో ఒకే రకమైన పంటను ఎక్కువ మంది రైతులు సాగుచేస్తే మద్దతు ధరల సంక్షోభం తలెత్తుతున్నందున వేర్వేరు పంటల సాగుద్వారా చేకూరే లబ్ధిపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయనున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల సంయుక్త భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నారు. సాగు విస్తీర్ణాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ అధికారులు ప్రాంతాల వారీగా వేర్వేరు విధానాలను రూపొందించుకుంటున్నారు.

వనరుల సమకూర్పు

గ్రామస్థాయిలో రైతుల అవసరాలను గుర్తించి, స్థానికంగా పంటల సాగుకు గల అవకాశాలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు. రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగి ఉన్న వారే అధికంగా ఉన్నందున వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు క్రాప్ కాలనీలు దోహదపడతాయి. వ్యవసాయ రంగం ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నందున అధికార యంత్రాంగం మరింత నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరముందని ప్రభుత్వం గుర్తించింది. వచ్చే ఏడాది నుంచి క్షేత్రస్థాయి అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సమన్వయంతో, సమిష్టిగా కృషి చేస్తారు.

పంటల ఎంపికలో వ్యూహాత్మక విధానం

తెలంగాణ వ్యాప్తంగా సాగు విస్తీర్ణంలో 75 శాతం మేర వరి, పత్తి, మొక్కజొన్న పంటలే ఆక్రమించిన అపరాలు, నూనెగింజలు, చిరుధాన్యాల పంటల విస్తీర్ణం భారీగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో రైతులను ప్రోత్సహించేందుకు, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో నాణ్యతను పెంచి రైతులకు పంటలు గిట్టుబాటయ్యేలా చర్యలు తీసుకునేందుకు అధికారులు ప్రత్యేక దృష్టికేంద్రీకరించారు. భూగర్భ జలాలు అడుగంటి, సాగునీరందక పంటలు ఎండిపోయి, ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు దొరకని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలకు వెతుక్కుంటున్న పరిస్థితులను గుర్తించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

రహదారి భద్రతకు ప్రత్యేక విభాగం

• ప్రమాదాల నివారణే లక్ష్యం • లీడ్ ఏజెన్సీ ఏర్పాటు • వేగ నియంత్రణకు కీలక చర్యలు • పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు • 4వ రోడ్డు భద్రతా కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు



హైదరాబాద్,ఆంధ్రప్రభ: రోడ్డు ప్రమాదాలను నివారించడం ద్వారా తెలంగాణ రాష్ట్రబ్రాండ్ ఇమేజీని మరింత పెంచాలని వివిధ శాఖల అధికారులకు రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సచివాలయంలో రవాణ, వైద్య ఆరోగ్య, ఆర్ అండ్ బి, ఆబ్కారీ శాఖ అధికారులతో రోడ్డు ప్రమాదాలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం 4వ రోడ్డు భద్రతా కౌన్సెల్ సమావేశంలో పాల్గొని కీలక అంశాలను వెల్లడించారు. రాష్ట్రంలో నానాటికీ రహదారి ప్రమా దాల సంఖ్య పెరుగుతోంది. రోడ్డు రవాణా భద్రతకు ఆబ్కారీ, ఆర్ అండ్ బి, రవాణా, పోలీస్ శాఖలతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నాం. గతేడాది 22,815 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 7,227 మంది ప్రాణాలు కోల్పోగా 23050 మంది క్షతగాత్రులయ్యారు.

రూ. 37 కోట్లతో పెట్రోలింగ్ వాహనాలు, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్లతోపాటు, ప్రమాద బాధితులకోసం మరో 10 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. గతేడాది 20లక్షల 71 వేల కేసులను నమోదు చేసి రూ. 29కోట్ల 74లక్షల జరిమానా వసూలు చేశాంమని మంత్రి తెలిపారు. 4వ రోడ్డు భద్రతా కౌన్సెల్ సమావేశంలో రహదారుల తీరు, ప్రమాదాల వివరాలను సమావేశం కీలకంగా చర్చించింది. జాతీయ రహదారులు 44, 163, 65లలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి 50కిలోమీటర్లకు ఒక 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. టోల్‌గేట్‌ల వద్ద ఉన్న 108 వాహనాలను పనిచేయించాలని తీర్మానించారు. ఎంవీఐల సంఖ్యను పెంచాలనే నిర్ణయానికి కూడా సర్కార్ పచ్చ జెండా ఊపింది.

సైకిల్ ట్రాక్‌లు

సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటు ద్వారా జంట నగరాలు, పట్టణాలు, ఐటీ హబ్స్, విద్యాలయాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం, కొత్తగా రేడియల్ రోడ్లలో సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటు దిశగా మార్గదర్శకాలు చేస్తోంది. ప్రాథమిక, ఉన్నత విద్యలో సిల బస్‌తోపాటుగా రోడ్డు భద్రతపై పాఠాలు, వర్క్‌షాప్‌ల నిర్వ హణతో అవగాహన పెంపు వంటి అంశాలను చర్చించారు. ఈ స మావేశంలో రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, రోడ్డు భద్రతా డీజిపి కృష్ణప్రసాద్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ శివశంకర్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి త్రివేది తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్‌పై ఇక బాదుడే

నెలనెలా రూ.4 పెంపు

(మొదటిపేజీ తరువాయి)

ధర రూ.32 పెరిగింది. ప్రస్తుతం 14.2 కేజీల సబ్సిడీ సిలిండర్ ధర పన్నులు లేకుండా రూ.477.46 కాగా.. ఇదే ధర నిరుడు జూన్‌లో రూ. 419.18గా ఉంది. సబ్సిడీ సిలిండర్లు అయిపోయిన తరువాత రూ. 564 చెల్లించాలి. జూలై నెలకు ఒక్కో సిలిండర్‌కు సబ్సిడీ రూ. 86.54 గా ఉంది. అలాగే ఐదు కేజీల సబ్సిడీ సిలిండర్ల ధర కూడా పెంచుతారని ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు.

దేశం మొత్తం మీద సబ్సిడీ సిలిండర్లు వాడే వినియోగదారులు 18.11 కోట్ల మంది ఉన్నారు. వీరిలో 2.5 కోట్ల మంది నిరుపేదకుటుంబాలూ ఉన్నాయి. వారికి ప్రభుత్వం నిరుడు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. కాగా.. సబ్సిడీ తీసుకోకుండా వంట గ్యాస్ వాడే వినియోగదారులు కూడా 2.66 కోట్ల మంది ఉన్నారు.

665 ఉద్యోగాలకు నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు అర్హులు. ఇందుకు పదవతరగతి లేదా దానికి సమానమైన విద్యార్హతతో ఉత్తీర్ణులై ఉండాలని యాజమాన్యం సూచించింది. వచ్చిన దరఖాస్తుదారులలో అర్హులకు తెలుగు మాధ్యమంలో రాతపరీక్షనిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందని, దీనికి సంబంధించిన పూర్తివివరాలు సింగరేణి సంస్థ వెబ్‌సైట్ లోని కెరీర్స్ పేజీలో ఉంచబడతా యన్నారు. ఆగస్టు7, 2017 తారీఖు నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ ప్రారంభమవుతుందని, సెప్టెంబర్ 2, 2017వరకు స్వీకరణ జరుగుతుందని యాజ మాన్యం వివరించింది. దీనికి సంబంధించి నియామకాల ప్రక్రియను పారదర్శక పద్ధతిలో త్వరితగతిన పూర్తిచేయాల్సిందిగా జిఎం(పర్సనల్) ఆర్‌సి, ఐఆర్ అండ్ పిఎంను సంస్థ సిఎండి ఎన్.శ్రీధర్ ఆదేశించారు. ఇటువంటి సదవకాశాన్ని తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎలక్ట్రానిక్స్ క్లస్టర్‌కు అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

ఈ మేరకు శుక్రవారం అనుమతిస్తున్నట్లు ప్రకటించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా చిత్తూరులో రూ.340 కోట్లతో 500 ఎకరాల్లో ప్రతిపాదించిన ఈఎంసీకి కూడా అనుమతి లభించింది. రాష్ట్రంలో ఉన్న వనరులు, ముడి పదార్థాల ఆధారంగా కంపెనీల ఏర్పాటుకు దేశ, విదేశీ సంస్థలను ఆహ్వానిస్తోంది. ప్రత్యేక ఆర్థిక మండళ్ళు, మెగా ఇండస్ట్రీ పార్కులు, ఎమిజ్‌మెంట్ పార్కులు, ఫార్మాసిటీ, టెక్స్‌టైల్, లెదర్‌పార్కులు, ఆటోమొబైల్, ఫార్మా హబ్, ఏరో ఎస్ఈజెడ్, ఐటి, ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లను ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. ఐపాస్ అమల్లోకి వచ్చాక ఇప్పటికే రూ.71,600 కోట్ల పెట్టుబడులు రాగా, 2500 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు పరిశ్రమల వర్గాలు వెల్లడించాయి.రాష్ట్రంలో ఇప్పటికే అనేక రంగాలు విస్తరించినప్పటికీ ఎలక్ట్రానిక్స్ రంగం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. అయితే రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో ఏరో ఎస్ఈజెడ్ ప్రకటించగా, ఇప్పటికే పలు కంపెనీలు అక్కడ తమ యూనిట్లను ఏర్పాటు చేశాయి. ఈ ఎస్ఈజెడ్‌లో హెలికాప్టర్ క్యాబిన్లు, కార్పెట్లు, ఇతర విడి భాగాల యూనిట్లను నెలకొల్పుతున్నారు. అత్యాధునిక టెక్నాలజీ కలిగిన ఉత్పత్తులు సాధించేందుకు జర్మనీ, అమెరికా, ఇటలీ తదితర దేశాల టెక్నాలజీతో ఆయా సంస్థలు కంపెనీలు నెలకొల్పుతున్నాయి. అలాగే ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్స్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ క్లస్టర్‌కు అనుమతి ఇవ్వడంతో ఈ పాలసీ కూడా త్వరలో అందుబాటులోకి రానుంది. 600 ఎకరాల్లో అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లు ఏర్పాటుచేస్తే వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఐటిఐ చేసిన వారికి కూడా పెద్దఎత్తున నియామకాలు జరుగుతాయని పరిశ్రమల శాఖ భావిస్తోంది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఉత్పత్తి భారీగా పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం 50శాతం దిగుమతులపై ఆధార పడగా, దీన్ని పూర్తిగా తగ్గించి దేశీయ ఉత్పత్తులు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్స్‌రంగంపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లను మంజూరు చేసింది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ప్రస్తుత 30 కోట్ల బిలియన్లనుంచి 2020 నాటికి 100 కోట్ల బిలియన్లకు పెంచాలన్న లక్ష్యానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లకు అనుమతులు ఇచ్చింది.

కేంద్రానికి థ్యాంక్స్ : కేటీఆర్

తెలంగాణకు ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించడంపై రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కేటీ రామారావు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించి ఈ క్లస్టర్ ఏర్పాటుకు అనుమతి ఇస్తున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి అజయ్ కుమార్ ఈ మేరకు సమాచారం పంపారు. ఈ క్లస్టర్ మంజూరు చేయడంపట్ల కేటీఆర్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌బ్రస్ పర్వతారోహకులకు మంత్రి అభినందనలు



ఆలేరు, కెఎన్ఎన్: రష్యాలోని ఎల్‌బ్రస్ పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి భారతదేశ ఖ్యాతిని పెంచిన ఆలేరు విద్యార్థిని శ్రీవిద్య సోమవారం ఢిల్లీ మీదుగా ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకొంది. ఆలేరుకు చెందిన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం, ఉపాధ్యాయులు శ్రీవిద్యకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం శ్రీవిద్య సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా అక్కడ కూడా ఆమెను ఉన్నతా ధికారులు అభినందించి సత్కరించారు. స్థానిక పాఠశాలలో కూడా విద్యార్థులు శ్రీవిద్యకు అభినందనలు తెలిపి సన్మా నించారు.

మంత్రి చేతులమీదుగా సత్కారం...

రష్యాలోని ఎల్‌బ్రస్ పర్వతాన్ని అధిరోహించి భారత దేశానికి తిరిగి వచ్చిన ఆలేరు ఆర్పీ ఆర్పీ విద్యార్థిని శ్రీవిద్యను సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సాంఘికే సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘనంగా సన్మానించి అభినందించారు. సీఎం కేసీఆర్ తరపున, తెలంగాణ ప్రభుత్వం పక్షాన శ్రీవిద్యను మంత్రి కొనియాడి భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం పెంచాలి



సోమవారం అమరావతి సచివాలయంలో ఏపీ సీఎం చంద్రబాబుతో సమావేశమైన పవన్ కళ్యాణ్, హార్వర్డ్ వైద్య బృందం.

(మొదటిపేజీ తరువాయి)

మిగిలిన రోగులంతా ప్రైవేటు కేంద్రాలపై ఆధారపడక తప్పడం లేదు. ఒక్క ఉద్దానం ప్రాంతంలోనే ప్రస్తుతం 13,093 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా వీరి సంఖ్య 93వేలు. వీరంతా రక్తంలో క్రియాటిన్ శాతం 3నుంచి 5 ఎంజీబీఎల్ వరకు కలిగినవారే. వీరికి కిడ్నీ మార్పిడి లేదా డయాలసిస్ తప్పదు. తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రూ. 2500 పింఛన్ పథకం కూడా రాష్ట్రం మొత్తమ్మీద 700మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మాత్రమే వర్తించే అవకాశాలున్నాయి. ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకంలో డయాలసిస్ పొందుతున్న వారికి మాత్రమే ఈ రూ.2,500 పింఛన్ చెల్లించాలని ప్రభుత్వం మెలికెట్టడమే ఇందుక్కారణం. ఉద్దానంతో పాటు ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలంలో కూడా పెద్దసంఖ్యలో ఈ వ్యాధిగ్రస్తులున్నారు. అయినప్పటికీ శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో గల రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్‌సైన్సెస్‌లో ఇంతవరకు నెఫ్రాలజీ విభాగాన్ని ఏర్పాటు చేయలేదు. దీంతో ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం విశాఖ వెళ్ళక తప్పడంలేదు. నెలకు నాలుగుసార్లు డయాలసిస్ చేయాలన్నా ఒక్కొక్క ఇంజక్షన్ ఖరీదు 1500 చొప్పున 6వేల రూపాయలు అవుతాయి. ఇవి విశాఖ కేజీహెచ్‌లో అందుబాటులో లేవు. డయాలసిస్ ఉచితంగా చేస్తున్నా ఈ ఇంజక్షన్లు మాత్రం బాధితులే కొనుగోలు చేసుకోవాలి. ఇవికాక డయాలిస్ అనంతరం వినియోగించే మందులకు వారం వారం సుమారు 1200 అవుతుంది. ఇదే మరో 4,800లు. వీటితో పాటు రానుపోను ప్రయాణ ఖర్చులు, తిండిఖర్చులు కలిపి ఒక్కో రోగికి నాలుగున్నర లక్షలు ఖర్చవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని నిబంధనలు సడలించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కిడ్నీ రోగులందరికీ నెలకు రూ.10వేల చొప్పున ప్రభుత్వ సాయాన్ని అందించాలని సామాజిక నిపుణులు సూచిస్తున్నారు. రాష్ట్రం మొత్తమ్మీద లక్షలోపే కిడ్నీ వ్యాధిపీడితులు ఉన్నారు. అయితే ఈవ్యాధి ముదిరిన తర్వాతగాని గుర్తింపునకు నోచుకోవడంలేదు. ఈ కారణంగా వ్యాధి ప్రబలిన తర్వాత గరిష్టంగా రెండు మూడేళ్ళకు మించి రోగి బతకడంలేదు. అంటే ప్రతి రోగి మీద రెండు మూడేళ్ళు మాత్రం ఆర్థికసాయం అందిస్తే సరిపోతుంది. ఉన్నంతకాలం ఆ రోగి కుటుంబానికి భారంగా మారడు. తన సొంత ఖర్చుతోనే వైద్యం పొందగలుగుతాడు. ఇది ఆ రోగికి ఆత్మసంతృప్తి కలిగించడంతోపాటు జీవనకాలం పెంపునకు కూడా దోహదపడుతుంది. ఇదిలా ఉంటే పన్నెండు పదమూడేళ్ళ క్రితం రాష్ట్రంలో 60ఏళ్ళు పైబడ్డ వారికే మూత్రపిండ వ్యాధి ముదిరేది. కానీ ఇప్పుడు రాష్ట్రంలోని మొత్తం రోగుల్లో 50శాతానికి పైగా 40ఏళ్ళ లోపు వారే ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగిన వారిలో 85శాతం మంది 40ఏళ్ళ లోపు వ్యక్తులే. అంతేకాక ఆరోగ్యశ్రీ పథకం క్రింద డయాలసిస్ పొందుతున్న వారిలో 72శాతం మంది 40ఏళ్ళలోపు వ్యక్తులే. గతంలో హైపర్‌టెన్షన్, డయాబెటిక్ అత్యధిక సంఖ్యలో కలిగిన వారికే ఈ కిడ్నీ వ్యాధి సంక్రమించింది. ఇప్పుడు బీపీ, షుగర్‌లతో సంబంధం లేకుండా వాటి ప్రభావంతో పనిలేకుండా మూత్రపిండ వ్యాధిగ్రస్తులౌతున్నారు. సగటున 20నుంచి 30ఏళ్ళ లోపు వ్యక్తులు అధికంగా దీని బారిన పడుతున్నారు. రాష్ట్రంలో కేన్సర్ పేషంట్ల సంఖ్య కూడా అనూహ్యంగా పెరుగుతోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అంచనా మేరకు ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది 28,082మంది క్యాన్సర్ కారణంగా గతేడాది మృతిచెందారు. క్యాన్సర్ రోగుల్లో 17శాతం మంది శస్త్రచికిత్సకు వీల్లేని స్థాయిలో రోగం ముదిరిన తర్వాతే వైద్యుల్ని సంప్రదిస్తున్నారు. గతంతో పోలిస్తే క్యాన్సర్ రోగుల జీవనకాలం పెరిగింది. ఆధునిక వైద్యవిధానాలు అందుబాటులోకొచ్చాయి. కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునో థెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్, ప్రెసిషన్ మెడిసిన్ విధానాలు అమల్లోకొచ్చాయి. అయితే ఇవి రోగికి అత్యంత భయంకరమైన బాధకలిగిస్తాయి. జీవితకాలం పెరిగినప్పటికీ బతుకు దుర్భరంగా అనిపిస్తుంది. బాధ నివారణకు కూడా సరికొత్త వైద్య విధానాలు అందుబాటులోకొచ్చాయి. అడ్వాన్స్డ్ సర్జికల్ రికవరీ ప్రోగ్రామ్‌లు అందుతున్నాయి. ఇంప్లాంటెడ్ పెయిన్ పంప్స్, నెర్వ్‌బ్లాక్ థెరపీస్, అంకాలజీ రిహాబిటేషన్, రిలీజ్ ఆఫ్ ఎండార్ఫిన్స్, ఇంట్రాథికల్ డ్రగ్ డెలివరి తదితర విధానాలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అందుతున్నాయి. అయితే ఇవన్నీ బాగా ఖర్చుతో కూడుకున్నవి. కేన్సర్ రోగి సహజంగానే కృంగిపోతాడు. ఈ దశలో బాధను తగ్గించుకునే అవకాశం ఉన్నప్పటికీ తగిన ఆర్థిక స్తోమత లేక మరింత కుదేలౌతాడు. వీరిక్కూడా నెలకు పదివేల చొప్పున ప్రభుత్వం ఆర్థికసాయమందిస్తే కనీసం బాధ నుంచి ఉపశమనం పొందే వైద్యాన్ని పొందగలుగుతారు. చివరిదశలో ఆనందంగా గడిపేందుకు వీరికి వీలు ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. వీటిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని వీరు నివేదిస్తున్నారు.

బాబు,పవన్ భేటీకి రాజకీయ ప్రాధాన్యం



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ల మధ్య పలు కీలకమైన అంశాలపై చర్చ జరిగింది. సోమవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన భేటీలో వర్తమాన, భవిష్యత్ రాజకీయ పరిణామాలపై చర్చ కొనసాగింది. దాదాపు మూడున్నర గంటల పాటు సచివాలయంలో ఉన్న పవన్‌కల్యాణ్ రెండు సార్లు గంటకు పైగా ఏకాంతంగా చంద్రబాబుతో భేటీ కావడం విశేషం. ప్రత్యేకించి కాపులను బీసీల్లో చేర్చే అం శంపై ప్రభుత్వం అవలంభిస్తున్న విధానంపై ముఖ్యమంత్రి వివరించారు. కాపుల రిజర్వేషన్ల విషయంపై మంజునాథ్ కమిషన్ ముమ్మరంగా అధ్యయనం చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొనగా పవన్ సైతం చంద్రబాబు తీరును ప్రశంసించినట్లు తెలిసింది. అదే విధంగా కాపుల రిజర్వేషన్ల విషయంలో మాజీ మంత్రి ముద్రగడ నిర్వహించ తలపెట్టిన యాత్రపై కూడా ఇరు వురి మధ్య చర్చ జరిగింది. ఒక రాజకీయ పార్టీ చెప్పినట్టుగా ముద్రగడ పద్మనాభం నడుచు కుంటున్నారని పేర్కొన్న ముఖ్యమంత్రి అభిప్రాయంతో పవన్‌కల్యాణ్ ఏకీభవించారని సమాచారం. కాగా 2019లో జరుగనున్న సాధారణ ఎన్నికల అంశం కూడా ఇరువురి మధ్య భేటీలో ప్రస్తావనకు వచ్చిందని చెబుతున్నారు.

ఉద్దానాన్ని ఉద్ధరిద్దాం

అమరావతి, ఆంధ్రప్రభ: ఉద్దానాన్ని ఉద్ధరిస్తామని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కలిసి పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాళ్ నిర్ణయించారు. సోమవారం ఉదయం జనసేనాధిపతి పవన్ కల్యాళ్ వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఉద్దానం సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. పవన్ వెంట హార్వర్డ్ విశ్వ విద్యాలయం శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు కూడా ఉన్నారు. ఉద్దానంలో మూత్ర పిండాల వ్యాధి ప్రబలడానికి గల కారణాలను ఇప్పటికే పలు బృందాలు పరిశోధనలు జరిపినా నిర్దిష్ట కారణాలను ఎవరూ తెలపలేక పోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం, భారతీయ వైద్య పరిశోధనా మండలి సంయుక్త నిర్వహణలో పరిశోధనా కేంద్రాన్ని ప్రభుత్వ, ప్రయి వేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి ఏటా రూ.5 కోట్ల చొప్పున మూడేళ్ల పాటు రూ.15 కోట్లు వ్యయం చేయనున్నారు.ఉద్దానం సమస్యపై జీవన్‌దాన్ పథకానికి బ్రాండ్ అంబా సిడర్‌గా వ్యవహరించేందుకు పవన్ కల్యాణ్ సుముఖత వ్యక్తం చేశారు. కిడ్నీ వ్యాధితో తల్లిదండ్రులు చనిపోయి అనేకమంది పిల్లలు అనాథల వుతున్నారని, వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి అనాథ పిల్లలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉద్దానం కిడ్నీ సమస్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సంబంధించి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య వెలగపూడి సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నివారణ చేపట్టడానికి వివిధ మండ లాల్లో 15 ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. 17 కోట్లతో ఆర్‌వోసీ నీటి ప్లాంట్ల ఏర్పాటు, అందు బాటులో నెఫ్రాలజిస్టులను ఉంచామని వివరించారు. లక్ష మందికి పరీక్షలు చేయగా 19 వేల మందికి ఈ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 126 గ్రామాలపై దృష్టిసారించినట్లు వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం సవాలుగా తీసుకున్న నేపథ్యంలో హార్వర్డ్ విశ్వవిద్యాలయ బృందం రాష్ట్ర ప్రభుత్వానికి సచివాలంయలో ఒక నివేదిక సమర్పించడం జరిగింది.



పవన్‌ను సన్మానిస్తున్న ఏపీ సీఎం, మంత్రి కామినేని


అక్టోబర్ నుంచి జనంలోకి



అమరావతి, అంధ్రప్రభ: అక్టోబర్ నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. సోమవారం ఆయన విజయవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్టోబర్ నాటికి తాను నటిస్తున్న సినిమాలు పూర్తవుతాయని, ఆ తర్వాత తన సమయంలో రెండొంతుల సమయం జనంలోనే గడుపుతానని పవన్ చెప్పారు. జనం మధ్యలో ఉండి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. రాజకీయ లబ్ది కోసం రాజకీయాలు చేయనని స్పష్టం చేశారు. ఉద్దానం విషయంలో గత పాలకుల నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం సరిగ్గా పట్టించుకోవడం లేదని, విపక్షాలు స్పందించడం లేదని తాన రాజకీయం చేయవచ్చునని, కాని, తాను ఆవిధంగా విభజన రాజకీయాలు చేయనన్నారు. రాజకీయం అంటే సమాజాన్ని కలిపేది కావాలని, విడగొట్టేది కాదన్నారు. ఉద్దానం విషయంలో ఇది మొదటి మెట్టని, అంతిమ లక్ష్యం సమస్యను రూపుమాపడమేనని స్పష్టం చేశారు. ఇందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసిరావాలన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు, అనాథలుగా మారుతున్న పిల్లల బాధ్యతలను ప్రభుత్వమే స్వయంగా చేపట్టేందుకు ముందుకు రావడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమాజాన్ని విభజించే రాజకీయాలు బాధ్యతా రాహిత్యమని పేర్కొన్నారు. కాపు రిజర్వేషన్ల అంశం సున్నితమైందని అన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పించాలని దశాబ్దాల నుంచి డిమాండ్ ఉందన్నారు. ఒకవేళ కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తే, బీసీలకు అన్యాయం జరిగితే దాన్ని ప్రభుత్వమే పూడ్చాలని స్పష్టం చేశారు. తెదేపా ఎన్నికల మేనిఫెస్టోలో కాపు రిజర్వేషన్ల అంశం ఉంచిందని, అప్పుడు మాట్లాడని బీసీ నేతలు ఇప్పుడు విమర్శలకు దిగడం సరికాదన్నారు. తాను కూడా వారి గెలుపుకోసం ప్రచారం చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. మంజునాథ కమిషన్‌కు అందరూ సహకరించాలని ఆయన కోరారు. మహాత్మా గాంధీని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా తెలివైన వైశ్యునిగా వ్యాఖ్యానించడాన్ని పవన్ కళ్యాణ్ తప్పుపట్టారు. దేశ నాయకులను కేవలం కుల, మత, వర్గాలకు పరిమితం చేయడం సరికాదన్నారు. అంబేద్కర్ మహోన్నత నాయకుడని, ఆయన్ని ఒక వర్గ నాయకుడిగా ముద్ర వేయడం దారుణమన్నారు. అలాగే, అల్లూరి సీతారామ రాజు గిరిజనులతో కలిసి పోరాడారని, ఆయన్ని కూడా అదే గాటన కట్టేయడం సిగ్గుచేటన్నారు. గరగపర్రు ఘటన నేపథ్యంలో అందరూ సమన్వయం పాటిస్తే ఇటువంటి ఘటనలు జరగవన్నారు. క్షేత్రస్థాయి ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని ఉంటే ఇటువంటి అపార్థాలు చోటుచేసుకోవన్నారు.

డబుల్ ఇళ్ళకు రైల్వే స్థలాలు

- దత్తన్నతో మంత్రి పద్మారావు మంతనాలు
- నేడు సురేష్‌ప్రభుతో భేటీ



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం రైల్వే స్థలాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కలిశారు. ఈ పనికోసం ఢిల్లీ వచ్చిన పద్మారావు, నేరుగా రైల్వే మంత్రి సురేశ్ ప్రభును కలవాల్సి ఉండగా, ఆయన నగరంలో లేకపోవడంతో కుదరలేదు. ఈలోపు తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న దత్తాత్రేయను కలిసి పరిస్థితి వివరించారు. దత్తాత్రేయ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నందున ఆయన సహకారం కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్న పథకంలో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనూ అనువైన స్థలాల కోసం అన్వేషించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలేవీ దొరక్కపోవడంతో, లాలాపేటలో రైల్వే ఆధీనంలోని సుమారు 12 ఎకరాల స్థలం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు నేరుగా రైల్వే మంత్రి సురేశ్ ప్రభుతోనే చర్చించారు. ఆయన కూడా సానుకూలత వ్యక్తం చేశారు. ఈ దశలో ప్రక్రియను వేగవంతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి పద్మారావును రాష్ట్రప్రభుత్వం ఢిల్లీకి పంపించింది. ఆయన స్థానిక ఎంపీగా ఉన్న దత్తాత్రేయతో కలిసి నేడు సురేశ్ ప్రభుతో భేటీ కానున్నారు.

స్థలానికి స్థలం లేదంటే డబ్బు: పద్మారావు

లాలాపేట రైల్వే స్థలానికి బదులుగా,చెర్లపల్లి రైల్వే స్టేషన్‌ను విస్తరించే క్రమంలో అవసరమైన స్థలాన్ని ఇవ్వడం కోసం స్థలాన్ని ఇస్తామని, లేదంటే వట్టి నాగులపల్లి వద్ద నిర్మించ తలపెట్టిన శాటిలైట్ టెర్మినల్ కోసం స్థలాన్ని ఇస్తామని రాష్ట్ర మంత్రి పద్మారావు అన్నారు. దత్తాత్రేయతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఒకవేళ స్థలానికి స్థలం కాదంటే డబ్బులిచ్చేందుకు సైతం రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. లాలాపేట స్థలంలో 9 అంతస్థుల టవర్లు నిర్మిస్తే 4,000 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వవచ్చని, 45 అంతస్థుల వరకే పరిమితం చేసినా సరే కనీసం 2,000 మందికి ఇళ్లను నిర్మించి ఇవ్వవచ్చని వివరించారు. కేంద్ర మంత్రి దత్తాత్రేయకు, తనకు సొంత నియోజకవర్గం కావడంతో ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలవనున్నామని తెలిపారు.

అందరికీ ఇళ్లు మా ప్రధాని లక్ష్యం: దత్తాత్రేయ

2020 వరకు దేశంలో అందరికీ సొంత ఇళ్లు ఉండాలన్నది తమ ప్రధాని నరేంద్ర మోడీ కల అని కేంద్ర మంత్రి దత్తాత్రేయ అన్నారు. తెలంగాణ మంత్రి పద్మారావుతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నేడు రైల్వే మంత్రి సురేశ్ ప్రభుతో జరిగే సమావేశానికి రైల్వే బోర్డు అధికారులను సైతం హాజరుకావాల్సిందిగా కోరినట్టు తెలిపారు.

కాళేశ్వరంపై ముందుకు..

- విదేశీ కంపెనీల ప్రతినిధులతో మంత్రి హరీష్ చర్చలు
- 2018మార్చిలోగా మూడు పంప్‌హౌజ్‌ల మెటీరియల్ అందించాలని విజ్ఞప్తి
- డ్రైరన్ పూర్తిచేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాళేశ్వరం ప్రాజెక్టు మూడు పంపు హౌజ్‌ల నిర్మాణం 2018 మార్చి చివరిలోగా పూర్తిచేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశించారు. వచ్చే జూన్‌కల్లా మొత్తం పనులు పూర్తిచేయాలని ఆయన సూచిం చారు. సోమవారం జలసౌధలో ఈ ప్రాజెక్టు పనులపై ఉన్నతస్థాయి సమీక్షాస మావేశాన్ని నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన పంపులు, మోటార్లు, ఇతర ఎలక్ట్రో మెకానికల్ ఎక్విప్‌మెంట్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. ఇండియాతో పాటు ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, చైనా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, జర్మనీ తదితర దేశాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఆయా కంపెనీలతో ఒప్పందం చేసుకున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతిష్టాత్మక కాళేశ్వరంను త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మేఘాసంస్థను ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం సాగునీటి కోసమే కాదని ప్రథమ ప్రాధాన్యత కింద హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చనుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుతో మిషన్ భగీరథ పథకాన్ని అనుసంధానం చేసి 2017 డిసెంబర్‌కల్లా తాగునీటి సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పంపుహౌజ్‌లు, బ్యారేజీలను షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయడం కూడా తెలంగాణకు అత్యంత ముఖ్యమైనదన్నారు. ప్రాజెక్టును ఒక సవాల్‌గా తీసుకుని షెడ్యూల్ ప్రకారం పూర్తిచేసేందుకు గాను పంపులు, మోటార్లు ఇతర సాంకేతిక పరికరాలను, యంత్రాలను వీలైనంత త్వరగా సమకూర్చుకోవాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ పంప్‌హౌజ్‌లకు సంబంధించిన సివిల్ పనులన్నీ వేగవంతం చేయాలన్నారు. యంత్ర పరికరాలన్నీ సకాలంలో సరఫరా చేయాలని ఆయా దేశాల మ్యానుఫాక్చరర్లను మంత్రి కోరారు. వీలైనంత త్వరగా పంపులు, మోటార్లు సరఫరా చేయడంతో పాటు వాటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీపడరాదని ఆయన సూచించారు. 2018 జూన్‌కల్లా ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఖరీఫ్ సీజన్‌లో గోదావరి జలాలు తెలంగాణ పొలాలకు తరలించాలన్నది సిఎం ఆకాంక్ష అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత కీలకమో, తెలంగాణకు ఇది జీవనాడిగా ఎలా మారనుందో మంత్రి హరీష్ ప్రతినిధులకు వివరించారు. ఈ ప్రాజెక్టు పంపు హౌజ్‌ల నిర్మాణం పూర్తిచేసేందుకు నిర్ణీత కాలవ్యవ ధిని ఇదివరకే ఖరారు చేశారు. వాటికి అనుగు ణంగా చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయాలని ఆదేశిం చారు. సివిల్ పనులను పూర్తిచేయడం, మూడు పంపింగ్ స్టేషన్లలో పంపులు, మోటార్లు సరఫరా, వాటి బిగింపు షెడ్యూల్, మోటార్ల టెస్టింగ్, విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్ల ఏర్పాటు, సబ్‌స్టేషన్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితులపై మంత్రి సమీక్షించారు. మూడు పంపింగ్ స్టేషన్‌లు మార్చికల్లా పూర్తిచేయాల్సిన బాధ్యత ఎంఈఐఎల్ వారిదేనన్నారు. మంత్రి హరీష్‌తో పాటు ప్రభుత్వ స్పెషల్ సిఎస్ జోషి, ఈఎన్‌సి మురళీధర్, కాళే శ్వరం సిఈ ఎన్. వెంకటేశ్వర్లు, సిఈ సిడివో నరేం దర్ రెడ్డి, మంత్రి ఓఎస్‌డి దేశ్ పాండే, పంపుల మ్యాను ఫ్యాక్చరింగ్ కంపెనీలు యాన్‌డ్రిచ్ (ఆస్ట్రియా), జైలమ్ వాటర్ సొల్యూషన్స్(అమెరికా), మోటార్‌ల తయారీదారులు ఎబిబి ఇండియా లిమిటెడ్ (ఫిన్లాండ్, స్విట్జ ర్లాండ్), డబ్ల్యుఈజి ఇండస్ట్రీస్ (బ్రెజిల్, వాల్వ్స్ తయారీ దారులు సెవర్న్ గ్లూకోన్ (చైనా), హుబీ హాంగ్‌చెంగ్ (చైనా) ప్రతినిధులు పాల్గొన్నారు.



తాగునీటి పథకాలకు ప్రాధాన్యం

- జలాశయాలపై మంత్రి హరీష్ సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జాతీయ జలవిధానంలో తాగునీటి పథకాలకు ప్రథమ ప్రాధాన్యం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని జలాశయాల్లో కనీస నీటిమట్టాలు నిర్ధారించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి హరీష్‌రావు సోమవారం ఆదేశించారు. తాగునీటి పథకాలు అమలుచేస్తున్న వివిధ సంస్థల అధికారులతో మంత్రి హరీష్ రావు జలసౌధలో సమీక్షాసమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్, మిషన్ భగీరథ, పట్టణ తాగునీటి సరఫరా అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. మిషన్ భగీరథకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి పనులను ముందుకు నడిపిస్తున్నారని మంత్రి అన్నారు. 2017 డిసెంబర్ నాటికి తాగునీటి సరఫరా ప్రారంభం కావాల్సి ఉన్నందున జలాశయాల్లో కనీస నీటిమట్టాలను పాటించవలసి ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు కీలకం కనుక గోదావరి నీటిని ఈ జలాశయాల్లో నింపగలిగితే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, మిషన్ భగీరథ ద్వారా వందలాది గ్రామాలకు, పట్టణాలకు తాగునీటి సమస్య శాశ్వతంగా తీరుతుందన్నారు. నాగార్జునసాగర్ జలాశయం, సింగూరు జలాశయం, గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాల్లోకి నీరు తగినంతగా రాకపోవడం చేత గత రెండు, మూడేండ్లుగా కోటి జనాభా కలిగిన హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా సంక్లిష్టమవుతున్నదని హైదరాబాద్ మెట్రో అధికారులు మంత్రికి వివరించారు. ఎల్లంపల్లి నుండి 10టిఎంసిల నీటిని తరలించడానికి పనులు పూర్తయ్యాయని, మరో పది టిఎంసిల నీటిని నిల్వ చేయడానికి కేశవపురం వద్ద జలాశయం ఏర్పాటుచేసేందుకు డిపిఆర్ సిద్దమయిందన్నారు. త్వరలోనే పనులు ప్రారం భిస్తామన్నారు. మిషన్ భగీరథ పనులు డిసెంబర్ 2017నాటికి పూర్తిచేసి నీటిని అందించడానికి పనులు వేగంగా జరుగుతున్నాయని మిషన్ భగీరథ అధికారులు పేర్కొన్నారు. ఎల్లంపల్లి జలాశయం నుండి 4టిఎంసిల, మిడ్ మానేరు.. దిగువ మానేరు నుండి 9టిఎంసిల నీరు మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేయాల్సి ఉందన్నారు. గ్రామాలకు తలసరి 100లీటర్లు, పట్టణాలకు తలసరి 135లీటర్లు, నగరాలకు తలసరి 200 లీటర్లు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, మంచిర్యాల, పెద్దపల్లి, గోదావరిఖని తదితర పట్టణాలకు తాగునీటి సరఫరా జరగాలంటే ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలే కీలకమని ఇంజనీర్లు అభిప్రాయపడ్డారు.

కులవృత్తులకు నేరుగా రుణాలు

- రజకులకు పరికరాలు పంపిణీ: మంత్రులు ఈటల రాజేందర్, జోగు రామన్న



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : కనుమరుగవుతున్న కులవృత్తులకు ప్రాణం పోసి బంగారు తెలంగాణ సాధించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ వృత్తిదారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రోత్సాహకాలను అందిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. బ్యాంకుల మెట్లు ఎక్కి రుణాలు తీసుకోవడం గగనమవుతున్న తరుణంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలను మంజూరు చేస్తోందన్నారు. రజక వృత్తిదారులకు అధునాతన బట్టలుతికే యంత్రాల ప్రదర్శన,అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, రజకులకు రెండు తక్షణ సమస్యలు ఉన్నాయని, తక్షణం పరిష్కరించుకోగలిగివి..., దీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న అంశాలని, తక్షణం ఆధునిక యంత్రాలను సొసైటీల ద్వారా కొనుగోలు చేసి ప్రయోజనం పొందాలని కోరారు. ఆగస్టులో ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని ఈటల వెల్లడించారు.

వాషింగ్ యంత్రాల కొనుగోలుకు రూ. 250 కోట్లు - జోగురామన్న

బీసీ సంక్షేమ శాఖమంత్రి జోగురామన్న మాట్లాడుతూ, జనాభాలో 60 శాతం ఉన్న రజకులు, విశ్వకర్మ, చేనేత, గొల్లకుర్మ, నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులాల కోసం 119 గురుకుల పాఠశాలలను ప్రారంభించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ప్రశంసించారు. బృహత్తర కార్యక్రమానికి రూ. 250 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మొదటి విడతగా రూ. 126 కోట్లు, రెండో విడతగా రూ. 124 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. బీసీల్లోని అన్ని కులాల ప్రగతి కోసం ఆయా కులాల ప్రజాప్రతినిధులు, నేతలతో చర్చించి అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు మాట్లాడుతూ, వెనుకబడిన తరగ తులకు చెందిన వారు ఏ రంగంలో అభివృద్ధి చెందాలనుకుంటే ఆ రంగంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బట్టలుతికే వృత్తిలో డిమాండ్ పెరిగేందుకు, ఆదాయం పెంచుకునేందుకు ఆధునిక యంత్రాలను ఉపయో గించుకోవాలని కోరారు. వేరే వర్గానికి చెందిన వారు ఈ వృత్తిలోకి వస్తే ఆదాయం పెరుగుతుందనే పరిస్థితులు రావాలని అభిప్రాయపడ్డారు. బీసీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అశోక్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 2043 రజక సొసైటీలు ఉండగా వాటిలో 93 వేల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. సొసైటీలు తమ అకౌంట్స్‌ను మార్చి 31 వరకు ఆడిటింగ్ చేసుకుని ఆగస్టు 15 లోగా నివేదికలను సమర్పించాలని సూచించారు. దోబీఘాట్లలో ఇన్‌ఫెక్షన్లు సోకకుండా చేతులకు గ్లౌస్, రెయిన్ కోట్, షూస్ పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు వకు ళాభరణం కృష్ణమోహన్ రావు, డాక్టర్ ఆంజనేయగౌడ్, ప్రభుత్వ సలహాదారు రామ లక్ష్మణ్, బీసీ అభివృద్ధి శాఖ కమిషనర్ డోర్కాస్ గౌర్ల అరుణ, బీసీ కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్, రజకుల సహకారఅభివృద్ధి సంస్థ ఎండి ఎం చంద్రశేఖర్, తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపకుడు కొట్ల శ్రీనివాస్, ఎంబీసీ కార్పొరేషన్ సీఈఓ అలోక్ కుమార్ ఇతర అధికారులు మాట్లాడారు.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

మంగళవారం 1 ఆగస్టు 2017

మంచిమాట బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా మనసుల్లో మాలిన్యం గల వ్యక్తుల వల్లే జాతికి ఎక్కువ ప్రమాదం. -రాధాకృష్ణన్

అటు గిలానీ ఒత్తిడినీ, ఇటు కేంద్రం అనుసరిస్తున్న వైఖరినీ తట్టుకోలేక మెహబూబా సతమతమవుతున్నారు. ఆమె మెతకతనాన్నీ, నిస్సహాయతనూ ఆసరాగాచేసుకుని గిలానీ విజృంభించారు. ఢిల్లీలోని పాక్ హై కమిషనర్ అబ్దుల్ బాసిత్‌తో నేరుగా సంభాషణలు జరపడం, ఆయన ఎప్పుడు పిలిస్తే అప్పుడు భేటీకి ఢిల్లీ వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అంటే, ఢిల్లీలో బాసిత్ చేస్తున్న పనినే శ్రీనగర్‌లో గిలానీ చేస్తున్నారు. ఆయనకు పాక్‌తో సన్నిహిత సంబంధాలున్నాయన్నది బహిరంగ రహస్యం.

గిలానీ బండారం బయటపడింది

సయ్యద్ ఆలీ గిలానీ హురియత్ కాన్ఫరెన్స్ అతివాదవర్గం నాయకుడు. హురియత్ కాన్ఫరెన్స్ అంటే వేర్పాటువాద సంఘాల సమాఖ్య. ఈ సంస్థ మొదట్లో సమైక్యంగానే ఉండేది. కాశ్మీర్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలన్నది ఈ సమాఖ్య డిమాండ్. అయితే, ఇది సాధ్యమయ్యేది కాదని తెలుసుకున్న మీర్జా ఒమర్ ఫరూక్ వర్గం వేరు కుంపటి పెట్టుకుంది. 26 సాంఘిక, మత, రాజకీయ సంఘాలతో ఏర్పడిన ఈ సంస్థలో జమ్ముకాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జెకెఎల్ఎఫ్) చైర్మన్ యాసీన్ మాలిక్, ప్రస్తుతం పాక్ కేంద్రంగా పని చేస్తున్న జైష్ ఎ మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థ చైర్మన్ మసూద్ అజార్‌లు ప్రముఖ పాత్ర వహించారు. కేంద్రం ముందు డిమాండ్లు ఉంచి వీలైనన్ని ఎక్కువ కోర్కెలను సాధించుకోవాలన్న మితవాద వర్గం యత్నాలు ఫలించలేదు. మితవాద వర్గం నాయకులతో గతంలో వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డిఏ-1 ప్రభుత్వం, ఆ తర్వాత పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ఎన్ఎన్ వొహ్రా అనే అధికారిని కేంద్రం దూతగా పంపేవి.ఇప్పుడు ఆయనే కాశ్మీర్ గవర్నర్‌గా ఉన్నారు. ఆయనను యూపీఏ ప్రభుత్వమే నియమించింది. ప్రధానిగా నరేంద్రమోడీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత హురియత్ కాన్ఫరెన్స్ మితవాద వర్గం నాయకులను పట్టించుకోవడం లేదు. అందుకు కారణం హురియత్ కాన్ఫరెన్స్ అతివాద వర్గం నాయకుడు సయ్యద్ ఆలీ గిలానీ చెప్పినట్టు నడుచుకునే పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) అధికారంలో ఉండటమే. ఈ రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వైరం ఉంది. దీనిని ఆసరాగా చేసుకుని పూర్వపు కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం (యూపీఏ) కాశ్మీర్‌రాజకీయాలు నడిపేది. అప్పట్లో యూపీఏ అనుసరించిన వైఖరిని తీవ్రంగా విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన పయనిస్తోంది. మితవాద వర్గంతో సఖ్యతగా ఉన్నా, రాష్ట్రంలో ఉగ్రవాదం అంతం కావడం లేదు కనుక, ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెత చందంగా ఉగ్రవాదులకు సన్నిహితుడైన గిలానీ కే మోడీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. గిలానీకి సన్నిహితుడైన ప్రస్తుత ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ తండ్రి ముఫ్తీ మహ్మద్ సయీద్‌తో పొత్తు కుదుర్చుకుని ఆయన నేతృత్వంలో పీడీపీ, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడేందుకు మోడీ రెండున్నర ఏళ్ళ క్రితం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రాం మాధవ్ ఇది ఒక ప్రయోగం అని అప్పట్లో వ్యాఖ్యానించారు. ఈ ప్రయోగానికి సంఘ్ పరివార్ పెద్దల ఆశీస్సులు కూడా ఉన్నాయని ఆయన ప్రకటించారు. ఆయన సంఘ్ పరివార్ అధికార ప్రతినిధిగా చాలా కాలం పనిచేసి తర్వాత బీజేపీలో ప్రవేశించిన దృష్ట్యా ఆయన వ్యాఖ్య తిరుగులేనిదని అప్పుడే కాదు, ఇప్పటికీ చాలా మంది అభిప్రాయం. బీజేపీని దేశమంతటా విస్తరింపజేయడానికి ఆయన నైపుణ్యాన్నీ, చాకచక్యాన్నీ పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ఒడుపుగా వినియోగించుకుంటున్నారు. అదలా ఉంచితే, కాశ్మీర్‌లో మోడీ జరుపుతున్న ప్రయోగం ఫలించకపోగా బెడిసి కొట్టిందని రాజకీయ విశ్లేషకులు చాలా సందర్భాల్లో వ్యాఖ్యానించినా, వారి వ్యాఖ్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్ళాయో లేదో తెలియదు. ఒకవేళ వెళ్ళినా మెహబూబా ముఫ్తీ సామర్ధ్యాన్ని నిరూపించుకునేందుకు మరింత గడువు ఇవ్వాలని మోడీ నిర్ణయించుకుని ఉండవచ్చు. ముఫ్తీ మహ్మద్ సయీద్ పదవిలో ఉండగా, అస్తమించడంతో ఆయన కుమార్తె మెహబూబానే వారసురాలిగా ఎన్నుకున్నారు. ఆ పదవిని చేపట్టేందుకు చాలా కాలం తాత్సారం చేసి చివరికి ఆమె అంగీకరించారు. ముఖ్యమంత్రిగా ముఫ్తీ మహ్మద్ సయీద్ ఉన్నప్పుడు గిలానీ సలహాలు మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు మెహబూబాను ఆయన ఒత్తిడి చేస్తున్నారు. అటు గిలానీ ఒత్తిడినీ, ఇటు కేంద్రం అనుసరిస్తున్న వైఖరినీ తట్టుకోలేక మెహబూబా సతమతమవుతున్నారు. ఆమె మెతకతనాన్నీ, నిస్సహాయతనూ ఆసరాగాచేసుకుని గిలానీ విజృంభించారు. ఢిల్లీలోని పాక్ హై కమిషనర్ అబ్దుల్ బాసిత్‌తో నేరుగా సంభాషణలు జరపడం, ఆయన ఎప్పుడు పిలిస్తే అప్పుడు భేటీకి ఢిల్లీ వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అంటే, ఢిల్లీలో బాసిత్ చేస్తున్న పనినే శ్రీనగర్‌లో గిలానీ చేస్తున్నారు. ఆయనకు పాక్‌తో సన్నిహిత సంబంధాలున్నాయన్నది బహిరంగ రహస్యం.మెహబూబా గిలానీ చెప్పినట్టు నడుచుకుంటోందనీ, ఆయన మాటే శాసనంగా చెల్లుబాటు అవుతోందని బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రానికి ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీకి ఎన్నో సార్లు ఫిర్యాదు చేశారు. గిలానీ కాశ్మీర్‌లో సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కాంగ్రెస్, వామపక్షాల వారు ఆరోపించినా వాటిని ఎవరూ పట్టించుకోలేదు. కాశ్మీర్ సమస్యను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలనీ, అన్ని వర్గాలనూ కలుపుకుని పోవాలని కమలనాథులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తరచూ డిమాండ్ చేసేవారు. ఇప్పుడు వారు కూడా కాంగ్రెస్ దారిలోనే నడుస్తున్నారు. కాకపోతే కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)తో పొత్తుపెట్టుకుంటే, బీజేపీ పీడీపీతో పొత్తు కలిగి ఉంది.సయీద్ కొంత కాలం కాంగ్రెస్‌లో కొనసాగారు. కాశ్మీర్ రాజకీయాల్లో ఎన్సీ, పీడీపీలు కాంగ్రెస్, బీజేపీల మద్దతుతో వంతుల వారీగా అధికారంలో కొనసాగుతున్నాయి. అందు వల్ల రాష్ట్రంలో పరిస్థితి ముదరడానికి, ముఖ్యంగా ఉగ్రవాదులు విజృంభించడానికి ఈ రెం డు ప్రధాన జాతీయ పార్టీల ఓట్ల రాజకీయాలే కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చు. తిరుగులేని నేతగా కొనసాగుతున్న గిలానీ రాష్ట్రంలో హురియత్ కాన్ఫరెన్స్ కార్యక్రమాల పట్టికను తయారు చేసి దానిపై సంతకం చేశారు.ఆ కార్యక్రమాలు కాశ్మీర్‌కి సంబంధించినవైతే పేచీ లేదు. కాశ్మీర్ స్వాతంత్ర్య పోరాటం ముసుగులో ఉగ్రవాద కార్యకలాపాలను నడిపించిన బుర్హాన్ వనీ వర్ధంతి సందర్భంగా సభలూ, సమావేశాలను ఎక్కడెక్కడ నిర్వహించాలో ఆ పట్టికలో సవివరంగా ఉన్నా యి. అలాగే, ప్రత్యేక ప్రతిపత్తిని కాపాడుకునేందుకు కాశ్మీరీలు ఆందోళనా కార్యక్రమాలను చేపట్టా లన్న పిలుపూ ఉంది. కాశ్మీర్ స్వతంత్ర పోరాటానికి ఆర్థికంగానూ, ఇతర విధాలుగానూ ఎవరినుంచి మద్దతు వచ్చినా తీసుకోవాలని కూడా ఆ పట్టికలో ఉదహరించబడి ఉంది.ఈ క్రమంలోనే గిలానీ అల్లుడు నిర్వహించేసంస్థ ద్వారా ఉగ్రవాదులకు నిధులు అందుతున్నాయనే విషయాన్ని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు ఆయన నివాసాల్లో జరిపిన సోదాల్లో ఆధారాలు సేకరించారు. ఉగ్రవాదులకు గిలానీ అల్లుడు పాక్ నుంచి అందిన విరాళాలను అందిస్తున్నాడన్న నిర్ధారణకు ఎన్ఐ ఏ అధికారులు వచ్చారు. దీంతో గిలానీబండారం బయటపడింది. ఇంతకాలం ఆయనపై వచ్చిన ఆరోపణలు నిరాధారం కాదని తేలింది.ఈ నేపథ్యంలో గిలానీతో సన్నిహితంగా ఉన్న మెహబూబా రాజీనామా చేయాలన్న డిమాండ్ వచ్చింది. దీనిపై ప్రధాని మోడీ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

ఉద్దానం వైపు కొత్త పవనం



సంక్షేమ పథకాల పేరుతో కొత్త సంస్కృతి ప్రబలిపోవడం..దానికి కొంగొత్త నిర్వచనం ఇచ్చి ప్రజలను ఒక మూస పద్ధతికి అలవాటు చేయడం ఒక పరిపాటిగా మారిపోయిన నేపథ్యంలో ఉద్దా నంలో పవన్ కల్యాణ్ వేసిన అడుగు నిస్సందేహంగా ఒక కొత్త ఒరవడే. ఉద్దానం బాధితులు తొలిసారిగా పవన్ కల్యాణ్‌ని కలవడమే దీనంతటిలో ఒక మేలు మలుపుగా చెప్పాలి.

ఉద్దానం..అదొక విషాదం..కాని ఇప్పుడొక ఆశాకిరణం. ఊళ్లకు ఊళ్లు కిడ్నీ వ్యాధితో మంచమెక్కడం విషాదమైతే..దశాబ్దాల ఆ చీకటి రోజులు పోయి కొత్త వెలుగుల ఆశాకిరణాలు ప్రసరించడం శుభసూచకం. ఈ అంశం ఈనాటిది కాదు. ఎవ్వరికీ తెలీనిదీ కాదు. బాధితులు తమలో తాము కుంగిపోతూ..వ్యాధిని భరిస్తూ..ఇది తమ తలరాత అని సరిపెట్టుకుంటూ..మృత్యుగుహలోకి వెళ్లిపోవడం ఒక అలవాటుగా చేసుకున్న ఒక దుర్భర వాస్తవిక జీవన వైపరీత్యమిది. ఇంతకాలంగా.. ఇన్నేళ్లుగా ప్రభుత్వాలు వస్తున్నాయి..పోతున్నాయి..కాని ఉద్దానం ఏనాడూ ఒక ప్రధాన సమస్యగా తెరమీదికి రాలేకపోయింది. బాధితులు ఎవరికి వారు ఇతర రుగ్మతల రోగుల్లానే తమకు తోచిన రీతిలో..ఎవరి స్థాయిని బట్టి వారు ఆసుపత్రులకు వెళ్లి తాత్కాలిక ఉపశమనం కోసం ప్రయత్నించడం తప్పించి మరే విధంగానూ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకుని రాలేకపోయారు. బాధితులు బలహీనులైనప్పుడు ఎంతటి తీవ్ర అంశమైనా అది అంత తేలిగ్గా వెలుగులోకి రాలేదు. ఒకవేళ వచ్చినా దాని గొంతులో తీవ్రత ఉండదు. అడపాదడపా తీవ్రత ఉన్నా పాలకులకు అది వినిపించదు. ఇక్కడ స్థూలంగా జరిగింది ఇదే. ఉద్దానం విషాదం అంతర్జాతీయ వేదికల మీద ఒకటికి రెండుసార్లు చర్చకు నోచుకోవడమే పాక్షిక పరిష్కారంగా భావించొచ్చు. ఆతర్వాత జనసేనాధినేత పవన్ కల్యాణ్ రంగప్రవేశంతో అది కొత్త కోణాన్ని సంతరించుకుంది. అప్పటిదాకా ఆ సమస్య తెరమీదికి రాకపోవడానికి ఏమేమి అడ్డుగా ఉన్నాయో అవన్నీ తెర వెనక్కి వెళ్లి..ఆ సమస్యకు రావాల్సిన గొంతుక వచ్చింది. అది వినిపించాల్సిన రీతిలో ఎలుగెత్తి వినిపించింది. ఇదంతా పవన్ కల్యాణ్ రాకతోనే జరిగిందని చెప్పడానికి బహుశా ఎవ్వరూ అభ్యంతరపెట్టరు కూడా.

ప్రభుత్వాలు..పాలకులు సాధారణంగా తక్షణ ఉపశమన చర్యలకు ప్రాధాన్యమిస్తుంటారు. ఎంతటి తీవ్రమైన సమస్య అయినా దాన్ని సంక్షేమ కోణంలో చూడటం ఒక సర్వ సాధారణ ప్రక్రియగా స్థిరీకృతమైపోయింది. అదెలాగంటే.. ఉచిత బియ్యం పది కిలోలు ఇస్తుంటే ఇరవై కిలోలు ఇస్తామని ప్రకటిస్తారు. లేదా పింఛన్..అయిదొందలు ఉంటే వెయ్యి ఇస్తామంటారు. ప్రజానీకం ఇలాంటి సంప్రదాయ ఉపశమన రాయితీలకు అలవాటు పడిపోయినట్టు మనకు దశాబ్దాల చరిత్ర చెబుతున్నది. అనారోగ్య సమస్యలున్నా..అవన్నీ ఇరవై కిలోల బియ్యంతో.. వెయ్యి రూపాయల పెన్షన్‌తో పరిష్కారమైనట్టుగా భావించడం ఒక అలవాటుగా మారింది. వైద్య ఖర్చుల భారంలో ఈ రాయితీలు ఒక వెసులుబాటుగా మారిపోయాయి. ఇది ఎక్కడో ఒకచోట కాదు. దాదాపు దేశవ్యాప్తంగా ఉన్నదే. సంక్షేమ పథకాల పేరుతో కొత్త సంస్కృతి ప్రబలిపోవడం..దానికి కొంగొత్త నిర్వచనం ఇచ్చి ప్రజలను ఒక మూస పద్ధతికి అలవాటు చేయడం ఒక పరిపాటిగా మారిపోయిన నేపథ్యంలో ఉద్దా నంలో పవన్ కల్యాణ్ వేసిన అడుగు నిస్సందేహంగా ఒక కొత్త ఒరవడే. ఉద్దానం బాధితులు తొలిసారిగా పవన్ కల్యాణ్‌ని కలవడమే దీనంతటిలో ఒక మేలు మలుపుగా చెప్పాలి. దాంతో ఆయన ఉద్దానం వెళ్లడం..ఆతర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తదనంతర చర్యలు చేపట్టడం అందరికీ తెల్సిందే. కాని అది అంతటితో ఆగలేదు. ఇదే ఇక్కడి విశేషం. అది అక్కడితో ఆగిపోయి ఉంటే ఉద్దానం కిడ్నీ బాధితుల గోడు ఒక నిరంతర జీవన విషాదంగానే మిగిలిపోయి ఉండేది. ప్రభుత్వం పక్షం నుంచీ డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు.. వాటి సంఖ్య మరింతగా పెంచడం..ప్రభుత్వాసుపత్రుల్లో వీరికి మెరుగైన సేవలకు చర్యలు..వంటివి యుద్ధప్రాతిపదికన సాగాయి. కాని ఉద్దానాన్ని ఉద్ధరించే ఈ ప్రక్రియ ప్రభుత్వం వైపు నుంచి ఇలా సాగుతుండగా..పవన్ కల్యాణ్ వైపు నుంచి మరో కోణంలో సాగింది. అసలీ మహమ్మారిని కూకటివేళ్లతో పెకలించడమెలాగన్న దానిమీద ఆయన దృష్టి పెట్టారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సంబంధిత వైద్య నిపుణులతో ఆయన ఆమధ్య మాట్లాడి వచ్చారు. అందులో భాగంగానే హార్వర్డ్ డాక్టర్ల బృందం


ఉద్దానంలో రెండు రోజుల పాటు పర్యటించింది. బాధితులతో వారు నేరుగా మాట్లాడారు. వారి జీవన శైలిని అధ్యయనం చేశారు. ఇంకా పరిశోధించాల్సింది చాలా ఉంది. అక్కడి నేల, గాలి, నీరు..అంతా కలుషితమైందని మౌలికంగా ఒక అభిప్రాయం వ్యక్తం చేశారు. రోగులకు చికిత్స ఒక అంశమైతే..దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు నిరంతర పరిశోధనలు కొనసాగించడం మరో అంశం. ఈ రెండూ సమాంతరంగా జరగాల్సిన అవసరాన్ని ఆ డాక్టర్ల బృందం స్పష్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా భేషజాలకు పోకుండా హార్వర్డ్ డాక్టర్ల స్వేచ్ఛా పరిశోధనలకు అనువైన వాతావరణాన్ని కల్పించి.. సహకరించడం.. ఉద్దానం సమస్య శాశ్వత పరిష్కారం పట్ల దాని చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. అలాగే ఉద్దానం బాధిత కుటుంబాల పిల్లల్ని దత్తత తీసుకుని నవతరాన్ని ఆదుకోవాలన్న పవన్ కల్యాణ్ ప్రతిపాదనకు చంద్రబాబు సుముఖత వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం తరపున అయితే పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉంది. దీన్ని మొక్కుబడిగా కాకుండా ఒక సామాజిక ఆవశ్యకతగా భావించి చేయడం అత్యవసరం. అలాగే దత్తత బాధ్యతను ఒక్క ప్రభుత్వమే భుజానికెత్తుకోవడం కాకుండా...భావసారూప్యత కలిగిన వ్యక్తులను, సంస్థలను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తే ఆ ఫలితాలు మరింత బాగా రావచ్చు. రోగులకు మెరుగైన చికిత్స అందిండంతో బాటు వారికి మరిన్ని ఆర్థిక వెసులుబాట్లు కల్పించే ప్రక్రియ నుంచి వ్యాధి మూలాల మీద యుద్ధం చేసే సరికొత్త ప్రక్రియకు పవన్ కల్యాణ్ ఆద్యుడిగా నిలిచారు. కిడ్నీ వ్యాధితో పాటు ఫ్లోరైడ్ తదితర దేశవ్యాప్త దీర్ఘకాలిక సమస్యల మీద కొత్త పంథాలో అడుగులు వేయడానికి ఇది తొలి అడుగుగా చరిత్రలో నిలిచిపోతుంది. తద్వారా రాబోయే తరాలను రక్షించుకోవడా నికి ఆస్కారం ఉంటుంది. ఇక ఉద్దానం విషయంలో పవన్ కల్యాణ్ ఒక స్పష్టమైన విధానంతో ముందడుగేశారు. అందుకే ఆయన ఒకటికి పదిసార్లు దీన్ని మానవీయ కోణంలోనే చూద్దామని కోరారు. రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయడం ద్వారానే బాధితులకు న్యాయం జరుగుతుందని ఆయన భావించారు. అందులో భాగంగానే హార్వర్డ్ డాక్టర్ల బృందంతో పాటు తానూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిశారు. డాక్టర్లు తాము కనుగొన్న విషయాలను ఆయనతో పంచుకున్నారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అనడమే కాకుండా పవన్ కల్యాణ్ ఈ అంశం మీద చొరవ తీసుకుని దీన్ని ఇంతదాకా తెచ్చినందుకు ముఖ్యమంత్రి మనసారా కృతజ్ఞతలు చెపడం విశేషం. ఆయన్ని జీవన్‌దాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించడమూ సముచిత నిర్ణయంగా భావించాలి. పవన్ కల్యాణ్ ఒక రాజకీయ పార్టీకి అధినేతగా ఉన్నా...తానొక రాజకీయ నేతగానో లేక రాజకీయ పార్టీకి ప్రతినిధిగానో కాకుండా ఒక సామాజిక కార్యకర్తనన్న భావనతో ఆయన మాట్లాడటం సరికొత్త రాజకీయ సంస్కృతికి అద్దం పడుతున్నది. ఇలాంటి సంస్కృతి మరింతగా పెరిగితే అంతిమంగా ఇది బాధితులకు గరిష్ట ప్రయోజనం కలిగిస్తుంది. ఇదంతా ఒక ఎత్తయితే..పవన్ కల్యాణ్ తన రాజకీయ భావి కార్యాచరణను తాజాగా ఆవిష్కరించారు. అక్టోబరు నుంచి ఇక నేరుగా జనంలోకి వస్తానని ప్రకటించారు. జిల్లాలన్నీ పర్యటించి..ఉద్దానం సమస్యల్లాంటి సమస్యలను ఎక్కడికక్కడ తెలుసుకుని..వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తానని ప్రకటించారు. ఆ పర్యటన పాదయాత్ర అయినా..రోడ్ షోలైనా.. అందులోని లక్ష్యం..పరమార్థం మాత్రం ప్రజా సమస్యలేనని ఆయన చెప్పకనే చెప్పారు. ఇకపై ప్రజా సమస్యలపై జనసేన తరపున పోరాడతానని స్పష్టం చేయడం ద్వారా కొత్త సస్పెన్స్‌కి తెర లేపారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాక..ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో తేడా రావడం అనివార్యమవుతుంది. అప్పుడు ఆయనలోని మరో పవనం ఆవిష్కృతమవుతుంది!

-రాజారామ్మోహన్ రాయ్

స్వరాజ్య కాంక్ష రగిల్చిన ఉత్సవాలు

నేడు లోకమాన్యుని వర్ధంతి



స్వాతంత్ర్యోద్యమానికి మహాత్మా గాంధీ సారథ్యం వహించడానికి ముందే స్వరాజ్యం నా జన్మహక్కని నినదించిన లోకమాన్య బాలగంగాధర తిలక్ ప్రజలను ఉద్యమోన్ముఖులు చేయడానికి గణేష్ చతుర్ధి ఉత్సవాలను ఆలంబనగా చేసుకున్నారు. ప్రజల్లో దైవ భక్తి, దేశభక్తి, జాతీయ వాదం పెంపొందించేందుకు ఈ ఉత్సవాలు తోడ్పడ్డాయి. మహారాష్ట్రలో గణేశ ఉత్సవా లు తిలక్‌కి ముందే ప్రసిద్ధి చెందాయి. పీష్వా ల పాలనలో ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేవారు. గణపతి బప్పా మోరియా అనే నినాదం ఆనాడే ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రజల విశ్వాసాలు, నమ్మకాలను ఆధారంగా చేసుకునే వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించాలనీ, తద్వారా వారిని ఉద్యమోన్ముఖుల్ని చేయాలనీ ఆనాడు బాలగంగాధర్‌తిలక్ సంకల్పించారు. అది వజ్రసంకల్పమైంది. దైవభక్తి, దేశభక్తి రెండూ వేరు కావని ఆయన ప్రబోధించారు. తిలక్‌కి ముందే మహారాష్ట్రలో గణేశ ఉత్సవాలు ప్రారంభమైనా, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర వర్గాలు వేరుగా చీలిపోయి వాటిని నిర్వహించేవారు. దేవుని కృపకు అందరూ పాత్రులేనన్న ప్రబోధంతో తిలక్ ఈ ఉత్సవాల్లో గొప్ప సంస్కరణను తీసుకుని వచ్చారు. ప్రజల్లో ఐక్యతాభావాన్నీ, అందరం ఒకటేనన్న సోదరభావాన్ని పెంపొందించేందుకు వీటిని ఆయన ఉపయోగించుకున్నారు. దేవుని పెళ్ళికి అందరూ పెద్దలే అన్న సామెత చందంగా దేవుని ఉత్సవాల నిర్వహణకు అందరికీ అర్హత ఉందని ఆయన నిరూపించారు.

స్వాతంత్ర్యోద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావడానికి అదే నాంది అయింది. గణేశ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా ప్రజలను జాగృతం చేశారు. గణపతి బప్పా మోరియా నినాదం మాదిరిగానే స్వరాజ్యం నా జన్మహక్కు అనే నినాదం కూడా ప్రజల్లో వ్యాపింపజేయడానికి ఆయన ప్రయత్నించారు. ప్రజల భాగస్వామ్యం ఉన్న ఉద్యమాలు ఎక్కువ కాలం నిలుస్తాయి. ఎక్కువ వేగంతో వ్యా ప్తమవుతాయన్న ఉద్దేశంతోనే ఆయన వీటిని ప్రారంభించారు. బ్రిటిష్ పాలకులు అనుమానించేందుకు వీలు లేకుండానే స్వాతంత్ర్యోద్యమం వ్యాప్తి చెందింది. గణేశుడు అందరికీ దేవుడన్న తిలక్ నినాదం ప్రజలను బాగా ఆకట్టుకుంది. హిందువులందరినీ ఏకం చేయడానికి ఇదే మంచి మార్గమని ఆయన సంకల్పించారు. ఆ రోజుల్లో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వల్ల విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన వారు స్వదేశానికి రాగానే లౌకికవాదాన్ని గురించి ప్రచారం చేయడం ప్రారంభించారు. అలాంటి వారికి తిలక్ నిర్వహించే ఉత్సవాలు ఏకపక్షంగా తోచాయి. భారత్ అన్ని జాతులు, కులాలు, మతాలకు చెందినదనీ, అందరి అభిప్రాయాలు గౌరవించాలనే వాదం బయలుదేరింది. తిలక్ భావజాలాన్ని వ్యతిరేకించేవారంతా వేరయ్యారు.ఈ తరుణంలో మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ దక్షిణాఫ్రికాలో తెల్లదొరల జాత్యంహంకార ధోరణుల వల్ల అవమానాలకు గురి కావడంతో తెల్లదొరలపాలన అంతానికి ఏదో చేయాలనే సంకల్పంతో స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు. గాంధీజీ అనుసరిం చే విధానం అందరికీ నచ్చింది.అందరినీ కలుపుకుని పోతేనే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందన్న అభిప్రాయం స్థిరపడింది. హిందువులే కాదు,ఇతర మతాల వారినీ, వర్గాల వారినీ కలుపుకుని పోయేందుకు ఉద్యమాన్ని మరింత విస్తృత ప్రాతిపదికపై గాంధీజీ నిర్వహించారు.ఆ విధంగా స్వాతంత్ర్యోద్యమానికి ఆయన సారథి అయ్యారు.స్వరాజ్య సాధనతో జాతిపిత అయ్యారు.స్వాతంత్ర్య కాంక్షను ప్రజల్లో రగిలించిన బాలగంగాధర్ తిలక్,చిత్తరంజన్ దాస్ వంటి వారి సేవలూ, త్యాగాలు అనుపమానం.

-ఎపి స్వామి

పాఠకీయం

మంచి సినిమాలను నిర్మించాలి

సినిమాలు మానవ జీవన శైలిని విపరీతంగా ప్రభావితం చేస్తాయన్న విషయం తెలిసీ సినీ నిర్మాతలు, దర్శకులు చెడు ప్రభావం చూపించేలా చిత్రాలను నిర్మించడం దురదృష్టకరం. సినిమాలలో అశ్లీల దృశ్యాలు, అత్యంత భయానక హింసా ధోరణులు, విద్యార్థుల ప్రేమలు, ప్రేమలో విజయం సాధించడం కోసం ప్రాణాంతక పోటీలు, పోరాటాలు జరపడం, ఆత్మహత్యలకు పాల్పడటం వంటి దృశ్యాలు ఇటీవల ఎక్కువయ్యాయి. విపరీత మనస్తత్వంతో వికృత చేష్టలు చేసే పాత్రలను చొప్పిస్తున్నారు. వీటిని చూసి యువకులు, కౌమారంలోని విద్యార్థులు ఆ పాత్రల హావభావాలను అనుసరిస్తున్నారు. సినిమా టైటిల్స్ ద్వంద్వార్థాలతో, కుటుంబ సభ్యులతో పలకడానికే ఇబ్బందిగా ఉంటున్నాయి. సినీ హీరోలు, నిర్మాతలు పైరసీని ఆదుకోవాలనీ, చిత్ర పరిశ్రమని బతికించాలనీ వేడుకుంటున్నారే కానీ, ప్రేక్షకులకు మంచి ఉదాత్తమైన చిత్రాలను ఇవ్వడం లేదనే అంశాన్ని మరచి పోతున్నారు. దేశభక్తి, అహింస, సేవా తత్పరత, ఆధ్యాత్మికం, కళలు వంటి సమున్నత విలువలతో కూడిన ఉత్తమ చిత్రాలు నేటి సమాజానికి ఎంతో అవసరం. ప్రేమే ప్రపంచమన్నట్లూ, ప్రేమించకపోతే కక్షగట్టి భౌతిక దాడులకు దిగడం, హత్యలు చేయడం వంటివి యువ హృదయాలపై దుష్ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ విషయాన్ని గుర్తెరిగి సామాజిక స్పృహతో కూడిన చిత్రాలను నిర్మించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాల జిల్లా

భ్రూణ హత్యలు నిరోధించాలి

నవమాసాలు మోసి, పురుటి నొప్పులతో నరకాన్ని అనుభవించేసైతం మనకు జన్మనిచ్చిన త్యాగమయి, అమ్మ స్త్రీమూర్తి. స్త్రీ మూర్తుల త్యాగమే లేకపోతే మనమూ లేము. అటువంటి స్త్రీ మూర్తులను కడుపులో ఉండగానే చంపేయడం అతి క్రూరమైన ఆలోచన. సమాజం ముందడుగు వేస్తున్నా మానవులు మారకపోవడం శోచనీయం. అక్కడకూడా భ్రూణహత్యలు జరగడం శోచనీయం. ఇలాంటి దుర్ఘటనలను పూర్తిగా అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భ్రూణ హత్యలను సంపూర్ణంగా నిరోధించాలి. లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించాలి. భ్రూణ హత్యలనే పాపాలకు పాల్పడుకునే నరరూప రాక్షసులకు బుద్ధి చెప్పాలి.


-సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

నవజాత శిశువులకు రక్ష మిల్క్ బ్యాంక్స్

నేడు తల్లిపాల దినోత్సవం

అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి పాలను మించిన అమృతం లేదు. ఎన్నో వ్యాధులకు అవి చెక్ పెడతాయి. వివిధ కారణాల వల్ల శిశువులు తల్లి పాలకు నోచుకోవడం లేదు. ప్రసవ సమయంలో తల్లి చనిపోవడం లేదా.. పాలు రాకపోవడం దీనికి ఒక కారణం. దీన్ని దృష్టిలో పెట్టుకుని వెట్ నర్స్ పేరిట కొందరు బాలింతలను గతంలో వైద్యశాలల్లో నియమించేవారు. వారి పని తల్లి పాలు అవసరమైన శిశువులకు స్తన్యమివ్వడం. ఆ పనిచేయడాన్ని కూడా వారు అదృష్టంగా భావించేవారు. పుట్టగానే తల్లి మరణిస్తే కేర్‌కేర్‌మని ఏడ్చే చిన్నారులకు వారు ఆకలి తీర్చేవారు. కొన్ని వ్యాధులతో జన్మించిన వారికి సైతం స్తన్యమిచ్చి, ప్రాకృతికంగా వ్యాధుల బారిన పడకుండా కాపాడేవారు. ఇప్పుడు ప్రభుత్వాలు అందుకు మరింత ఆధునికమైన ఏర్పాట్లను చేస్తున్నాయి. బ్లడ్ బ్యాంకు తరహాలో చనుబాల కేంద్రాలను (బ్రెస్ట్ మిల్క్ బ్యాంకు) ఏర్పాటుచేస్తున్నారు. తెలుగు రాష్ట్రా లలో కేవలం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో మాత్రమే ఈ బ్యాంకు ఉంది. దేశవ్యాప్తంగా మొత్తం 15 ఇలాంటి బ్యాంకులు ఏర్పాటయ్యాయి. కొన్ని సందర్భాలలో చనుబాలను అవసరమైన ప్రాంతాలకు తరలించడానికి గ్రీన్ కారిడార్లను కూడా ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి.

న్యూఢిల్లీలోని జాతీయ క్యాపిటల్ ప్రాంతం(ఎన్‌సిఆర్)లో అమరా పేరుతో తొలి చనుబాల బ్యాంకు ఏర్పాటైంది. ఇక్కడ చనుబాలను దానం చేసేందుకు 21మంది దాతలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ప్రతి 10 నుంచి 15 రోజులకొకసారి వారు చనుబాలను దానం చేస్తుంటారు. ఇలా సేకరించిన చనుబాలను 1500 గ్రాముల కంటే తక్కువ బరువు లేదా 33 వారాల లోపు జన్మించిన శిశువులకు పట్టిస్తారు. రోగనిరోధన శక్తి అత్యధికంగా ఉండే చనుబాల వల్ల వారికి సత్వరం ఆరోగ్యం చేకూరుతుంది. చనుబాలను ద్రవ రూపంలో ఉన్న బంగారంగా భావిస్తారు.



ప్రమాదకర స్థితిలో ఉన్న శిశువులను రక్షించడానికి ఉపయోగపడే చనుబాలను అందించడానికి బాలింతలు ముందుకు రావాలని వైద్యులు పిలుపునిస్తున్నారు. నిర్ణీత గడువు కంటే ముందే జన్మిస్తున్న శిశువలు సంఖ్యలో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. 35 లక్షల 19వేల వందమంది ఏటా నెలలు నిండకముందే ప్రసవాలు జరుగుతున్నాయి. భారత్ తరవాత చైనా 11లక్షల 72వేల 300మందితోనూ, 7లక్షల 73వేల 600మందితో నైజీరియా, 7లక్షల 48వేల 100మందితో పాకిస్తాన్ ఉన్నాయి. ప్రీమెచ్యూర్ డెలివరీస్ అయ్యే టాప్ 10 దేశాలలో నాలుగు దేశాలు ఆసియాలో ఉన్నాయి. ఏటా లక్షలాది మంది శిశువులు తల్లి పాలు అందుబాటులో లేనందు వల్ల అనారోగ్యానికి గురికావడమో... కన్నుమూయడమో జరుగుతోంది. వీటినివారణకే బ్రెస్ట్ మిల్క్ బ్యాంకులు ఆవిష్కరించాయి. పిల్లలకి చనుబాలు ఇవ్వాలని అవగాహన కల్పించాల్సిన దశలోనే ఇంకా భారత్ ఉంది. వాటిని అధిగమించి, తల్లిపాలను సేకరించి, పరిరక్షించి, అవసరమైన శిశువులకు అందించడానికి చేసే ప్రయత్నాలు నిరంతరం సాగాలి.

రాజస్థాన్‌లోని భిల్వారా నుంచి అజ్మీర్‌కు గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటుచేశారు. కారణం 18 లీటర్ల చనుబాలను రవాణా చేయడం. ఈ రెండు నగరాల మధ్య ప్రయాణం నాలుగు గంటలు. గ్రీన్ కారిడార్ ఏర్పాటు వల్ల రెండు గంటల్లో అజ్మీర్‌కు చేరుకోగలిగారు. ఒక రిఫ్రిజిరేటర్లో ఉంచి పంపిన ఈ పాలను ఏడుగురు శిశువులకు అందించేందుకు ఇది ఉపయోగపడింది. సాధారణంగా అవయవాలను రవాణా చేయడానికి గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటుచేస్తారు. చనుబాలకూ ఈ రకమైన రవాణా సౌకర్యాన్ని ఏర్పాటుచేసి, రాజస్థాన్ చనుబాల ప్రాధాన్యతను చాటిచెప్పింది. రవాణా చేస్తున్న పాలు చెడిపోకుండా ఉండడానికి -20 డిగ్రీల ఉష్ణోగ్రతను వ్యానులోపల ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. భిల్వారా మిల్క్‌బ్యాంకులో 1503 యూనిట్ల పాలున్నాయి. ఒక్కొక్కటి 30మిల్లీలీటర్ల చొప్పున సురక్షితంగా ఉంచుతారు. అలాంటి 600 యూనిట్లను వ్యానులో అజ్మీర్‌కు పంపారు. రాజస్థాన్‌లో శిశు మరణాల సంఖ్య చాలా ఎక్కువ. భారత్‌లో వెయ్యికి 29మంది శిశువులు మరణిస్తుంటే.. రాజస్థాన్‌లో ఆ సఖ్య 35. తెలుగు రాష్ట్రా లలో ఈ సంఖ్య 62.

-కేవీఎస్

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు, రంగారెడ్డి జిల్లా

ఫారం-సి
(సెక్షన్ 11 క్రింద 10వ నిబంధనను అనుసరించి ఇవ్వబడినది)

ఫైల్ నెం. G1/3272/2017, గెజిట్ నెం. 23. **ప్రాథమిక ప్రకటన** తేది: 28-07-2017 తేది: 28-07-2017

హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ కొరకు మేడిపల్లి గ్రామము, యాచారం మండలము, రంగారెడ్డి జిల్లాలో 2088-03½ ఎకరముల భూమి అవసరమైనదిగా కలెక్టరు, రంగారెడ్డి జిల్లావారు భావించుచున్నారు. కావున రంగారెడ్డి జిల్లా, యాచారం మండలము, మేడిపల్లి గ్రామములోని పైన పేర్కొన్న సదరు ప్రాజెక్టు కొరకు దిగువ వివరించబడిన విధంగా గుర్తించిన ప్రాథమిక కొలతలు ఎ 213.13 గుంటలు ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణపు భూమి యొక్కభాగము భూసేకరణ క్రింద కలదని ప్రకటించడమైనది.

షెడ్యూలు

జిల్లా రంగారెడ్డి   మండలము యాచారం   గ్రామము మేడిపల్లి

క్రమసంఖ్య	సర్వే నెంబర్	భూమి స్వభావం పట్టా	రకం	విస్తీర్ణం ఎ.సె.	ఆసక్తి గల వ్యక్తుల పేర్లు చిరునామా	సరిహద్దులు సర్వే నెంబర్ ప్రకారం ఉ	ద	తూ	ప	చెట్లు రకం/సంఖ్య	నిర్మాణములు రకం/విస్తీర్ణం	
1	2	3		4	5	6				7	8	
1	126/అ	పట్టా	మెట్ట	1.22 1/2	సుదిరెడ్డి జగత్‌రెడ్డి తండ్రి యాదవరెడ్డి గ్రా॥ మేడిపల్లి	287, 288	131	123, 105	126	చింత-1	-	-
2	126/ఆ	పట్టా	మెట్ట	3.00	జనమోని సత్తమ్మ భర్త రాములు, ఆరెపల్లి జంగయ్య తండ్రి రాంచంద్రి గ్రా॥ మేడిపల్లి	287, 288	131	123, 105	126	-	-	-
3	126/ఇ	పట్టా	మెట్ట	3.00	ఆరెపల్లి యాదయ్య తండ్రి రాంచంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	287, 288	131	123, 105	126	-	-	-
4	128	పట్టా	మెట్ట	1.10 1/2	కె. నర్సింహారెడ్డి తండ్రి అచ్చిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 287	128 127	126	284	-	-	-
5	128	పట్టా	మెట్ట	2.09	కె. నర్సింహారెడ్డి తండ్రి అచ్చిరెడ్డి, రా॥ మసీద్, గ్రా॥ మేడిపల్లి	286 287	128 127	126	284	-	-	-
6	128/1	పట్టా	మెట్ట	3.19 1/2	కె. లక్ష్మారెడ్డి తండ్రి అచ్చిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 287	128 127	126	284	వేప-4 మామిడి-1	-	-
7	128/2	పట్టా	మెట్ట	3.19 1/2	విమల సాయి రెడ్డి తండ్రి మల్లా రెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 287	128 127	126	284	వేప-2 చింత-1	-	-
8	128/3	పట్టా	మెట్ట	1.05 1/2	ఏ. వెంకట్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 287	128 127	126	284	-	-	-
9	128/3	పట్టా	మెట్ట	2.14	రాం శ్రీనివాస్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 287	128 127	126	284	-	-	-
10	132/అ	పట్టా	మెట్ట	4.11	కాయల యాదమ్మ భర్త సర్వతాలు గ్రా॥ మేడిపల్లి	131	136, 103	104/1	133	-	-	-
11	132/ఆ	పట్టా	మెట్ట	2.10	కాయల నర్సింహా తండ్రి లక్ష్మయ్య గ్రా॥ మేడిపల్లి	131	136, 103	104/1	133	-	-	-
12	132/ఇ	పట్టా	మెట్ట	1.00	సుదిరెడ్డి సుభాష్ రెడ్డి, యెదుపుల రాములు, గోను రాములు గోను జంగయ్య గ్రా॥ మేడిపల్లి	131	136, 103	104/1	133	-	-	-
13	132/ఈ	పట్టా	మెట్ట	1.00	సుదిరెడ్డి వెంకట్ రెడ్డి యెదుపుల రాములు, గోను రాములు గోను జంగయ్య గ్రా॥ మేడిపల్లి	131	136, 103	104/1	133	-	-	-
14	132/ఉ	పట్టా	మెట్ట	1.00	సుదిరెడ్డి మాధవ రెడ్డి, యెదుపుల రాములు, గోను రాములు గోను జంగయ్య గ్రా॥ మేడిపల్లి	131	136, 103	104/1	133	-	-	-
15	132/ఊ	పట్టా	మెట్ట	1.00	సుదిరెడ్డి వెంకటమ్మ యెదుపుల రాములు, గోను రాములు గోను జంగయ్య గ్రా॥ మేడిపల్లి	131	136, 103	104/1	133	-	-	-
16	133/అ	పట్టా	మెట్ట	1.12	పోలె మహేందర్ తండ్రి రాములు గ్రా॥ మేడిపల్లి	131, 130	136	132	134, 135	-	-	-
17	133	పట్టా	మెట్ట	1.13	పోలె జంగయ్య తండ్రి పెద్దయ్య గ్రా॥ మేడిపల్లి	131, 130	136	132	134, 135	-	-	-
18	133	పట్టా	మెట్ట	1.13	పోలె రాములు తండ్రి లక్ష్మయ్య గ్రా॥ మేడిపల్లి	131, 130	136	132	134, 135	-	-	-
19	133/ఆ	పట్టా	మెట్ట	3.37	వెంకటరంగా రావు తండ్రి సత్యనారాయణ, పోలె పెద్దయ్య, పోలె లక్ష్మయ్య, మోతె ఇబ్రహీం గ్రా॥ మేడిపల్లి	131, 130	136	132	134, 135	-	-	-
20	135/అ	పట్టా	మెట్ట	1.29	మోతె యాదయ్య తండ్రి బీరప్ప గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	-	-	-
21	135/ఆ	పట్టా	మెట్ట	3.00	మోతె భాగ్యమ్మ భర్త యాదయ్య గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	-	-	-
22	135/ఆ/2	పట్టా	మెట్ట	2.20	పోలె రాములమ్మ భర్త లక్ష్మయ్య గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	-	-	-
23	135/ఇ	పట్టా	మెట్ట	1.00	కె. విజయలక్ష్మి భర్త నారాయణరెడ్డి గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	-	1 బోర్‌వెల్ ట్రాన్స్‌ఫార్మర్	-
24	135/ఇ/1	పట్టా	మెట్ట	1.00	ఏ. మీనాక్షి భర్త ఆనంద్‌కుమార్ గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	-	-	-
25	135/ఇ/2	పట్టా	మెట్ట	1.00	బిక్కి నాగలీల భర్త మల్లారెడ్డి గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	చింత-1	-	-
26	135/ఈ	పట్టా	మెట్ట	4.20	సుదిరెడ్డి నర్సింహారెడ్డి తండ్రి కిష్ట రెడ్డి గ్రా॥ మేడిపల్లి	134	137	136	131, 227	మామిడి-1	1 బోర్‌వెల్	-
27	136/అ	పట్టా	మెట్ట	2.25	మోతె ఇబ్రహీం తండ్రి ఎల్లయ్య గ్రా॥ మేడిపల్లి	133	137	103	135	-	-	-
28	136/ఇ	పట్టా	మెట్ట	2.25	పోలె యశోద గ్రా॥ మేడిపల్లి	133	137	103	135	-	-	-
29	263	పట్టా	మెట్ట	7.20	ఏ. సత్యనారాయణ తండ్రి శేషగిరిరావు, కోను చంద్రయ్య, కోను బాలయ్య, కోను బలరాం, కోను చంద్రయ్య తండ్రి వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	ఎలవ చెరువు	262 బుక్క చిన్నయ్య	272, 273 బొగ్గుల సాయిరెడ్డి	131 నాలాకి వగైరా శివారు	-	3 బోర్‌వెల్	-
30	263	పట్టా	మెట్ట	7.20	ఏ. శ్రీనివాసరావు తండ్రి శేషగిరిరావు, కోను చిన్నయ్య, కోను వెంకటమ్మ, కోను కొంగయ్య, కోను దూలయ్య, కోను ఎల్లయ్య, బుక్క చిన్నయ్య, బుక్క కిష్టయ్య, బుక్క మల్లయ్య గ్రా॥ మేడిపల్లి	ఎలవ చెరువు	262 బుక్క చిన్నయ్య	272, 273 బొగ్గుల సాయిరెడ్డి	131 నాలాకి వగైరా శివారు	మామిడి-3	4 బోర్‌వెల్	-
31	263	పట్టా	మెట్ట	0.39	ముత్యాల కృష్ణ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా॥ మేడిపల్లి	రోడ్	261, 262 బుక్క చిన్నయ్య	దొంత	బుక్క చిన్నయ్య (శ్రీనివాస్ రావు)	-	2 బోర్‌వెల్	-
32	276/అ	పట్టా	మెట్ట	5.27	పెంజమూరి నర్సమ్మ భర్త రామచంద్రారెడ్డి, పోలె లక్ష్మయ్య, పోలె పెద్దయ్య, పోలె జంగయ్య శివరాములు, యం. మైసయ్య (కేస్ పెండింగ్ ఎట్ హై కోర్టు) గ్రా॥ మేడిపల్లి	277	131, 227	131	275, 430	-	1 బోర్‌వెల్	-
33	276/ఆ	పట్టా	మెట్ట	5.28	పెంజమూరి రామచంద్రారెడ్డి తండ్రి బాలయ్య, పోలె లక్ష్మయ్య, పోలె పెద్దయ్య, పోలె జంగయ్య శివరాములు, యం. మైసయ్య (కేస్ పెండింగ్ ఎట్ హై కోర్టు) గ్రా॥ మేడిపల్లి	277	131, 227	131	275, 430	-	1 బోర్‌వెల్	-
34	278/అ	పట్టా	మెట్ట	5.00	మొగిలిమోని ఎల్లయ్య తండ్రి బయ్యన్న గ్రా॥ మేడిపల్లి	279, 280	430	131	274	-	-	-
35	278/ఆ	పట్టా	మెట్ట	5.00	మొగిలిమోని మల్లయ్య తండ్రి బయ్యన్న గ్రా॥ మేడిపల్లి	279, 280	430	131	274	-	-	-
36	278/ఇ	పట్టా	మెట్ట	1.34	అబ్దుల్ వహాబ్ తండ్రి మొహమ్మద్ అలీ, శివరాములు, మల్లయ్య గ్రా॥ మేడిపల్లి	279, 280	430	131	274	-	-	-
37	278/ఈ	పట్టా	మెట్ట	1.34	అబ్దుల్ రహిమాన్ భర్త గనిబేగం, నర్సాపురం శివరాములు తండ్రి సత్తయ్య గ్రా॥ మేడిపల్లి	279, 280	430	131	274	-	-	-
38	278/ఉ	పట్టా	మెట్ట	1.33	అబ్దుల్ రహీం తండ్రి మొహమ్మద్ అలీ, కుర్వ మల్లయ్య తండ్రి సత్తయ్య గ్రా॥ మేడిపల్లి	279, 280	430	131	274	-	-	-
39	279/అ	పట్టా	మెట్ట	3.13	కుమ్మరి సత్యనారాయణ తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	మొగిలి మోని సత్తయ్య	మల్లయ్య	కొత్త జంగయ్య	గొంది యాదవ రెడ్డి	మామిడి-1 చింత-1	-	-
40	279/ఆ	పట్టా	మెట్ట	3.13	కుమ్మరి బాలయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	మొగిలి మోని సత్తయ్య	మల్లయ్య	కొత్త జంగయ్య	గొంది యాదవ రెడ్డి		-	-
41	279/ఇ	పట్టా	మెట్ట	3.13	కుమ్మరి వెంకటయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	మొగిలి మోని సత్తయ్య	మల్లయ్య	కొత్త జంగయ్య	గొంది యాదవ రెడ్డి		-	-
42	279/ఈ	పట్టా	మెట్ట	4.36	జనమోని మల్లయ్య తండ్రి వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	మొగిలి మోని సత్తయ్య	మల్లయ్య	కొత్త జంగయ్య	గొంది యాదవ రెడ్డి		1 బోర్‌వెల్	-
43	281/అ	పట్టా	మెట్ట	0.35	కుమ్మరి సత్యనారాయణ తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	283	279	284	282	-	-	-
44	281/ఆ	పట్టా	మెట్ట	0.35	కుమ్మరి బాలయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	283	279	284	282	-	-	-
45	281/ఇ	పట్టా	మెట్ట	0.36	కుమ్మరి వెంకటయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	283	279	284	282	కొబ్బరి-4 వేప-5	1 బోర్‌వెల్	-
46	281/ఈ	పట్టా	మెట్ట	1.00	జనమోని మల్లయ్య తండ్రి వెంకయ్య గ్రా॥ మేడిపల్లి	283	279	284	282	-	-	-
47	281/ఉ/1	పట్టా	మెట్ట	0.22	పి. శ్రీరామచంద్రమూర్తి తండ్రి సత్యనారాయణ గ్రా॥ మేడిపల్లి	283	279	284	282	-	-	-
48	281/ఉ/2	పట్టా	మెట్ట	0.21	పి. సుధారాణి భర్త శ్రీరామచంద్రమూర్తి గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
49	281/ఊ/1	పట్టా	మెట్ట	0.21	పి. శ్రీరామచంద్రమూర్తి తండ్రి సత్యనారాయణ గ్రా॥ మేడిపల్లి	283	279	284	282	మామిడి 300, జామ-300, సపోటా-230, కొబ్బరి-4, చింత-2, వేప-25, టేకు-50	[illegible] రూం సిమెంట్ వాటర్ ట్యాంక్ ఫ్రెష్ పోర్క్ ఫ్రాగ్స్ ఫారం; విద్యుత్ [illegible] ఫారం [illegible]	50 చ.గ., 2 చ.గ., 1 చ.గ., 2 చ.గ., 6 ఎ.క.
50	281/ఊ/2	పట్టా	మెట్ట	0.22	పి. సుధారాణి భర్త శ్రీరామచంద్రమూర్తి గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
51	281/ఎ/1	పట్టా	మెట్ట	0.22	పి. శ్రీరామచంద్రమూర్తి తండ్రి సత్యనారాయణ గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
52	281/ఎ/2	పట్టా	మెట్ట	0.21	పి. సుధారాణి భర్త శ్రీరామచంద్రమూర్తి గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
53	281/ఏ	పట్టా	మెట్ట	0.28	పి. శ్రీరామచంద్రమూర్తి తండ్రి సత్యనారాయణ గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
54	281/ఏ/1	పట్టా	మెట్ట	0.28	పి. సుధారాణి భర్త శ్రీరామచంద్రమూర్తి గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
55	281/ఐ	పట్టా	మెట్ట	0.27	పి. శ్రీరామచంద్రమూర్తి తండ్రి సత్యనారాయణ గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
56	281/ఐ/1	పట్టా	మెట్ట	0.28	పి. సుధారాణి భర్త శ్రీరామచంద్రమూర్తి గ్రా॥ మేడిపల్లి	283	279	284	282			
57	282/అ	పట్టా	మెట్ట	0.38	కుసోరెడ్డి నారాయణ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
58	282/ఆ	పట్టా	మెట్ట	1.37	కుసోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
59	282/ఇ	పట్టా	మెట్ట	0.33	కుసోరెడ్డి మల్లారెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
60	282/ఈ	పట్టా	మెట్ట	0.34	కుసోరెడ్డి రాఘవరెడ్డి తండ్రి శివారెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
61	282/ఉ	పట్టా	మెట్ట	3.06	కుసోరెడ్డి యాదవ రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
62	282/ఊ	పట్టా	మెట్ట	1.38	కుసోరెడ్డి నర్సిరెడ్డి తండ్రి అచ్చిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
63	282/ఋ	పట్టా	మెట్ట	1.36	కుసోరెడ్డి నర్సమ్మ భర్త మల్లారెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
64	282/ౠ	పట్టా	మెట్ట	0.36	కుసోరెడ్డి మోహన్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా॥ మేడిపల్లి	429	430, 274	283, 281	430, 271, 272	-	-	-
65	283/అ	పట్టా	మెట్ట	0.02	కుమ్మరి సత్యనారాయణ తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
66	283/ఆ	పట్టా	మెట్ట	0.02	కుమ్మరి బాలయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
67	283/ఇ	పట్టా	మెట్ట	0.02	కుమ్మరి వెంకటయ్య తండ్రి జంగయ్య గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
68	283/ఈ	పట్టా	మెట్ట	0.20	బిక్కి జంగమ్మ భర్త కృష్ణారెడ్డి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
69	283/ఈ/1	పట్టా	మెట్ట	0.20	బిక్కి నర్సింలమ్మ భర్త కృష్ణారెడ్డి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	1 బోర్‌వెల్	-
70	283/ఉ	పట్టా	మెట్ట	4.19	బొద్దు లక్ష్మారెడ్డి తండ్రి సత్తిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
71	283/ఉ/1	పట్టా	మెట్ట	0.37	టి. రమావతి తండ్రి రామకృష్ణశర్మ గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	1 బోర్‌వెల్	-
72	283/ఉ/2	పట్టా	మెట్ట	0.38	టి. పద్మలత తండ్రి రమావతి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
73	283/ఉ/3	పట్టా	మెట్ట	2.35	కె. వెంకటేశ్వర్లు తండ్రి వెంకటశాస్త్రి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	1 బోర్‌వెల్	-
74	283/ఊ	పట్టా	మెట్ట	4.19	బొద్దు దేవేందర్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	కొబ్బరి-2	2 బోర్‌వెల్	-
75	283/ఊ/1	పట్టా	మెట్ట	0.38	టి. రమావతి తండ్రి రామకృష్ణశర్మ గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
76	283/ఊ/2	పట్టా	మెట్ట	0.37	టి. పద్మలత భర్త రమావతి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
77	283/ఊ/3	పట్టా	మెట్ట	2.35	కె. వెంకటేశ్వర్లు తండ్రి వెంకటశాస్త్రి గ్రా॥ మేడిపల్లి	428	281	284	282	-	-	-
78	285	పట్టా	మెట్ట	0.36	వెంకటరంగారావు తండ్రి సత్యనారాయణ గ్రా॥ మేడిపల్లి	426 427	284	286	428	-	-	-
79	285/అ	పట్టా	మెట్ట	7.23	ఏల నర్సింహా తండ్రి పెంటయ్య గ్రా॥ మేడిపల్లి	426 427	284	286	428	-	-	-
80	285/ఆ	పట్టా	మెట్ట	4.12	ఆరెపల్లి సత్తయ్య తండ్రి రాంచంద్రయ్య గ్రా॥ మేడిపల్లి	426 427	284	286	428	-	-	-
81	286/అ	పట్టా	మెట్ట	4.05	వద్ద యశోద భర్త యాదయ్య, కర్రె రవీందర్ తండ్రి ఎల్లయ్య గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
82	286/ఆ	పట్టా	మెట్ట	1.01	కె. బ్రహ్మాచారి తండ్రి విశ్వనాథం గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
83	286/ఆ/1	పట్టా	మెట్ట	1.01	కె. జంగాచారి తండ్రి విశ్వనాథం గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
84	286/ఆ/2	పట్టా	మెట్ట	1.01	కె. గోవర్ధనచారి తండ్రి విశ్వనాథం గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
85	286/ఆ/3	పట్టా	మెట్ట	1.01	కె. పాండురంగాచారి తండ్రి విశ్వనాథం గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	1 బోర్‌వెల్	-
86	286/ఆ/4	పట్టా	మెట్ట	1.00	కె. శ్రీనివాసచారి తండ్రి విశ్వనాథం గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
87	286/ఇ	పట్టా	మెట్ట	5.04	వద్ద రాజమ్మ భర్త కృష్ణయ్య, వద్ద రాజమ్మ, కర్రె వేణుగోపాల్ తండ్రి అంజయ్య గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
88	286/ఈ	పట్టా	మెట్ట	3.06	వద్ద బలరాం తండ్రి శివరాములు గ్రా॥ మేడిపల్లి	426 292	128	291 287	285	-	-	-
89	287/అ	పట్టా	మెట్ట	0.20	ఏ. సాయిరెడ్డి తండ్రి మల్లారెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 291	128	288	286	-	-	-
90	287/ఆ	పట్టా	మెట్ట	0.39	కె. నర్సింహారెడ్డి లక్ష్మారెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 291	128	288	286	-	-	-
91	287/ఇ	పట్టా	మెట్ట	0.20	ఏ. వెంకట్ రెడ్డి గ్రా॥ మేడిపల్లి	286 291	128	288	286	-	-	-
92	291/ఇ	పట్టా	మెట్ట	0.20	అబ్దుల్ ముఖ్తార్@ గులాం నజీర్ అలీ తండ్రి గులాం నబీ, గులాం నజీర్ అలీ గ్రా॥ మేడిపల్లి	292	287 288	293	286	-	-	-
93	291/ఇ/1	పట్టా	మెట్ట	0.21	గులాం ఆసిఫ్ తండ్రి గులాం రసూల్ గ్రా॥ మేడిపల్లి	292	287 288	293	286	-	-	-
94	291	పట్టా	మెట్ట	0.17	గులాం నబీ తండ్రి మోహియుద్దీన్ గ్రా॥ మేడిపల్లి	292	287 288	293	286	-	-	-
95	292/అ	పట్టా	మెట్ట	2.00	బి. శ్రీనివాసరావు తండ్రి సుదర్శన్ రావు పెద్దల సాయి ఆదిత్య గ్రా॥ మేడిపల్లి	337	291 286	293	426	-	-	-
96	292/ఆ	పట్టా	మెట్ట	2.01	బి. లక్ష్మారావు తండ్రి శ్రీనివాసరావు పెద్దల సాయి ఆదిత్య గ్రా॥ మేడిపల్లి	337	291 286	293	426	-	-	-
97	292/ఉ	పట్టా	మెట్ట	1.00	గులాం అబ్దుల్ ముఖ్తార్@ గులాం నజీర్ అలీ తండ్రి గులాం నబీ, గులాం నజీర్ అలీ గ్రా॥ మేడిపల్లి	337	291 286	293	426	-	-	-
98	292/ఉ-1	పట్టా	మెట్ట	1.01	గులాం ఆసిఫ్ తండ్రి గులాం రసూల్ గ్రా॥ మేడిపల్లి	337	291 286	293	426	-	-	-
99	293/అ	పట్టా	మెట్ట	1.18	వెంకటరంగా రావు తండ్రి సత్యనారాయణ, గులాం నజీర్ అలీ, గులాం ఆసిఫ్, కుమ్మరి నారయ్య, కుమ్మరి మల్లయ్య తండ్రి నారయ్య గ్రా॥ మేడిపల్లి	292	287 288	310	291	మామిడి-2	-	-
100	293/ఆ	పట్టా	మెట్ట	1.17	వెంకటరంగా రావు తండ్రి సత్యనారాయణ, గులాం నజీర్ అలీ, గులాం ఆసిఫ్, కుమ్మరి నారయ్య, కుమ్మరి మల్లయ్య తండ్రి నారయ్య గ్రా॥ మేడిపల్లి	292	287 288	310	291	చింత-2	-	-
101	293/ఇ	పట్టా	మెట్ట	1.17	గులాం అబ్దుల్ ముఖ్తార్@ గులాం నజీర్ అలీ తండ్రి గులాం నబీ, గులాం నజీర్అలీ గ్రా॥ మేడిపల్లి	292	287 288	310	291	-	1 బోర్‌వెల్	-
102	293/ఇ/1	పట్టా	మెట్ట	1.17	గులాం ఆసిఫ్ తండ్రి గులాం రసూల్ గ్రా॥ మేడిపల్లి	292	287 288	310	291	-	1 బోర్‌వెల్	-
103	429	పట్టా	మెట్ట	4.11	బిక్కి జంగమ్మ భర్త కృష్ణారెడ్డి గ్రా॥ మేడిపల్లి	408	282	428	430	కొబ్బరి-3	1 బోర్‌వెల్	-
104	429/అ	పట్టా	మెట్ట	4.11	బిక్కి నర్సింలమ్మ భర్త కృష్ణారెడ్డి గ్రా॥ మేడిపల్లి	408	282	428	430	కొబ్బరి-3	1 బోర్‌వెల్	-

మొత్తం 213.13

భూసేకరణలో పారదర్శకత న్యాయబద్ధమైన నష్టపరిహారం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్రప్రభుత్వ చట్టం 30/2013)లోని సెక్షన్11(1) క్రింద మరియు సవరించిన న్యాయబద్ధమైన నష్టపరిహారం మరియు భూసేకరణలో పారదర్శకత, రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ప్రకారం ఆసక్తి గల వ్యక్తులందరికీ తెలియ చేయడమైనది.

సేకరణ భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయములో అందుబాటులో ఉండును. ఆసక్తి గల వ్యక్తులెవరైనను ప్రభుత్వ పనిదినములలో మరియు పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్, రంగారెడ్డి జిల్లాగారు చట్టంలో సెక్షన్ 12 ప్రకారం కల్పించిన మరియు పేర్కొన్నట్లుగా వారి విధిని నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర పనులు అనగా భూమి సర్వే భూమి పరిశీలన కొరకు భూమి పొరలను త్రవ్వుటకు మరియు సంబంధిత పనులు చేయుటకు కావలసిన అన్ని చర్యలు నిర్వహించుటకు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా గారిని నియమించినారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద కలెక్టరు గారి ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు స్థలములో ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏవిధి లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు/లేదా ఏవిధి తాకట్టు రుణభారాలను చేయరాదు.

భూసేకరణ సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా ముందు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 (అరవై రోజులు)లోపు ఆసక్తిగల వ్యక్తులు దాఖలు చేసుకోవచ్చును.

తహసీల్దారు, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా.   భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి   జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి   జిల్లా కలెక్టర్ రంగారెడ్డి

మిగులు విద్యుత్‌కు సరళ ఒప్పందాలు

- దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల నిర్ణయం • పరస్పర అంగీకారానికి నిర్ణయం • ఇక క్షణాల్లో లోటు విద్యుత్ భర్తీ • త్వరలో ముసాయిదా రూపకల్పన • తెలంగాణ చొరవతో వార్ధా లైన్ సాధ్యం • దేశానికే దక్షిణాది రాష్ట్రాలు ఆదర్శం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా దాన్ని అవసరమైన రాష్ట్రం తక్షణం అందిపుచ్చుకునే విధంగా సరళమైన పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలు నిర్ణయించాయి. మిగులు, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాలు రెండింటికీ ప్రయోజనం కలిగే విధంగా ఒప్పందం ఉండాలని నిర్ణయించిన విద్యుత్ సంస్థలు ఇందుకు అవసరమైన విధి విధానాలు రూపొందించుకోవడా నికి ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా నియమించాయి. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ , సరఫరా తదితర అంశాల్లో పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించాయి.

సోమవారం విద్యుత్ సౌధలో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ (ఎస్ఆర్‌పీసీ) సమావేశం జరిగింది. ఎస్ఆర్‌పీసీ అధ్యక్షుడు డి.ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యకార్యదర్శి ఎస్.ఆర్. భట్‌తోపాటు కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ పంపిణీకోసం చేసుకోవాల్సిన ఒప్పందాల అవసరం, వాటివల్ల కలిగే ప్రయోజనాలను ఎస్ఆర్‌పీసీ ఛైర్మన్ ప్రభాకర్ రావు ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం పరిశీలిస్తే మిగులు విద్యుత్ ఉన్న వారు దాన్ని ఇతర రాష్ట్రాలకు అమ్మాలన్నా, విద్యుత్ లోటు ఉన్న రాష్ట్రాలు ఎవరివద్దనుంచైనా కొనాలన్నా పవర్ ఎక్స్ఛేంజ్ ద్వారానే లావాదేవీలు నడవాలి. ఒక రోజు ముందుగానే సమాచారం ఆందచేయాలి. మిగులు ఏర్పడిన వెంటనే ఆ విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో విక్రయించటం కుదరదు. అందుకు కొంత సమయం పడుతుంది. లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రం కూడా వెంటనే విద్యుత్‌ను పొందే అవకాశం లేదు. ఒకరోజు ముందుగానే విద్యుత్ డిమాండ్‌ను అంచనావేసి విద్యుత్‌ను కొనుగోలు చేయాలి. ఈ విధానం వల్ల ఇబ్బందులు ఏర్పడడటమే కాకుండా విద్యుత్ సంస్థలకు నష్టాలు కూడా వస్తున్నాయి. ముందస్తు అంచనాలు కొన్నిసార్లు వాస్తవరూపం దాల్చడంలేదు. సమయానికి మిగులు విద్యుత్ కొనేవారు లేకపోవడంతో ఉత్పత్తి కేంద్రాలను బ్యాక్‌డౌన్ చేసుకోవాల్సి వస్తోంది. బ్యాక్‌డౌన్ చేసినప్పటికీ పీపీఏ ప్రకారం ఫిక్స్‌డ్ చార్జీలు చెల్లించాల్సివస్తోంది. దీనివల్ల విద్యుత్ సంస్థలకు నష్టం వాటిల్లుతుంది.

కొత్త ఒప్పందాల వల్ల లాభాలు

ఇబ్బందులు, నష్టాలు నివారించుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలు ఇకపై పరస్పర ఒప్పందానికి వస్తాయి. దీని ప్రకారం దక్షిణాదిలోని ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా, లోటు ఉన్నా, దక్షిణాది లోడ్ డిస్పాచింగ్ సెంటర్ (ఎస్ఆర్ఎల్‌డీసీ)కు సమాచారం ఇవ్వాలి. ఈ రెండు రాష్ట్రాలు దక్షిణాది లోడ్ డిస్పాచింగ్ సెంటర్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఈ సెంటర్ విద్యుత్ లోటు ఉన్న రాష్ట్రానికి మిగులు రాష్ట్రం నుంచి విద్యుత్ అందిస్తుంది. ఈ ప్రక్రియ అంతా కేవలం ఆన్‌లైన్ ద్వారా నిమిషాల్లోనే జరిగిపోతుంది. దీనివల్ల ఏ క్షణంలో విద్యుత్ డిమాండ్ తగ్గినా, పెరిగినా దానికి అనుగుణంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరపవచ్చు. కొనుగోళ్లకు సంబంధించి ఎప్పటికపుడు విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం లేకుండా, ఒకేసారి దక్షిణాది రాష్ట్రాలన్నీ పరస్పర ఒప్పందం చేసుకొంటాయి. దీని ప్రకారం దక్షిణాది రాష్ట్రాల్లో ఎవరికి మిగులు విద్యుత్ అందు బాటులో ఉన్నా, ఆ కరెంట్‌ను లోటు ఉన్న దక్షిణాది రాష్ట్రానికి అందిస్తారు. మిగులు, లోటుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పకపుడు పరస్పరం అందించుకోవడానికి వెంటనే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయటంతోపాటు, ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తాయి. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ నిర్ణయించే రేట్లు ఈ విద్యుత్ క్రయ, విక్రయాలకు వర్తిస్తాయి.

అమోదం తెలిపిన రాష్ట్రాలివే

అన్ని రాష్ట్రాలకు ప్రయోజకరంగా ఉండటంతోపాటు, ఇబ్బందులను సత్వరం తొలగించే వెసులుబాటు కలిగిన ఈ ఒప్పందం పట్ల ఎస్ఆర్‌పీసి సభ్య రాష్ట్రాలన్ని తమ ఆమోదం తెలిపాయి. ఇందుకు సంబంధించిన ప్రాథమిక ముసాయిదాను అంగీకరించాయి. ఒప్పదం తుది ముసాయిదా తయారుచేయడానికి, విధి విధానాల రూపకల్పనకు సభ్యకార్యదర్శి భట్ నాయకత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమి టీలో సభ్య రాష్ట్రాల ప్రతినిధులుంటారు. వీరు ఒప్పందం ఎలా ఎండాలి? విధి విధానాలు ఎలా ఉండాలి? అనే అంశాలపై చర్చలు జరిపి తుది ముసాయిదాను రూపొందిస్తారు. వచ్చేనెల 20న కేరళలో మరో మారు సమవేశమై తుదిముసాయిదాపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. ఈ ఒప్పందం ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే యావత్ దేశానికే దక్షిణాది రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచినట్టవుతుందని ఎస్ ఆర్‌పీసీ ఛైర్మన్ ప్రభాకర్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలు ఈ ఒప్పందం పట్ల సానుకూలత తెలపటం పట్ల సభ్యరాష్ట్రాలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగం ప్రగతిని వివరిం చారు. రాష్ట్రం ఏర్పడేనాటికి తీవ్రవిద్యుత్ సంక్షోభం ఉండేదని, ఇపుడు మిగులు దిశగా తెలంగాణ అడుగులు వేస్తోందని వెల్ల డించారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇవ్వబోతున్నామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ విద్యుత్ రంగాల పరిస్థితి ఇపుడు పూర్తిగా మారిపోయిందని, ముఖ్యమంత్రి చొరవవల్లనే ఇంతటి ప్రగతి సాధ్యపడిందని ప్రభాకర్‌రావు తెలిపారు.

తెలంగాణ చొరవ దక్షిణాదికి ఎంతో మేలు:భట్

ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వార్ధా లైన్ నిర్మించడానికి తెలంగాణ చూపిన చొరవ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎం తో మేలు కలిగిందని ఎస్ఆర్‌పీసీ సభ్యకార్యదర్శి భట్ పేర్కొన్నారు. ఈ లైన్ వల్ల దేశంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా విద్యుత్ అందిపుచ్చుకోవడం సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ విద్యుత్ రంగం మూడేళ్లలోనే అద్భుత ప్రగతిని సాధించిందం టూ ప్రశంసించారు. దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ సమావే శంలో కర్నాటక ట్రాన్స్‌కో ఎండీ జావేద్ అక్తర్, కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు సీఎండీ డాక్టర్ కె.ఎలంగోపన్, తమిళనాడు ట్రాన్స్‌కో ఎం డీ ఎస్.షణ్ముగం, ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్ నాగరాజు స్వామి, కర్నాటర్ పవర్ కంపెనీ ఎండి కుమార్, సదరన్ రీజియన్ లోడ్ డిస్పాచ్ సెంటర్ జీఎం అంబునేసన్, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు రఘుమారెడ్డి, గోపాల్ రావు, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీలో భారత్‌దే అగ్రస్థానం

- సింబయోసిస్ వర్సిటీ కార్యక్రమంలో డొనాల్డ్ జఫ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, భారత యువత ఐటి నిపుణులు అనేక దేశాల్లో సర్వీసులు అందిస్తున్నారని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ డొనాల్డ్ జఫ్ ములిగన్ అన్నారు. ఐటి రంగంలో ప్రపంచ గుర్తింపు పొందిన భారత్ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అనేక ఆవిష్కరణలకు తెర తీసిందని, ఇప్పుడు పరిశోధనా రంగం కూడా భారీగా విస్తరిస్తోందని ఆయనన్నారు. సింబయోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్‌లో సోమవారం జరిగిన ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ డే ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డొనాల్డ్ మాట్లాడుతూ, అమెరికా, భారత్ అనేక రంగాల్లో పరస్పర అవగాహన కలిగి ఉన్నాయని, ఆలోచనలు, విజ్ఞానాన్ని పంచుకుంటూ సహకరించుకుంటు న్నాయని ఆయనన్నారు. అనేక రంగాల్లో టెక్నాలజీ ఎంతో వేగంగా మారుతోందని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువత తగు నైపుణ్యాన్ని మరింత పెంచుకో వాలని ఆయన సూచించారు.

వర్సిటీ వేదికగా బాటలు: రవీంద్రమోడీ

ఫ్యాప్సీ మాజీ ఛైర్మన్, హైదరాబాద్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రమోడీ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలను వేదికగా ఎంచుకుని యువత రాణించాలని అన్నారు. నాయకులుగా, నిపుణులు, మేనేజర్లు, శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు యూనివర్సిటీలే కేంద్ర బిందువులని ఆయనన్నారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ మీర్జా అలీబేగ్ స్వాగతం పలుకగా, డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ జైన్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీకి అంబుడ్స్‌మెన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలోని సామాజిక తనిఖీలో జిల్లాలకు అంబుడ్స్‌మెన్‌తో పాటు పరిశీలకుల నియామకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్నది. ఈ మేరకు సోమవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అంబుడ్స్‌మెన్ వ్యవస్థను నియమించేందుకు ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఛైర్మన్‌గా, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నుంచి ఒక ప్రతినిధి సభ్యులుగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన పౌరసంఘాల ప్రతినిధి సభ్యులుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీ జిల్లాలో అంబుడ్స్‌మెన్ వ్యవస్థకు నియామకాలను చేపట్టాలని పేర్కొన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థికి రెండేళ్ల కాల పరిమితి విధించాలని ఉత్తర్వుల్లో వెల్లడించారు. అంతేకాకుండా ఒక్క సమావేశానికి రూ.1000లు చొప్పున నెలకు రూ.20వేలు మించకుండా గౌరవవేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

లౌకికవాదానికి పెనుప్రమాదం

- సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి



హైదరాబాద్,ఆంధ్రప్రభ : మతోన్మాద శక్తుల వల్ల దేశంలో లౌకిక వాదానికి పెను ప్రమాదం ఏర్పడిందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. లౌకిక వాదాన్ని రక్షించడానికి దేశ వ్యాప్తంగా పోరాటాలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్దూమ్ భవన్‌లో సోమవారం తెలంగాణ సీపీఐ జిల్లా కార్యదర్శులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరై సురవరం మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆయన విమర్శించారు. బీహార్ ప్రజలు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా తీర్పునిస్తే.. నితీష్‌ను రాజీనామా చేయించి తమ కూటమి వైపు బీజేపీ తిప్పుకోవడం దుర్మార్గమన్నారు. రాజ్యసభ సీటు కోసం గుజరాత్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీలో చేర్చుకుంటున్నారని ఆయన విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి- సామాజిక న్యాయం ' మంగళవారం రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో సీపీఐ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, గుండా మల్లేష్, ఈర్ల నరసింహా, పశ్యపద్మ, బాలమల్లేష్, టి. శ్రీనివాస్, యాదిరెడ్డితో పాటు వివిధ జిల్లాల కార్యదర్శులు హాజరయ్యారు.


ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం

వర్ని, కెఎన్ఎన్ : నిజామాబాద్ జిల్లా వర్ని మండలం తగిలేపల్లి గ్రామానికి చెందిన ఆరేళ్ల చిన్నారి బాలికపై మహేష్ అనే యువకుడు అత్యాచారానికి పాల్పడినట్లు రుద్రూరు సిఐ శేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. బాలికకడుపునొప్పితో బాధపడుతు తల్లి తండ్రులకు తెలియచేయడంతో విషయం వెలుగులోకి వచ్చిందని. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా సంఘటన వివరాలు తెలిసినట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.





సెన్సెక్స్	నిఫ్టీ	క్రూడ్
పాయింట్లు	పాయింట్లు	రూ.
32,514.94	10,077.10	3,175.00
205.06	62.10	16.00
0.63% (+)	0.63% (+)	0.50% (-)





జీఎస్టీకి నెల..

వ్యాపారాలు సంక్లిష్టం



- వివిధ రకాల నిబంధనలు
- పలు రకాల అమ్మకపు పన్నులు
- ధర నిర్ణయించలేక తలపట్టుకొంటున్న కంపెనీలు

హైదరాబాద్ : కేంద్రంలోని అధికార ఎన్‌డీఏ నేతృత్వంలోని భారతీయ జనతాపార్టీ (బీజేపీ) స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతి పెద్ద ఆర్థిక సంస్కరణ వస్తు, సేవల పన్ను (జీఎస్‌టి) శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఏకపన్ను వ్యవస్థ కిందికి తీసుకొచ్చింది. రెండు ట్రిలియన్ డాలర్ల భారత ఆర్థిక వ్యవస్థలో కంపెనీలు సులభతరం వ్యాపారం చేసుకోవడానికి, రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఎత్తివేసింది. ఇవన్నీ అమల్లోకి వచ్చి సరిగ్గా మంగళవారం నాటికి నెల రోజులవుతుంది. ఈ నెల రోజుల్లో వ్యాపారస్తుల పరిస్థితి ఏమిటి? అంటే గతంలో కంటే వ్యాపారాలు మరింత సంక్లిష్టంగా మారిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు.

కొత్త జీఎస్టిలో వివిధ రకాల నిబంధనలు.. వివిధ రకాల పన్ను శ్లాబ్‌లతో జూన్ 30 అర్ధరాత్రి నుంచి ప్రభుత్వం అట్టహాసంగా అమల్లోకి తెచ్చింది. ఇక కంపెనీలు చెప్పేది ఏమిటంటే సంక్లిష్టమైన పన్ను వ్యవస్థ వల్ల తమ ప్రాడక్టులకు ఎలా ధర నిర్ణయించాలో అర్థం కావడం లేదని చెబుతున్నారు. జీఎస్టిలో ప్రభుత్వం నాలుగు రకాల పన్ను రేట్లను 5 నుంచి 28 శాతం వరకు నిర్ణయించింది. దీంతో అమ్మకాలు తగ్గాయి. వృద్ధిరేటుకు ఆటంకం కలిగింది. అదే సమయంలో రాబోయే నెలలో ప్రభుత్వానికి రెవెన్యూ కూడా తగ్గుతుంది. ఇక్కడ ఒక్క ఉదాహరణను చూద్దాం... ఎయిర్‌లైన్స్ విషయానికి వస్తే ప్రీమియం ఎకనమీకి సీట్లకు ఎకనమీ లేదా బిజినెస్‌క్లాస్ మాదరిగా పన్ను విధించాలా వద్దా అనే దానిపై సందిగ్ధం నెలకొంది. ఇక్కడ రేట్లు 5 నుంచి 12 శాతం మధ్యలో ఉన్నాయి. అలానే ఆటో రిపేర్ షాపుల్లో కూడా ఇలాంటి సందిగ్ధత నెలకొంది. వివిధ రకాల పనులకు జీఎస్టిలో వివిధ రేట్లను సూచించింది. దీంతో రిపేర్ షాప్‌ల వారు చార్జీలను అధికంగా వసూలు చేయడమో లేదా వాస్తవం కంటే తక్కువ వసూలు చేయడమో చేస్తున్నారని ఢిల్లీలో వర్క్‌షాపును నిర్వహిస్తున్న వ్యక్తి చెప్పారు. ఇక కంప్యూటర్లు తయారు చేసే కంపెనీలు హెచ్‌పీ ఐఎన్‌సీ విషయానికి వస్తే లాప్‌టాప్‌లను మార్కెటింగ్ చేస్తోంది. చిన్న వ్యాపారులకు కొత్త పన్నుపై అవగాహన కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తోంది వీరు కూడా జీఎస్టిపై మరింత స్పష్టత ఇవ్వండని కోరుతున్నారు. కొత్త జీఎస్టి ప్రకారం చూస్తే డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌లపై 18 శాతం పన్ను విధిస్తుండగా.. వివిధ రకాల ప్రింటర్స్, మానిటర్లపై 28 శాతం పన్ను విధిస్తున్నారు. కంప్యూటర్ మానిటర్లు, సీపీయులు ఇతర విడిభాగాల విదేశాల నుంచి సింగిల్ యూనిట్‌గా దిగుమతి అవుతున్నాయి. దీనిపై 18 శాతం పన్ను విధించాలా లేక 28 శాతం పన్ను విధించాలా అన్న సందిగ్దత నెలకొందని పన్ను అధికారులు చెబుతున్నారు.

ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు తప్పవు : అతి పెద్ద సంస్కరణ అమలు చేస్తున్నప్పుడు ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఊహించినవేనని అధికారులు చెబుతున్నా.. దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉంటుందన్న ఆందోళన కూడా అధికారులను వెంటాడుతోంది. ఎందుకంటే జనవరి - మార్చి త్రైమాసికంలో వృద్ధిరేటు 6.1 శాతానికి పడిపోయింది. రెండేళ్ళలో అత్యంత కనిష్టం ఇదే. వృద్ధిరేటు మరింత తగ్గితే ప్రభుత్వ రెవెన్యూపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. సెప్టెంబర్ చివర్లో కానీ అసలు విషయం తేటతెల్లం కాదు. ఎందుకంటే సెప్టెంబర్ చివరి నాటికి నెలవారి జీఎస్టి రిటర్న్లు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

40 శాతం చిన్న వ్యాపారులు జీఎస్టికి మారలేదు: తాజాగా టాక్స్ సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ ట్యాలీ సొల్యూషన్ నిర్వహించిన సర్వేలో 40 శాతం చిన్న వ్యాపారులు జీఎస్టికి మారలేదని, అది ఎలా పనిచేస్తుందో కూడా అవగాహనలేదని, మూడింట రెండొంతుల వ్యాపారులు ఇప్పటికి జీఎస్టి సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేయలేదని తెలిపింది

అవగాహన తరగతులు : కొత్త పన్ను వ్యవస్థపై కంపెనీలకు అవగాహన కల్పించేందుకు పన్ను అధికారులకు అవగాహన తరగతులు క్రాష్ కోర్సులు కూడా ప్రభుత్వం నిర్వహించింది. ఇదిలా ఉండగా హోలీడే టూర్ ఆపరేటర్లు కొత్త పన్ను వ్యవస్థను తమకు అనుకూలంగా మరల్చుకుంటున్నాయి. వీరు దేశంలో అందించే సేవలకు పన్ను వసూలు చేయడంతో పాటు విదేశాల్లో అందించేసేవలకు కూడా పన్ను వసూలుచేస్తున్నాని అధికారులు గుర్తించారు. ఇక కూరగాయల విత్తనాలను పన్ను నుంచి మినహాయిస్తే.. అదే వరి, ధాన్యాలు, మొక్కజొన్న విత్తనాలపై 5 శాతం పన్ను వసూలు చేస్తున్నారు. దీని వల్ల పెద్ద కంపెనీలు మోన్‌సాంటో అమ్మకాలు తగ్గుతాయి.. స్థానిక విత్తనాల వ్యాపారులకు పన్ను చెల్లింపుపై అవగాహనలేదు. తమ అమ్మకాలు దెబ్బతింటున్నాయని కంపెనీలు లబోదిబోమంటున్నాయి. విత్తనాలపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

కొన్ని కంపెనీలకు నల్లేరుమీద నడకే: జీఎస్టి అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం సుంకాన్ని స్వల్పంగా పెంచడంతో పొగాకు కంపెనీలకు లాభాల పంటపండింది. అంతకు ముందు ప్రభుత్వం అకస్మాత్తుగా సిగరెట్లపై పన్ను పెంచడంతో ఐటిసీ లాంటి అతి పెద్ద సిగరెట్ల కంపెనీల మార్కెట్ క్యాప్ 700 కోట్ల డాలర్ల వరకు కరిగిపోయింది. మళ్లీ సిగరెట్లపై సుంకం అనుకున్న స్థాయి కంటే తక్కువగా పెంచడంతో కంపెనీల తిరిగి గాడిలో పడ్డాయి.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఒక దేశం, ఒకే పన్ను మంత్రాన్ని జపించడం కొన్ని రాష్ట్రాలకు రుచించలేదు. దీంతో స్థానికంగా పన్నులు విధించడం ప్రారంభించాయి. ప్రభుత్వం మాత్రం కొత్త జీఎస్టి అమలు తర్వాత జీడీపీ వృద్ధిరేటు 2 శాతం పుంజుకుంటుందని ఆశిస్తోంది అయితే ఆర్థికవేత్తలు మాత్రం అంత సీన్‌లేదని అంటున్నారు. జీఎస్టి ఫలాలు అందాలంటే కొన్ని సంవత్సరాలు ఆగాల్సిందే.. ప్రభుత్వ ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యం కూడా స్వల్పకాలానికి వృద్ధిరేటు ఖచ్చితంగా ఇంత సాధిస్తామని ధైర్యంగా చెప్పలేకపోతున్నారంటే పరిస్థితిన అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి చూస్తే ఒక నెలలో ప్రస్తుతం ఉన్న జీఎస్టి రేట్ల ప్రకారం సరళతరమైన వ్యాపారం పుంజుకోవడంతో పాటు ప్రాడక్టులపై సమన్వయ పన్ను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కార్ల తయారీ కంపెనీలు ఖుషీ ఖుషీ!: ఎఫ్ఎంసీజీ, రియల్ ఎస్టేట్ రంగాలు ఇబ్బందులు పడుతుంటే దీనికి వ్యతిరేకంగా కార్ల తయారీ కంపెనీలు మాత్రం జీఎస్టితో సంతోషంగా ఉన్నాయి. జీఎస్టి అమల్లోకి వస్తున్న నేపథ్యంలో కంపెనీలు తమ వద్ద ఉన్న సరకును వదించుకోవడానికి పెద్దమొత్తంలో డిస్కౌంట్లు ఆఫర్ చేశాయి. జులై 1 నుంచి అమల్లోకి వస్తున్న జీఎస్టి నేపథ్యంలో ఉన్న స్టాక్‌పై (కార్లపై) ఇన్‌పుట్‌టాక్స్ క్రెడిట్ నష్టాలను పూడ్చుకోవడానికి చిన్న కార్లపై 1-2 శాతం, అదే పెద్ద లగ్జరీ కార్లు బీఎండబ్ల్యు, ఎస్‌యూవీలపై 8-10 శాతం వరకు డిస్కౌంట్లు ఆఫర్ చేశాయి. అటు తర్వాత నుంచి అంటే జులై 1నుంచి కార్ల తయారీదార్లు కొత్త కార్లకు (జీఎస్టి) అమల్లోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఒకేరేటుకు కార్లను విడుదల చేశాయి. గతంలో మాదిరిగా ఒక్కో నగరానికి ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రేటు కాకుండా దేశవ్యాప్తంగా ఒకేరేటుతో కార్లను విడుదల చేశాయి. దీంతో పాటు రాష్ట్ర సరిహద్దులో చెక్‌పోస్టును ఎత్తివేయడంతో తమకు రవాణాఖర్చుల కింద పది శాతం వరకు ఆదా అవుతుందని హ్యుందాయ్ చీఫ్ శ్రీవాత్సవ చెప్పారు. ఆ లబ్ధిని వినియోగదారుడికి బదలీచేస్తామని ఆయన వివరించారు.

జీఎస్టి రిజిస్ట్రేషన్లు కోటి మార్కుకు : ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అంటే మార్చి చివరి నాటికి జీఎస్‌టి రిజిస్ట్రేషన్లు కోటి దాటిపోతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. కొత్త వ్యాపారాలతో పాటు పాత వ్యాపారాల రిజిస్ట్రేషన్ కోటి దాటిపోతుందని ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. దీంతో ప్రభుత్వానికి పన్ను ద్వారా లభించే రెవెన్యూ పెరిగిపోతుందని భావిస్తున్నాయి. గత వారం ప్రభుత్వం జీఎస్టికింద కొత్త రిజిస్ట్రేషన్లు 10లక్షల మార్కును దాటిపోయాయని, మరో రెండు లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం ఏడాదికి రూ.20 లక్షల టర్నోవర్ దాటే వ్యాపారస్తులు ఖచ్చితంగా జీఎస్టి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. తుది గడువు జులై 30. కాగా రూ.75 లక్షల టర్నోవర్ దాటితే కంపోజిషన్ స్కీం కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. నాలుగు నెలలకొసారి రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఇవి స్టార్టప్స్, రెస్టారెంట్లకు వర్తిస్తాయి.



ఐటిఆర్ డెడ్‌లైన్ ఆగస్టు 5వరకు పొడిగింపు

న్యూఢిల్లీ: ఆదాయపు పన్ను రిటర్న్స్ (ఐటిఆర్) డెడ్‌లైన్‌ను ప్రభుత్వం ఆగస్టు 5 వరకు పొడిగించింది. దీనికి ప్రభుత్వం ఇస్తున్న వివరణ పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గడువును పొడిగించినట్లు వివరణ ఇచ్చింది. ప్రధానంగా ఆధార్‌తో పాన్ లింకింగ్‌కు పెద్దెత్తున ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో గడువును పొడిగించాల్సి వచ్చిందని తెలిపింది. సోమవారం చివరి తేదీకావడంతో ఒకేసారి పెద్దమొత్తంలో లాగిన్ కావడంతో వెబ్‌సైట్‌పోర్టల్‌కు కనెక్ట్ కావడం కూడా కష్టతరంగా మారింది. అయితే అధికారులు మాత్రం అలాంటివేవి తమ దృష్టికి రాలేదని చెబుతున్నారు.

ఆధార్ పాన్ లింకేజీ డెడ్‌లైన్ ఈనెల 31 వరకు పొడిగింపు

సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్‌టాక్సెస్ (ప్రత్యక్షపన్ను కేంద్ర బోర్డు) ఆధార్ - పాన్ లింకేజీని ఈ నెలాఖరు వరకు పొడిగించింది. ఆధార్ - పాన్ లింకేజీ ఉంటే ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ ప్రాసెసింగ్ జరగుతుందని సీబీడీటీ ఒక ప్రకటనలో తెలిపింది.

ఇండిగో లాభం రూ.811కోట్లు



ముంబై: ఇంటర్ గ్లోబల్ ఏవియేషన్‌కు చెందిన అతి పెద్ద ఎయిర్‌లైన్ ఇండిగో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో 37.1 శాతం వృద్ధితో రూ.811 కోట్లు ఆర్జించింది. న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ఈ ఎయిర్‌లైన్‌కు మార్కెట్ వాటా 40 శాతంపైనే ఉంది. రెవెన్యూ 25.6 శాతం పెరిగి రూ.5,955 కోట్లకు చేరింది. మొత్తానికి మంచి లాభాలను ఆర్జించడానికి ప్రధాన కారణం ప్రయాణికుల సంఖ్య పెరగడమేనని తెలియజేసింది. బీఎస్‌ఈలో దీని షేరు ఫ్లాట్‌గా ముగిసింది.



మౌలికరంగంలో 0.4శాతం క్షీణత

- జూన్‌లో కుంగిన బొగ్గు, సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తులు

న్యూఢిల్లీ: గత నెలలో కీలకమైన మౌలికరంగంలో వృద్ధి కేవలం 0.4 శాతం నమోదైంది. దీనికి ప్రధాన కారణం బొగ్గు, సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తుల్లో వృద్ధి తగ్గడమేనని ప్రభుత్వం సోమవారం నాడు విడుదల చేసిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. కాగా మే నెలలో ఇదే మౌలికరంగం 4.1 శాతం వృద్ధిని సాధించింది. వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ సోమవారం నాడు విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఎనిమిది కీలక రంగాలు బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, రిఫైనరీఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల కాలంలో 2.4 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 6.9 శాతం వృద్ధి కనిపించింది. క్రితం ఏడాదితో పోల్చుకుంటే సగానికి కంటే ఎక్కువే తగ్గిపోయింది. పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ)లో 40 శాతం వాటా కలిగిన ఎనిమిది కీలక రంగాలు మే నెలలో బాగా వృద్ధి కనిపించింది.

దీనికి ప్రధాన కారణం విద్యుత్ ఉత్పత్తి, రిఫైనరీ ఉత్పత్తులు, సహజవాయువు రంగాల్లో వృద్దే కారణం. అయితే గత నెల జూన్ నెలలో విద్యుత్ రంగం కేవలం 0.7 శాతం వృద్ధిని సాధించింది. దీంతో పాటు ముడి చమురు ఉత్పత్తి కూడా కేవలం 0.6 శాతం సాధించడంతో జూన్ మౌలికరంగం మొత్తం ప్రభావం కనిపించింది. బొగ్గు ఉత్పత్తి 6.7 శాతం, సిమెంట్ 5.8 శాతం వరకు క్షీణించడంతో గత నెలలో ఎనిమిది కీలక రంగాలు డీలాపడ్డాయి.

పొదుపుఖాతా వడ్డీ రేట్లలో కోత

- రూ1.కోటి కంటే తక్కువ డిపాజిట్‌పై 3.5 శాతం వడ్డీ
- రూ.కోటి దాటితే నాలుగు శాతం
- స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగానికి చెందిన అతి పెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సోమవారం నుంచి (జులై 31, 2017) నుంచి కొత్తగా టూ -టైర్ సేవింగ్స్‌ఖాతా వడ్డీరేట్ల అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో చాలా మంది డిపాజిటర్ల వడ్డీరేట్లలో కోత పడుతుంది. ఉదాహరణకు రూ.1 కోటి కంటే తక్కువ బ్యాలెన్స్ ఉంటే దానిపై వడ్డీరేటును నాలుగు శాతం నుంచి 3.5 శాతానికి కుదించింది. అదే రూ.1 కోటి కంటే ఎక్కువ బ్యాలెన్స్ ఉంటే యధావిధిగా నాలుగు శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తుంది. బ్యాంకులో సాధారణంగా 90 శాతం ఖాతాలు రూ. కోటి కంటే తక్కువ డిపాజిట్లు కలిగినవే ఉంటాయి. ప్రస్తుతం ద్రవ్యోల్బణం అత్యంత కనిష్ఠానికి దిగిరావడంతో ...దీంతో పోల్చుకుంటే వాస్తవ వడ్డీరేట్లు ఎక్కువగా ఉండటంతో వడ్డీరేట్లను సవరించాల్సి వచ్చిందని బ్యాంకు వివరణ ఇచ్చింది. వాస్తవ వడ్డీరేట్లు అంటే ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసిన తర్వాత ఇన్వెస్టర్ పొందే వడ్డీ కిందికి వస్తుంది. (ఆర్థిక శాస్త్రం ప్రకారం ద్రవ్యోల్బణం ఎంత ఉంటే వడ్డీరేట్లు అంత ఉండాలన్నది లెక్క). ఇదిలా ఉండగా బ్యాంకు ఒక ప్రకటనలో ఎంసీఎల్‌ఆర్ (మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్) లేదా కీలకమైన వడ్డీరేటును ఈ ఏడాది జనవరి 1, 2017 నుంచి 90 బేసిస్ పాయింట్లను తగ్గించామని చెబుతోంది. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే.. పెద్దనోట్ల రద్దు తర్వాత పొదుపు ఖాతాతో పాటు కరెంట్ ఖాతాలోకి పెద్దమొత్తంలో డిపాజిట్లు వచ్చిపడ్డాయని.. అటు నుంచి గణనీయంగా తగ్గిపోయాయని వివరించింది. సవరించిన పొదుపు ఖాతారేటు ద్వారా బ్యాంకులు ఎంసీఎల్‌ఆర్ లేదా కీలకమైన వడ్డీరేట్లను ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నాయో అదే స్థాయిలో కొనసాగించాల్సి వస్తుంది. దీంతో రిటైల్ రుణాలు తీసుకునే వారు ఉదాహరణకు చిన్న మధ్య తరహా రంగానికి చెందిన పరిశ్రమలు, వ్యవసాయరంగానికి చెందిన వారు చౌకరకం గృహాలు కొనుగోలు చేయాలనుకునే వారికి లబ్ది చేకూరుతుంది. అయితే సామాన్యుడికి అంటే రిటైర్ అయ్యి కేవలం బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానిపై ఆధారపడే వారికి మాత్రం ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితే అని చెప్పవచ్చు. బ్యాంకు ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను తగ్గించిందనే వార్త వెలువడని వెంటనే బీఎస్‌ఈలో దీని షేరు మూడు శాతం పెరిగింది. విశ్లేషకుల అంచనా ప్రకారం వడ్డీరేట్లను తగ్గిస్తే బ్యాంకు లాభాల మార్జిన్ పెరుగుతుందని చెబుతున్నారు. కాగా ఎస్‌బీఐ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా పయనించే అవకాశాలున్నాయి. బుధవారం నాడు జరిగే ఆర్‌బిఐ పరపతి సమీక్షలో వడ్డీరేట్లు మరోసారి తగ్గించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ద్రవ్యోల్బణం అత్యంత కనిష్ఠానికి దిగిరావడంతో ఇటు పారిశ్రామికవేత్తలతో పాటు, ఆర్థికమంత్రిత్వశాఖ పరోక్షంగా ఆర్‌బీఐ ఒత్తిడి తీసుకువస్తున్నాయి కాబట్టి రేపు జరిగే పరపతి సమీక్షలో వడ్డీరేట్లు తగ్గిస్తే భవిష్యత్తులో మరోసారి బ్యాంకులు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



మార్కెట్లకు ఎస్‌బీఐ కిక్కు!

సరికొత్త రికార్డుస్థాయికి చేరిన సూచి

స్టాక్ మార్కెట్లు సోమవారం నాడు సరికొత్త రికార్డుకు చేరాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిపాజిట్లపై వడ్డీరేట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన వెంటనే మార్కెట్లు బుల్‌రన్‌లో దూసుకుపోయాయి. దీంతో పాటు బుధవారం నాడు జరిగే ఆర్‌బీఐ పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలున్నాయి.

ఈ రెండు అంశాలు మార్కెట్లకు బాగా కలిసొచ్చాయి. నిఫ్టీ 62.6 పాయింట్లు లాభపడి 10,077.10 పాయింట్లకు ఎగబాకింది. మొత్తానికి ఈ నెల 5.84 శాతం పెరిగింది. బీఎస్ఈ ఏకంగా 205.06 పాయింట్లు పెరిగి 32,514.94 మార్కుకు చేరింది. ఈ నెల మొత్తానికి చూస్తే 5.15 శాతం పెరిగింది.

బీఎస్ఈ సూచిల విషయానికి వస్తే కన్స్యూమర్‌డ్యూరబుల్ 1.86 శాతం, మెటల్ 1.69 శాతం, పీఎస్‌యు 1.66 శాతం, క్యాపిటల్‌గూడ్స్ 1.4 శాతం లాభపడగా.. దీనికి వ్యతిరేకంగా హెల్త్‌కేర్ 1.52 శాతం, ఎఫ్ఎంసీజీ 0.99 శాతం వరకు నష్టోయాయి. బీఎస్‌ఈలో లాభపడిన ఐదు షేర్లు ఇలా ఉన్నాయి. ఎస్‌బీఐ 4.46 శాతం, పవర్‌గ్రిడ్ 4.23 శాతం, టాటాస్టీల్ 2.89 శాతం, ఎల్అండ్‌టి 2.85 శాతం, ఒఎన్‌జీసీ 2.82 శాతం కాగా.. దీనికి వ్యతిరేకంగా నష్టపోయిన షేర్లు ఇలా ఉన్నాయి. సన్‌ఫార్మా 3.47 శాతం, డాక్టర్ రెడ్డీస్ 3.11 శాతం, లూపిన్ 2.9 శాతం, ఐటీసీ 2.09 శాతం, సిప్లా 1.18 శాతంగా ఉన్నాయి. ఎల్అండ్‌టి మంచి ఫలితాలను సాధించడంతో షేరు నాలుగు శాతం పెరిగింది.

ఫ్లిప్‌కార్ట్‌తో చర్చలు నిలిపేసిన స్నాప్‌డీల్

స్వతంత్రంగా పోతామంటున్న కంపెనీ

న్యూఢిల్లీ: ఈ - కామర్స్ కంపెనీ స్నాప్‌డీల్ పోటీ కంపెనీ ఫ్లిప్‌కార్ట్ టేకోవర్ ఆఫర్ చర్చలను అర్ధాంతరంగా నిలిపివేసింది. స్వతంత్రంగానే తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ఇటీవలే ఫ్లిప్‌కార్ట్.. స్నాప్‌డీల్‌ను టేకోవర్‌కు 900 నుంచి 950 మిలియన్ డాలర్ల ఆఫర్ చేసింది. స్నాప్‌డీల్ గత కొన్ని నెలల నుంచి వివిధ ఆప్షన్లను ఎంచుకుంది. ప్రస్తుతం వీటన్నిటిని ముగించేసి స్వతంత్రంగా తమ వ్యాపారాన్ని కొనసాగించాలని నిర్ణయానికి వచ్చినట్లు స్నాప్‌డీల్ అధికారి ప్రతినిధి ఫ్లిప్‌కార్ట్ ప్రస్తావన తీసుకురాకుండా తెలిపారు.

స్నాప్‌డీల్ తాజాగా 2.0 వ్యూహాన్ని అమలు చేస్తోందని.. ఫలితాలు కూడా కనిపిస్తున్నాయని, ఈ నెలలో లాభాలను ఆర్జిస్తామని స్పష్టం చేసింది. అలాగే కంపెనీకి అంత కీలకం కానీ ఆస్తులను విక్రయించడం ద్వారా ఆర్థికంగా పరిపుష్టిని సాధిస్తామని ఆయన తెలియజేశారు. ఇంతకు ముందు స్నాప్‌డీల్ తమకు చెందిన డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫాం ఫ్రీచార్జిని యాక్సిస్ బ్యాంకుకు రూ.385 కోట్లకు విక్రయించిన విసయం తెలిసిందే. భారతీయ ఈ - కామర్స్ రంగంలో స్నాప్‌డీల్ ప్రారంభంలో హవా కొనసాగించింది.అయితే మార్కెట్లో పెద్ద కంపెనీలు ఉదాహరణకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఎంట్రీ ఇవ్వడంతో స్నాప్‌డీల్ డీలాపడింది. అయితే స్నాప్‌డీల్‌లో అతి పెద్ద ఇన్వెస్టర్ సాఫ్ట్‌బ్యాంకు మాత్రం స్నాప్‌డీల్‌ను విక్రయించాలని గట్టి ప్రయత్నమేచేసింది. తాజాగా నిర్ణయాన్ని సాఫ్ట్ బ్యాంకు కూడా ఆమోదం తెలిపిందని బ్యాంకు అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఒక వేళ స్నాప్‌డీల్ ఫ్లిప్‌కార్ట్ చేతికి వచ్చి ఉంటే భారతీయ ఈ -కామర్స్‌రంగంలో అతి పెద్ద టేకోవర్‌గా చెప్పుకోవచ్చు. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 2016లో స్నాప్‌డీల్ విలువ 650 కోట్ల డాలర్లు కాగా ప్రస్తుతం బిలియన్ డాలర్లు 100 కోట్ల కంటే కిందికి దిగివచ్చింది.

జీప్ కంపాస్ విడుదల

ధర రూ.14.95 లక్షలు



న్యూఢిల్లీ : అమెరికన్ కార్ల తయారీ కంపెనీ జీప్ దీర్ఘకాలంగా ఎదురచూస్తున్న కంపాస్‌ను భారత్‌మార్కెట్లో ఎట్టకేలకు విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.14.95 లక్షలు నుంచి మొదలై రూ.20.65 లక్షల వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా ఒకటేధర. జీప్ నుంచి మొట్టమొదటి మోడల్ కారు ఇదే. త్వరలోనే భారత్‌తో తయారు కూడా చేస్తారు. కాగా కంపాస్ రెండు వెరియెంట్లలో లభిస్తుంది. ఒకటి పెట్రోల్, రెండోది డిజిల్, పెట్రోల్ కారు విషయానికి వస్తే 1.4 లీటర్ మల్టీ ఎయిర్ ఇంజిన్‌తో 162 పీఎస్ పవర్‌తో 250 ఎన్ఎం టార్క్ కలిగి ఉంటుంది. సిక్స్‌స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ గేర్‌బాక్స్ కలిగి ఉంది. డిజిల్ ఇంజిన్ విషయానికి వస్తే 2.0 లీటర్ మల్టీ జెట్ యూనిట్ కలిగి ఉంటుంది. 173 పీఎస్ పవరతో 350 ఎన్ఎం టార్క్ కలిగి ఉంటుంది. ప్రస్తుతానికి డిజిల్ ఇంజిన్ వాహనం 6 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌లలో లభిస్తుంది. త్వరలోనే 9స్పీడ్ ఆటోమెటిక్ గేర్‌బాక్స్‌ను కూడా పరిచయం చేస్తారు. డిజిల్ ఇంజిన్ లీటరుకు 16.3 కిలోమీటర్ల మైలేజీ ఇస్తే, పెట్రోల్ వెర్షన్ 17.1 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. కారు మార్కెట్లోకి రాకముందే సుమారు 38,000 ఎంక్వైరీలు వచ్చాయి. 5,000 బుకింగ్‌లు కూడా జరిగిపోయాయి. ఇవన్నీ కంపెనీకి నూతనోత్సాహం కలిగించే అంశాలే. కాగా మార్కెట్లో హ్యుందాయ్ టక్సన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 500కి పోటీ ఇస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలయజేసింది.

టెక్ మహీంద్రా లాభంలో 6.5 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ఐటి కంపెనీ టెక్ మహీంద్రా జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో 6.5 శాతం వృద్ధితో రూ.798.6 కోట్లు ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో రూ.749.3 కోట్లు నమో దు చేసినట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. రెవెన్యూలో విషయానికి వస్తే 6 శాతం పెరిగి రూ.7,336.1 కోట్లకు ఎగబాకగా.. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.6,920.9 కోట్లుగా ఉంది. కంపెనీ సీఈవో ఎండి, సీపీ గుర్నాని మాట్లాడుతూ.. కంపెనీ డిజిటల్ వ్యాపారం బాగా పుంజుకుందన్నారు.



హిజ్రాలకు తగిన గౌరవం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: లింగ మార్పిడి చేయించుకున్న వారికి తగిన గౌరవం కల్పిస్తూ వారిని జనజీవన స్రవంతిలో కలిసిపోయేలా కృషి చేస్తామని కేంద్ర మంత్రి రాందాస్ అధావలె అన్నారు. సోమవారం ఇక్కడి ఎన్ఐఆర్డీలో ట్రాన్స్‌జెండర్స్‌కోసం నిర్వహించిన వర్క్‌షాప్‌కు కేంద్ర మంత్రి రాందాస్ ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగమార్పిడి చేయించుకున్నవారు కూడా ఈ దేశంలో పౌరులే అన్నారు. వారిని సమాజం దూరంగా పెట్టడం ఎంతమాత్రం తగదన్నారు. ప్రతి మనిషి పుట్టుకతో పరిపూర్ణంగా ఉండాలనే కోరుకుంటారన్నారు. ఇలాంటి వారికి కూడా ఈ దేశంలో సమాన హక్కులు ఉంటాయన్నారు. దేశంలో 2.68కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు , రిజర్వేషన్లు , సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. దేశమంతటా ఆరు లక్షల మంది లింగ మార్పిడి చేయించుకున్నవారు ఉన్నట్టు అంచనాగా పేర్కొన్నారు. వీరికి ప్రభు త్వం నుంచి ఎటు వంటి కార్యక్రమాలు ప్రత్యేకంగా అమలులో లేవన్నారు. దివ్యాం గుల లాగానే వీరికి కూడా రాయితీలు , రిజర్వేషన్లు , సంక్షేమ కార్యక్రమాల అమ లుకు ప్రయత్నిస్తామన్నారు. ఉభయలింగ వ్యక్తికి సంబంధించిన బిల్లు పార్లమెం ట్‌లో ఆమోదం పొందేందుకు కూడా తనవంతు సహకారం అందిస్తానని హామీగా పేర్కొన్నారు. ఎన్ఆర్ఐడి డీజీ డబ్ల్యు ఆర్ రెడ్డి మాట్లాడుతూ ఉభయలింగులకు స్వయం ఉపాధి కల్పించి వారికాళ్లపై వారు నిలబడేలా ప్రయత్నాలు చేస్తు న్నామన్నారు. నై

తెలుగు ప్రజలు

సంతోషంగా ఉండాలి



తిరుమల, కెఎన్ఎన్: రెండు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో కలసిమెలసి ఉండాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నట్లు తెలంగాణ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి తెలిపారు. ఆయన ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో స్వామివారిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించానన్నారు. తన మనవరాలు, మనవడు పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకోవడానికి తిరుమలకు వచ్చానన్నారు. అంతకు ముందు తెలంగాణ హోం మంత్రికి ఆలయంలో టీటీడీ అధికారులు దర్శనం ఏర్పాటు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందచేశారు.

అన్యాయం జరగనీయం

'ఆంధ్రప్రభ' ఎఫెక్ట్

మెదక్, కెఎన్ఎన్ ప్రతినిధి : ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాసిన దివ్యాంగుల విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ఓపెన్ స్కూల్ రాష్ట్రకో ఆర్డినేటర్ నారాయణరెడ్డి తెలిపారు. ఈనెల 30న 'ఆంధ్రప్రభ' దినపత్రిలో ''దివ్యాంగుల జీవితాల్లో చీకటి నింపిన విద్యాశాఖ'' అనే శీర్షికన ప్రచురించిన కథనానికి ఆయన స్పందించి సోమవారం కెఎన్ఎన్ మెదక్ ప్రతినిధితో మాట్లాడారు. జీవో నంబర్ 33 ప్రకారం దివ్యాంగులకు కల్పించాల్సిన రాయితీలను తప్పకుండా అందిస్తామని తెలిపారు. అయితే రీ వాల్యూయేషన్ మాత్రం ముందుగానే చేయించాల్సి ఉంటుందని, అది తమ పరిధిలో లేనిదని, ఒక వేళ అన్యాయం జరిగిందని తెలితే తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. వరంగల్ జిల్లాలో సుమారు 35 మంది దివ్యాంగుల విద్యార్థులకు అన్యాయం జరిగినట్లుగా సమాచారం అందిం దని, అక్కడి జిల్లా కో ఆర్డినేటర్‌తో చర్చించడం జరిగిందన్నారు. కాగా మెమోలో 20 మార్కులకు తక్కువగా వచ్చిన విద్యార్థులకే ఫెయిల్ మెమోలు జారీ అయినట్లు ఆయన తెలిపారు. ఏదిఏమైనా జీవో ప్రకారం వారికి కల్పించాల్సిన రాయితీలను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

బీసీ అభివృద్ధిలో 'అరుణ'

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : బీసీ అభివృద్ధిశాఖను ప్రజలకు చేరువ చేసి ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ఐఎఎస్ అధికారి జీడీ అరుణ అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ రామలక్ష్మణ్ అన్నారు. బీసీ డెవలప్‌మెంట్ శాఖ కమిషనర్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన జీడీ అరుణకు సోమవారం సంక్షేమ భవన్‌లో ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ శాఖ ముఖ్య కార్యదర్శి అశోక్‌కుమార్, అదనపు కార్యదర్శి సైదా, బీసీ కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్, రజకుల కోఆపరేటివ్ ఫెడరేషన్ ఎండి ఎం చంద్రశేఖర్ , రాష్ట్ర రజక సంస్థ అధ్యక్షులు కె సత్యనారాయణ, ఎంబీసీ కార్పొరేషన్ సీఈఓ అలోక్ కుమార్,స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా రామలక్ష్మణ్ మాట్లాడుతూ, సీఎంకేసీఆర్ సంక్షేమ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతతో ఈ శాఖ కీలకంగా మారిందని తెలిపారు. ఈ శాఖకు కమిషనర్‌గా రెండేళ్ల పాటు ఉన్న అరుణ..., ప్రజల సమస్యలు సావధానంగా విని పరిష్కరించేవారని తెలిపారు. ఈ శాఖలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని కితాబిచ్చారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ, నిబద్ధతో పని చేసిన అధికారిగా జీడీ అరుణ పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని, ఎన్నాళ్లు పని చేశామనేది కాకుండా ఎంత మందికి సాయంచేశామన్నది ముఖ్యమని అన్నారు. ఉద్యోగుల పట్ల ఆమె అనుసరించిన విధానాలతో వారి హృదయాలను చూరగొన్నారని చెప్పారు. జీడీ ఆరుణ మాట్లాడుతూ, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరారు. విధి నిర్వహణలో తాను కచ్చితంగా ఉన్నప్పటికీ ఆ తర్వాత అందరితో కుటుంబ సభ్యురాలిగా మెలిగేదాన్నని చెప్పారు.

లిఖిత్‌రెడ్డికి..గుండె మార్పిడి

సీఎం కేసీఆర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

సిద్దిపేట, కెఎన్ఎన్ ప్రతినిధి : సీఎం కేసీఅర్ ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన బోకూరి లిఖిత్‌రెడ్డి కావాల్సిన వైద్యంపై సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి ఆరా తీశారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోకూరి లావణ్య-బాల్‌రెడ్డిల కుమారుడు లిఖిత్‌రెడ్డి శ్వాస, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని అతడికి మెరుగైన చికిత్స చేయించలేక తల్లిదండ్రులు పడుతున్న మనోవేధనను ఇటీవల వివిధ పత్రికల్లో కథనాలు ప్రచురించిన సంగతి అందరికి తెలిసిందే. దీంతో స్పంచించిన సీఎం కేసీఅర్ బాలుడి చికిత్స బాధ్యతను రాష్ట్రప్రభుత్వం చే చేయించేలా, బాలుడి వైద్య సేవల బాధ్యతను తీసుకోవాల్సిందిగా కలెక్టర్‌కు అప్పగించారు. లిఖిత్‌రెడ్డి పుట్టుకతోనే గుండె వ్యాధితో బాధపడుతున్నారు. అతడి గుండెకు 4 రంధ్రాలు ఉన్నాయని గతంలోనే కేర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు తీసుకెళ్లగా చిన్న వయస్సులో ఉన్న కారణంగా ఆపరేషన్ వీలు కాదని వైద్య నిపుణులు సూచనలు చేశారు. ఈ క్రమంలో యశోద ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం చేరగా అక్కడి వైద్య నిపుణులతో సంప్రదించి ఆపరేషన్ చేసే ప్రయత్నం చేయడానికి ప్రయత్నించవచ్చని అన్నారు. అయితే బాలుడి చిన్న వయస్సు దృష్ట్యా ప్రత్యేక వైద్య నిపుణులతో సంప్రదింపులు జరిపి బాలుడికి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్‌చందర్, స్థానిక చేర్యాల తహసిల్దార్ విజయసాగర్‌తో మాట్లాడి వారి ఇంట్లోకి వెళ్లి పూర్తి వివరాలు సేకరిం చారు.గుండె మార్పిడి, ఇతరాత్ర శస్త్ర చికిత్స మెరుగైన వైద్యంపై హైద్రాబాద్ యశోద ఆసుపత్రి, కేర్ ఆసుపత్రి వైద్య నిపుణులతో వైద్య ఆరోగ్యశాఖ సాయంతో సమగ్ర సర్వే వైద్య పరీక్షలు చేయించాలని సిద్దిపేట జిల్లా వైద్య డీఎంహెచ్ఓకు ఆదేశాలు జారీ చేశారు. బాలుడిని తదుపరి వైద్య పరీక్షల అనంతరం ఆ వైద్య నిపుణుల సూచనల మేరకు ప్రభుత్వం తరపున సాయం అందజేయనున్నామని వెల్లడించారు.

భూ సర్వేకు రికార్డుల గండం

•తేల్చిన ప్రభుత్వం •ఉమ్మడి జిల్లాల వారీగా నిధుల కేటాయింపు •8జిల్లాల్లో అమలు •హైదరాబాద్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అనుమతి తప్పనిసరి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తొలుత భూ రికార్డుల డిజిటలైజేషన్ ఆ తర్వాతే భూ సమగ్ర సర్వే...ఇదీ తెలంగాణ సర్కార్ వ్యూహంగా ఉంది. రాష్ట్రంలో భూ రికార్డుల ఆధునీకీకరణకు దృష్టిసారించిన తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో కీలక నిర్ణయాలను అమలు చేయనుంది. ఇప్పటివరకు సరైన రికార్డులేని భూముల వివరాలను ప్రక్షాళన చేసి ఆ తర్వాతే భూ సర్వేకు టెండర్లు పిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్ర అనుమతితో పాటు ఆర్థిక సాయంతో భూ సర్వే పూర్తి చేసేందుకు పావులు కదుపుతున్నారు. తెలంగాణలో ఆదినుంచి దేశంలోనే భిన్నమైన రెవెన్యూ వ్యవస్థ నెలకొని ఉంది. ఈ రికార్డులను సరిచేసేలా ప్రభుత్వం కీలక చర్యలకు దిగనుంది. ముందుగా రికార్డుల డిజిటలైజేషన్, వెబ్ ల్యాండ్ రికార్డులను పూర్తిచేసి సమగ్ర భూ సర్వేకు వెళ్లాలని భావిస్తున్నారు. తద్వారా రాష్ట్రంలో ఎలాంటి వివాదాలు లేని రెవెన్యూ వ్యవస్థ సాకారం కానుంది. భూ రికార్డులలోని లోపాలను సవరించి సమగ్ర రికార్డుల తయారీకి ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. రైతాంగానికి ఎకరాకు రూ. 8వేల ఆర్థిక సాయం నేపథ్యంలో రాష్ట్రంలో రైతువారీగా సర్వేను నిర్వహించారు. అయితే ఇందులో అనేక అవాంతరాలు వెల్లడయ్యాయి. ప్రధానంగా రెవెన్యూ రికార్డులు, మ్యుటేషన్ ఇబ్బందులు తెరపైకి వచ్చాయి. భూములపై యాజమాన్య హక్కులతోపాటు(టైటిలింగ్) వివిధ భూ వివాదాలు అధికారులు గుర్తించారు. ఇందుకు 90 ఏళ్ల క్రితపు బ్రిటీష్ వ్యవస్థలో రూపొందించిన భూముల రికార్డులే కారణమని గుర్తించారు. ఆయా రికార్డుల పునః సర్వే ద్వారానే వాస్తవికత వెల్లడవుతుందని భావిస్తున్నారు. రీ సర్వేపై సమీప పొరుగు రాష్ట్రాల్లో ఇప్పటికే సర్వే సెటిల్‌మెంట్ కమిషనర్ నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. తెలంగాణ రీ సర్వేకు గుజరాత్, హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో అనుసరించిన సర్వే విధానం ఉపయుక్తంగా ఉందని ప్రభుత్వానికి ఈ కమిటీ నివేదికలో పేర్కొంది. పూర్వపు జిల్లాల ఆధారంగా సర్వే చేపట్టనున్నట్లు తెలిసింది. ఉమ్మడి హైదరాబాద్, నిజామాబాద్ మినహా మిగతా రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లలో సర్వే అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు జిల్లాలవారీగా విస్తీర్ణం ఆధారంగా అవసరమయ్యే నిధులను గుర్తించి కేటాయింపులను చేశారు. హైదరాబాద్‌లో పట్టణాభివృద్ధి శాఖ అనుమతి కావాల్సి ఉండటంతో కొంత జాప్యం ఎదురవనుండగా, నిజామాబాద్‌లో భూ భారతి నేపథ్యంలో రీ సర్వే అవసరం లేదని తేలచ్చారు.

జిల్లా	విస్తీర్ణం	నిధులు
వరంగల్	9031	1834
ఆదిలాబాద్	8671	1796
ఖమ్మం	7387	1556
రంగారెడ్డి	6193	1340
నల్గొండ	13249	2309
మహబూబ్‌నగర్	15242	2585
మెదక్	6584	1478
ఖమ్మం	11829	2107

పర్యాటక ప్రదేశాలు అద్భుతం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ టూరిజం కార్యదర్శి బుర్రా వెంకటేశంతో జమైకా దేశపు సెనేట్ డిప్యూటీ ప్రెసిడెంట్ ఐబైన్ హిల్ సోమవారం సచివాలయంలో చర్చించారు. తెలంగాణ, జమైకాల మధ్య టూరిజం, సాంస్కృతిక సంబంధాల మెరుగుపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ పండుగ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. రామప్పదేవాలయం, లక్నవరం ఐలాండ్ విశేషాలు వివరించారు. సమావేశంలో జమైకాలోని భారతదేశ హై కమిషనర్ సేవ్లా నాయక్, డాక్టర్ మూర్తి దేవరబొట్ల పాల్గొన్నారు.

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హరితహారం

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్ ప్రారంభించగా, కార్యక్రమంలో ప్రభుత్వ కార్యదర్శి బుర్రా వెంకటేశం,. టూరిజం శాఖ చైర్మన్ పేర్వారం రాములు, క్రీడా అభివృద్ది సంస్థచైర్మన్ ఎ.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

లా క్లర్కు పోస్టులకు అవకాశం కల్పించాలి



హైదరాబాద్ ,ఆంధ్ర ప్రభ: ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తులకు సహకరించేందుకు లా క్లర్కుల నియామకం వ్యవహారాన్ని ధర్మాసనం పరిష్కరించింది. మూడేళ్ల న్యాయశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసిన వారికీ లా క్లర్కు పోస్టుల భర్తీ ప్రక్రియలో అవకాశం కల్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ను ఆదేశించింది. ఈ మేరకు సవరణ చేసిన ప్రకటనను హైకోర్టు వెబ్‌సైట్లో ఉంచాలని కూడా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కు స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్,జస్టిస్ టి.రజని తో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాజ్యంపై సోమవారం విచారణ చేపట్టి ,ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది...ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది జక్కుల శ్రీధర్ వాదనలు వినిపిస్తూ.. 3ఏళ్ల లా కోర్సు చదివిన అర్హత కల్పించక పోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు.

కేవలం ఒక ఏడాది కాలానికి కాంట్రాక్టు పద్ధతిలో లా క్లర్కులను నియమించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కు విరుద్ధమైనందువల్ల రిజిస్ట్రార్ జనరల్ తేది.18-7-2017న జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 3247/ఎస్ఓ/2017 ను కొట్టివేయాలని,కనీసం అమలును నిలిపివేయాలని అభ్యర్థించారు. హైకోర్టు న్యాయమూర్తులకు సహకరించేందుకు లా క్లర్కుల పోస్టులను భర్తీ చేసేందుకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఈ నెల 18న జారీ చేసిన ప్రకటనను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది .అయితే మూడేళ్ల లా కోర్సు చేసిన వారికి అర్హత కల్పించకుండా ఐదేళ్ల లా కోర్సు చేసిన వారికి అర్హత కల్పించడం చట్ట విరుద్ధమని పేర్కొంటూ హైదరాబాద్ నారాయణగుడకు చెందిన న్యాయవాది ఎస్.ఎం.సైఫుల్లా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

తొలి త్రైమాసికం ఆర్థిక లోటు



హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రరాబడులు అంచనాలను చేరుతూ సుస్థిర ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుండగా భారీగా పెరిగిన ఖర్చులు ఖజానాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మిగులు రాష్ట్రం తెలంగాణకు తొలి త్రైమాసికం కొంత ఆర్థిక లోటును మిగిల్చింది. 2017-18 వార్షిక ఏడాది తొలి త్రైమాసికంలో రాష్ట్రసొంత వనరుల వృద్ధిరేటు 11.27శాతం నమోదైన సంగతి తెలిసిందే. అయితే భారీగా పెరిగిన ఖర్చులతో వ్యయం అనూహ్యంగా పెరుగుతోంది. ప్రభుత్వ పథకాలు, కొత్తగా పెరిగిన వేతనాలు, ఇతర ప్రకటిత సంక్షేమ పథకాలకు భారీగా నిధుల అవసరం పెరిగింది. దీంతో వచ్చిన ఆదాయంకంటే ఖర్చులు అధికమవుతున్నాయి. దీని ప్రభావం ఖజానాపై పడుతోంది. సింహ భాగం వేతనాలకు పోగా మిగిలిన వ్యయాలు తక్కువ కావడంలేదు. ఈ ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో వివిధ మార్గాలద్వారా రాష్ట్ర సొంత వనరుల రాబడి రూ. 19489 కోట్లుగా నమోదుకాగా, కేంద్ర గ్రాంటులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పన్నుల రూపంలో రూ. 2262కోట్లు, సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాలకు కేంద్ర సాయంగా రూ. 2366కోట్లు ఖజానాకు చేరాయి. మొత్తంగా కేంద్ర సాయం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ మినహా రాష్ట్రరాబడి రూ. 19489 కోట్లు అయితే రెవెన్యూ ఖర్చు వివిధ పథకాలు, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చులకు రూ. 21930కోట్లుగా ఆర్థికశాఖ తేల్చింది. దీంతో రాబడికి మించిన ఖర్చులతో తొలి త్రైమాసికం ఇతర మిగతా ఖర్చులతో కలుపుకుంటే ఇది దాదాపుగా రూ. 31,029కోట్లకు చేరింది. దీంతో రెవెన్యూ లోటు రూ. 10540కోట్లుగా నమోదైంది. అయితే లోటును వివిధ మార్గాల్లో సమీకరించుకుంటున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. కొన్ని ఖర్చులను, వ్యయాలను ఇతర మార్గాల్లో, బడ్జెటేతర నిధులతో భర్తీ చేసుకుంటున్నట్లు స్పష్టం చేస్తోంది. అయితే జాతీయ ఆర్థిక వృద్ధిరేటు కంటే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్న నేపథ్యంలో అప్పులతో పాటు కేంద్ర సాయం కూడా భారీగా పెరుగుతూ వస్తోంది. జాతీయ ఆర్థిక వృద్ధిరేటు 7.6 శాతంగా ఉండగా... తెలంగాణ వృద్ధిరేటు 9.2 శాతంగా అంచనా వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఆర్థికవృద్ధిరేటు గతేడాది 8.8 శాతంగా ఉండగా అది ఈ యేడాది 9.2 శాతంగా నమోదైంది. రాష్ట్ర తలసరి ఆదాయం కూడా గతేడాది 1.27 లక్షలనుంచి 1.44 లక్షలకు చేరింది. దీని ఆధారంగా ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం అప్పుల సేకరణకు అదనంగా రూ. 2500కోట్ల వెసులుబాటు కల్గింది. గడచిన రెండేళ్లుగా (2014నుంచి 2016 వరకు) తెలంగాణకు రూ. 41724 కోట్ల ఆర్థిక నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది.

ఇస్కీ మెడికల్ కాలేజిలో ఫీజుల ఖరారు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సనత్‌నగర్ ఇస్కీ వైద్య కళా శాలలో ఎంబీబీఎస్ యుజీ కోర్సు లకు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఫీజులు ఖరారు చేసింది. యూజీ కోర్సు లకు వార్షిక ట్యూషన్ ఫీజ్ కింద వార్డ్ ఆఫ్ ఇన్సూర్డ్ పర్సన్స్‌కు రూ.24వేలు, కన్వీనర్ కోటా కింద ఇతరులకు రూ.60వేలు నిర్ణ యించింది. తెలంగాణ అడ్మినిస్ట్రేషన్ ఆండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ సూచ నలను పరిశీలించి ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజే శ్వర్ తివారి ఉత్తర్వులు జారీ చేశారు.

జూరాల నుండి నీరు విడుదల

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జూరాల ప్రాజెక్టు నుండి పాల మూరు జిల్లాలోని ప్రాజెక్టులకు నీళ్ళు విడుదల చేశారు. కర్నాటక, మహా రాష్ట్రలో భారీవర్షాలు కురు స్తుం డడంతో జూరాలకు వరద జోరు పెరిగింది. ఈ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 9.66టిఎంసిలు ఉండగా, ప్రస్తుతం 5.88టిఎంసిలకు చేరింది. భీమా, నెట్టెం పాడు ప్రాజెక్టులకు నీళ్ళు విడు దల విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఆర్మూర్ క్లస్టర్‌కు నిధులు విడుదల

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో పారిశ్రామిక క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ క్లస్టర్ అభివృద్ధికి రూ.2.61 కోట్ల నిధులు మంజూరు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది.

ప్రగతినిధికి గైడ్‌లైన్స్ ఎప్పుడు?

కేటాయింపులు సరే..ఖర్చు మాటేమిటి

హైదరాబాద్,ఆంధ్రప్రభ : దళిత, గిరిజనుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేయాలనుకున్న 'ప్రగతి నిధి ' మార్గదర్శకాల (రూల్స్) రూపకల్పనకు మోక్షం లభించడం లేదు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను జానాభా ప్రతిపాదికన ఎస్సీలకు రూ. 14,375 కోట్లు, ఎస్టీలకు రూ. 8,165 కోట్లును ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. అయితే నిధులు కేటాయించి త్రైమాసికం ముగిసినా రూల్స్ ఫ్రేమ్ చేయడం, నిధులు ఖర్చు చేయడంలో సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేటాయించిన నిధుల్లో ఇప్పటి వరకు 25 శాతం కూడా ఖర్చు చేయడంలో కూడా అధికార యంత్రాంగం విఫలం అయిందని పలు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం 2013 - 14లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు అసెంబ్లీలో చట్టం చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఏటా నిధులు పెంచుతున్నా ఆచరణలో మాత్రం ఆశించిన ప్రగతి అమలుకావడం లేదని అంటున్నారు. అయితే ప్రతి శాఖకు ప్రభు త్వం నిధులు కేటాయించినా సంబంధిత శాఖలు ఖర్చు చేయకపోవడం, నిధులను పక్కదారి పట్టించడం వల్ల అనుకున్న లక్ష్యానికి చేరుకోలేదని దళిత, గిరిజన సంఘా లు ఆందోళనలు చేపట్టాయి. దీంతో టీఆర్ఎస్ సర్కార్ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చట్టం చేసిన 'ఎస్సీ, ఎస్టీసబ్‌ప్లాన్ 'పేరును మార్చి 'ప్రత్యేక నిధి ' పేరుతో దళిత, గిరిజనుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం చంద్రశేఖర్‌రావు నిర్ణ యం తీసుకున్నారు. అందుకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన కమి టిని ఏర్పాటు చేశారు. దీంతో డిప్యూటీ సీఎం కడియం అధ్యక్షతన ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జగదీష్‌రెడ్డితో విపక్షపార్టీల్లోని దళిత, గిరిజన ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో పలు మార్లు సమావేశమై మార్గదర్శకాలపై చర్చించారు. మంత్రులతో పాటు విపక్ష ఎమ్మెల్యేలు సూచించిన ప్రతిపాదనలతో ప్రభుత్వం మార్గ దర్శకాలను రూపొందించింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మార్చి 24 న సబ్‌ప్లాన్ చట్టాన్ని సవరిస్తూ ' దళిత, గిరిజన అభివృద్ధి నిధి ' గా పేరు మా రుస్తూ అసెంబ్లీలో ఆమోదం పొందినది. దళిత, గిరి జనుల అభివృద్ధికి కేటాయించిన నిధులను సకా లంలోనే పూర్తిగా ఖర్చు చేయాలని, ఒక వేళ ఖర్చు కాకుండా మిగిలిన నిధులు ఉంటే వాటిని మరుసటి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసేందుకు గాను బదలాయింపు చేయా లని టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అయితే దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటి వరకు విడుదల కాకపోవడంపై పలు దళిత, గిరిజన సంఘాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలోనూ దళిత, గిరిజనులకు అన్యాయం జరిగిన విధంగానే సొంత రాష్ట్రంలోనూ అదే సాంప్ర దాయం కొనసాగుతోందని పలువురు నేతలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తెలం గాణ ప్రభుత్వం స్పందించి ప్రగతి నిధికి మార్గదర్శకాలను రూపొందించి అమలు చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళలను చేపడుతామని పలు దళిత సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

మూడేళ్లుగా కేటాయించిన నిధులు- ఖర్చు చేసిన వివరాలు..

సంవత్సరం	ఎస్సీలకు కేటాయింపులు	వ్యయం	ఎస్టీలకు కేటాయింపులు	వ్యయం (రూ.కోట్లలో)
2014-15	7,579	2,913	4,559	1,728
2015-16	8,089	4,601	5,035	3,187
2016-17	10,483	4,515	6,171	2,907

గంగానది తీరాన స్వరూపానందేంద్ర ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, కెఎన్ఎన్ బ్యూరో : విశాఖ శార దాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి గత నెల 9 నుంచి ఋషికేశ్‌లో చాతుర్మాస దీక్ష నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతీ రోజు ఋషికేశ్ శారదాపీఠం భవనంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీతారామ్మూర్తి స్వరూపానందేంద్రను కలిసి ఆశీర్వాదం స్వీకరించారు. రెండు రోజుల పాటు స్వరూ పానందేంద్రతో కలిసి పుణ్య గంగానదిలో స్నానమాచరించి నిరంతరం జరుగుతున్న పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరితో పాటు ఉత్తర పీఠాధిపతి కిరణ్‌కుమార్ శర్మ, పలువురు వేద విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ-కామర్స్‌తోనే అభివృద్ధి

విశిష్ట బిజినెస్ సీఈవో శ్రీరాం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తమ వ్యాపారంలో అభివృద్ధి సాధించాలన్నా, వాణిజ్యంలో పోటీని అధిగమించాలన్నా ఈ-కామర్స్ వైపు మొగ్గు చూపితేనే సాధ్యమవుతుందని విశిష్ట బిజినెస్ సీఈవో శ్రీరాం.కె పేర్కొన్నారు. ట్రేడ్‌హైదరాబాద్ డాట్ కాం, కార్టలిస్టు సంస్థలు నిర్వహించిన 'ఈ-కామర్స్ ఫర్ రిటైల్, స్టార్టప్స్ అండ్ ఎంఎస్ఎంఈ' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర శ్రీనివాస్, ఎఫ్‌ట్యాప్సీ మేనేజింగ్ కమిటీ సభ్యులు వి.వి.సన్యాసిరావు, ఫెస్ట్ ఇంఫో సహ వ్యవస్థాపకులు హరీష్‌కొట్ర, కార్టలిస్టు అధినేత రుబిన్‌షా, జివతి అధినేత ప్రదీప్ చౌదరి, ట్రేడ్ హైదరాబాద్ సీఈవో వెంకట్ బులెమోని, సీవోవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరాం మాట్లాడుతూ, ఈ-కామర్స్ ప్రస్తుతం బహుముఖంగా విస్తరిస్తోందని, ఇప్పటికే ఆహార, వ్యవసాయ, సాంకేతిక, ఆర్థిక, ఆరోగ్య, పర్యాటక, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఫ్యాషన్, లెదర్, జ్యూట్, ఎలక్ట్రికల్, మొబైల్ రంగాలకు ఇది విస్తరించిందని, 2020 నాటికి ఆయా రంగాలలో ఈ-కామర్స్ ప్రధాన వాణిజ్య చోదక వనరుగా మారనుందనీ, అలాగే ఈ-కామర్స్, డిజిటల్ కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు మరింతగా విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ-కామర్స్‌ను విస్మరిస్తే వ్యాపార విజయం సాధించడం అసాధ్యమనే విషయాన్ని రిటైల్, ఎఫ్ఎంసీజీ, స్టార్టప్స్, చిన్నతరహా పరిశ్రమలు గుర్తించి తమ వ్యాపారాలకు ఈ-కామర్స్‌ను జత చేసుకోవాలని సూచించారు.

5న జీఎస్టీ సర్టిఫికెట్స్ శిక్షణ


హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉమెనర్జి, మై జీఎస్టీ, కేంద్ర ప్రభుత్వ సంస్థ నీస్‌బర్బ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 5న 'మహిళలకు జీఎస్టీపై రెండు రోజుల శిక్షణ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉమెనర్జీ వ్యవస్థాపకురాలు దీప్తిరెడ్డి మాడుగుల తెలిపారు. సీఎంఎ వైస్ చైర్‌పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో కొనసాగే ఈ శిక్షణా కార్యక్రమంలో ఆసక్తిగల మహిళలకు జీఎస్టీ నైపుణ్యంలో శిక్షణ కొనసాగుతుందని, ఇందులో సీజీఎస్టి, ఎస్‌జీఎస్టి, జీఎస్టి కౌన్సెలింగ్, జీఎస్టీ ఎక్సలెన్స్ రంగాలలో శిక్షణ కొనసాగుతుందని, శిక్షణా అనంతరం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్ (నీస్‌బర్బ్) సర్టిఫికెట్ ఇస్తుందని తెలిపారు. శిక్షణానంతరం మహిళలకు వర్క్ ఫ్రం హోం ప్రాతిపదికన పే మై జీఎస్టి సంస్థ మహిళలకు ఇంటికే ప్రాజెక్టులను ఇస్తుందని ఆమె వివరించారు. ఆసక్తి గల మహిళలు ఆగస్టు 4వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

గరగపర్రు బాధితులకు సీపీఐ అండ



హైదరాబాద్,ఆంధ్రప్రభ : పశ్చిమగోదావరి జిల్ల గరగపర్రు బాధిత దళిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వెన్నంటి ఉంటామని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె. రామ కృష్ణ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గరగపర్రులోని దళితులను అగ్రవర్ణాలకు చెందిన వారు సాంఘిక బహిష్కరణ చేసి నాలుగు నెలలు గడుస్తున్నా.. వారిపై ఏపీ ప్రభుత్వం ఇంకా చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. బాధితులకు న్యాయం చేయడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం వెలికి గురైన ప్రతి కుటుంబానికి రూ. 1 లక్ష ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో సాగు చేసుకున్న భూములను తిరిగి వారికే ఇవ్వాలన్నారు. దళితులను పరవమార్శించిన సమయంలో రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలను అమలు చేయలన్నారు.

'కాయకల్ప'తో పునరుత్తేజం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : భూసారాన్ని పెంచి పంటల సాగులో రైతాంగానికి ఎంతగానో దోహదపడే సరికొత్త మందును ఆవిష్కరించింది ఇన్‌సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ. 'కాయకల్ప్' పేరుతో ఈ జీవ ఉత్పత్తిని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజేశ్ అగర్వాల్ సోమవారం తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ భూముల్లో పునరుత్తేజాన్ని పెంచి రసాయన ఎరువుల వాడకాన్ని 25శాతం తగ్గించేందుకు కాయకల్ప్ ఎంతో శక్తివంతంగా పనిచేస్తోందన్నారు. మట్టిని ఆరోగ్యవంతం చేసి పంటల ఆరోగ్యాన్ని కాపాడాలన్న లక్ష్యంతో ఈ ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల పరీక్షల అనంతరం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ ఫార్మింగ్ (ఎన్‌సీవోఎఫ్) ఆమోదంతో కాయకల్ప్ జీవ ఉత్పత్తిని భారతీయ మార్కెట్లోకి ఆవిష్కరించినట్లు చెప్పారు. తమ సంస్థ ఎరువుల ఫాక్టరీ 1906లో తమిళనాడులోని రాణిపేట్‌లో ప్రారంభమైందని తెలిపారు. అప్పటినుంచి భూసారం, పంటల సాగు విధానంపై అనేక పరిశోధనలు జరిపి వందలాది ఉత్ప త్తులను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొ న్నారు.

SURANA SOLAR LIMITED
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad-500 003
(CIN: L45200TG2006PLC051566)

30 జూన్, 2017తో ముగిసిన త్రైమాసికం కొరకు
ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ. లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2016 (ఆడిట్ చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2017 (ఆడిట్ చేసినవి)
1.	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	989.73	1,804.16	1,881.99	8,461.54
2.	నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను మరియు మినహాయింపదగిన ఐటెంలకు ముందు)	40.29	64.26	46.39	244.92
3.	నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన ఐటెంల తరువాత)	40.29	64.26	46.39	244.92
4.	నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన ఐటెంల తరువాత)	32.23	22.77	37.11	167.30
5.	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (లాభం) /(నష్టం) కాలానికి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిసిఉన్నది)	32.23	22.77	37.11	167.30
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 5/- ఒక్కొక్కటి)	2,460.33	2,460.33	2,460.33	2,460.33
7.	ఇతర ఈక్విటీ	-	-	-	2,704.71
8.	ప్రతి వాటాకు ఆర్జనలు (రూ.5/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు)				
	బేసిక్ :	0.07	0.05	0.08	0.34
	డైల్యూటెడ్ :	0.07	0.05	0.08	0.34

గమనిక :

1. పైన తెల్పినది సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా సారాంశం. పరిమిత సమీక్ష నివేదికతో కలిపి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మరియు సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suranasolar.comలో అందుబాటులో గలవు. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 31, జూలై 2017న జరిగిన వారి సమావేశం కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2. కంపెనీ అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన విధముగా భారతీయ అకౌంటింగ్ ప్రమాణాలు (ఇండ్ ఎఎస్)ను చేపట్టినది. కంపెనీ 1 ఏప్రిల్ 2017 నుండి ఇండ్ ఎఎస్‌ను చేపట్టినది మరియు అందువల్లన భారతదేశంలో సాధారణంగా అంగీకరించబడే ఇతర అకౌంటింగ్ సూత్రాలు మరియు ఇండ్ ఎఎస్ 34 'ఇంటెరిం ఫైనాన్షియల్ రిపోర్టింగ్'లో ఉన్న రికగ్నిషన్ మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్ తో అనుగుణంగా ఈ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు తయారు చేయబడినవి. ఈ మార్పిడి యొక్క ప్రభావం ఓపెనింగ్ రిజర్వుల కొరకు లెక్కించబడినవి మరియు ఇదే కాలపు సంఖ్యలు తదనుగుణంగా తిరిగి తెలుపబడినవి.
3. ముందు కాలపు సంఖ్యలు అవసరమైన చోట సరిపోల్చుటకు వీలుగా రీగ్రూప్డ్ / రీక్లాసిఫైడ్ చేయబడినవి.

By Order of the Board
For SURANA SOLAR LIMITED
Sd/-
NARENDER SURANA
CHAIRMAN

Place : Secunderabad
Date : 31.07.2017

BHAGYANAGAR INDIA LIMITED
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad-500 003
(CIN: L27201TG1985PLC012449)

30 జూన్, 2017తో ముగిసిన త్రైమాసికం కొరకు
ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ. లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2016 (ఆడిట్ చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2017 (ఆడిట్ చేసినవి)
1.	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	10,699.25	9,489.69	7,752.15	33,038.95
2.	నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను మరియు మినహాయింపదగిన ఐటెంలకు ముందు)	175.97	167.18	171.90	1047.20
3.	నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన ఐటెంల తరువాత)	175.97	167.18	93.92	512.87
4.	నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన ఐటెంల తరువాత)	140.78	'207.56	70.44	484.12
5.	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (లాభం /(నష్టం) కాలానికి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిసిఉన్నది)	140.78	207.56	70.44	484.12
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 2/- ఒక్కొక్కటి)	639.90	639.90	1279.80	639.90
7.	ఇతర ఈక్విటీ	-	-	-	9644.99
8.	ప్రతి వాటాకు ఆర్జనలు (రూ.2/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) *				
	బేసిక్ :	0.44	0.65	0.11	1.51
	డైల్యూటెడ్ :	0.44	0.65	0.11	1.51

గమనిక :

1. పైన తెల్పినది సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా సారాంశం. పరిమిత సమీక్ష నివేదికతో కలిపి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మరియు సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bhagyanagarindia.comలో అందుబాటులో గలవు. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 31, జూలై 2017న జరిగిన వారి సమావేశం కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2. *సంబంధిత కాలాలకు అనగా 31.03.2017 & 30.06.2017 వద్ద ఒక్కొక్కటి రూ. 2/- యొక్క 3,19,95,000 ఈక్విటీ వాటాలు మరియు 30.06.2016న ఒక్కొక్కటి రూ. 2/- యొక్క 6,39,90,000 ఈక్విటీ వాటాల కొరకు ఔట్‌స్టాండింగ్ వాటాల యొక్క సంఖ్య ఆధారంగా ప్రతి వాటా ఆర్జనలు లెక్కించబడినవి.
3. కంపెనీ అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన విధముగా భారతీయ అకౌంటింగ్ ప్రమాణాలు (ఇండ్ ఎఎస్)ను చేపట్టినది. కంపెనీ 1 ఏప్రిల్ 2017 నుండి ఇండ్ ఎఎస్‌ను చేపట్టినది మరియు అందువల్లన భారతదేశంలో సాధారణంగా అంగీకరించబడే ఇతర అకౌంటింగ్ సూత్రాలు మరియు ఇండ్ ఎఎస్ 34 'ఇంటెరిం ఫైనాన్షియల్ రిపోర్టింగ్'లో ఉన్న రికగ్నిషన్ మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్‌తో అనుగుణంగా ఈ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు తయారు చేయబడినవి. ఈ మార్పిడి యొక్క ప్రభావం ఓపెనింగ్ రిజర్వుల కొరకు లెక్కించబడినవి మరియు ఇదే కాలపు సంఖ్యలు తదనుగుణంగా తిరిగి తెలుపబడినవి.
4. ముందు కాలపు సంఖ్యలు అవసరమైన చోట సరిపోల్చుటకు వీలుగా రీగ్రూప్డ్ / రీక్లాసిఫైడ్ చేయబడినవి.

By Order of the Board
For BHAGYANAGAR INDIA LIMITED
Sd/-
NARENDER SURANA
CHAIRMAN

Place : Secunderabad
Date : 31.07.2017

SURANA TELECOM AND POWER LIMITED
Regd Office: 5th Floor, Surya Towers, S.P Road, Secunderabad-500 003
(CIN: L23209TG1989PLC010336)

30 జూన్, 2017తో ముగిసిన త్రైమాసికం కొరకు
ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ. లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2017 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2016 (ఆడిట్ చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2017 (ఆడిట్ చేసినవి)
1.	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	553.50	1148.69	497.07	2735.21
2.	నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను మరియు మినహాయింపదగిన ఐటెంలకు ముందు)	73.68	75.07	58.65	213.93
3.	నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన ఐటెంల తరువాత)	73.68	75.07	58.65	213.93
4.	నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన ఐటెంల తరువాత)	59.28	59.02	46.92	165.70
5.	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (లాభం /(నష్టం) కాలానికి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిసిఉన్నది)	59.28	59.02	46.92	165.70
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- ఒక్కొక్కటి)	1357.59	1357.59	1040.22	1357.59
7.	ఇతర ఈక్విటీ	-	-	-	6890.64
8.	ప్రతి వాటాకు ఆర్జనలు (రూ.1/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) *				
	బేసిక్ :	0.04	0.04	0.05	0.12
	డైల్యూటెడ్ :	0.04	0.04	0.05	0.12

గమనిక :

1. పైన తెల్పినది సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా సారాంశం. పరిమిత సమీక్ష నివేదికతో కలిపి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మరియు సెగ్మెంట్ ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suranatele.comలో అందుబాటులో గలవు. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 31, జూలై 2017న జరిగిన వారి సమావేశం కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2. * సంబంధిత కాలాలకు అనగా 31.03.2017 & 30.06.2017 వద్ద ఒక్కొక్కటి రూ. 1/- యొక్క 13,57,59,963 ఈక్విటీ వాటాలు మరియు 30.06.2016న ఒక్కొక్కటి రూ. 1/- యొక్క 10,40,22,000 ఈక్విటీ వాటాల కొరకు ఔట్‌స్టాండింగ్ వాటాల యొక్క సంఖ్య ఆధారంగా ప్రతి వాటా ఆర్జనలు లెక్కించబడినవి.
3. కంపెనీ అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన విధముగా భారతీయ అకౌంటింగ్ ప్రమాణాలు (ఇండ్ ఎఎస్)ను చేపట్టినది. కంపెనీ 1 ఏప్రిల్ 2017 నుండి ఇండ్ ఎఎస్‌ను చేపట్టినది మరియు అందువల్లన భారతదేశంలో సాధారణంగా అంగీకరించబడే ఇతర అకౌంటింగ్ సూత్రాలు మరియు ఇండ్ ఎఎస్ 34 'ఇంటెరిం ఫైనాన్షియల్ రిపోర్టింగ్'లో ఉన్న రికగ్నిషన్ మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్ తో అనుగుణంగా ఈ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు తయారు చేయబడినవి. ఈ మార్పిడి యొక్క ప్రభావం ఓపెనింగ్ రిజర్వుల కొరకు లెక్కించబడినవి మరియు ఇదే కాలపు సంఖ్యలు తదనుగుణంగా తిరిగి తెలుపబడినవి.
4. ముందు కాలపు సంఖ్యలు అవసరమైన చోట సరిపోల్చుటకు వీలుగా రీగ్రూప్డ్ / రీక్లాసిఫైడ్ చేయబడినవి.

By Order of the Board
For SURANA TELECOM AND POWER LIMITED
Sd/-
NARENDER SURANA
CHAIRMAN

Place : Secunderabad
Date : 31.07.2017

అక్రమార్కులకు సెర్ప్ అండ?

● మహబూబ్‌నగర్ జిల్లా ఐకేపీలో నిధుల దుర్వినియోగంపై చర్యలు శూన్యం ● అక్రమార్కులను తప్పించే యత్నం ● రెండేళ్లుగా కాలయాపన ● ముగ్గురు సీఈఓల చుట్టూ తిరిగిన ఫైల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అక్రమార్కులకు అండగా నిలుస్తోంది. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుంది. స్వయం సహాయక సంఘాలకు చెందిన లక్షలాది నిధులను సిబ్బంది దుర్వినియోగం చేసినట్లు విజిలెన్స్ నివేదికలో బయటపడినా సెర్ప్ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిసింది. విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రెండేళ్ల క్రితం ఆ జిల్లా సమైక్య కాల్‌సెంటర్‌కు సంబంధించిన రూ. 27.01 లక్షల నిధులను సంబంధిత సిబ్బంది దుర్వినియోగం చేసినట్లు గ్రామీణాభివృద్ధిశాఖకు చెందిన విజిలెన్స్ తన నివేదికలో పేర్కొంది. ఈ నిధుల దుర్వినియోగం ఆ జిల్లాలో ఏకంగా 10మండలాల్లో జరిగినట్లు ఆధారాలతో సహా సెర్ప్‌కు విజిలెన్స్ అందించింది. ఈ నివేదిక అందించి సుమారు రెండేళ్లు కావస్తున్నా కూడా ఇంకా విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. ఈ నివేదికపై గతంలో ఉన్న సీఇఓ అనితా రాంచంద్రన్ సంబంధిత జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌కు విచారణకు ఆదేశించారు. 10 మండల సమైక్యల్లో సిబ్బంది రూ. 27.01లక్షలు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ విచారణలో తేలింది. దీనికి సంబంధించిన నివేదికను అప్పట్లో సెర్ప్ సీఇఓకు సమర్పించారు. ఈలోగా సంబంధిత సీఇఓ బదిలీ కావడంతో ఈ నివేదిక మరుగున పడింది.

అనంతరం వచ్చిన నీతూప్రసాద్ ఈ నిధుల దుర్వినియోగం ఫైలును పరిశీలించారు. కానీ మరోసారి విచారణ చేయాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఆదేశించారు. ఈ నివేదిక రాకుండానే నీతూప్రసాద్ సెర్ప్ సీఇఓ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం సీఇఓగా కొనసాగుతున్న పౌసమిబసు ఈ వ్యవహారానికి సంబంధించి తొలినాళ్లల్లో కొంత హడావుడి చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. కానీ తర్వాత ఏం జరిగిందేమో.. మరోసారి ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. విచారణాధికారిగా సెర్ప్ ఫైనాన్స్ డైరెక్టర్ ప్రవీణప్రభకు అప్పగించింది. దీంతో ఈ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ నిధుల దుర్వినియోగం వ్యవహారంపై గత రెండేళ్లుగా ఏ ఒక్క సీఇఓ కూడా చర్యలు తీసుకోలేదు. [illegible]ా తీసుకుంటారా? వదిలేస్తారా అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పైగా ఈ అక్రమార్కులకు సెర్ప్‌లో కొంతమంది అధికారుల అండదండలున్నట్లు తెలిసింది. దీంతో సీఇఓ మారినప్పుడు, ఏదో ప్రోగ్రామ్‌లో బిజీగా ఉన్నప్పుడు ఈ ఫైలును దాచిపెడుతున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోకపోతే అక్రమార్కులు మరిన్ని తప్పులు చేసే అవకాశాలున్నాయి. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినా అధికారులు పట్టించుకోలేదని తెలిసింది.

ఇదిలా ఉండగా అక్రమార్కులపై తీవ్రమైన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి తప్పులు మరోసారి, మరో జిల్లాలో జరిగే అవకాశాలుంటాయి. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి రూపాయికి కూడా సంబంధిత ఉద్యోగి జవాబుదారిగా వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిధులను వాడుకొని విషయం బయటపడగానే వాటిని తిరిగి చెల్లించడం వంటి చర్యలు సెర్ప్‌లో ఇది వరకే పలు జరిగాయి. దీంతో ఈ అంశాన్ని కూడా పాత పద్ధతిలో వదిలేస్తే అక్రమార్కులకు మరోసారి చేసేందుకు అవకాశం ఇచ్చినట్లవుతుంది. అంతేకాకుండా దీనికి సంబంధించిన ఫైలు గతేడాది జూన్ నెల నుంచి పెండింగులో ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన చాలా రాజకీయ ఒత్తిళ్లు వచ్చాయి. దీంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నట్లు తెలిసింది.

సమ్మె విరమించండి

● హమాలీలకు సీవీ ఆనంద్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హమాలీల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సివి. ఆనంద్ అన్నారు. ఈ నేపథ్యంలో హమాలీలు వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఈటల రాజేందర్‌తో వెంటనే చర్చించి వీలైనంత త్వరగా సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామి ఇచ్చారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సివిల్ సప్లైయ్ హమాలి యూనియన్ (ఎఐటుయుసీ) ప్రతినిధులతో సోమవారంనాడు ఆయన చర్చించారు. గతంలో ఇచ్చిన జీవో ప్రకారం ఈఎస్ఐ చట్టాన్ని హమాలీలకు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆనంద్ స్పష్టమైన హామి ఇచ్చారు. అలాగే స్వీపర్ల కనీస వేతన అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులు బాలరాజు, బాబమియాతో పాటు పలువురు పాల్గొన్నారు.

దళితులపై కాంగ్రెస్ కపటప్రేమ

● మంత్రి తలసాని విమర్శ



హైదరాబాద్, ఆంధ్ర ప్రభ: కాంగ్రెస్ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ధ్వజమెత్తారు. సోమవారం సచివాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. నేరెళ్ల సంఘటన గురించి ఇప్పటికే ప్రభుత్వం స్పష్టత ఇచ్చి నప్పటికీ కాంగ్రెస్ నాయకులు కావాలని రాజకీయాలు చేస్తున్నారన్నారు. దళితులు, బిసి, అణగారిన వర్గాల సంక్షేమాన్ని అధికారంలో ఉన్నంతకాలం విస్మరించి, దళితులపై కపట ప్రేమ నటిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ముందుగా తమ పార్టీలో ఉన్న దళిత నాయకుల పురోభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. 40ఏళ్ళ మీ పాలనలో అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మీరేం చేశారో మూడేళ్ళ తెలంగాణ ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. నేరెళ్ళలో ఉన్న వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని పోలీసుశాఖ అక్కడ 144సెక్షన్‌ను విధించిందన్నారు. ఇసుకమాఫియాను అరికట్టేందుకు ఇప్పటివరకు 200కేసులు నమోదు చేశామన్నారు. గత ప్రభుత్వాలుకూడా అనేక సందర్భాల్లో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 144సెక్షన్ అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు పాలీహౌజ్‌ల ఏర్పాటుకు 100శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. విదేశాలలో ఉన్నత విద్య కోసం ఓవర్సీస్ పథకం అమల్లోకి తెచ్చిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద రూ.75,116 ఆర్థిక సహాయాన్ని పేదింటి ఆడపడుచుల వివాహానికి ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసి వారి అభివృద్ధికే ఆ నిధులు ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నదన్నారు. ప్రభుత్వం ధర్నాలను అడ్డుకోదని, సీఎం కెసిఆర్ నియోజకవర్గం గజ్వేల్‌లో కోదండరాం ఆదివారం సభ నిర్వహించారు, దానిని అడ్డుకున్నామా అని ప్రశ్నించారు.

నాన్ అక్రిడేషన్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పత్రికలు, టీవీ చానెల్స్‌లో వివిధ హోదాల్లో పని చేస్తున్న ' నాన్- అక్రిడేషన్ ' జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టులు హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అర్హులైన వారు ఆగస్టు 16 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ స్టేట్ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సూచించారు. సోమవారం సమాచార కమిషనర్ కార్యాలయంలో అల్లం నారాయణ అధ్యక్షతన హెల్త్ కార్డుల రివ్యూ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ అల్లంతో పాటు సభ్యులు పల్లె రవికుమార్, విరాహత్‌అలీ, క్రాంతికిరణ్, బసవ పున్నయ్య, సమాచార శాఖ డైరెక్టర్ ఈ. వెంకటేశం, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.ఏ హాష్మీ, హెల్త్ కార్డుల సీఈవో డాక్టర్ పద్మ, జీఎం సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. నాన్ అక్రిడేషన్ జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టులకు ఇచ్చే హెల్త్ కార్డుల జారీపై చర్చించారు. అక్రిడేషన్ లేని జర్నలిస్టులు (WWW.Ipr.tg.nic.in) వెబ్‌సెట్ లేదా డీఆర్వోల నుంచి గానీ దరఖాస్తులు తీసుకుని ఎడిటర్ లేదా బ్యూరో చీఫ్ లేదా, ఎడిషన్ ఇన్‌చార్జీ లేదా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సంతకంతో సర్టిఫై చేసుకుని నిర్ణిత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిటైర్డ్ జర్నలిస్టులు మాత్రం 58 సంవత్సరాలు పైబడిన వారు తమ దరఖాస్తుతో పాటు పాత అక్రిడేషన్ కార్డు, లేదా అపాయింట్‌మెంట్ లేటర్ లేదా గుర్తింపు కార్డు లేదా ఉద్యోగ విరమణ పత్రంతో పాటు ఇతర ఆధారాలు ఉన్నా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రేవంత్‌రెడ్డి పర్యటనకు బ్రేక్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : డ్రగ్స్‌కు వ్యతేరేకంగా తెదేపా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సోమవారం నగరంలోని లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి నాంపల్లి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు తలపెట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకుని భగ్నం చేశారు. దీనిని తెదేపా నేతలు తీవ్ర స్థాయిలో అడ్డుకున్నారు. పోలీసులు, తెదేపా నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం, తోపులాటాలు చోటుచేసుకున్నారు. దీంతో ఆందోళన చేస్తున్న తెదేపా నేతలను పోలీసులు ఈడ్చివేశారు. బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయకుండా టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత విద్యార్థి విభాగం నేతల ఆయనకు రక్షణ నిలయంగా నిలిచారు.

గెలుపు గుర్రాల అన్వేషణలో టీడీపీ

● నియోజకవర్గాల వారీగా కసరత్తు ● అర్హులనుంచి దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు ఇప్పట్లో లేకపోవడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శాఖ ఇక గెలుపు గుర్రాల అన్వేషణ మొదలు పెట్టింది. వచ్చే సాధారణ ఎన్నికలకు వ్యవధి ఇంకా రెండేళ్ళు కూడా లేకపోవడంతొ బరిలోకి దించే అభ్యర్థుల వేటలో పడింది. నియోజకవర్గాల వారిగా తెదేపాకు ఉన్న బలంతో పాటు ప్రత్యర్థులు పోటీ చేసే అభ్యర్థుల వివరాలను కూడా బేరజు వేస్తున్నారు. కొద్దినెలల కిందటే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను చేపట్టింది. దీంతో పది జిల్లాలు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వాటి సంఖ్య ముప్పై ఒకటికి పెరిగింది. ఫలితంగా ఇప్పటి వరకు ఉన్న పలు నియోజకవర్గాల స్వరూపం కూడా మారిపోయింది. అయితే 2019లో జరిగే ఎన్నికల నాటికే కొత్తగా అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుకు కేంద్రం ఆమోదముద్ర వేస్తుందని అన్ని రాజకీయ పార్టీలు భావించాయి. కొత్తగా వచ్చే నియోజకర్గాలు, వాటి సంఖ్య ఆధారంగా అభ్యర్థుల కసరత్తును మొదలు పెట్టాలని రాజకీయ వర్గాలు భావించాయి. కానీ అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు ఇప్పట్లో సాధ్యం కాదని కేంద్రం ఇటీవలే స్పష్టం చేసింది. దీంతో ప్రస్తుతమున్న 119 నియోజకవర్గాలపై తెదేపా అధిష్టానం దృష్టిసారించింది. ఇందులో పాతబస్తీ పరిధిలోకి వచ్చే ఆరేడు నియోజకవర్గాలపై తెదేపా పూర్తిగా ఆశలు వదలుకుంది. ఇలా దాదాపు పది నుంచి పదిహేను అసెంబ్లీ నియోజకవర్గాలపై తెదేపా అంతగా ఆశ పెట్టుకోలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇదమిద్ధంగా వంద నియోజకవర్గాలపైనే పూర్తిస్తాయిలో దృష్టి కేంద్రకరించిన్నట్లు సమాచారం. ప్రస్తుతం తెదేపా కొనసాగుతున్న అగ్రనాయకులు పోటీ చేయాలని భావిస్తున్న నియోజకవర్గాలను మినహాయించింది. ఇక మిగిలిన నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిని అంచనా వేస్తూనే అక్కడి బలాలను, బలహీనతలను, ప్రత్యర్థుల ప్లస్‌లు, మైనస్‌ల వివరాలను సేకరిస్తున్నారు. అలాగే పనిలో పనిగా గతంలో తెదేపాను వీడిన వారు తెరిగి పార్టీలో చేరేందుకు మొగ్గుచూపుతున్న నాయకుల వివరాలను సైతం ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా అసెంబ్లీ నియోజకవర్గాల పెరగకపోవడంతో అధికార పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతంఒక్కొక్క నియోజకర్గం నుంచి పోటీ చేసేందుకు బలమైన నాయకులకు సంఖ్య డజన్ వరకు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇందులో తెదేపా, కాంగ్రెస్ పార్టీలను వీడిన నేతలుకూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఒక్కొక్క నియోజవర్గానికి పోటీ చేసే అభ్యర్థిని ఖరారు చేయడం తెరాసకు తలకు మించిన భారం కావడం తథ్యమని తెలుస్తోంది. అదే సమయంలో పలువురు నాయకులు తెదేపాలోకి వచ్చే అవకాశాలు లేకపోలేదన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇదిలా ఉండగా కొందరు నాయకులు అయితే ఏకంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుతో రహస్య మంతనాలు జరుపుతున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా ప్రస్తుతం తెదేపాలో ఉన్న నాయకులు, ఎన్నికల ముందు పార్టీలో చేరే నాయకుల వివరాలను సేకరించే ప్రక్రియ దాదాపుగా యాభై శాతం పూర్తి అయినట్లుగా తెలుస్తోంది. వీరు కాకుండా తటస్థులను కూడా తెదేపాలోకి పెద్దఎత్తున ఆహ్వానించనున్నట్లు సమాచారం. వీరు కాకుండా పేరుమోసిన బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలను, సినిమా యాక్టర్లను కూడా ఎన్నికల రంగంలోకి దించే విధంగా తెదేపా తెలంగాణ నాయకులు వ్యూహాలకు పదును పెడతున్నారని తెలుస్తోంది.

టీబీజీకేఎస్ ద్రోహులకు శిక్ష తప్పదు

● మావోయిస్టుల హెచ్చరిక

మందమర్రి, కెఎన్ఎన్ : ఈ నెల 3వ తేదీ వరకు ప్రజా ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించేందుకు మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా కార్మికులు, ప్రజలు అమరులకు నివాళులు అర్పించాలని, వారసత్వ ఉద్యోగాల హక్కు కోసం సమ్మె చేస్తే ఆ సమ్మెను విచ్ఛిన్నం చేసన టీబీజీకేఎస్ నాయకులకు శిక్ష తప్పదని మావోయిస్టు పార్టీ సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ పేరుపై సోమవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో గుర్తు తెలియని వ్యక్తి లేఖను వదిలి వెళ్లాడు. ఆ లేఖలో మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు, సమ్మె ద్రోహులకు హెచ్చరికలు జారీ చేశారు. గత నెల సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల హక్కు కోసం తలపెట్టిన సమ్మెను టీబీజీకేఎస్ నాయకులు యాజమాన్యంతో కుమ్మక్కై గోలేటినుంచి కొత్తగూడెం వరకు సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు డబ్బులు, బిర్యాణి, మందు సరఫరా చేసి కార్మికులపై ఒత్తిడి తీసుకువచ్చి విధులకు హాజరయ్యేలా చేశారని ఆరోపించారు.

Sam SAMKRG PISTONS AND RINGS LTD
1-201, Divyashakti Complex, 7-1-58, Ameerpet, Hyderabad -500 016.

NOTICE

Notice is hereby given that a meeting of the Board of Directors of the Company is scheduled to be held on Wednesday the 9th August, 2017 inter alia, to consider and approve the Un-audited Financial Results of the company for the Quarter ended June 30, 2017, and to take on record.

By Order of the Board
sd/-
S D M Rao
Chairman & Managing Director

Place: Hyderabad
Date: 31.07.2017

CUBEX TUBINGS LIMITED
(AN ISO 9001:2008 CERTIFIED COMPANY)
CIN:L27109TG1979PLC002504

NOTICE

Pursuant to the Listing Agreement and to the regulation 29(1) of SEBI (Listing Obligations & Disclosures Requirements) Regulations 2015, information is hereby given that a meeting of the Board of Directors of the Company will be held on **Monday, the 14th day of August, 2017 at 4.00 P.M. at the Registered office** of the company, to consider, approve and authenticate the Unaudited Financial Results of the company for the First quarter ended 30th June, 2017.

By order of the Board
for CUBEX TUBINGS LIMITED
Sd/-
P.R. Bhandari,
Managing Director

Place: Secunderabad
Date: 31-07-2017


మీ వంతు రెండు వారాల్లో చెల్లించండి

● భాగ్యనగర్ ఎన్జీవోలకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,ఆంధ్రప్రభ : హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని ఏపీ ఎన్ జీవో భవనంలో కొన్ని గదుల దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు బ్యానర్లను తొలగించి, ఆ గదులకు వేసిన తాళాలు తీసి, వాటిని ఏపీ ఎన్జీవో సంఘానికి అప్పగించాలని ఉమ్మడి హైకోర్టు భాగ్యనగర్ తెలంగాణ ఎన్ జీవో సంఘాన్ని ఆదేశించింది. అలాగే ఏపీ ఎన్జీవోలో సభ్యత్వం కోసం ఏటా చెల్లించే చందాను రెండు వారాల్లో బకాయిలతో సహా ఏపీ ఎన్జీవోకు చెల్లించాలని టీఎన్ జీవో సభ్యులకు హైకోర్టు తేల్చి చెప్పింది. అయితే ఏపీ ఎన్జీవో భవనంలోని సదుపాయలన్నీ వినియోగించుకోడానికి ఏపీ ఎన్జీవోల సభ్యులను ఏవిధంగా అనుమతిస్తున్నారో, అలాగే భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘం సభ్యులను కూడా అనుమతించాలని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆ గదులను ప్రత్యేకంగా వినియోగించుకోడానికి వీల్లేదని భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘానికి హైకోర్టు స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాజ్యంపై సోమవారం విచారణ చేపట్టి,ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని హైకోర్టు ఏపీ ఎన్జీవో సంఘానికి సూచించింది.

అంతర్గతంగా కుమ్ములాడుకోకుండా పరస్పర చర్చల ద్వారా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని హైకోర్టు ఇరు పక్షాలకు తేల్చి చెప్పింది. ఏపీ ఎన్జీవో భవనం నుంచి తెలంగాణ ప్రాంతానికి చెందిన వారనే కారణంతో టీఎన్ జీవో సంఘం సభ్యులను విసిరివేసే యత్నాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఏపీ ఎన్ జీవో భవనంలో కొంత భాగాన్ని టీఎన్ జీవోలకు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేస్తూ సింగిల్ జడ్జీ హైదరాబాద్ , గన్ ఫౌండ్రీ సమీపంలోని 2500 చదరపు గజాల స్థలంలో ఏపీ ఎన్ జీవో భవన్ ఉంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో భాగ్యనగర్ తెలంగాణ ఎన్ జీవోల సంఘం కార్యాలయానికి భవనాన్ని కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తిని పరిశీలించిన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏపీ ఎన్ జీవో భవనాన్ని విభజించాలని జిల్లా కలెక్టర్‌కు జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను అనుసరించి జిల్లా కలెక్టర్, ఏపీ భవన్ లో నాలుగు గదులు, కాన్ఫరెన్స్ హాలును కేటాయించారు. ఈ కేటాయింపును సవాలు చేస్తూ ఏపీ ఎన్ జీవో సంఘం అధ్యక్షుడు పి.అశోక్ బాబు హైకోర్టులో పిటిషన్ వేశారు.

సదావర్తి భూములకు అధిక సొమ్ము వస్తే
మళ్లీ తాజా వేలం: హైకోర్టు



హైదరాబాద్,ఆంధ్రప్రభ : శ్రీసదావర్తి సత్రం భూముల వ్యవహారంలో హైకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు మిగతా సొమ్ము రూ.17.44 కోట్లను ఏపీ దేవా దాయ శాఖ కమిషనర్ ఖాతాలో జమ చేసినట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి హైకోర్టుకు విన్నవించారు. తన వాదనలు వినిపించేందుకు, ప్రమాణ పత్రం దాఖలు చేసేందుకు వారం గడువు కావాలని గత వేలం విజేత తరపు న్యాయవాది అభ్యర్థన మేరకు హైకోర్టు తదుపరి విచారణ వచ్చే వారానికి వేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవి లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాజ్యంపై సోమవారం విచారణ చేపట్టి, ఈ మేరకు ఆదేశాలు వెలువరించింది. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది. అత్యంత విలువైన శ్రీసదావర్తి సత్రం భూముల వేలంలో పాల్గొన్న కొనుగోలుదారులకు తక్షణమే సేల్ సర్టిఫికెట్ ఇవ్వరాదని హైకోర్టు గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ..కేవలం కొందరికి లబ్ధి చేకూర్చేందుకే మార్కెట్ విలువ కంటే తక్కువగా శ్రీ సదావర్తి భూములను విక్రయించారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణా రెడ్డి హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన విచారణ సందర్భంగా ఎమ్మెల్యే తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ..రూ 5 కోట్లు చెల్లించి ఆ భూములు తీసుకునేందుకు ఒకరు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నాలుగు వారాల్లో మొత్తం సొమ్మును జమచేస్తామన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ..మీ వాదనలను రికార్డు చేస్తాం.. ఒక వేళ రేపు సొమ్ము కట్టే వారు ముందుకు రాకపోతే మిమ్మల్ని పట్టుకోవల్సి వస్తుందని ఆ ఎమ్మెల్యేకు స్పష్టం చేసింది. అయితే మొత్తం సొమ్మును నాలుగు వారాల్లో జమ చేస్తారన్నారు. అందుకు అంగీకరించిన ధర్మాసనం..మొదటి విడ తగా రూ.10 కోట్లు రెండు వారాల్లో,మిగిలిన సొమ్ము రూ.17.44 కోట్లు ఆ తర్వాత రెండు వారాల్లో ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది.

మంచి పనికీ అడ్డుపుల్లలేనా!




(మొదటిపేజీ తరువాయి)

ముందుకువచ్చి సర్వీసుల క్రమబద్దీకరణపై తుదినిర్ణయం ప్రకటించారని వారంటున్నారు. ఇది చూడలేని కాంగ్రెస్ నేతలు తమ జీవితాల్లో తిరిగి చీకటి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని కార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమా అని రెగ్యులరైజ్ అయిన 21వేల మంది విద్యుత్ సంస్థల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఉసురు పోసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఉద్యోగుల క్రమబద్దీకరణతో ఎంతో సంతోషంగా ఉన్న 21వేల మందిని చూసి ఓర్వలేక ఎక్కడ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచిపేరు వస్తుందోనని తట్టుకోలేక క్రమబద్దీకరణను అడ్డుకోవడానికి హైకోర్టులో కాంగ్రెస్ పార్టీ పిటిషన్ వేయించిందని ఉద్యోగ సంఘాల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఉద్యోగుల క్రమబద్దీకరణపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని, ఆయన తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేయడంపై 21వేల మంది ఉద్యోగులు భగ్గుమంటున్నారని తెలిపారు. విపక్ష పార్టీ కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయంపై పోరాడేందుకు ఉద్యోగులు సిద్ధం కావడంతో పాటు ఆ పార్టీ కుటిల రాజకీయాలపై ఉద్యమించాలని నిర్ణయించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భ్రష్టరాజకీయాలకు నిరసనగా ఉద్యోగులు ఉద్యమించనున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన పరిపాలన వేగాన్ని పెంచడం దానికి మానవీయతను జోడిస్తుండడంతో ప్రతిపక్షాలను ప్రజలు అసలు పట్టించుకోవడమే మానేశారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో దిక్కుతోచక కాంగ్రెస్ పార్టీ నీచంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏదో ఒక వంకతో ఉద్యోగుల క్రమబద్దీకరణకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎవరెవరి చేతనో న్యాయస్థానాల తలుపులు తట్టిస్తున్నదని, ఇది కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని అంటున్నారు. మల్లన్న సాగర్ భూనిర్వాసితులను ఇలాగే కాంగ్రెస్ పురికొల్పి కోర్టు మెట్లు ఎక్కించిందని, సింగరేణిలో వారసత్వ ఉద్యోగ నియామకాలను ఇలాగే సవాల్ చేయించిందని ఉద్యోగ సంఘాలు ఒకటొకటిగా గుర్తుచేస్తున్నాయి. తమ సర్వీసుల క్రమబద్దీకరణకు సంబంధించి 20వేల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తుంటే అది కాంగ్రెస్ పార్టీ చూసి తట్టుకోలేకపోతున్నదన్న అంశం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ పార్టీ వైఖరిని అటు ఉద్యోగుల్లో, ఇటు సమాజంలో తప్పుబడుతున్నారు. న్యాయ పోరాటానికి సిద్ధమైన కాంగ్రెస్ పార్టీని నిలువరించడానికి అవసరమైతే ఉద్యోగుల కుటుంబ సభ్యులతో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమించడానికి కూడా వెనకాడబోమని విద్యుత్ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ సమితి (జేఏసీ) ప్రకటించింది. చాలీచాలని జీతాలతో తమ జీవితాలు ఇప్పటిదాకా దుర్భరమైన బతుకులను వెల్లదీసిందని, అలాంటి తమ తమ జీవితాల్లో మార్పులు తీసుకురావాలన్న ఏకైక ధ్యేయంతో సీఎం కేసీఆర్ తమ సర్వీసులను క్రమబద్దీకరించాలని నిర్ణయిస్తే అది దిగమింగుకోలేని కాంగ్రెస్ పార్టీ ఏదో ఒకవిధంగా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తోందని జేఏసీ నేతలు మండిపడుతున్నారు. సాగునీటి ప్రాజెక్టులు మొదలుకొని భూసేకరణ, ఉద్యోగ నియామకాలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్దీకరణ వరకు విపక్ష పార్టీ అడుగడుగునా అడ్డుకుంటోందన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేయాలని, వ్యవసాయ రంగానికి సైతం 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌ను అందజేసి పంటలను కాపాడాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తుంటే దాన్ని కూడా అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. త్వరితగతిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే తమకు పుట్టగతులు ఉండవని తద్వారా వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్న ఆందోళనలో ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్న ప్రచారం ప్రజల్లో జరుగుతోంది.

కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో తమ జీవితాలు బాగు పడతాయని కాంట్రాక్టు ఉద్యోగులు సంబరాలు చేసుకోవడానికి సన్నాహాలు చేసుకుంటుంటే ఇది జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయస్థానానికి వెళ్ళి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దళారీ వ్యవస్థను రద్దుచేసి కార్మికులకు ప్రయోజనం కల్పించే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అందుకు బాసటగా నిలవవలసిన విపక్షపార్టీ క్రమబద్దీకరణను వ్యతిరేకిస్తూ న్యాయస్థానాకలకు వెళ్ళడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండు, మూడు దశాబ్ధాలుగా ఒకే సంస్థలో పనిచేస్తూ వయసు మీరుతున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలన్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు మానవతా దృక్పదం, మహాసంకల్పానికి రాజకీయ ఎత్తుగడలు అడ్డుకట్టగా మారుతున్నాయి. నిబంధనలు ఒప్పుకున్నా, లేకపోయినా జీవిత కాలంలో ఎక్కువ సంవత్సరాలు పనిచేసి మానసిక క్షోభకు గురవుతున్న సుమారు 21వేల మంది విద్యుత్ ఉద్యోగులకు భవిష్యత్తుపై భరోసా, జీవితకాల భద్రత కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్షాలకు చెందిన కొందరు నేతలు కోర్టులో సవాలు చేయడం పట్ల తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకవేళ ఈ ప్రక్రియను కోర్టు అడ్డుకుంటే వీరంతా రాజకీయాలకు అతీతంగా ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

పిల్‌పై నేడు విచారణ



నాలుగు విద్యుత్ పంపిణీ సంస్థల్లో పనిచేస్తున్న 20వేల మందికి పైగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్దీకరణ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. వరంగల్ జిల్లా పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన నిరుద్యోగి మర్క శ్రవణ్ కుమార్ ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ ప్రజాహిత వ్యాజ్యంపై ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ టి.రజనితో కూడిన డివిజన్ బెంచ్ జూన్ 21న విచారణ చేపట్టింది. కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని విద్యుత్ డిస్కంలను ఆదేశిస్తూ వారం రోజులకు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో తాజా దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై సోమవారంనాడు విచారణ చేపట్టాలని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది సత్యంరెడ్డి జూనియర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం ఈ ప్రజాహిత వ్యాజ్యంపై తాజాగా మంగళవారం విచారణ చేపట్టేందుకు అంగీకరించింది.

తెలంగాణ ఇంధనశాఖ పరిధిలో ఉన్న విద్యుత్ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లలో 20వేల 903 మంది ఉద్యోగులు తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులో 15 నుంచి 20 సంవత్సరాల పాటు పనిచేస్తున్న ఉద్యోగులు 50శాతానికి పైగానే ఉంటారు. దాదాపు 30శాతం ఉద్యోగులు 25 సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో ఎక్కువ మందికి 45 సంవత్సరాల వయసు దాటింది. వీరి సర్వీసులను ప్రభుత్వం క్రమబద్దీకరించినా గరిష్టంగా 15 సంవత్సరాలకు మించి ఉద్యోగంలో ఉండలేని పరిస్థితి. ఏళ్ళ తరబడి ఒకచోట నమ్మకంతో పనిచేస్తున్న వీరందరికి విద్యుదుత్పత్తి, సరఫరా, సమస్యల పరిష్కారంలో విశేష అనుభవం ఉంది.

సర్వీస్ సెక్టార్‌లో అత్యంత ప్రధానమైన విద్యుత్ వ్యవస్థలో లోటుపాట్లు లేకుండా ఉండాలంటే వీటి సేవలు ఆవశ్యకం. అత్యంత ప్రాధాన్యత గల వ్యవసాయ రంగంతో పాటు మిగతా ప్రాధాన్యతా రంగాలకు 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం నిరాటంకంగా అమలుకు నోచుకోవాలంటే ఉన్న వారికి ఉన్నచోటే విధుల్లో కొనసాగించక తప్పని పరిస్థితి. అదే సమయంలో కాంట్రాక్టు వ్యవస్థ కింద చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వీరి జీవన స్థితిగతులు చూసి సర్కారుకు స్పందించక తప్పని పరిస్థితులు కళ్ళముందున్నాయి. ప్రతినెలా కాకుండా ఎప్పుడు నిధులు విడుదలైతే అప్పుడు జీతాలు ఇస్తున్నారు

కాంట్రాక్టర్లు. అసలే తక్కువ, అందులోనూ కమిషన్ పేరిట 10 నుంచి 15 శాతం మొత్తాన్ని వేతనంలో కోత విధిస్తున్నారు. ఆ వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి నెలకొంది. దినదిన గండంగా మారిన విద్యుత్ సంస్థల్లోని తాత్కాలికంగా పనిచేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నకల ప్రణాళికలోనూ కేసీఆర్ భరోసా ఇచ్చారు. నిబ్ధతగల వీరి సేవలను గుర్తించి బాధ్యతతో ఉద్యోగ భద్రత కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల కూడా రాజకీయ రాద్ధాంతం అవసరమా? అన్న ప్రశ్న అన్ని వర్గాల్లోనూ వ్యక్తమవుతోంది.

అప్పుడలా! ఇప్పుడిలా!!

మువ్వన్నెల మురిపెం మూణ్ణాళ్లే?





న్యూఢిల్లీ: భారత్-పాక్ సరిహద్దులోని అట్టారి ప్రాంతంలో అట్టహాసంగా ప్రారంభించిన అత్యంత ఎత్తయిన మువ్వన్నెల పతాక ముచ్చట రెండు నెలలకే పరిమితమైంది. మార్చి నెలలో దేశ సరిహద్దుల్లో సగర్వంగా ఎగిరిన త్రివర్ణ రెపరెపలు మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలాయి. 'జెండా ఊంఛారహే హమారా' అన్న భావనను సార్థకం చేస్తూ, వినీలాకాశంలో 360 మీటర్ల ఎత్తున ఏర్పాటు చేసిన శిఖర పతాక స్థూపం బోసిపోయి కనిపిస్తున్నది. పాక్ వెన్నులో వణుకు పుట్టించిన జాతీయజెండా నేడు జాడ లేకుండా పోయింది.

పంజాబ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహోన్నత పతాకం తరచూ చిరుగులకు గురవుతుండటమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంత ఎత్తున గాలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల, పతాకం చిరుగులు పట్టిందని అందువల్ల తొలగించామని అమృత్‌సర్ పాలకులు చెబుతున్నారు. ఈ విషయమై అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ కమల్‌దీప్ రాష్ట్ర హోంశాఖకు, ఇతర మంత్రిత్వశాఖలకు రాతపూర్వక నివేదికలు అందించారు. భారత్ ఔన్నత్యాన్ని చాటుతూ పాక్ వైపు కనిపించేలా ఏర్పాటు చేసిన ఈ పతాకం గాలి పీడనానికి పదేపదే చిరుగులకు గురవుతున్నదని, ఈ నేపథ్యంలో పతాకాన్ని కిందకు దించడం, ఎగురవేయడం ఇబ్బందికరంగా మారిందని సదరు నివేదికలో పేర్కొన్నారు. ఇందుకు పరిష్కారం ఏంటన్నదానిపై పంజాబ్ హోంశాఖకూ దిక్కుతోచడం లేదు.

అమృత్‌సర్ జెండాదీ అదే పరిస్థితి..

అట్టారి సరిహద్దుతోపాటు నగరంలోని రంజిత్ అవెన్యూ ప్రాంతంలోనూ పంజాబ్ ప్రభుత్వం 170 మీటర్ల ఎత్తులో మరొక పతాకాన్ని ఏర్పాటు చేసింది. దీనికీ చిరుగుల సమస్య తప్పడం లేదు. ఇప్పటికి 13 సార్లు దీనిని మార్చాల్సి వచ్చింది. పంద్రాగస్టున జెండావిష్కరణకు మరో పదిహేను రోజుల వ్యవధి మాత్రమే ఉన్నంది. అయినా దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాగా, చిరుగుల సమస్యకు త్వరలోనే పరిష్కారం కనుగొని, త్రివర్ణ పతాకాన్ని మళ్లీ ఎగురవేస్తామని అమృత్‌సర్ ఎంపీ గుర్జిత్ సింగ్‌ఔజ్లా చెప్పారు. అయితే అటు అమృత్‌సర్ ట్రస్టు నుంచి గానీ, ఇటు ప్రభుత్వం నుంచి గానీ ఇంతవరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండావిష్కరణపై నీలినీడలు కమ్ముకున్నాయి.

దేశభక్తి ఖరీదు కోట్లలోనే..

దేశభక్తిని చాటేలా ఏర్పాటు చేసిన ఈ రెండు అతిపెద్ద పతాకాల నిర్వహణ భారం తడిసి మోపెడవుతోంది. చిరుగులు పడటం .. వాటిస్థానంలో కొత్తజెండాను అమర్చడం ఖర్చుతో కూడుకున్నపని. అట్టారి జెండా మూడు సార్లు చిరిగింది. అదేవిధంగా రంజిత్ అవెన్యూ జెండా 13 సార్లు చిరిగింది. వీటినిర్వహణ బాధ్యతలు చూస్తున్న అమృత్‌సర్ ట్రస్టు వీటికోసం ఇప్పటి వరకు 15 కోట్లు ఖర్చు చేసింది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి



బోయినపల్లి, (కెఎన్ఎన్): బోయినపల్లి మండలం కొదురుపాక-జగ్గారావుపల్లి గ్రామాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరో యువకుడు మృత్యువు నుంచి బయట పడ్డాడు. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం సాయంత్రం బోయినపల్లి వైపు నుంచి ద్విచక్రవాహనం పై వేములవాడ మండలం శాత్రాజుపల్లికి చెందిన పుప్పాల నరేష్(20) అనే యువకుడు, వేములవాడ చెందిన సాయి(22), వేములవాడకు చెందిన శీలం శ్రీకాంత్(19)లు కొదరుపాక వైపు వెళుతున్నారు.

కొదురుపాక వైపు నుంచి సిరిసిల్ల మండలం రగుడుకు చెందిన బూర శ్రీనివాస్(25) బోయినపల్లి వెళ్లి వస్తున్నాడు. కొదురుపాక పెట్రోల్ బంక్, బీఎస్ఎన్ఎల్ టవర్ మధ్యన వీరు రెండు వాహనాలు ఢీకొన్నాయి. అతివేగంగా రావడంతో పుప్పాల నరేశ్, సాయిలు అక్కడికక్కడే మృతిచెందగా, వెనుక కూర్చొన్న శ్రీకాంత్ అదృష్టవశాత్తు మృత్యువు నుంచి బయటపడ్డాడు. మరో ద్విచక్రవాహనం పై ఉన్న బూర శ్రీనివాస్ ఎగిరి రోడ్డు పక్కన పడి కొత్త సేపు కొట్టుకొని ప్రాణం విడిచాడు.

ద్విచక్రవాహనం పై వస్తున్న ముగ్గురు ముందుగా బోయినపల్లిలో మద్యం సేవించినట్లు గ్రామస్థులు తెలిపారు. అక్కడ ఓ షాపు వద్ద కూడా యజమానితో ఘర్షణ పడి బోయినపల్లి నుంచి కొదురుపాక వైపు వేగంగా రాగా ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తుంది. అదేవిధంగా రగుడుకు చెందిన యువకున్ని ఢీకొనగా శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా ముగ్గురు వస్తున్న ద్విచక్రవాహనం మొత్తం నుజ్జునుజ్జు అయింది. మృతుల కుటుంబానికి వివరాలు తెలియనగానే సంఘటన స్థలానికి వచ్చి బోరుమని విలపించారు.

10వ తరగతి విద్యార్థిపై ఉపాధ్యాయుల దాడి

- తీవ్ర గాయాలు
- ఆసుప్రతిలో చేరిక
- తరగతిగదిలో గుర్రుపెట్టి నిద్రపోయిన టీచర్‌పై ఫిర్యాదు చేసినందుకు దాడి
- తీవ్రంగా పరిగణిస్తున్న పాలమూరు జిల్లా యంత్రాంగం



విద్యార్థి వాట్సాప్ చేసిన ఫొటో ఇదే (ఫైల్)

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తరగతి గదిలో పాఠాలు చెప్పకుండా గుర్రుపెట్టి నిద్రపోతున్న ఉపాధ్యాయుడి వ్యవహారాన్ని ఫోన్‌లో బంధించి ఆ చిత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి వాట్సాప్ ద్వారా పంపించిన విద్యార్థిపై దాడి జరిగింది. తోటి ఉపాధ్యాయుడి ఫొటోను వాట్సాప్ ద్వారా పంపించిన వైనాన్ని తట్టుకోలేక తమకూ ఆ పరిస్థితి వస్తుందన్న ఆగ్రహంతో కొందరు టీచర్లు ఫిర్యాదు చేసిన విద్యార్థిపై దాడికి దిగి గాయపరిచారు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. గత వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గణితం టీచర్ తమకు పాఠం చెప్పకుండా తరగతి గదిలోనే గుర్రుపెట్టి నిద్రపోతున్న విషయాన్ని గమనించారు. ఇదే అదునుగా భావించిన విద్యార్థులు ఆ టీచర్ ఫొటోను సెల్‌ఫోన్‌లో బంధించి వాట్సాప్ ద్వారా ఉన్నతాధికారికి పంపించారు.

దీంతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా యంత్రాంగం గుర్రుపెట్టి నిద్రపోయిన టీచర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయుడు తనకు జరిగిన అన్యాయాన్ని తోటి ఉపాధ్యాయుల వద్ద ఏకరువు పెట్టారు.

దీంతో ఊగిపోయిన సహోపధ్యాయులు ఫిర్యాదు చేసిన విద్యార్థిని బంధించి ఆయనపై దాడికి పాల్పడ్డారు. పాఠశాల మైదానంలో విద్యార్థి శీతల పానీయం తాగుతుండగా అతడిని వెంబడించి పట్టుకుని మద్యం తాగుతున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దశలో ఆ విద్యార్థిపై ఉపాధ్యాయుడు పిడిగుద్దులు గుద్దడంతో ఆసుపత్రి పాలయ్యాడు. సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సుదూర ప్రాంతం నుంచి వచ్చి తరగతి గదిలోనే సేదదీరుతుంటారు.

ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన విద్యాశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఉపాధ్యాయుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. సకాలానికి ఉపాధ్యాయులు రాకపోయినా, తరగతులు తీసుకోకపోయినా వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కోరారు.

ఒకవేళ ఉపాధ్యాయులు విధులకు రాకుండా డుమ్మా కొట్టినా, తరగతిలోకి వచ్చి ఇతరత్రా కార్యకలాపాల్లో పాల్గొన్నా వెంటనే వాట్సాప్ చేస్తే సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో భాగంగానే గుర్రుపెట్టి నిద్రపోతున్న ఉపాధ్యాయుడి లీలలను ఓ విద్యార్థి వాట్సాప్ చేయగా అది తట్టుకోలేని ఉపాధ్యాయులు అతనిపై దాడికి పాల్పడి గాయపరిచారు. ఈ సంఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. విద్యార్థిపై దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి చర్యలకు ఉపక్రమిస్తున్నట్టు సమాచారం.

విశాఖలో కదిలిన డొంక

విశాఖపట్నం, కెఎన్ఎన్ బ్యూరో: విశాఖలో ప్రభుత్వ, ప్రయివేటు భూ దందాల వ్యవహారం వాడిగా వేడిగా మారింది. తవ్వేకొద్ది అక్రమాలు బయటపడు తుండగా తాజాగా మరిన్ని వాస్తవాలు వెలుగు చూస్తుండడంతో అధికారులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా విశాఖ ఆర్డీవో వెంకటేశ్వర్లుపై అనకాపల్లి ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ మూర్తి సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్డీవో వెంకటేశ్వర్లు ఏకపక్షంగా వ్యవహరించారని తమకు సంబంధించిన 69 ఎకరాల భూములను లెగిస్సీ ఎవెన్సీస్ రియల్‌ఎస్టేట్ కంపెనీకి విక్రయించాలని డిమాండ్ చేశారని అందుకు తాము అంగీకరించకపోవడంతో ఆర్డీవో కక్ష సాధింపు చర్యగా తనపై రికార్డుల ట్యాంపరింగ్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఎమ్మెల్యే కలెక్టర్ చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. విశాఖ జిల్లా ఆనందపురం మండలం , రామవరం గ్రామంలో సర్వేనెంబర్లు 127, 128, 130/1, 130/2లలో సుమారు 105 ఎకరాల భూములున్నాయని ఇందులో 69 ఎకరాలు తమ తండ్రి పీలా మహాలక్ష్మీనాయుడు కొనుగోలు చేశారని ఇందుకు సంబంధించిన అన్ని రికార్డులు తమ వద్దనున్నాయని కలెక్టర్‌కు వివరించారు. తనపై కక్ష సాధింపు చర్యగా ఆర్డీవో వెంకటేశ్వర్లు రికార్డుల ట్యాంపరింగ్ కేసు నమోదు చేయించారని ఆరోపించారు. ఈ కుట్ర వెనుక విశాఖకు చెందిన పలువురు బడా వ్యక్తులున్నారని , తెలంగాణా ప్రాంతానికి చెందిన అక్కడ టీడీపీ నేత పెద్దిరెడ్డి అనుచరుల హస్తం కూడా ఉందని, ఇందుకు సంబంధించిన అన్ని ఆదారాలుతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే పీలా గోవింద్ స్థానిక విలేకరులకు తెలిపారు. భూ మాఫియాలో పలువురు అధికారుల హస్తం కూడా ఉందని ఎమ్మెల్యే పిర్యాదు చేశారు.

మళ్లీ హద్దు దాటిన చైనా

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు 2 గంటల పాటు ప్రతిఘటన వాతావరణం నెలకొందని అధికారులు తెలిపారు. చైనా దళాలను నిలువరించడంలో ఇండో టిబెటన్ బార్డర్ పోలీసులు సఫలమయ్యారని వివరించారు. ఉత్తరాఖండ్ కు రాష్ట్రంతో చైనాకు 350 కి.మీ సరిహద్దు ఉంది. తరుచూ కవ్వింపు చర్యలకు పాల్పడే చైనా..అప్పుడప్పుడూ తమ దళాలను భారత సరిహద్దుల్లోకి చొరబడేలా కుట్రలు చేస్తుంటుంది. డోకలాం వివాదం నేపథ్యంలోనే చైనా ఉత్తరాఖండ్ సరిహద్దుల్లో ఈ మైండ్ గేమ్ ఆడిందని నిపుణులు చెబుతున్నారు.

26 నుంచి జగన్ పాదయాత్ర

- విస్తృత ప్రచారానికి ప్రణాళిక సిద్ధం
- వైఎస్సార్ కుటుంబ పేరుతో సభ్యత్వాలు
- వచ్చే నెల 26 నుంచి పాదయాత్ర
- పార్టీ శ్రేణులకు అధినేత నిర్దేశం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఆ పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. ప్రతి ఇంటికి పార్టీని చేర్చేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 60రోజుల విస్తృత ప్రచారానికి ప్రణాళిక రూపొందించారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, కేంద్ర పాలకమండలి సభ్యులు, కార్యనిర్వాహక సభ్యులు , పార్టీ జిల్లా అధ్యక్షులు ,నియోజకవర్గాల కోఆర్డినేటర్లు , అనుబంద సంఘాల నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. సమావేశంలో చర్చించిన ప్రధానాంశాలు, తీసుకున్న నిర్ణయాలను అనంతరం ఆ పార్టీ ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మీడియాకు వివరించారు.

11నుంచి నవరత్నాల సభలు

ఆగస్ట్ 11నుంచి 29 వరకూ రాష్ట్రంలో నవరత్నాల సభలు నిర్వహించాలని నిర్ణయంచినట్టు తెలిపారు. పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న ఇళ్లకు బూత్ కమిటీ సభ్యులు వెళ్లి నవరత్నాల ప్రధ్యాన్యతలను వివరిస్తారన్నారు సెప్టెంబర్ 11నుంచి అక్టోబర్ 2 వరకూ వైఎస్సార్ కుటుంబం పేరుతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు.

సభ్యత్వం తీసుకునే వారి పోన్ నంబర్లు సేకరిస్తారన్నారు. పార్టీ సభ్యత్వం ఉచితంగానే కల్పిస్తామన్నారు. పార్టీ విధానాలకు అనుకూలంగా స్పందించిన వారి ఇంటికి స్టిక్కర్ అతికిస్తారన్నారు. దీనివల్ల వ్యతిరేకంగా ఉన్న వారిని అంచనా వేసుకోవటంతోపాటు వారిని ఆకట్టుకునేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలను నిర్ణయిస్తారని తెలిపారు.



జనంలోకి జగన్

నవరత్నాల సభలు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యత్వాలు పూర్తయినవెంటనే ఆక్టోబర్ 2నుంచి 25వరకూ విజయశంఖారావం కార్యక్రమాలు చేపడతామన్నారు. పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆక్టోబర్ 26 లేదా 27తేదిల్లో పాదయాత్రను ప్రారంబిస్తారని వెల్లడించారు. ఆలోగానే మూడు ప్రధాన కార్యక్రమాలను పూర్తి చేస్తారన్నారు. ఇందుక ు ప్రశాంత్ కిశోర్ బృందం సహకరిస్తుంన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఆరు నెలలపాటు మూడువేల కిలోమీటర్లమేర పాదయాత్ర ఉంటుందని పార్టీ సీనియర్ నేత ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

చైనా నెత్తిన సోలార్ బాంబ్

(మొదటిపేజీ తరువాయి)

హైడ్రోపవర్ ప్రాజెక్టు జార్జిడ్యామ్ వ్యర్ధాలకంటే ఇది మూడు రెట్లు అధికం. 2050 నాటికి ఈ కాలంచెల్లిన ఫలకాలు రెండు కోట్ల టన్నులకు చేరతాయి. ఇది ఈఫిల్ టవర్ కంటే రెండు వేల రెట్లు అధిక బరువు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, గాలిని మిగిలించాలంటే ఈ మలినాల నియంత్రణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలి. ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ ప్లాట్‌ఫారమ్ కలిగివున్న దేశానికి నిజంగా ఇదొక పెనుసవాల్ అని లూ ఫాంగ్ తేల్చిచెప్పాడు.

ఏటా 80 గి.వాట్ల ఉత్పత్తి

ప్రస్తుతం ప్రపంచంలో మరెక్కడా లేనన్ని సౌరఫలకాలు చైనాలో ఉన్నాయి. వీటిద్వారా ఏటా 80 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి అవుతున్నది. అంతర్జాతీయ ఇంధన నివేదిక ప్రకారం కొత్తగా ఏర్పాటవుతున్న సౌరఫలకాలు అమెరికాలో కంటే రెండు రెట్లు ఎక్కువ. దేశ విద్యుత్ అవసరాలను సగభాకం సౌరఫలకాలే తీర్చుతున్నాయి. కాగా, ఈ యేడాది కొత్త సౌరక్షేత్రాల నిర్మాణం గతేడాది రికార్డులను ఛేదిస్తుందని పారిశ్రామిక నిపుణులు సూచిస్తున్నారు. మకావ్ సౌరక్షేత్రాల రికార్డును చైనా అధిగమించిందని నాసా చిత్రాలు నిర్ధారించాయి.

సౌరఫలకాల జీవితకాలం 20 ఏళ్లే..

సౌరఫలకాల ఆయుర్ధాయం కొన్ని సంవత్సరాలకే పరిమితం. ఆ తర్వాత వాటికి రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే. ఎన్ని సంవత్సరాల వరకు వినియోగంలో ఉంచాలన్నదానిపై ప్రభుత్వం ఇంతవరకు కచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు. సౌరఫలకం జీవితకాలం గరిష్టంగా 20-30 సంవత్సరాలు. ఇది ఆయా వాతావరణ పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. ఉష్ణమండలంలో ఫలకాల మన్నిక ఎక్కువ. అదేవిధంగా మంచు, ధూళి విపరీతంగా ఉండేచోట వీటి మన్నిక తక్కువగా ఉంటుంది.

టైంబాంబు ఎప్పుడు పేలుతుందో?

కాలంచెల్లిన ఫలకాలు, వాటి నుంచి విడుదలయ్యే వ్యర్థాలతో పెనుముప్పు పొంచివుంది. ఒకరకంగా చెప్పాలంటే సౌర విద్యుత్ పరిశ్రమ అనేది దాగివున్న టైంబాంబుతో సమానం. ఎప్పుడు పేలుతుందో చెప్పలేము అని ఓ ప్రసిద్ధ రీసైకిలింగ్ సంస్థ జనరల్ మేనేజర్ టియాన్ మిన్ పేర్కొన్నాడు. లూఫాంగ్ అంచనాలు నిజమే అయితే, రెండు మూడు దశాబ్దాల్లో తీవ్రశక్తితో ఈ టైంబాంబ్ పేలడం ఖాయం. పర్యావరణం భగ్నం కావడమూ ఖాయం. కాలపరిమితి దాటిన వాటి స్థానంలో కొత్తవాటిని పునస్థాపిస్తే ప్రమాదాన్ని కొంతవరకు తగ్గించవచ్చని టియాన్ అభిప్రాయపడ్డారు. యూరప్ దేశాల్లో కొన్ని కంపెనీలు 90 శాతం మెటీరియల్‌ను తిరిగి ఉపయోగించేలా అధునాతన టెక్నాలజీతో పలకలను రూపొందిస్తున్నాయి. పొంచివున్న ప్రమాదాన్నుంచి బయటపడేందుకు, ప్రత్యామ్నాయ మార్గాలపై చైనా దృష్టిసారించింది. అంతరిక్షంలో సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయడంపై అధ్యనాలు చేస్తున్నది.

రీసైకిల్ ఖర్చుతో కూడుకున్నది..

చైనాలోని సౌర క్షేత్రాలన్నీ మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించబడ్డాయి. రీసైకిల్ సంస్థలు మాత్రం అభివృద్ధిచెందిన ప్రాంతాల్లో ఉన్నాయి. కాలంచెల్లిన వ్యర్థఫలకాలను రీసైకిలింగ్‌కు తరలించాలంటే చాలా దూరం ప్రయాణించాలి. ఇందుకు రవాణా చార్జీలు తడిసిమోపెడవుతాయి. మరొకవైపు వాటిని వేరుచేసి, శుద్ధిచేయడానికి ఎక్కువ శ్రామిక శక్తి అవసరం. యాసిడ్ వంటి రసాయనాలు అవసరం. ఈ ప్రక్రియ కొంతవరకు కాలుష్య కారకమే. మొత్తంగా ఈ వ్యవహారం ఖర్చుతోకూడినది. కాలాతీతమైనది అని టియాన్ చెప్పుకొచ్చారు. రీసైకిల్ చేసిన ప్యానెళ్లను మిడిల్ ఈస్ట్ దేశాలకు విక్రయిస్తాం. అక్కడి వారికి నాణ్యత కంటే తక్కువ ధరే ముక్కువ. ఎడారి ప్రాంతవాసులైనందున వీటితో పెద్దగా ప్రమాదం ఉండదు. తక్కువ సామర్థ్యంతో సర్దుకుపోతారు అని టియాన్ వివరించారు.

తొలి అంకానికి నేటితో తెర!

- నేటితో విచారణ పూర్తి • సిట్ ఎదుట విచారణకు హాజరైన తనిష్ • నేడు విచారణకు వస్తున్న నందు
- డ్రగ్స్ కేసులో రెండో విడత జాబితాను సిద్ధంచేస్తున్న సిట్ • 20 మందికి నోటీసులు ఇచ్చే ఛాన్స్
- రెండోవిడత విచారణలో బడా పారిశ్రామికవేత్తలు, రాజకీయ ప్రముఖుల పిల్లలు
- పూరీ జగన్నాథ్ వాంగ్మూలం కీలకమంటున్న సిట్
- రెండో విచారణ తర్వాతే డ్రగ్స్‌కేసులోముందడుగు




హైదరాబాద్, ఆంధ్రప్రభ: మాదక ద్రవ్యాల విచారణ తుదిదశకు చేరింది. డ్రగ్స్ కేసులో సినీ రంగ ప్రముఖులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారిస్తున్న సంగతి తెలిసిందే. దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో ప్రారంభమైన విచారణ నటుడు నందుతో ముగియనుంది. మంగళవారం సిట్ ఎదుట హాజరు కావాలని నందుకు ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. తొలి విడత విచారణ పూర్తయ్యాక సినీరంగంలో మరికొంత మందికి తాఖీదులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. డ్రగ్స్ కేసులో రాజకీయ నేతల పిల్లలు, వారి కుటుంబ సభ్యులు, బడా పారిశ్రామిక వేత్తలు, వివిధ వర్గాలకు చెందిన వారు ఉన్నారని విచారణలో బయటపడడంతో ఎవరెవరికి నోటీసులను ఇవ్వాలన్న అంశంపై సిట్ దృష్టి సారించినట్టు తెలుస్తోంది. మంగళవారంతో తొలి విడత విచారణ పూర్తి కావస్తుండడంతో బుధ, గురువారాల్లో సమావేశమై రెండోవిడత నోటీసుల జారీకి సంబంధించి కార్యాచరణను సిద్ధంచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలివిడత పన్నెండు మంది సినీ ప్రముఖులు నోటీసులు జారీ కాగా, రెండోవిడతలో ఈ సంఖ్య ఇరవై వరకు ఉండవచ్చని భావిస్తున్నారు. మరో విడత విచారణ పూర్తయ్యాకే మాదక ద్రవ్యాల కేసులో ఎవరెవరు ఉన్నారన్నది బయటకు వస్తుందని ఆ తర్వాతే ఈ కేసుకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేసి తదుపరి చర్యలకు ఉపక్రమించాలని సిట్ ప్రతిపాదించినట్లు సమాచారం. కాగా డ్రగ్స్ కేసును విచారిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ మాట్లాడుతూ, ఈ కేసులో కొందరు సినిమా పెద్దలు, బడా పారిశ్రామికవేత్తలు, వ్యాపారుల పిల్లలు ఉన్నారని వారి పేర్లను వెల్లడించవద్దంటూ తమపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయని చెప్పారు. దీంతో డ్రగ్స్ కేసు కీలక మలుపు తిరిగినట్లయింది. సబర్వాల్ చేసిన ప్రకటన పెద్ద చర్చకు దారి తీశాయి. పోలీసులపై ఒత్తిడి తెచ్చేంత సామర్థ్యం సామాన్యులకు, సినీ పరిశ్రమకు లేదని దీంతో సబర్వాల్ చెప్పిన దాన్నిబట్టి చూస్తుంటే సమాజంలో బాగా పలుకుబడి ఉన్నవారు డ్రగ్స్ కేసులో ఉన్నట్టు దోహద పడుతుందన్న ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఇరువురు బడా నిర్మాతల తనయులు, ఓ పెద్ద నటుడికి కుమార్తె, ఓ పత్రికాధిపతి ఉన్నట్టు చెబుతున్నా తొలి జాబితాలో వారి పేర్లను వెల్లడించలేదు. దీంతో రెండో జాబితాలోనైనా వారి పేర్లు ఉంటాయా లేక ఆ పేర్లను తప్పించారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడి తనయుడు పేరు కూడా వెలుగులోకి రావడం సంచలనానికి దారితీసింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన మైనింగ్ కాంట్రాక్టర్ ద్వారా సదరు నాయకుడి కుమారుడికి ఎల్ఎస్‌డీ మత్తుమందు అందేదని సిట్‌కు పక్కా సమాచారం ఉంది. డ్రగ్స్ కేసులో ఎవరిని వదలవని ఎటువంటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని సాక్షాత్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినా ఈ నేత వ్యవహారంలో మాత్రం గప్‌చుప్‌గా వ్యవహరించాలని అధికారులు నిర్ణయం తీసుకోవడం వెనక ఒత్తిళ్లే ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ కేసులో ఉన్న బడా నేతల పిల్లలను ముట్టుకునే సాహసం చేసే ప్రసక్తే ఉండదని అది అనుకున్నంత సులువు కాదని స్వయంగా అధికారులే చెబుతుండడం గమనార్హం. రాజకీయ అండదండలు ఉన్నవారికి గుట్టు చప్పుడు కాకుండా వారి నివాసాలకు వెళ్లి డ్రగ్స్ కేసులో కౌన్సెలింగ్ ఇచ్చి వదిలివేయాలన్న ఒత్తిళ్లు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసు విచారణలో భాగంగా యువ నటుడు తనిష్ సోమవారం సిట్ ఎదుట హాజరయ్యారు. ఆయనను నాలుగు గంటలపాటు విచారించారు. డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడు కెల్విన్, జీషాన్ ఇచ్చిన సమాచారం ఆధారంగా తనిష్‌ను విచారించినట్టు సమాచారం. కెల్విన్ మొబైల్‌లో తనిష్ ఫోన్ నెంబర్ ఉండడంపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. వీరిద్దరు పలుమార్లు సెల్‌ఫోన్‌లో మాట్లాడుకోవడాన్ని చూపుతూ అందుకు గల కారణాలు ఏంటని సిట్ అధికారులు తనిష్‌ను ప్రశ్నించినట్టు సమాచారం. దీంతో పాటు నవదీప్, తరుణ్‌లు ఎప్పటినుంచి పరిచయం? వారితో కలిసి పార్టీలకు వెళతారా? ఎలాంటి పార్టీలకు వెళ్ళేవారు? అక్కడ డ్రగ్స్ సరఫరా చేస్తారా? విదేశాల్లో ఏ పబ్‌లకు వెళ్ళేవారు? జీషాన్ నుంచి డ్రగ్స్ తీసుకున్నారా? వాటిని ఎవరెవరికి అందించారు? డ్రగ్స్ వాడేవారికి, దందా నడిపే వారికి మధ్యవర్తి మీరేనా? కెల్విన్‌తో పరిచయం ఉందా? అంటూ తనిష్‌పై సిట్ ప్రశ్నల వర్షం కురిపించినట్టు సమాచారం. ప్రస్తుతం కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందుతున్న నక్షత్రం చిత్రంలో తనిష్ నటిస్తుండగా, ఇతనికి పబ్‌లకు వెళ్ళే అలవాటు ఎక్కువని నవదీప్, తరుణ్‌తో పాటు ఎన్నోమార్లు పార్టీలలో పాల్గొన్నాడని సిట్ అధికారులు నిర్ధారించారు. దర్శకుడు పూరీ జగన్నాథ్ ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు తరచూ హాజరయ్యేవాడని సిట్ చెబుతోంది. డ్రగ్స్ వ్యవహారంలో పూరీ జగన్నాథ్ ప్రమేయంపై ఇప్పటికే గట్టి ఆధారాలు సంపాదించామని ఈ కేసులో తనిష్ సాక్ష్యం కూడా కీలకం కాబోతోందని సిట్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా

డ్రగ్స్ కేసులో సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పానని విచారణానంతరం తనిష్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. డ్రగ్స్ కేసులో తన పేరు రావడంపై తన కుటుంబ సభ్యులు ఎంతో బాధ పడ్డారని తెలిపారు. విచారణ సమయంలో మీడియా సంయమనం పాటించాలని జరిగిన విషయాన్ని డీసెంట్‌గా ప్రజలకు చేరవేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్ళుగా టాలీవుడ్‌లో తాను ఉన్నానని ఇన్నేళ్ళ కాలంలో తాను ఏ వివాదంలోనూ తల దూర్చలేదని తనిష్ చెప్పారు. తండ్రి చనిపోయిన బాధలో తాను ఉన్నానని ఆ విషాదం నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నానని పేర్కొన్నారు. తండ్రి మరణంతో కొడుకుగా ఇంటి బాధ్యతలన్నీ తనపైనే పడ్డాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బయట వ్యవహారాలను చాలా వరకు తగ్గించానని చెప్పారు. విందులు, వినోదాలకు కూడా దూరమయ్యానని అన్నారు. ఇలాంటి సమయంలో తన పేరు డ్రగ్స్ కేసులో రావడం తనను షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఈ కేసుతో సంబంధం లేకుండానే నోటీసులు అందుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నోటీసులు వచ్చిన నేపథ్యంలో విచారణకు హాజరయ్యానన్నారు.

ఏకీకృత ఉత్తర్వులపై స్టే



హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్ల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించే నిమిత్తం రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు యథాస్థితి (స్టేటస్ కో) ని విధించింది. ఇకపై ఉపాధ్యాయులకు రెండు వారాల పాటు ఎలాంటి పదోన్నతులు చేపట్టరాదని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడ విట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్వతంత్ర ప్రతిపత్తిగల పంచాయతీ రాజ్ వంటి స్థానిక సంస్థల్లో పనిచేసే టీచర్లను ఆర్టికల్ 371డి ప్రకారం రాష్ట్రపతికి ప్రభుత్వ టీచర్ల సర్వీసులను ఏకీకృతం చేసే అధికారం ఉందా అని హైకోర్టు తెలంగాణ సర్కారును ప్రశ్నించింది. ఉమ్మడి హైకోర్టు తాత్కా లిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్,జస్టిస్ టి.ఉమాదేవిలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాజ్యాలపై సోమవారం విచారణ చేపట్టి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించేందుకు వీలుగా జూన్ 23న జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల చట్టబద్ధతను సవాలు చేస్తూ హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. తెలంగాణ గవర్న మెంట్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.వీరాచారి, సహా పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ పిటిషన్లను దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఎస్.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా స్థానిక సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల్ని, ప్రభుత్వ ఉపాధ్యాయుల్ని ఏకీకృతం చేస్తూ పేరా 2ఏ పొందుపర్చడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనన్నారు. దీనికి తెలంగాణ అదనపు అడ్వకేట్ జనరల్ జె.రామచంద్రరావు బదులిస్తూ ..ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. దీనిపై ధర్మాసనం జోక్యం చేసుకుంటూ..రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులపై యథాస్థితిని కొనసాగించాలని, రెండు వారాల పాటు ఎలాంటి పదోన్నతులు చేపట్టరాదని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.


అప్పు ఎగవేతకు..ప్లాస్టిక్ సర్జరీ

బీజింగ్: అప్పుల కొప్పు పెట్టిన వయ్యారి భామ, రుణం ఎగ్గొట్టేందుకు వినూత్న ఆలోచన చేసింది. దాదాపు రూ. 48 కోట్లిచ్చిన రుణదాతలకు పంగనామం పెట్టాలని చూసింది. అనుకున్నదే తడవుగా మెరుపులాంటి ఆలోచన చేసింది. సెంట్రల్‌చైనాలోని ఉహాన్ నగరానికి చెందిన 59 ఏళ్ల మహిళ ఝు నజుయాన్ ప్లాస్టిక్ సర్జరీతో తన రూపురేఖలను మార్చేసింది. అంతటితో ఆగకుండా ఆగ్నేయ చైనాలోని షెన్‌జెన్ నగరానికి మకాం మార్చింది. కోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులకు ఆమెను గుర్తించడం కష్టతరమైంది. 60 ఏళ్ల వద్దురాలు 30 ఏళ్ల యువతిగా మారడంతో షాక్ తిన్నామని తనిఖీ అధికారులు వాపోయారు.

ట్రాఫిక్ చిక్కులతో చిర్రెత్రి...

బెర్లిన్: జిహ్వాకో రుచి పుర్రెకో బుద్ధి అన్నట్లుంది జర్మనీకిచెందిన బెంజిమన్ డేవిడ్ తీరు. మునిచ్‌లో నివశించే డేవిడ్ కల్చర్ బీచ్‌లో పనిచేస్తుంటాడు. రోడ్లపై ట్రాఫిక్ అంటే ఇతగాడికి మహా చిరాకు. గజిబిజి ట్రాఫిక్, హారన్ల మోతతో చిర్రెత్తి పోయాడు. ప్రత్యామ్నాయ రవాణా మార్గంగా ఐసర్ నదీ మార్గాన్ని ఎంచుకున్నాడు. రోజూ తన సరంజామాను వాటర్‌ప్రూఫ్ సంచిలో మూటగట్టుకుని నదిలో దూకేయడం అలవాటు చేసుకున్నాడు. తను పనిచేస్తున్న బీచ్‌ను చేరేందుకు సరదాగా రెండు కిలోమీటర్లు ఈదుకుంటూ వెళ్తున్నాడు. ఇతగాడి గురించి తెలిసి బీబీసీ వాళ్లు ఇంటర్వ్యూ చేశారు. డేవిడ్‌కు పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది. ఒక్కోసారి వేగంగానూ కొన్నిసార్లు కళ్లు మూసుకుని వెనుకకు ఈదు కుంటూ వెళ్తాడు. తాను వెళ్లాల్సిన మార్గంలో ఇబ్బందులేమిటి? ఎక్కడ ఎంత లోతు ఉంటుంది? నీటి ప్రవాహ ఉధృతి? వంటి విషయాలను కూలంకషంగా తెలుసుకున్నాడు.ఇక అంతే..ప్రతిరోజుఆటవిడుపుగాస్విమ్మింగ్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు.

కొరత ఉన్నప్పుడే తెలుస్తుంది నీటి విలువ



అమరావతి, ఆంధ్రప్రభ: ఈ ఏడాది ఆరంభంలో వర్షాలు బాగా కురిశాయని, అయితే వాతావరణంలో మార్పుల కారణంగా ఇప్పుడు వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇది ప్రతియేటా సహజంగా మారిందని, ప్రకృతి సహకారం లేకున్నా, ఎగువ రాష్ట్రాల నుంచి నీరు రాకున్నా సమర్ధవంతమైన నీటి నిర్వహణతో జల సంక్షోభాన్ని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. నీళ్లు ఉన్నప్పుడు వాటి ప్రాముఖ్యత తెలియదని, వాటి కొరత ఏర్పడినప్పుడే ప్రాధాన్యత తెలుస్తుందన్నారు.

సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నివాసం నుంచి నీరు-ప్రగతి పురోగతిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 5.8 శాతం వర్షపాతం లోటుందన్నారు. సాధారణ వర్షపాతం 248 మిల్లీమీటర్లు కాగా ఇప్పటి వరకు 228 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైందని వెల్లడించారు. 27 మండలాల్లో తీవ్ర వర్షపాతం లోటు ఉందని చెప్పారు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైందని, విజయనగరం, అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లో లోటు ఉందన్నారు.

మార్చి 2018 నాటికి సగం జిల్లాలు ఓడీఎఫ్ కావాలి

రాష్ట్రంలో సగం జిల్లాలు 2018 మార్చి నాటికి ఓడిఎఫ్‌గా నిలవాలని, అక్టోబర్ 31 నాటికి ఐదు జిల్లాలు ఓడిఎఫ్‌గా రూపొందాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అధికార యంత్రాం గానికి దిశానిర్దేశం చేశారు. 2018 డిసెంబర్ నాటికి బహిరంగ విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపొం దాలని ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.



కేసీఆర్ తీరు శోచనీయం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నేరెళ్ల ఘటనపై సీఎం చంద్రశేఖర్‌రావు స్పందించకపోవడం శోచనీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ విమర్శించారు. జిల్లా ఎస్పీని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అంతకు ముందు పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, పార్టీ అధిష్టానం రూపొందించిన రోడ్ మ్యాప్‌ను లక్ష్మణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరెళ్ల బాధితులను కలిసేందుకు మంగళవారం కరీంనగర్ వెళ్లుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తామన్నారు. 2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, అక్టోబర్ నుంచి రోడ్ మ్యాప్ ప్రకారం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. తెలంగాణ విమోచన దినం సందర్భంగా సెప్టెంబర్ 17న తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని లక్ష్మణ్ తెలిపారు.

డిటెయిన్డ్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ: బీటెక్ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్‌లో డీటెయిన్డ్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించాలని జేఎన్టీయూ నిర్ణయించింది. నూతనంగా ప్రవేశపెట్టిన సీబీసీఎస్ విధానం విధానంతో అయోమయానికి గురయ్యామని విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ముందస్తు సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలల ప్రిన్సిపల్స్ షరతులపై విద్యార్థులు తరగతులకు హాజరయ్యేందుకు అనుమతివ్వాలని కోరారు. పరీక్షల నోటిఫికేషన్ త్వరలో వెలువరిస్తామని తెలిపారు.

తీరు మారితేనే పనుల్లో వేగం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని రైతాంగానికి పూర్తి భరోసా కల్పిస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'పోలవరం' ప్రాజెక్టు పనుల తీరుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రతీ సోమవారం ఎట్టి పరిస్థితుల్లోనూ సమీక్ష నిర్వహిస్తున్నప్ప టికీ అధికారులు ఒకసారి చెప్పిన విషయాన్ని మళ్లీమళ్లీ తిరిగి చెప్పించుకోవడం సిగ్గుగా ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. రాష్ట్రం లోని ప్రాజెక్టు పనులు పర్యవేక్షిస్తున్న అధికారుల పనితీరు మారాల్సి ఉందని సిఎం సూచించినట్లు సమాచారం. మీరు తీరుమారితేనే సకాలంలో ప్రాజెక్టులను పూర్తి చేయగలమని, ఇకపై పోలవరంపై జాప్యం వహిస్తే చూస్తూ ఊరుకునేదే లేదని ఘాటుగా హెచ్చరించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. సకాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దాలనాలను పూర్తిచేయకపోతే అందుకు బాధ్యత ఎవరు వహించాలి? మీ తీరు మారకపోతే ఎలాంటి చర్యలు తీసుకోవాలో నాకు మీరే చెప్పండంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది.

ఇందుకేనా తెలంగాణ ఇచ్చింది?



- నేరెళ్ల ఘటనపై న్యాయ విచారణ జరపాలి
- సిరిసిల్లలో బాధితులకు పరామర్శలు • పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతాం • తెలంగాణ ఇచ్చింది ఇసుక మాఫియా కోసమేనా?: మీరాకుమార్

కరీంనగర్, కెఎన్ఎన్ బ్యూరో: తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల పోరాటంతోనే ప్రత్యేక రాష్ట్రం సాకరమైందని లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహజన్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో పోలీసుల చిత్రహింసలకు గురై కరీంనగర్ జిల్లా జైలులో కస్టడీలో ఉన్న బాధితులను ఆమె పరామర్శించారు. ఘటనపై న్యాయవిచారణ జరపాలని మీరాకుమార్ డిమాండ్ చేశారు. అనంతరం ఇందిరాభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఎనిమిదిమందిపై కేసునమోదు చేసి థర్డ్‌డిగ్రీ ప్రయోగించి అమానుషంగా ప్రవర్తించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో కేసులు బనాయించ బడ్డ వారంతా దళితులు, బలహీన వర్గాలవారేనని, వీరందరిపై కేసులు ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ నిమ్నవర్గాల ఆకాంక్ష అని, తాను స్పీకర్‌గా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పడటం సంతోషాన్ని కలిగించిందని, సామాజిక తెలంగాణ ఏర్పడుతుందనే భావనతో తెలంగాణ ప్రజల పోరాటాన్ని గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. తెలంగాణలో పేద వర్గాలు, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించామని, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూములను చూడటానికి వస్తాననుకున్నాను కాని ఇలాంటి ఘటనలు తెలంగాణలో జరుగుతాయని, వీటిని చూడటానికి వస్తానని అనుకోలేదన్నారు. తెలంగాణలో దళితులపై దాడి తనను ఎంతో బాధించిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రక్షించాల్సిన పోలీసులే దాడులు చేయడం అమానుషమని, ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన వారిపై కేసులు నమోదు చేయకుండా ఇలాంటి వారిపై నమోదు చేయడం బాధ కలిగించిందన్నారు. బాధిత కుటుంబాలకు చెందిన మహిళల గోడు విని మీరా కుమార్ , గీతారెడ్డి కన్నీరు పెట్టారు. నేరెళ్ల ఘటనలో బాధితులను ఓదార్చేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు, రాష్ట్ర ముఖ్యమంత్రి కాని రాకపోవడం విచారకరమన్నారు. ఈ ఘటనలో బాధితకుటుంబాలకు న్యాయం జరిగే వరకు, చిత్ర హింసలకు గురిచేసిన వారికి శిక్షపడే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

నేరెళ్ల ఘటనపై సోనియా గాంధీతో చర్చిస్తానని లోక్‌సభ, రాజ్యసభలలో ప్రస్తావిస్తామన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి స్పీకర్‌గా మీరాకుమార్ పాత్ర మరువలేనిదన్నారు. చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ పాత్ర ఆమెదన్నారు. నేరెళ్ల ఘటనలో ఎనిమిది మందికి కరెంటు షాక్ ఇచ్చి చిత్ర హింసలకు గురిచేశారని, మనిషి ప్రాణానికంటే లారీల ప్రాణాలే విలువైనవి అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, వీరి చేతిలో పోలీసులు ఉన్నారని మండిపడ్డారు. విలేకరుల సమావేశం అనంతరం ముఖ్య నేతలతో కలసి మీరా కుమార్ నేరెళ్ల, జిల్లెల, రామచంద్రాపూర్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మీరా కుమార్ వెంట టీపీసీసీ అధ్యక్షునితో పాటు అసెంబ్లీ, మండలి ఫ్లోర్ లీడర్లు జానారెడ్డి, షబ్బీర్ అలీ, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ కుంతియా, ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడురాజు, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, గౌడ్, వీ. హన్మంతరావు, మల్లు రవి, మాజీ మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే టీ. జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డితోపాటు డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ రద్దు

చలో సిరిసిల్ల సభను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసుకుంది. బాధితుల పరామర్శలకు పరిమితం చేసుకుంది. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అంతటివారు పాల్గొనే సభకు అనుమతి లేకుంటే బాగుండదని భావించారో లేక.లేదా వ్యూహాత్మ కమో? కాని ..,సభను నిర్వహించలేదు. ఈ పర్యటనలో పాల్గొన్న మీరాకుమార్ ప్రభుత్వానికి ఒక ప్రశ్నను సంధించారు. తాను స్పీకర్‌గా ఉన్నప్పుడే తెలంగాణ బిల్లు ఆమోదం కావడంతో సంతోషించాను..., ఈ వర్గాల కన్నీళ్లతో బంగారు తెలంగాణ ఎలా సాధిస్తారు? దళితులు, బీసీలపై దాడులు జరిగేందుకేనా తెలంగాణ ఇచ్చింది ? అని ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్లా నేరెళ్లకు చెందిన 8 మంది దళిత, బీసీ వర్గాలకు చెందిన వారిని పోలీసులు చిత్రహింసలు పెట్టడాన్ని నిరసిస్తూ సోమవారం చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని నిర్వహించి బహిరంగ సభ ఏర్పాటు చేయాలని టీపీసీసీ నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ సభకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో పాటు ఉమ్మడి హైకోర్టులో టీపీసీసీ పిటిషన్ నంబరింగ్ కాకపోవడం తో ఏకంగా పిటిషన్‌నే ఉపసంహరించుకుంది.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, జిల్లెల, రామచంద్రాపూర్‌లో పర్యటించిన కాంగ్రెస్ నేతలు బాధిత కుటుంబాలకు టీపీసీసీ తరపున ఆర్థిక సహాయాన్ని అందించారు. తొలుత నేరెళ్లలో జూలై 2న జరిగిన లారీ ప్రమాదంలో మృతి చెందిన గిరిజనుడు భూమయ్య కుటుంబానికి రూ.50వేలు, ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలకు రూ.25వేలు చొప్పున, గతంలో ఇదే గ్రామంలో ఇసుక లారీ ఢీకొని మృతి చెందిన మరో కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసహాయాన్ని మీరా కుమార్ చేతుల మీదుగా అందించారు. జిల్లెల, రామచంద్రాపూర్ గ్రామాల్లోని మరో ఐదు బాధిత కుటుంబాలకు రూ. 25వేల చొప్పున ఆర్థికసహాయం అందించారు.




కేటీఆర్ ఇమేజ్ డ్యామేజ్ చేసే కుట్ర

- ఎంపీ బాల్కసుమన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ సమాజాన్ని కులాలవారీగా చీల్చి రాజకీయ లబ్ధిపొందాలని కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని టిఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్ ఆరోపించారు. టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కుట్రలో ఢిల్లీది డైరెక్షన్ అయితే గల్లీలో స్థానిక నేతలు యాక్షన్ చేస్తున్నారన్నారు. నేరెళ్ళ ఘటనకు కులంరంగు పులిమి ప్రజలను పక్కదారి పట్టించడానికి నేడు సిరిసిల్ల వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరును, చేసిన విషప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ నాయకుల డ్రామాలను గమనిస్తున్నారన్నారు. ఈ మొత్తం తతంగాన్ని చూస్తుంటే కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశం మేరకే మీరాకుమార్‌ను రప్పించుకుని మరీ రాష్ట్రకాంగ్రెస్ నాయకులు అనైతికంగా బరి తెగిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేలా పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా , వివిధ శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన పేరు ప్రఖ్యాతులు పొందిన కెటిఆర్‌కు ప్రజల్లో పెరిగిన ఇమేజ్ దెబ్బతీసేలా కాంగ్రెస్ కుట్రలకు దిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో దళితులు అడుగడుగునా అవమానాలకు గురైతే.. తమ పాలనలో దళితులు ఆత్మగౌరవంతో తలెత్తుకు తిరుగుతున్నారన్నారు. కెసిఆర్ కుటుంబంపై విషం కక్కుతున్న కాంగ్రెస్ నాయకులు ఇకనైనా తమ పద్ధతి మార్చుకోవాలన్నారు.

దళితులపై కాంగ్రెస్ మొసలికన్నీరు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాంగ్రెస్ పార్టీ దళితుల పట్ల మొసలికన్నీరు కారుస్తోందని, ఏడు దశాబ్దాల పాలనలో దళితుల స్థితిగతులు మార్చని కాంగ్రెస్‌కు ఇపుడు ఓటుబ్యాంకు ప్రేమలు పుట్టుకొచ్చాయని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణభవన్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుక క్వారీల విషయంలో కాంగ్రెస్‌నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందావని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఒక్కొక్కరు కోట్ల రూపాయలు కొల్లగొట్టారని, 2006-2014వరకు 8ఏళ్ళలో ఇసుక మీద రూ.38కోట్ల ఆదాయం మాత్రమే చూపారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇసుక పాలసీని తీసుకొచ్చి పారదర్శకంగా టెండర్లను పిలిచిందన్నారు. ఒక్క 2015-16లోనే రూ.375కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ప్రస్తుతం సామాన్యుడికి తక్కువ ధరలో ఇసుక దొరుకుతుందన్నారు.

అట్టుడికిన పార్లమెంట్

గో రక్షణపై వాడీవేడీ చర్చ

• ఎన్డీఏ సర్కారుపై కాంగ్రెస్ నిప్పులు • గోరక్షకులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ • హస్తం నేతల ఆరోపణపై బీజేపీ నేతల ఆగ్రహం • హింసను తమకు ముడిపెట్టడంపై కాంగ్రెస్‌కు కౌంటర్



న్యూఢిల్లీ: దేశంలో గో రక్షకుల పేరుతో జరుగుతున్న దాడులపై లోక్‌సభలో వాడీవేడీ చర్చ జరిగింది. గోరక్షకులను బీజేపీ, దాని అనుబంధ సంస్థలు ప్రోత్సహిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత గోరక్షకుల దాడులు మరింతగా పెరిగిపోయారని కాంగ్రెస్ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు.హిందుస్థాన్ గా పేరున్న మనదేశాన్ని హింసస్థాన్‌గా మార్చొద్దని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దళితులు, మైనారిటీలు,మహిళలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించిన ఖర్గే...ఆయా వర్గాలపై దాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. హింసను ప్రోత్సహిస్తున్న గోరక్షకులకు తమ ప్రభుత్వం వ్యతిరేకమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించినప్పటికీ.. దాడులను నిలువరించేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి చెబుతున్నదానికీ జరుగుతున్నదానికి పొంతన లేదని మండిపడ్డారు. దేశంలో గోరక్షకుల దాడులు బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉన్నాయని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దేశంలో గోరక్షకుల దాడులు ఉగ్రవాదంలా భయాన్ని కలిగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పెరిగిపోతున్న హింస కారణం గా ప్రపంచ దేశాల్లో భారత్‌కు ఉన్న మంచిపేరు పోతోందని ఆందోళనవ్యక్తం చేశారు. వీహెచ్‌పి,భజరంగదళ్ వంటి సంస్థలు దాడుల్లో పాల్గొంటున్నాయని ఆరోపించారు. జార్ఖండ్, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో బీఫ్ పేరిట జరిగిన ఘటన లకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.కేరళలో ఓ కార్యకర్త హత్య జరిగితే జోక్యం చేసుకున్న గవర్నర్,హోంమంత్రి గోరక్షకుల దాడులపై ఎందుకు స్పందించలేదని మండిపడ్డారు.గో రక్షకుల దాడులను బీజేపీ, అనుబంధ సంస్థలకు ముడిపెడుతూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలపై బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జుడీషియల్ విచారణ జరుగుతున్న కేసులను సభలో ఎలా ప్రస్తావిస్తారని మండిపడ్డారు. ఖర్గే వ్యాఖ్యలపై స్పందించిన హుకుందేవ్ నారాయణ యాదవ్..ప్రతిపక్షం అనవసరంగా ఎన్డీఏ సర్కారుపై బురదజల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరక్షులను ప్రధానమంత్రి ఎన్నోసార్లు హెచ్చరించిన విషయాన్ని ప్రస్తావించారు. దేశంలో ఏరూపంలో హింస జరిగిన ప్రభుత్వం ఒకే విధంగా చర్యలు తీసుకుంటుందని ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు.

గుజరాత్‌పై గందరగోళం

• రాజ్యసభ వాయిదా • లోక్‌సభలో కాంగ్రెస్ నిరసన



న్యూఢిల్లీ: గుజరాత్‌లో రాజ్యసభ సభ్యుల ఎన్నిక సందర్భంగా ప్రతిపక్షాల ఎమ్మెల్యేలకు రూ. 15 కోట్లు ఇచ్చి ప్రలోభపెడుతున్నారని లోకసభలో కాంగ్రెస్ ఆరోపించింది. అధికార బీజేపీకే ఓటు వేయాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని లోకసభలో కాంగ్రెస్‌సభా నాయకుడు మలికార్జున్ ఖర్గే అన్నారు. గుజరాత్‌లో రాజకీయ పరిస్థితి గురించి మాట్లాడుతూ, ఆగస్టు 8న జరిగే రాజ్యసభ ఎన్నికలకు ఈ ఎమ్మెల్యేలను బీజేపీ వల నుంచి తప్పించడానికి కాంగ్రెస్ తన ఎమ్మెల్యేలను బెంగళూరుకు తరలించాల్సి వచ్చిందని వాపోయారు. ఇక్కడ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్ తిరిగి ఎన్నిక కావాలని చూస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరు సభ్యులను ఎన్నుకునే బలమున్న బీజేపీ ముగ్గురిని బరిలోకి దింపింది. మూడో అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం ఆ పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెడుతోందని ఖర్గే ఆరోపించారు. ఖర్గే మాటలకు బీజేపీ సభ్యులు నిరసన వ్యక్తం చేసారు. దీంతో కాంగ్రెస్,బీజేపీ సభ్యుల నిరసన మధ్య గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ చీఫ్ విప్ జ్యోతిరాదిత్య సింధియా గుజరాత్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బీజేపీ ఒక్కొక్కరికీ రూ. 15 కోట్లు ఇస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై లోకసభలో చర్చ జరగాలని పట్టుబట్టారు.అయితే.. స్పీకర్ అందుకు నిరాకరించారు. రాజ్యసభలోనూ కాంగ్రెస్ సభ్యులు గుజరాత్ విషయాన్ని లేవనెత్తి సభలో గందరగోళం సృష్టించారు. పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని కాంగ్రెస్ సభ్యుడు మధుసూదన్ మిస్త్రీ ఆరోపించారు. ఈ విషయమై ప్రభుత్వాన్ని దిగ్విజయ్ సింగ్ దుయ్యబట్టారు. ఆయన నేతృత్వంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చారు. దీంతో బీజేపీ సభ్యులు కూడా వారికి ప్రతిగా నినాదాలు చేసారు. దీంతో సభలో గందరగోళం నెలకొనగా డిప్యూటీ ఛైర్మన్ కురియన్ సభను వాయిదా వేసారు. గుజరాత్‌లో కేంద్రమంత్రి స్మృతి ఇరానీతో పాటు అమిత్‌షా, గుజరాత్ కాంగ్రెస్‌లో రెబెల్ ఎమ్మెల్యే రాజ్‌పుత్‌ను బీజేపీ రాజ్యసభ బరిలో దింపింది. అయితే.. కాంగ్రెస్ తన సొంత ఎమ్మెల్యేలను కిడ్నాప్ చేస్తోందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ ఆరోపించారు.

బీజేపీ అధ్యక్ష పదవి వదలను



న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి వదిలే ప్రశ్నే లేదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సోమవారం ప్రకటిం చారు. అతి పెద్ద జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా తనపై ఎన్నో బాధ్యతలున్నాయన్నారు. వాట న్నింటిని ఎంతో సంతోషంగా నిర్వర్తిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అనంతరం మోడీ కేబినెట్‌లో కీలక మంత్రిత్వ శాఖ అమిత్ షా తీసుకుంటారని, ఈ నేపథ్యంలో పార్టీ అధినేత పదవి నుంచి తప్పుకుంటారని వస్తున్న ఊహగానాలను అమిత్ షా స్పందించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఉత్తరప్రదేశ్ చేరుకున్న ఆయన ఈ విషయంపై మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో కూడా తమ పార్టీయే అఖండ మెజారిటీతో అధికారం చేప డుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే వివాదరహిత ప్రధాని గా నరేంద్ర మోడీ పేరు సంపాదించుకుంటున్నారన్నారు. కుటుంబ, కుల నేపథ్య రాజకీయాలకు చరమగీతం పాడామన్నారు. మన్మోహన్ హయాంలో ప్రతి కేంద్రమంత్రి ప్రధానిగా ఉండే పరిస్థితి ఉండేదన్నారు. కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే తమ ప్రభుత్వం 50 అతి ముఖ్యమైన పనులను ప్రారంభించినట్లు వెల్లడించారు. బిహార్‌లో ఆర్జేడీ, జేడీ(యు)ల మధ్య తామే మిచ్చు పెట్టలేదన్నారు. నితీశ్ కుమారే అవినీతి వ్యక్తులతో ఇమడలేక బయ టకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ ఏమైనా నితీశ్‌ను ఆర్జేడీని వది లిపెట్టి బయటకు రావాలని ఇబ్బంది పెట్టిందా? అని ప్రశ్నించారు. ఇటువంటి విషయాలను అనవసరంగా ప్రచారం చేయకూడదన్నారు.

ద్రవనత్రజని వాడకంపై కేంద్రం విచారణ



న్యూఢిల్లీ: ద్రవరూప నత్రజని వాడకంపై కేంద్ర ప్రభుత్వం త్వరలో విచారణ చేపడుతుందని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి హర్షవర్ధన్ సోమవారం పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ద్రవ నత్రజనిని పలు రెస్టారెంట్, పబ్‌లలో అక్రమంగా వాడుతున్నట్లు తమ నిఘాలో తేలిందని ఆయన చెప్పారు. సరైన సమాచారంతో సంబంధిత నిర్వాహకులను పట్టుకుంటామని హామీనిచ్చారు. ఈ అంశంపై తీవ్రంగానే దృష్టి సారించినట్లు వివరించారు. రాజ్యసభలో ఓ సభ్యుడు కేంద్ర ప్రభుత్వంపై ప్రశ్న సంధించడంతో సభ ఛైర్మన్ హమీద్ అన్సారీ అతడి దగ్గర ఉన్నటువంటి వివరాలు సంబంధిత మంత్రికి అందజేయాలని సూచించారు. అందుకు స్పందించిన మంత్రి హర్షవర్ధన్ ఈ మేరకు సభకు వివరణ ఇచ్చారు. ఇటీవల గుర్గావ్‌లోని ఓ పబ్‌లో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తాగిన శీతల పానీయంలో ద్రవ నత్రజని ఉన్న కారణంగా అతడికి కడుపులో మంట ఏర్పడి తీవ్ర అస్వస్థకు గురయ్యారు. దీంతో హర్యాణా, పంజాబ్ తదితర రాష్ట్రాలు దీన్ని బహిష్కరించాయి. కాగా, ఏదైనా శీతల పానీయంలో దీన్ని ఉపయోగిస్తే, దాని కూలింగ్ స్థాయి తగ్గకుండా లిక్విడ్ నైట్రోజన్ ఉపయోగపడుతుందన్న విషయం తెలిసిందే.



'క్షమాపణ చెప్పను'

బెంగళూరు: బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారిగా జైళ్లలో జరుగుతున్న అక్రమాల గురించి పైస్థాయి అధికారులకు తెలియజేశానని, ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమాపణలు చెప్పనని సోమవారంనాడు డీఐజీ రూప మౌద్గిల్ స్పష్టం చేశారు. ఇంకా ఈ విషయంపై న్యాయ పోరాటానికి సిద్ధమని బెంగళూరు నగర ట్రాఫిక్ కమిషనర్, డీఐజీ రూప తెలిపారు. దీంతో పరప్పన అగ్రహార కేంద్ర కారాగార వ్యవహారంపై పోలీసు శాఖతో పాటు అందరి దృష్టికేంద్రీకృతమైంది. పరప్పన జైల్లో అక్రమాస్తుల కేసులో శిక్ష అనుభవిస్తున్న అన్నాడీఎంకే నాయకురాలు శశికళకు అక్రమంగా వసతులు కల్పించారని, ఇందుకు అప్పటి జైళ్ల డీజీపీ సత్యనారాయణరావు రూ.2 కోట్లు లంచం తీసుకున్నట్లు అప్పటి జైళ్ల డీఐజీగా రూప రెండు నివేదికలు ప్రభుత్వానికి అందజేసిన విషయం విదితమే. ఇది జరిగి సుమారు రెండు వారాలైనా, ఈ సంఘటనలు తీవ్ర కలకలం రేకెత్తించడం తెలిసిందే. అయితే, ఈ ఘటనపై డీజీపీ సత్యనారాయణ స్పందిస్తూ తనపై రూప అనవసరంగా నిందలు వేసినందుకు మూడు రోజుల్లో బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేకుంటే రూ.50 కోట్లకు పరువునష్టం దావా వేస్తానంటూ ఆయన గత బుధవారం ఆమెకు లీగల్ నోటీసులు పంపించారు.

2019లోనూ మోడీయే



• బీజేపీతో ముందస్తు ఒప్పందమేమీ లేదు
• రాజీనామా చేశాక బీజేపీ మద్దతిచ్చింది
• మరోదారి లేకే ఎన్డీయేలోకి: నితీష్
• నితీష్ తీరును తప్పుబట్టిన శరద్ యాదవ్
• బీహార్ సీఎంపై హత్యారోపణలు
• క్రిమినల్ కేసులు ప్రస్తావించిన ఆర్జేడీ



పాట్నా: వచ్చే ఎన్నికల్లో మోడీని తట్టుకుని నిలబడగల నాయకుడు లేడని, 2019లోనూ ఆయనే ప్రధాని అవుతారని బీహార్ సీఎం నితీశ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయనపై ఆర్జేడీ చేసిన ఆరోపణలకు స్పందించిన నితీశ్ గత్యంతరం లేకే బీజేపీతో జతకట్టానని చెబుతూనే, దేశంలో మోడీని మించిన నాయకుడు లేడన్నారు. అవినీతి కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ప్రభుత్వంలో కొనసాగితే తమకు మాయని మచ్చ అనే భావనతోనే ముందుగా లాలూ కుమారుడిని డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరానన్నారు. అందుకు తేజస్వి నిరాకరించడంతో గత్యంతరం లేక తానే సీఎం పదవికి రాజీనామాకు సిద్ధమయ్యానని తెలిపారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కూడా తమపై వచ్చిన అవినీతి ఆరోపణలపై స్పష్టమైన వివరణ ఇవ్వలేకపోవడం వల్లే ఆర్జేడీతో దోస్తీకి రాం..రాం పలికామని తన మనోగతాన్ని బయటపెట్టారు. మొదటి నుంచి తమపార్టీ అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తరుణంలో సంకీర్ణంలోని నాయకులకే అవినీతి మకిలి అంటడంతో తెగదెంపులకు సిద్ధమయ్యానని చెప్పారు.ఎన్నికల సమయంలో బీహార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే లక్ష్యంతోనే బీజేపీ జతకట్టి మరోసారి అధికారాన్ని కైవశం చేసుకున్నామని తెలిపారు. తాను చేసినదానిలో తప్పేమీలేదన్న నితీష్..ఆర్జేడీ ఆరోపిస్తున్నట్లుగా బీజేపీతో ముందస్తుఒప్పందమేని చేసుకోలేదని స్పష్టం చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్జేడీ నేతల ఇళ్లలో సీబీఐ దాడులు జరిగినప్పుడు.. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంచేస్తున్న నితీష్‌కు బీజేపీ కంగ్రాట్స్ చెప్పడంపై లాలూ ట్విట్టర్ వేదికగా వేసిన సెటైర్లను నితీష్ గుర్తు చేశారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రధాని మోడీని ఢీకొనే మరో నాయకుడు లేడన్నారు. 2019లో మళ్లీ మోడీనే ప్రధాని అవుతారని ఆయన చెప్పారు. బీజేపీ ట్వీట్ చేసిన నిమిషాల్లోనే లాలూ రీట్వీట్ చేస్తూ..బీజేపీ కొత్త పొత్తు కుదుర్చుకున్న వారికి శుభాకాంక్షలు అన్నారని పేర్కొన్నారు. బీజేపీతో జతకట్టాలన్నది తన ఒక్కడి నిర్ణయం కాదని..అది రాష్ట్ర జేడీయూ విభాగం తీసుకున్న నిర్ణయమని చెప్పారు.

బీజేపీతో చేతులు కలపడం నాకిష్టంలేదు: శరద్ యాదవ్

ఆర్జేడీతో చీలికలతో జేడీయూ బీజేపీ జతకట్టడంపై జేడీయూ సీనియర్ నాయకుడు శరద్ యాదవ్ మౌనం వీడారు. తమ పార్టీ బీజేపీతో జతకట్ట డం దురదృష్టకరమని అన్నారు. జేడీయూ రాష్ట్ర విభాగం తీసుకున్న నిర్ణయాన్ని తాను స్వాగతించడం లేదన్నారు. ఇటీవల జరిగిన పరిణామాన్ని బీహార్ ప్రజలు కూడా ఊహించలేదని శరద్ యాదవ్ తన మనసులోని మాటను బయటపెట్టారు. ఆర్జేడీ, జేడీయూల పొత్తు ఎంతో బాగుంటుందని బీహార్ ప్రజలు తమకు ఓటువేసి అధికారాన్ని కట్టబెడితే ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. జేడీయూలో నితీష్ పెత్తనాన్ని మొదటి నుంచీ ఒప్పకోని శరద్ యాదవ్ తమ పార్టీ బీజేపీతో జతకట్టడాన్ని అంగీకరించడం లేదని చెప్పడంపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శరద్ యాదవ్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్రమంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ..బీహార్ రాజకీయాలపై శరద్‌యాదవ్‌కు ఆసక్తిలేదని..ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రెస్ట్ తీసుకుంటే బాగుంటుందని సూచించారు.

నితీష్‌పై హత్యారోపణలు

ఆర్జేడీతో దోస్తీకి తెగతెంపులు చేసుకుని బీజేపీతో కలిసినడుస్తున్న నితీష్ కుమార్‌పై లాలూ వర్గం ప్రతీకారానికి సిద్ధమైంది. 1991 నాటి మర్డర్ కేసులో నితీష్ కుమార్‌పై ఉన్న ఆరోపణలను ఆర్జేడీ నేతలు మీడియా ముందు బయటపెట్టారు. బార్ లోక్ సభ ఉప ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుడు సీతారాం సింగ్ హత్య, మరో నలుగురిపై దాడి కేసులో నితీష్ కుమార్‌దే కీలక పాత్ర అని ఆర్జేడీ నేతలు ఆరోపించారు. బాధిత కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదని ఆర్జేడీ నాయకుడు జగదానంద సింగ్ అన్నారు. నితీష్ కుమార్ సీఎం కుర్చీలో కూర్చునేందుకు అనర్హుడన్న ఆయన...క్రిమినల్ కేసులతో సంబంధమున్న వ్యక్తి ఇతరులపై అవినీతి ఆరోపణలను నిరూపించుకోవాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు.

ట్విట్టర్‌లో లాలూ విమర్శలు

నితీష్ కుమార్ బీజేపీతో జతకట్టడంపై ఆగ్రహంగా ఉన్న ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్..ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. నితీష్‌పై 1991 నాటి హత్యారోపణలను ఈనెల 27నే లాలూ ట్విట్టర్‌లో ప్రస్తావించారు. గత ఎన్నికల్లో పోటీ సందర్భంగా నితీష్ కుమార్ నామినేషన్ పత్రాల్లో తనపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను కూడా పేర్కొన్నారని తెలిపారు. నాటి నామినేషన్ పత్రాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

లాలూకు హైకోర్టు షాక్

అవినీతి కేసులు, నితీష్ గెంటివేత వంటి అనుభవాలతో కుదేలైన లాలూకు పాట్నా హైకోర్టులోనూ ఊహించని రీతిలో షాక్ తగిలింది. బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆర్జేడీని మోసం చేసి బీజేపీతో జతకట్టారన్న రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యా లను పాట్నా హైకోర్టు కొట్టివేసింది. అసెంబ్లీలో బలం నిరూపించుకున్న తర్వాత నితీష్ విషయంలో కలగ



జేసుకోలేమని కోర్టు తేల్చిచెప్పింది. తమకు జేడీయూ అన్యాయం చేసిందని ఆర్జేడీ ఎమ్మెల్యేలు సరోజ్ యాదవ్, జితేంద్ర కుమార్ లు కోర్టులో పిల్ దాఖలు చేయగా వారికి చేదు అనుభవం ఎదురైంది.

గుట్కా స్కాం విచారించండి: హైకోర్టు



చెన్నై: తమిళనాడు రాష్ట్రాన్ని కుదిపేస్తున్న గుట్కా కుంభకోణాన్ని ప్రభుత్వం లోతుగా విచారించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. ఈ స్కాంలో ఒక రాష్ట్ర మంత్రి, డీజీపీ స్థాయి ఉన్నతాధికారి పాత్రధారులుగా ఉన్నట్లు వార్తలొస్తుండటంతో హైకోర్టు సోమవారం ఈ మేరకు తీర్పు వెల్లడించింది. తమి ళనాడులో ప్రతిపక్ష డీఎంకే పార్టీన్యాయస్థానంలో పిల్ దాఖలు చేసింది. డీఎంకే పార్టీ శాసనసభ్యుడు జే అన్‌బంజహగన్ దాఖలు పరచగా, జస్టిస్ ఇందిరా బెనర్జీ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారిస్తోంది. ఆహార భద్రతా, ప్రమా ణాల రెగ్యూలేషన్స్ చట్టం కింద రాష్ట్రంలో గుట్కా, పాన్ మసాలా నిషేధించి నప్పటికీ, పలువురు ప్రభుత్వ పెద్దల అండతో అక్రమంగా అమ్మకాలు జరు పుతున్నట్లు పిల్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏఐడీఎంకే నాయకుల ఇండ్లలో ఆదాయపన్ను శాఖ అధికారులు నిర్వహించిన సోదాల్లో ఈ విషయం బహిర్గతమైనట్లు తెలిసింది. ఇదే విషయమై ఇన్‌టాక్స్ అధికారి తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ కూడా రాశారు. దీంతో వెలుగులోకి వచ్చిన ఈ విషయంపై డీఎంకే పార్టీ తీవ్రంగా స్పందించి, న్యాయస్థానంలో పిల్ వేసింది.

బర్త్‌డే కేక్‌పై కొవ్వొత్తి వెలిగిస్తే ప్రమాదం

వాషింగ్టన్ డీసీ: కేక్ కట్ చేసి బర్త్‌డేలు జరుపుకోవడం మీకు అలవాటు ఉందా? అయి తే, ఇక నుంచి ఆ అలవాటు పూర్తిగా మానేయండి. లేదా కొవ్వొత్తి ఉంచిన కేక్ ఉపరితలం తినకండి. ఎందుకంటే, కొవ్వొత్తి అడుగున ఉండే బ్యాక్టీరియాలు కేక్ ఉపరితలంలోకి వచ్చి మానవ శరీరంలోకి చేరుతా యని వాషింగ్టన్ యూనివర్సిటీ అధ్యయనకారులు వెల్లడించారు. దీంతో సు మారు 1400 శాతం బ్యాక్టీరియాలు మానవుడి శరీరంలోకి వస్తాయన్నారు. ఈ బ్యాక్టీరియాల వల్ల సగటు మనిషి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నా రు. ప్రాచీన గ్రీకులో పుట్టిన ఈ సాంప్రదాయం ప్రస్తుతం యావత్ ప్రపంచా నికి పాకినట్లు తమ స్టడీలో తేలినట్లు పేర్కొన్నారు.. కొవ్వొత్తులు వెలిగించిన కేక్ ఉపరితలం తింటే కొన్ని ప్రమాదకరమైన బ్యాక్టీరియాలు మానవ శరీరంలోకి వెళతాయని సూచించారు.

కాశ్మీర్ బ్యాంకు లూటీ

జమ్ము్మకాశ్మీర్: కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా కేంద్రంలో జమ్మూ అండ్ కాశ్మీర్ బ్యాంక్ దోపిడీకి గురైంది. ముగ్గురు దుండగులు బ్యాంకు లూటీకి పాల్పడిన ఘటన సోమవారంనాడు చోటుచేసుకుంది. అనంతనాగ్ జిల్లా కేంద్రంలోని జమ్మూ అండ్ కాశ్మీర్ బ్యాంకుకు చెందిన శాఖలోకి ముసుగులు ధరించిన ముగ్గురు దుండగులు తుపాకులతో సెక్యూరిటీని బెదిరించి ప్రవేశించారు. బ్యాంకు ఉద్యోగులకు తుపాకులు గురిపెట్టి సహకరించాలని దుండగులు కోరారు. అనంతరం బ్యాంకులో ఉన్న సొమ్మును, లాకర్లలోని నగదును దోచుకెళ్లారు. దుండగులు దోచుకెళ్లిన సొమ్మతో పరారైన వెంటనే బ్యాంకు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు ప్రారంభించారు. అయితే, బ్యాంకు ఉద్యోగులు బ్యాంకులో ఎంత మొత్తం దోపిడీకి గురైందన్నది లెక్కలు చూస్తున్నట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.



నేటి నుంచి తల్లి పాల వారోత్సవం



• బిడ్డకు రోగనిరోధక శక్తి పెంచడమే ధ్యేయం • వారం రోజుల కార్యక్రమాల్లో తల్లులకు అవగాహన • తల్లి పాల బ్యాంకులతో అందరికి ప్రయోజనం

హైదరాబాద్: ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడోతేదీ వరకూ తల్లిపాల వారోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో జరుగుతున్నాయి. బిడ్డకు మొదటి ఆరు నెలలూ తల్లిపాలు ఇవ్వడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని శాస్త్రీయంగా నిరూపణ కావడం వల్ల ప్రపంచ ఆరోగ్యం సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), యూనిసెఫ్‌ల ఆధ్వర్యం లో జరుగుతుంది. ఈ వారోత్సవాలు జరపడం 1992లో మొదలు అయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాలను బిడ్డకు అలవాటు చేయడానికి ఈ వారోత్సవాల్లో ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకు వరల్డ్ అలయన్స్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్ (డబ్లూఏబీఏ)అని ఒక సంస్థ కూడా ఏర్పడి డబ్లూహెచ్ఓ కార్యక్రమాలకు దోహదం చేస్తుంటుం ది. యూనిసెఫ్‌తోనూ, కలిసిపని చేస్తుంది. పిల్లలకు తమ పాలు ఇవ్వాల ని తల్లులకు తెలిసేలాచేయడం, ఆరో గ్య కేంద్రాల్లో, ఆస్పత్రుల్లో బిడ్డకు తల్లి పాల ఆవశ్యకతను తల్లులకు తెలియజెప్పడం, అందరిలోనూ తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియ జేయడం, మెటర్నిటీ కేంద్రాల్లోనూ, ఆస్పత్రుల్లోనూ తల్లిపాలు ఇవ్వడాన్ని ప్రోత్సహించడం ఈ వారోత్సవాల కార్యక్రమాల్లో నిర్వహిస్తారు. ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లో తల్లిపాల బ్యాంకులనూ నిర్వహిస్తున్నారు.

తల్లిపాల ప్రయోజనాలు

తల్లిపాలు రోగ నిరోధకశక్తిని కలిగించే పలు యాంటీ బాడీస్‌ను కలిగి ఉంటాయి. బిడ్డ గా ఉన్నప్పుడు పెద్దయ్యాక కూడా పలు వైరస్‌లతో, బ్యాక్టీరియాలను తట్టుకునే శక్తి మొదటి ఆరు నెలలూ తల్లిపాలు బిడ్డకు తాగించడం వల్ల వస్తుంది. తల్లిపాలు తీసుకున్న బిడ్డల్లో పెద్దయ్యాక అస్థమా వచ్చే అవకాశాలు తగ్గిపోతాయని తేలింది. అలాగే చెవిలో ఇన్ఫెక్షన్లు, శాసకోశ వ్యాధులు, డయేరియా వంటి వ్యాధులు రాకుండా నివారించే శక్తిని శరీరం సంతరించుకుంటుంది.





సాధారణ పాలు

బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల సాధారణ పాలు ఇవ్వడం వల్ల లేదా డబ్బా పాలు (కేన్డ్ మిల్క్) ఇవ్వడం వల్ల బిడ్డలో పెరుగుదల మాత్రమే ఉంటుం ది. విటమిన్లు, పాల ప్రోటీన్లు బిడ్డకు అందినా రోగనిరోధక శక్తి కలిగించే యాంటీ బాడీస్ మాత్రం బిడ్డ కు అందవు.

బబుల్స్‌తో ప్లాస్టిక్ సర్క్యూట్స్

న్యూఢిల్లీ: ప్లాస్టిక్ సర్క్యూట్స్ ఉత్పత్తికి సూక్ష్మమైన పాలిమార్ బబుల్స్ ఉపయోగపడతాయని భారతీయ శాస్త్రవేత్తల బృందం ఇటీవల ప్రకటించింది. దీంతో చవకగా ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయవచ్చని అభిప్రాయపడింది. ప్రస్తుతం దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామికీకరణను దృష్టిలో పెట్టుకొని దీన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రముఖ శాస్త్రవేత్తలు అయాన్ బెనర్జీ, సౌమ్యజిత్ రాయ్ నేతృత్వంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యూకేషన్‌కు చెందిన పరిశోధన బృందం దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసింది. ఇదివరకు సాధారణ ప్లాస్టిక్ సర్క్యూట్స్‌ను రూపొందించడం కష్టతరమైన విషయమని, దీనితో ఇక సులభమవుతుందని అయాన్ బెనర్జీ వెల్లడించారు. దీనిలో పాలిమార్లను కూడా ఉపయోగించినట్లు తెలిపారు. దీనిద్వారా తరచూ ఉత్పన్నమయ్యే బబుల్స్‌ను లేజర్స్ సాయంతో ప్లాస్టిక్ సర్క్యూట్స్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. తమ అధ్యయనం ఇటీవల మెటీరియల్స్ కెమిస్ట్రీసీ అనే జర్నల్‌లో ప్రచురితం అయినట్లు తెలిపారు.



ధోనీయే తిరుగులేని నాయకుడు

• ఆ తర్వాత స్థానం కోహ్లీదే • భారత ప్రధాన కోచ్ రవిశాస్త్రి

మహేంద్రసింగ్ ధోనీకి ఫర్‌పెక్ట్ సక్సెసర్ విరాట్ కోహ్లీనేనంటూ ప్రధాన కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. ధోనీ 2014లో టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన అనంతరం కోహ్లీ టెస్టు జట్టు పగ్గాలు అందుకోగా తర్వాత గత సంవత్సరం పరిమిత ఓవర్ల కెప్టెన్సీని అందుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికి అతడు జట్టు బాధ్యతలు చేపట్టి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ..ధోనీ తర్వాత కెప్టెన్సీ అందుకోగల సత్తా ఉన్న ఆటగాడు కోహ్లీ అని శాస్త్రి విశ్వసిస్తున్నాడు. అయితే భారత క్రికెట్‌లో ధోనీ అద్వితీయమైన కెప్టెన్ అంటూ కితాబు ఇచ్చాడు. ధోనీ సారథ్యంలోనే భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు ..ప్రపంచకప్, ప్రపంచ టీ 20, చాంపియన్స్‌ట్రోఫీ గెలుచుకోగలిగింది. అంతేకాదు..అతడి సారథ్యంలోనే భారత జట్టు టెస్టుల్లో నంబర్‌వన్‌కు చేరుకుంది. ధోనీ తర్వాత కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన కోహ్లీ మంచి ఆరంభమే అందుకున్నాడని.. కెప్టెన్‌గా ఇప్పటివరకు 20 టెస్టులు సారథ్యం వహించిన మిగతా వారితో పోలిస్తే..కోహ్లీ విజయాల శాతమే అత్యధికంగా ఉంది. కోహ్లీ 27 టెస్టుల్లో 17 గెలుచుకో (62.96 శాతం) గలిగాడు. అదే ధోనీ కెప్టెన్‌గా 60 టెస్టులు ఆడగా అందులో 27 విజయాలు న్నాయి (విజయశాతం 45). ఆపై సౌరవ్ గంగూలీ 49 టెస్టుల్లో 21 గెలుచుకోవడం ద్వారా (42.85 శాతం) మూడోస్థానంలో ఉన్నాడు.ఈ విధంగా చెప్పాలంటే..ధోనీ తర్వాత అతడి బాటలో కోహ్లీ సాగుతున్నాడని అనాలి. ఆటగాడిగా, కామెంటేటర్,కోచ్‌గా నేను 35 సంవత్సరాలుగా ఈ క్రికెట్‌తో కొనసాగుతున్నాను. సచిన్ టెండూల్కర్ తరహాలో ఆ స్థాయిలో రికార్డులను కొల్లగొట్టిన వారు కోహ్లీ తప్ప నాకెవరూ కనిపించలేదు. చాలా తక్కువ మ్యాచ్‌లు ఆడినప్పటికీ, అతడు ఎన్నో రికార్డులు కొల్లగొట్టాడు. ఎక్కడి వరకు ఇవి ఆగుతాయో నేను చెప లేనని శాస్త్రి ఓ బెంగాలీ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు. సంవత్సరం విరామం తర్వాత భారత డ్రస్సింగ్‌రూమ్‌లో ప్రధానకోచ్‌గా చోటు చేసుకున్న శాస్త్రి ప్రస్తుతం తన తొలి పర్యటనగా శ్రీలంకలో ఉన్నాడు. ధోనీ సారథ్యంలో ఒక ఏరియాలో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడంలో జట్టు విఫలమైంది. కానీ కోహ్లీ నాయకత్వంలో ఆ ఏరియాను సైతం సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తూ ముందుకు వెడుతోంది.

ధోనీ ఆల్‌టైమ్ గ్రేట్ కెప్టెన్ అనడంలో ఎలాంటిసందేహం లేదు. ఎందుకంటే అతడి సాధించిన విజయాలు రికార్డులు అలా ఉన్నాయి. అతడి నాయకత్వంలో జట్టు మూడు ఐసీసీ టైటిల్స్ అందుకోవడంతోపాటు ఒక ప్రపంచ టీ 20లో రన్నరప్‌గా నిలిచింది. అలాగే మరో రెండు ప్రపంచ టీ 20 , ప్రపంచకప్ సెమీస్‌లో కూడా ఆడాడు. అతడి పరిమిత ఓవర్ల రికార్డు గురించి తరుచుగా జనం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు విరాట్ సైతం అతడి దిశగానే కొనసాగుతున్నాడని శాస్త్రి తెలిపాడు. 2014 నుంచి 16 వరకు భారత టీమ్ డైరక్టర్‌గా ఉన్న శాస్త్రి అటు ధోనీతోపాటు ఇటు కోహ్లీని దగ్గరగా పర్యవేక్షించిన సందర్భాలున్నాయి. కాకపోతే శాస్త్రి డైరక్టర్‌గా చేపట్టే సమయంలో ధోనీ టెస్టు కెప్టెన్సీకి గుడ్ బై పలికాడు.

ప్రస్తుత జనరేషన్‌లో గ్రేటెస్ట్ కెప్టెన్ కోహ్లీ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే అతడు ఆస్ట్రేలియాపై సైతం ఇది సాధించాల్సి ఉందనేది చాలామంది భావన. కెప్టెన్‌గా స్మిత్ బ్యాటింగ్ సరాసరి 73.27 ఉంటే డాన్ బ్రాడ్‌మన్ (101.50) అతడికంటే పైచేయిలో నంబర్‌వన్ స్థానంలో ఉన్నాడు. ఇక మూడోస్థానం (61.09) కోహ్లీదే. తదుపరి దశాబ్దంలో ఎవరు గ్రేట్ అనేది రాబోయే రోజుల్లో నిర్ణయం కానుంది.

ఒలింపిక్స్‌లో క్రికెట్?



న్యూఢిల్లీ : ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను కూడా చేర్చాలని ఐసీసీ చేస్తున్న ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. అన్ని అగ్రశ్రేణి జట్లు కనుక ఒలింపిక్స్‌లో చేరి ఆడడానికి సిద్ధమైతే..దీన్ని పరిశీలిస్తామని ఐసీసీ చెబుతోంది. కాకపోతే బీసీసీఐ మాత్రం ఒలింపిక్స్‌లో క్రికెట్ ఆడేందుకు అంత సుముఖంగా లేదు. అందువల్ల బీసీసీఐని ఒప్పించాలన్న యత్నంలో ఐసీసీ ఉంది. బీసీసీఐ మాత్రం దీనిపై అంత ఆసక్తిగా లేదు. ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చుదామా? దీని సాధ్యాసాధ్యాలుపై ఓ నివేదిక ఇవ్వాలని అడ్మినిస్ట్రేటర్ల కమిటీ చీఫ్ వినోద్‌రాయ్, బీసీసీఐ సీఇవో రాహుల్ జోహ్రీని కోరారు.

45 సెకండ్లలో ఓడిస్తా: విజేందర్



న్యూఢిల్లీ : ఆగస్టు 5న ముంబైలో ప్రొఫెషనల్ బాక్సింగ్ యోధుడు విజేందర్ సింగ్ చైనాకు చెందిన జుల్ఫికర్ మైమైతియాలితో తలపడనుండగా..అతడిని 45 సెకండ్లలోనే చిత్తుచేస్తానంటూ చెప్పాడు. చైనా ఉత్పత్తులు ఎక్కువకాలం మన్నికగా ఉండవన్న విషయం తెలిసిందే. కాబట్టి చైనాకు చెందిన అతడిని ఓడించడం పెద్ద కష్టం కాదన్నాడు. డబ్ల్యుబీవో ఆసియా పసిఫిక్ మిడిల్‌వెయిట్ చాంపియన్ విజేందర్ గెలుపోటముల రికార్డు ఇప్పటివరకు 8-0 గా ఉన్న విషయం తెలిసిందే. అదే ఓరియంటల్ సూపర్ మిడిల్ వెయిట్ చాంపియన్ జుల్ఫికర్ కూడా దాదాపు ఇంతవరకు పరాజయం పొందలేదు. కాబట్టి వీరిద్దరి మధ్య పోరు హోరాహోరీగా ఉండనుంది.

50వ టెస్టుపై పుజారా దృష్టి



రెండో టెస్టులో రాణించేందుకు రెడీ

గాలె : శ్రీలంకలోని కొన్ని వేదికలు కొందరు భారతీయ క్రికెటర్లకు హ్యాపీ హంటింగ్ గ్రౌండ్‌గా ఉన్నాయనడంలో సందేహంలేదు. ఎందుకంటే 2015 లో ఇదే స్టేడియంలో 10 వికెట్లు సాధించి అమోఘంగా రాణించిన స్పిన్నర్ అశ్విన్ శ్రీలంకతో రెండురోజుల క్రితం ముగిసిన తొలి టెస్టు ..అతడికి 50వది. అదేవిధంగా ద్రవిడ్ తరహాలో ఆడుతూ వాల్‌గా ప్రసిద్ధి పొందుతున్న ఛటేశ్వర్ పుజారా 3 నుంచి జరిగే రెండో టెస్టు 50వది. రెండు సంవత్సరాల క్రితం కొలంబోలోని ఇదే సింహాళీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఆడిన పుజారాకు అప్పుడు తన సత్తా నిరూపించుకోవడానికి ఒకే ఒక మ్యాచ్ అవకాశం లభించింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలో పేలవమైన ఆట తీరు నేపథ్యంలో అతడికి జట్టులో ఆడే అవకాశం అంతగా లభించలేదు. నంబర్ 3లో ఆడే పుజారా లేకపోవడంతో అతడి స్థానాన్ని రోహిత్ లేదంటే రహానెలతో భర్తీచేసేందుకు భారత టీమ్ మేనేజ్‌మెంట్ ప్రయత్నించింది. కొన్నాళ్లపాటు పుజారాకు మిడిలార్డర్‌లో చోటు దక్కకపోవడంతో మురళీ లేదంటే ధావన్‌లో ఒకరు గాయపడినప్పుడు ఓపెనర్‌గా దిగాల్సిన పరిస్థితి కూడా ఏర్పడింది. ఇలాంటి సందర్భాల్లో అతడు కొలంబోలో సింహాళీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో బ్యాటింగ్‌కు దిగి అజేయంగా 145 పరుగులు చేయడం ద్వారా మూడో టెస్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు సౌరాష్ట్ర ఆటగాడైన పుజారా. అప్పటినుంచే అతడి కెరీర్ మారిపోయింది. ఆ తదుపరి దేశవాళీ క్రికెట్‌లోనూ అతడు పరుగులు కొల్లగొట్టాడు. దీంతో పుజారాకు సైతం ఆత్మవిశ్వాసం ఏర్పడింది. 2010-11 లో తొలి ఓవర్సీస్ పర్యటనకూ సౌతాఫ్రికా వెళ్లినప్పుడు బౌన్సీవికెట్లపై డేన్ స్టెయిన్, మోర్కెల్‌లాంటి పేసర్లను ఎదుర్కోవడానికి చాలా ఇబ్బంది పడి 19,10,2 పరుగులే చేయగలిగాడు. అప్పుడే తన కెరీర్‌ను నిలబెట్టుకోవడానికి బాగా కృషి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత 2011 మొదలుకొని 2012, 2013 లో బాగా వర్క్ చేయంతోపాటు అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో రాణించేందుకు ప్రయత్నించి కొంతవరకు సఫలీకృతుడయ్యాడు. ఆపై దక్షిణాఫ్రికా పర్యటించినప్పుడు జోహెన్నెస్‌బర్గ్‌లో 153, డర్బన్‌లో 70 పరుగులు చేసి రాణించాడు. 2011 లో ఆర్‌సిబి తరఫున ఐపీఎల్ ఆడుతూ గాయపడిన సందర్భంలో ఆరునెలల పాటు క్రికెట్‌కు దూరమై చాలా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నట్లు చెప్పాడు.

పుజారా అత్యుత్తమం

206 నాటౌట్ వర్సెస్ ఇంగ్లండ్ (అహ్మదాబాద్ 2012)
204 వర్సెస్ ఆస్ట్రేలియా (హైదరాబాద్ 2013)
153 వర్సెస్ సౌతాఫ్రికా (జోహెన్నెస్‌బర్గ్ 2013)
145 నాటౌట్ వర్సెస్ శ్రీలంక (కొలంబో 2015)
92 వర్సెస్ ఆస్ట్రేలియా (బెంగళూరు 2017)

పుజారా టెస్టు కెరీర్

టెస్టులు - 49, పరుగులు -3966, అత్యధిక స్కోరు -206, సరాసరి -52.18, సెంచరీలు -12, హాఫ్‌సెంచరీలు -15

ఈ టెస్టుకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా : పుజారా

ఇప్పటిదాకా నా కెరీర్ అద్భుతంగా సాగింది. దేశం తరఫున 50వ టెస్టు ఆడడం గర్వంగా ఉంది. మొత్తంమీద కొన్ని ఎత్తుపల్లాలున్నప్పటికీ ప్రస్తుత ఫామ్‌ను తీసుకుంటే రెండోటెస్టులో తప్పకుండా రాణించగలననే విశ్వాసంతో ఉన్నట్లు చెప్పాడు. కెరీర్‌లో గాయాలు నన్ను తీవ్రంగా బాధించాయని పుజారా తెలిపాడు.

రెండోటెస్టుకు చండీమాల్ సిద్ధం



కొలంబో : ఇండియాతో జరిగే రెండో టెస్టుకు శ్రీలంక కెప్టెన్ చండీమాల్ సిద్ధమయ్యాడు. న్యుమోనియాతో బాధపడుతూ తొలి టెస్టుకు దూమైన చండీమాల్ కోలుకున్నాడు. దీంతో అతడు 3 నుంచి మొదలైె రెండో టెస్టులో ఆడనున్నాడు. ఇప్పటికే చండీమాల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. మరోవైపు ఈ టెస్టులో స్పిన్నర్ హెరాత్ ఆడేది సందేహస్పదంగా మారింది. తొలి టెస్టులో వేలికి గాయం కావడంతో హెరాత్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయని విషయం తెలిసిందే. ఫిట్‌నెస్ సాధిస్తే తప్ప అతడు ఈ టెస్టులో ఆడే అవకాశాలు తక్కువే.

దేశద్రోహి ట్వీట్లపై జ్వాల ఆగ్రహం



హైదరాబాద్ : భారత్, చైనాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన నేపథ్యంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణిని కొందరు అభిమానులు తీవ్రంగా విమర్శించారు. ఆమెను దేశద్రోహి అంటూ విరుచుకుపడ్డారు. గుత్తా జ్వాల తల్లిది చైనా. టియాన్‌జిన్‌లో ఆమె జన్మించారు. ఈ క్రమంలో జ్వాలపై కొందరు విమర్శలతో చెలరేగారు. ఇందు లోకి తన తల్లిదండ్రులను లాగొద్దని.. దేనికైనా ఒకటి రెండుసార్లు ఆలోచించి మాట్లాడాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ధోనీ, యువీని అప్పుడే తప్పించలేం

సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రసాద్



ఇటీవల ఆశించిన స్థాయిలో ఆడలేకపోతున్న భారత మాజీకెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ, యువరాజ్ సింగ్‌ల భవితవ్యంపై ఇప్పుడే తాను ఏమీ చెప్పలేనని సెలక్టర్ల చైర్మన్ ఎంఎస్‌కే ప్రసాద్ తెలిపారు. ఇంగ్లండ్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ అనంతరం వీరిద్దరి భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్న విషయం తెలిసిందే. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ఇండియా చేరుకున్నప్పటికీ ..వీరిద్దరిని ఇకనుంచి పక్కన పెట్టడం మంచిదన్న భావన కొంతమంది క్రికెట్ వర్గాలనుంచి వస్తోంది. దీనికి తగ్గట్లు వీరిద్దరూ సైతం ఇప్పట్లో తప్పుకున్న అవకాశాలు కూడా అంతగా కనిపించడం లేదు. తాను ఫిట్‌నెస్‌తో ఉన్నంతవరకు ఆడతానని యువరాజ్ స్పష్టం చేయగా, ధోనీ మాత్రం తన భవిష్యత్ గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ వీరిద్దరూ కూడా 2019 ప్రపంచకప్ (ఇంగ్లండ్)పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ధోనీ 36వ ఏట అడుగుబెట్టగా అతడి గురించి ప్రసాద్ మాట్లాడుతూ...ఇప్పుడే ఏమీ చెప్పలేను. ఇంకా చూడాల్సి ఉంది. ప్రపంచకప్ జట్టుకు సంబంధించి ఇంకా ఎలాంటి సన్నాహాలు చేయలేదు. జట్టు సమతుల్యంగా ఉండేలా చూడాల్సి వుందని ప్రసాద్ విజ్డెన్‌తో మాట్లాడుతూ తెలిపాడు.

ఇప్పటికే ధోనీ 2014-15 ఆస్ట్రేలియా సిరీస్ సమయంలో రిటైర్మెంట్ ప్రకటించగా ఇంకా పరిమిత ఓవర్ల క్రికెట్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అలాగే యువరాజ్ కూడా రిటైర్మెంట్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. చాంపియన్స్‌ట్రోఫీలో వీరిద్దరి ఆట తీరు గురించి చెప్పాలంటే..5 మ్యాచ్‌ల్లో ధోనీ కేవలం రెండుసార్లే బ్యాటింగ్ చేయగలిగాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ ఉంది. మరోవైపు యువరాజ్ నాలుగు ఇన్నింగ్స్‌లు ఆడి ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 100 పరుగులు చేశాడు. అతడు మాత్రం స్థిరత్వం ప్రదర్శించలేకపోయాడు. ఆ తర్వాత వీరిద్దరూ వెస్టిండీస్‌కు వెళ్లగా..అక్కడ కూడా ఇద్దరికి మిశ్రమ ఫలితాలే దక్కాయి. ధోనీ 4 ఇన్నింగ్స్‌లు ఆడి 154 పరుగులు చేయగా, యువరాజ్ కేవలం 57 పరుగులే చేశాడు. ముఖ్యంగా ఇండియా 11 పరుగుల తేడాతో ఓడిపోయిన ఓ వన్డే మ్యాచ్‌లో ధోనీ 54 పరుగులు చేసినప్పటికీ..చాలా స్లోగా చేశాడన్న తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. అతడే కనుక ధాటిగా ఆడి ఉంటే తప్పకుండా ఇండియా గెలిచి ఉండేదన్న భావన ఏర్పడింది. ఇండియా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోగా..ఓడిపోయిన రెండు సందర్భాల్లో కూడా వీరిద్దరిపై విమర్శలు వెల్లువెత్తాయి.

ఇక చాంపియన్స్ ట్రోఫీలోనూ ధావన్ అత్యధిక పరుగులు చేయగా, రోహిత్, కోహ్లీలు బాగా ఆడబట్టే ఇండియా ఫైనల్ వరకు చేరుకోగలిగిందన్న వాదన లేకపోలేదు. ఇక పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్‌లో ధోనీ, యువరాజ్‌లిద్దరూ విఫలమయ్యారు. దీనికి ముందు ఈ సంవత్సరం ఆరంభంలో ఇంగ్లండ్‌తో జరిగిన కటక్ వన్డేలో భారత టాప్ ఆర్డర్ చేతులెత్తేయగా, ధోనీ, యువరాజ్‌లు సెంచరీలతో అలరించి ఇండియా గెలుపులో కీలక పాత్ర పోషించారు. కానీ చాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఇద్దరూ స్వల్ప స్కోరుకే చేతులెత్తేశారు.

ఐతే రెగ్యులర్‌గా వికెట్లు తీస్తూ రాణిస్తున్న బుమ్రాను పక్కనపెట్టి హార్దిక్ పాండ్యను శ్రీలంక పర్యటనకు ఎంపిక చేయడంపై ప్రసాద్ మాట్లాడుతూ బుమ్రా బాగా రాణిస్తున్నప్పటికీ దురదృష్టవశాత్తూ పాండ్యను తీసుకోవాల్సి వచ్చింది.ఎందుకంటే అదనపు సీమర్ కావాలనుకున్నారు. పాండ్య అదనపు సీమర్‌గానే కాకుండా బ్యాట్స్‌మన్‌గా జట్టుకు ఉపయోగపడతాడన్న కారణంగా అతడికే ప్రాధాన్య ఇచ్చామన్నారు. శ్రీలంక కండీషన్స్‌ను పరిశీలించినప్పుడు అక్కడ తప్పకుండా మూడో సీమర్ అవసరం...అలాగే అతడు ఆల్‌రౌండర్ అయి ఉండాలని అనుకున్నామని చెప్పారు.

రాహుల్ యాదవ్‌కు లాగోస్ టైటిల్

● డబుల్స్ టైటిల్ సాధించిన మనుఅత్రి , సుమిత్

నైజీరియా : భారత షట్లర్ రాహుల్ యాదవ్, డబుల్స్ జోడీ మనుఅత్రి, బి సుమీత్‌రెడ్డిలు వరుసగా లాగోస్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ టైటిల్స్ అందుకున్నారు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నాలుగో సీడ్ రాహుల్ 21-15, 21-13 తేడాతో కరణ్ రాజన్‌ను ఓడించాడు. ఇక డబుల్స్‌లో టాప్ సీడ్స్ మను అత్రి, సుమిత్‌రెడ్డి 21-13, 21-15 తేడాతో స్థానిక జోడీ గాడ్విన్ ఓలాపూ, జువాన్ ఓపెయూరిని ఓడించారు. మహిళల సింగిల్స్‌లో భారత్‌కు చెందిన ముగ్ధో అగ్రే 12-21, 14-21 తేడాతో శ్రీలంకకు చెందిన ప్రమోదికపై ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది.



సౌతాఫ్రికాపై ఇంగ్లండ్ గెలుపు


లండన్ : ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడోటెస్టులో దక్షిణాఫ్రికా 239 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో నాలుగు టెస్టుల సిరీస్‌లో 2-1 ఆధిక్యాన్ని అందుకుంది. స్పిన్నర్ మొయిన్ అలీ హ్యాట్రిక్‌తో సౌతాఫ్రికాను దెబ్బతీశాడు. దీంతో 492 పరుగుల భారీ విజయలక్ష్యంతో తమ రెండో ఇన్నింగ్స్‌కు దిగిన సౌతాఫ్రికా 252 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులో ఎల్గార్ ఒక్కడే 136 పరుగులతో రాణించాడు. అంతక ముందు ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 313/8 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది.



స్కోరు : ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 353 (బెన్‌స్టోక్స్ 112, మోర్కెల్ 3 వికెట్లు) సౌతాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ 175 (బావుమా 52, రోలాండ్ జోన్స్ 5 వికెట్లు), ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 313/8 (బెయిర్‌స్టో 63, మహరాజ్ 3 వికెట్లు) సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 252 (ఎల్గార్ 136, మొయిన్ అలీ 4 వికెట్లు)

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

Lively Interaction For Ever
ఆంధ్రప్రభ
lifepage2012@gmail.com
లైఫ్
11
మంగళవారం 1 ఆగస్టు 2017



- జీవి రా య్యలా... పలు హరిత ప్రేమికులు
- పచ్చని ప్రకృతి కోసం రంగంలోకి గ్రీన్ వారియర్స్
- న్యూజెర్సీ నుంచి చ్చిన 7ఏళ్ల చిన్నారి ఇషా బ్లోక్రా
- అడవినే సృష్టించిన ఫారెస్ట్ ్యాన్ ఆఫ్ ఇండియా
- నిర్జీ ప్రదేశాన్ని దట్టడివిగా ర్చిన ఆ యు లు
- కేరళ పోలీస్.. పర్యా ణ పరిరక్షకుడు
- అతడు ప్రయాణికులకు టికెట్లు... ప్రకృతికి మొక్కలిస్తాడు
- ఆటోవాలా పురుషోత్తమ్ దాస్ గుప్తా స్టోరీ తెలుసా

నేటి ఆధునిక యుగంలో నిషి అ రాలు .. పచ్చని ప్రపంచాన్ని నాశనం చేస్తున్నాయి. అడవిని అడవిగా ఉంచకపో ం, చెట్టును చెట్టుగా బతక నీయకపో ంతోటే కొత్త స స్యలు ఉత్పన్న తున్నాయి. నిజానికి ృక్షాలు న భూత, త్త న, భవిషత్ కాలాలాకు అనుసంధానాలు. నిషి నుగడకు లాధారాలు. చెట్లను నరకడం అంటే నల్ని నం నరుక్కో ంలాంటిదే. ఈ విషయం తెలుసుకోలేని నిషి తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకుంటున్నాడు. పర్యా ణంపై కనీస అ ాహన లేకుండా ఇష్టానుసారంగా అడ లను తెగ నరుకుతూ ప్రకృతి విపత్తులను తన మీదకు తెచ్చుకుంటున్నాడు. అయితే ఈ జటిల స స్యను అర్థం చేసుకున్న కొందరు ప్రకృతి ప్రేమికులు... త తు సాయంగా పర్యా రణానికి రక్షణ క ాలను ఏర్పాటు చేసే పనిలో ని గ్నమైపోయారు. న హరిత స్వాప్నికుడు జీవి రా య్య దిరిగా... కొందరు చెట్టు ఆ ్యకతను అందరికీ అర్థ య్యేలా చెబుతూ... గ్రీన్ వారియర్లు, గ్రీన్ క్రూసేడర్లుగా రిపోతున్నారు. అసలు వారు ఎ ు... వారు ఎలాంటి మెసేజ్‌లను ందిస్తున్నారో చూద్దాం.

గ్రీన్ వారియర్స్

పచ్చని ప్రకృతి ప్రేమికులు

కాంక్రీట్ అడవిలో కూరుకుపోయి పచ్చగాలి కోసం విలవిలలాడుతూ గాలివిలువ ఏంటో ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాం. అమ్మ మనిషికి జన్మనిస్తే చెట్టు బతకడానికి స్వచ్ఛమైన గాలినిస్తుంది. అక్కడితో ఊరుకోకుండా... చల్లగాలిని ఎరగా వేసి మేఘాలను ఆకర్షిస్తుంది. ఇందుకోసమని ఒక్కో మహావృక్షం 4వేల లీటర్ల నీటిని భూమినుంచి తోడి మేఘాలకు పంపిస్తుంది... వర్షాలను కురిపిస్తుంది. ఏడాదికి 25 కిలోల బొగ్గుపులుసు వాయువును పీల్చుకుంటుంది. మనకు 3వేల కిలోల ప్రాణవాయు వునిస్తుంది. అయితే ఇక్కడ మనం సీరియస్‌గా మాట్లాడు కోవల్సిన విషయం... చెట్టు,పర్యావరణం ఆత్మ శరీరం లాంటివి. చెట్లనేవే కను మరుగు అవుతుంటే ఇక వర్షమనేది ఎక్కడినుంచి కురుస్తుంది. పర్యావరణం ఎలా సంరక్షించబడుతుంది. ఆ యాంగిల్లో ఆలోచించే... ఈ గ్రీన్ వారియర్స్ , గ్రీన్ క్రూసేడులు... ఇక మేము ఊరుకోం అంటూ ఊరూరా ప్రచారం చేస్తూ పచ్చని ప్రపంచానికి అంకురార్పణ చేస్తున్నారు.

7 ఏళ్లకే పచ్చని కలలు



ఇషా బ్లోక్రా. అమెరికాలోని న్యూ జెర్సీ పట్టణంలో తల్లిదండ్రులతో జీవిస్తున్న భారతీయ బాలిక. తన తండ్రి జన్మదినం నాడు ఏం కావాలో కోరుకో అంటే.. ఇండియాకు వెళ్లి మొక్కలను నాటాలని ఉంది డాడీ అంటూ తన మనసులో కోరికను వెలిబుచ్చింది. కూతురు అడిగిన కోరికను మన్నిస్తూ ..ఇషా తాత గారి 50వ పెళ్లిరోజు వేడుకలకు ఇండియాకు వచ్చి బంధువులందరి సమక్షంలో ఈ అమ్మడు ఢిల్లీ రీజియన్‌లో 750 మొక్కలను నాటింది. ఎందుకు ఇలాంటి కోరిక కోరావని ఈ చిన్నారిని అడిగితే... తన స్కూల్‌లో టీచర్ ప్రతి చెట్టు ఆరుగురు మనుషులకు కావల్సిన ఆక్సిజన్ అందిస్తుందని తనకు చెప్పారని అమాయకంగా చెబుతుంది. అందుకే కాబోలు ఇషా తండ్రి ఫేస్‌బుక్ ద్వారా దలేర్ మెహందీని సంప్రదించి... అతను చేపట్టిన 8లక్షల మొక్కలు నాటే గ్రీన్ డ్రైవ్ కార్యక్రమంలో ఇషా కుటుంబం పాలు పంచుకుంది. దానిలో భాగంగా 750 మొక్కలను నాటింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ రీజియన్‌లో ఐ డూ డ్రైవ్ ద్వారా ఇషా చేసిన పనికి మంచి గుర్తింపు వచ్చింది. దీంతో ఎందరో స్కూలు పిల్లలు ఇషా మాదిరిగా తమ పేరెంట్స్ సాయంతో ఉధృతంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారు. ఇది నిజంగా హర్షించదగిన విషయం.

అస్సాం ఫారెస్ట్ మ్యాన్

దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం అనగా... 1979 సమయంలో అస్సాంలో దట్టమైన చెట్ల సంరక్షణ లేక భారీ సంఖ్యలో పాములు చనిపోవడం చూసాడో 16 ఏళ్ల అస్సామీ కుర్రాడు. అతడి పేరు జాదవ్ మోలై పాయెంగ్. ఆ వయస్సులో అటవీ ప్రాంతం క్షీణత,జంతువుల మరణాలు జాదవ్ ను ఎంతగానో కలచివేశాయి. వెంటనే పర్యావరణ సమస్య అంటే ఏంటో అర్థం చేసుకున్న జాదవ్... ఆ క్షణంలో 50 విత్తనాలు, 25 బాంబూ ప్లాంట్స్ ను నాటాడు. అంతే ఆనాడు మొదలుపెట్టిన మొక్కల నాటే కార్యక్రమం.. నేడు 1360 ఎకరాలకు విస్తరించింది. ఇదే జాదవ్‌కు భారతదేశ వ్యాప్తంగా ఫారెస్ట్ మ్యాన్ అనే పేరు తెచ్చిపెట్టింది. ఇప్పుడా అటవీ ప్రాంతం బెంగాల్ పులులు, ఖడ్గమృగాలు,100 జింకలు, అనేక కుందేళ్లు, కోతులు, పెద్ద సంఖ్యలో రాంబదులతో పాటు పాములు వంటి రకరకాల పక్షులతో నిండిపోయింది. ఒక్కడిగా అతను తీసుకున్న సాహసోపేతమైన చర్య నేడు ఎన్విరాన్‌మెంట్‌కు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆనాడు చేసిన ఆ పని ఇవ్వాళ ఎందరికో స్ఫూర్తిదాయకంగా మారి అడవులను కాపాడే పనికి భారీ సంఖ్యలో యువత ముందుకొచ్చేలా చేస్తుంది.



చిట్టడవి నుంచి దండకారణ్యం

మణిపూర్ క్యాపిటల్ ఇంపాల్‌కు 6 కిలోమీటర్ల దూరంలో లాంగోల్ హిల్స్ రేంజ్‌లో పన్నిలోక్ అనే కొండ ప్రాంతముంది. అక్కడకు మోరింగ్థమ్ లోయా అనే అతను సైట్ సీయింగ్ కోసమని తన స్నేహితులతో కలిసి వెళ్లాడు. అక్కడకు వెళితే పచ్చగా ప్రకృతితో కనిపించాల్సిన కొండ అటవీ ప్రాంతం... పొడిగా ,రాతి నేలతో పచ్చనదనమనేది లేకుండా... నిర్జీవంగా కనిపించింది. ఒక విధంగా చెప్పాలంటే డెడ్ ల్యాండ్ మాదిరిగా కనిపించింది. ఒక్కసారిగా ఆ దృశ్యాన్ని చూసిన లోయా అతని స్నేహితులకు మనస్సు చివుక్కుమంది. వెంటనే పర్యావరణ సమతుల్యాన్ని పునరుద్ధించడానికి ఈ యువకులంతా నడుంకట్టారు. ముందుగా అక్కడ అటవీ ప్రాంతాన్ని కప్పబడిన కలుపును తొలగించి.. నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చేసి... సమీప ప్రాంత ప్రజలకు తాగునీరు దొరికేలా చేశారు. దీంతో స్థానిక ప్రజలనుంచి లోయా అండ్ టీంకు మంచి మద్దతు లభించింది. ఆ మద్దుతుతోనే 10 ఏళ్ల పాటు కష్టపడి విత్తనాలు, మొక్కలు నాటడం లాంటివి చేసి చిట్టడివిని దండకారణ్యంగా మార్చివేశారు. ఇదే దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంతా అనుకుంటున్నట్లు మోయిరంగ్థమ్ లోయా... కేవలం ప్రకృతి ప్రేమికుడే కాదు... వైల్డ్ లైఫ్ హ్యాబిటెట్ ప్రొటెక్షన్ సొసైటీకి ఫౌండర్ కూడా . ఇతని సారథ్యంలోని గ్రూఫ్ ఆఫ్ యంగ్‌స్టర్స్ సాధించిన ఈ విజయం ఎంతోమంది బాలబాలికలు ఇప్పుడు ఇటువైపు అడుగులు వేసేలా చేస్తుంది.




కేరళ పోలీస్ .. పర్యావరణ రక్షకుడు

కేరళలోని అలప్పుజా ,ఎర్నాకులం మధ్యనున్న రహదారులకు ఇరువైపులా ఉన్నటువంటి నడక మార్గాలను చూసినట్లయితే అత్యంత రమణీయమైన ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తుంది. ఎక్కడాలేని ఇంతటి స్వచ్ఛమైన పర్యావరణం ఇక్కడే ఎందుకుందని ప్రశ్నిస్తే... మనకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ వి.విద్యాధరన్ కనిపిస్తారు. గత 40ఏళ్ల నుంచి గ్రీన్ హంట్ కోసం ఇతను పోరాటం చేస్తూనే ఉన్నాడు. తన కళ్ళకు కనిపించిన ప్రాంతాన్నంతా పచ్చగా మార్చుకుంటూ పోతున్నాడు.

ఇప్పటికే లక్షకు పైగా నారు మొక్కలను నాటి.. పెద్ద వృక్షసంపదను నేటి తరాలకు అందించాడు. రాబోవు తరాలకు ఇంకా అందించే ప్రయత్నంలో ఉన్నాడు. నిజానికి పోలీస్ ఇన్‌స్పెక్టర్ అంటే అతని వెహికల్‌లో ఓ తుపాకీ ఎక్స్‌పెక్ట్ చేస్తాం. కాని అదేంటో ఇతని వెహికల్‌లో తుపాకీ ఉన్నా లేకపోయినా ఎప్పుడూ నారు మొక్కలు, గడ్డపార కనిపిస్తాయి. చివరకు తన కుమార్తె వివాహానికి వచ్చిన వారికి గిఫ్ట్‌లుగా 20వేల నారు మొక్కలను అందించాడంటే ఏమంటాం చెప్పండి. ఇప్పుడతను కేరళ వాసులందరికీ ఎంతగానో సుపరిచితుడైపోయాడు. లెజండరీ ప్లేబ్యాక్ సింగర్ కేజే ఏసుదాసు.... విద్యాధర్ గురించి మాట్లాడుతూ.. మన తర్వాత తరం వారికి మన వృక్షసంపద ఎడారిగా మారకుండా కాపాడిన గొప్ప ప్రకృతి ప్రేమికుడిగా విద్యాదరన్ చరిత్రలో నిలిచిపోతాడని ప్రశంసించారు. విద్యాదర్ విదులను నిర్వహిస్తూ... తాను తీసుకునే జీతంలోంచి నారులు నాటడం, చెట్ల సంరక్షణ కోసమని నెలకు 6వేల రూపాయలను ఖర్చు చేస్తున్నాడు. ఇతను చేస్తోన్న సేవను గుర్తించిన పశువుల కాపరులు... గోవు పేడ, సేంద్రీయ లవణాలను ఉచితంగా అందిస్తున్నారు. ఇప్పుడు అలప్పుజా ,ఎర్నాకులం మధ్య నున్న రోడ్లకు ఇరువైపులా వ్యాపించిన ఉన్న చెట్లు... నాడు విద్యాధర్ నాటిన మొక్కలే కావడం విశేషం. ఇవి నేడు ఎందరికో నీడనిస్తున్నాయి. కొందరు పిల్లలు తన కళ్లు ముందు తాను నాటిన ఫల వృక్షాల నుంచి పళ్లు కోసుకుని తినడం చూసి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెబుతున్నాడు. చెట్లు కేవలం మానవాళి రక్షణకే కాకుండా మనిషి ఆలోచనల్లోని చెడును కూడా పాజిటివ్‌గా మార్చుతాయని విద్యాధర్ నమ్ముతున్నాడు. ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోతున్నాడు. చెట్లు లేకపోతే మానవజాతే లేదు అని బలంగా తాను నమ్మడమే కాకుండా అందరి చేత నమ్మేలా చేస్తూ అందరికీ ఆదర్శప్రాయుడిగా మారిపోయాడు. మునల్ని మనం ప్రకృతి ప్రేమికులుగా మలచుకోవడానికి విద్యాధరన్ నుంచి చాలా నేర్చుకోవాలంటూ అలజప్పా పోలీస్ ఛీఫ్... సీనియర్ సిబిఐ ఆఫీసర్ సిహెచ్ నాగరాజు చెబుతున్నారు.



టికెట్లు తెంచుతాడు... మొక్కలు నాటుతాడు



యోగనాదన్. తమిళనాడు నాగపట్నంకు సమీపంలోని మయిలాదుతురై ప్రాంత వాసి. స్కూలు విద్యాభ్యాసం పూర్తయ్యాక నీలగిరిలోని కొడనాడ్ టీ ఎస్టేట్‌లో సేల్స్ రిప్రజెంట్‌గా పనిచేసే వాడు. అక్కడి కొండలు, పచ్చదనాన్ని చూసి పరవశించిపోయాడు. అయితే అక్కడి వారు చెట్లను అక్రమంగా నరికివేయడం, తరలించడం చూసాక కోపంతో ఊగిపో యాడు. తమిళనాడు గ్రీన్ ఉద్యమనేత జయచంద్రన్ స్ఫూర్తితో 1980లో పర్యావరణ వేత్తగా మారిపోయాడు. నీలగిరి చెట్లు పడకుండా ఉద్యమం చేసిన వారిలో ఇతగాడు ఉన్నాడు. అయితే ఆ తర్వాత కాలంలో బస్ కండక్టర్‌గా ఉద్యోగం రావడంతో కోయంబొత్తూరు వలస వెళ్లిపోయాడు. అయినా తన ఇష్టాన్ని చంపుకోలేదు. మదురమల్లు టు గాంధీపురం బస్ నెంబర్ 70లో కండక్టర్ గా విదులు నిర్వహిస్తూనే ... 28 ఏళ్లలో 32 జిల్లాలలో లక్షకు పైగా మొక్కలను నాటాడు. అందులో 28వేల చెట్లకు తిరిగి ప్రాణం పోసాడు. యూత్‌కు పర్యావరణ పరిరక్షణ బాధ్యత అంటే ఏంటో తెలియజేశాడు. రాష్ట్రవ్యాప్తంగా 3వేల స్కూళ్లకు వెళ్లి పర్యావరణంపై క్లాసులు ఇచ్చాడు. పిల్లల ద్వారా మొక్కలు నాటబడితే ఆ చెట్లకు పిల్లల పేర్లు పెడతామని ఉత్సాహాన్ని పెంచాడు. తన జీతంలో 40శాతం పిల్లలకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించడానికి ఖర్చు పెడుతున్నాడు. ప్రస్తుతం లోక్‌నాద్ లోకల్ స్కూళ్లు, కళాశాలలకు వెళుతూ విద్యార్థులకు చెట్లను ఎలా కాపాడాలి, ఎలా సంరక్షించాలి అనే పాఠాలు చెబుతున్నాడు. చెట్లకు వచ్చే ప్రమాదాలను ఎలా అరికట్టాలో వివరిస్తున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే యువతకు పర్యావరణ రక్షణ బాధ్యతను గుర్తు చేస్తున్నాడు. ఎన్విరాన్‌మెంట్ ఎవేర్‌నెస్ ప్రొగ్రామ్‌లు కండక్ట్ చేస్తూ అందరికీ మార్గదర్శకుడిగా మారిపోయాడు.



ఆటోరిక్షా వాలా... పురుషోత్తమ్ దాస్ గుప్తా

మహారాష్ట్ర థానె వాసైన పురుషోత్తమ్ దాస్ గుప్తా తన డ్రైవింగ్ సీటుకు దర్జాగా జారబడి... బేరాలు వెతుక్కుంటూ తన పొట్ట కోసం బతకడం లేదు. తన ప్రయత్నమంతా అతను వెళ్లే మార్గాలలో ఎక్కడైనా నీరు లేక ఎండిపోతోన్న మొక్కలేమైనా ఉన్నాయో లేదో చూస్తూ ఉంటాడు. అవి ఎప్పుడు నాటారు ఎవరు నాటారు అనేది కూడా చూడడు. నాటింది ఎవరైనా సరే... మొక్కలు పతనావస్థలో ఉంటే మాత్రం వాటిని సంరక్షించే పనిని భుజాన వేసుకుంటాడు. ఇందుకుగాను తన ఆటోలో నిత్యం 15లీటర్ల వాటర్ క్యాన్‌ను తీసుకువెళతాడు. ఒకవేల ఎక్కడైనా మంచి జాగా కనిపిస్తే... అది మొక్కల పెంపకానికి అనువైన ప్రాంతంగా భావిస్తే వెంటనే తనతో తెచ్చుకున్న మొక్కలను అక్కడ నాటేస్తాడు. అక్కడితో ఊరుకోకుండా ఆటోలో ఎక్కేవారందరిని మొక్కలు నాటమని వేడుకుంటాడు. ఇతని రిక్వెస్ట్‌లు కొత్తలో కొంతమందికి నవ్వు వచ్చేలా చేసినా... ఆ తర్వాత అతని సదుద్దేశాన్ని ప్రయాణికులు అర్థం చేసుకున్నారు. దాంతో అతను క్రియేట్ చేసిన వాట్సాప్ గ్రూప్‌లో వారు సభ్యులుగా మారారు. తాను చేసే ప్రతి కార్యక్రమాన్ని అందుల్లో ఫొటోల రూపంలో షేర్ చేస్తుంటాడు. దాస్ గుప్తా మొదలుపెట్టిన సద్భావన హర భరా భారత్ మిషన్ ఇప్పుడు మంచి ఫలితాలనే ఇస్తుంది. ఆ ప్రాంత ప్రజలలో ఇతనిని ఆదర్శంగా తీసుకుని చాలామంది మొక్కల నాటడంపై ముందు కొస్తున్నారు. పురుషోత్తం దాస్ గుప్తాకు అతని కుటుంబం పూర్తి అండగా నిలిచింది. ఉపవన్ సరస్సు ఒడ్డున అతను రెండు చెట్లను నాడం ద్వారా గత ఏడాది మార్చిలో వార్షికోత్సవాన్ని జరుపుకున్నాడు. ఈ ఏడాదితో రెండవ ఏడాదిలోకి అడుగుపెట్టి ఇప్పుడు తన గ్రీన్ ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నాడు. స్థానిక సోషల్ మీడియా గ్రూప్‌లు కూడా పురుషోత్తమ్‌ను ఎంతగానో ఎంకరేజ్ చేస్తున్నాయి.



పర్యావరణ సంరక్షణ మనందరిబాధ్యత. దానిలో భాగంగానే మేము శ్వాస ఫౌండేషన్ ద్వారా ఎన్నో రకాల మొక్కలను నాటుతూ ఉన్నాం. ప్రభుత్వ అధికారులను ఈ విషయంలో ప్రధాన భాగస్వాములను చేస్తున్నాం. ఏడాదిన్నర కాలంగా వేయికి పైగా మొక్కలను నాటి.. వాటి సంరక్షణ బాధ్యతలను స్వీకరించామంటున్నారు జేఎన్‌టియు పిహెచ్‌డి స్టూడెంట్ కళ్యాణి గోరే. తాము నాటే మొక్కలలో హెల్త్ పాయింట్ ఉండేలా చూస్తున్నారు. అందుకే హెర్బల్ ప్లాంట్స్ , మస్కిటో ప్లాంట్స్ ను ఎక్కువగా నాటుతున్నారు. అటు పర్యావరణానికి ఇటు ప్రజలకు ఏకకాలంలో మేలుచేసే మొక్కలు నాటడంపై శ్వాస ఫౌండేషన్ దృష్టిసారించింది.

కళ్యాణి గోరే, ఫౌండర్
శ్వాస ఫౌండేషన్



ఇలా చెప్పుకుంటూ పోతే పచ్చ ప్రేమికులు దేశ వ్యాప్తంగా ఎందరో ఉన్నారు. ఏది చేయాలన్నా ఎవరో గొప్పవారే చేయాలనుకునేవారికి ఈ సగటు జీవులు పడుతోన్న శ్రమ.. తీసుకొచ్చిన ఫలితాలు చూశాక... మనలో కొందరికైనా గ్రీన్ రివొల్యూషన్‌లో భాగం కావాలనే కోరిక పుట్టక మానదు. ముతక దోతి,లాల్చి, మెడలో ప్లకార్డు పట్టుకుని హరిత విప్లవాన్ని తీసుకువచ్చిన ఖమ్మం జిల్లా వనజీవి రామయ్యను ఇప్పటికే చూసాం కదా. అంటే పర్యావరణాన్ని, పచ్చని ప్రకృతిని కాపాడడానికి ఎవరూ ఎక్కడినుంచో దిగి రానక్కర్లేదు. సామాన్యులైనా చాలు. సో మిమ్మల్ని మీరు గ్రీన్ వారియర్స్ అనుకుంటారో... గ్రీన్ క్రూసేడులు అనుకుంటారో మీ ఇష్టం . ఆలస్యం దేనికి ఈ రెంటిలో ఏదొక ట్యాగ్ తగిలించుకుని రంగంలోకి దిగుదాం. తొలకరి చినుకుల్లో విత్తులు నాటుదాం. జీవచ్ఛవం కోల్పోయిన చెట్లను పునర్జీవితం ఇద్దాం. పర్యావరణాన్ని సంరక్షిందాం. మొత్తానికి పచ్చని ప్రకృతి ప్రేమికులుగా నిలుద్దాం. ఏమంటారు.

- సూర్యమ్ కలిదిండి

క్లిక్ నిపిస్తూ ... క్లిక్ అయ్యాడు!

ఎంచుకున్న రంగమేదైనా అందులో తమదంటూ ఒక ముద్రని వేస్తుంటారు కొంతమంది. మరింత సాధన మరింత కృషితో మిగిలినవారికంటే కొన్ని అడుగులు ముందుంటారు వారు. రాకేష్‌సోనీ అలాంటివారే. చిన్నపాటి ఫొటోగ్రాఫర్‌గా జీవితం మొదలు పెట్టిన రాకేష్ ..ఇప్పుడు దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. రాకేష్‌సోనీ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టిసిఇఐ)... ఇస్తున్న 'ఈవెంట్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2017'ని అందుకున్నారు. ఫొటోగ్రఫీ రంగంలో రాకేష్ ఈ అవార్డుని సాధించారు. మరొక విశేషం ఏమిటంటే ఆయన ఈ అవార్డుని అందుకోవటం వరుసగా ఇది మూడవసారి. ఈవెంట్స్ పరిశ్రమలో ఉన్న అన్ని రంగాల వారిని ఒక చోట చేరుస్తూ..లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న కార్మిక సంస్థ టిసిఇఐ. వెడ్డింగ్ ప్లానర్, బర్త్‌డే పార్టీ ఆర్గనైజర్, పూల అలంకరణ, ఫ్యాషన్‌షో ఆర్గనైజర్, ఫొటోగ్రఫీ, ఆడియో విజువల్స్ ఇలా... 50 విభాగాల్లో పనిచేస్తున్న వారికి ఈ ఏడాది అవార్డులను బహుకరించారు. ఈ అవార్డుల్లో రాకేష్ సోనీ వరుసగా మూడుసార్లు ఫొటోగ్రఫిలో అవార్డులను సాధించారు.



రాకేష్‌సోనీ ముంబయిలో పుట్టి పెరిగారు. కామర్స్‌లో డిగ్రీ తీసుకుని ఫొటోగ్రఫీపై ఆసక్తితో ఆ రంగంవైపు మళ్లారు. ముంబయిలో ఫొటోగ్రఫీలో పేరున్న ప్రితీష్ రావు శిష్యుడిగా చేరి మెళకువలు నేర్చుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో తన సొంత స్టూడియోని నిర్వహిస్తున్నారు. ముంబయిలో ఉండగా అనేక జాతీయస్థాయి ఛానళ్లలో రియాలిటీ షోలకు పనిచేశారు. అలాగే మాస్టర్ చెఫ్ ఇండియా కార్యక్రమానికి కూడా రాకేష్ సోనీ పనిచేశారు. ప్రస్తుతం అతి పెద్ద వాణిజ్య కంపెనీలకు ఫొటోగ్రఫీ వీడియోగ్రఫీలను అందించే స్థాయికి చేరిన రాకేష్‌సోనీ...నిత్యసాధనతో తనని తాను మరింత మెరుగుపెట్టుకుంటున్నట్టుగా వెల్లడించారు. ఈ వృత్తి తనకెంతో సంతృప్తిని ఇస్తున్నట్టుగా తెలిపారు.

ప్పయిల్లో తల్లయితే...



సాధారణంగా ముప్పయ్యేళ్లలోపు తల్లయితే...మహిళలకు అన్ని విధాలా మంచిదని వైద్యులు చెబుతుంటారు. వయసు పెరిగినకొద్దీ గర్భందాల్చటంతో పాటు ప్రసవంలో సైతం చాలా సమస్యలు ఎదురవుతాయని అంటారు. అయితే ఒక అధ్యయనంలో మాత్రం ఇందుకు విరుద్ధమైన ఫలితాలు వచ్చాయి. పోర్చుగల్‌లోని కోయింబ్రా యూనివర్శిటీ నిర్వహించిన అధ్యయనంలో...ఎవరైతే ముప్పయ్యేళ్లు దాటాక తల్లవుతారో వారు...టీనేజిలోనూ ఇరవైల్లోనూ తల్లయిన అమ్మాయిలకంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. ముప్పయిల వయసులో మొదటిసారి తల్లయిన మహిళలకు ఈ ఫలితం మరింతగా వర్తిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

మహిళల జీవితకాలాన్ని నిర్ణయించే అంశాల మీద పరిశోధనలు నిర్వహించినప్పుడు ఈ అంశం కూడా అందులో ఉండటం శాస్త్రవేత్తలను ఆశ్చర్యానికి గురిచేసింది. 33ఏళ్ల తరువాత తల్లులు అయినవారిలో దీర్ఘకాలపు జీవితాన్నిచ్చే డిఎన్ఎని గుర్తించారు. అయితే ఎందువలన...ఆలస్యంగా తల్లయినవారికి ఇలాంటి లాభం కలుగుతుంది...అనే విషయంలో శాస్త్రవేత్తలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఈ అంశాన్ని విశ్లేషిస్తూ...ఆలస్యంగా తల్లయిన స్త్రీలు చదువుకున్నవారయి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని...అలాగే వారి జీవనశైలి ఆరోగ్యకరంగా ఉండి మంచి అలవాట్లను కలిగి ఉండే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయని అందుకే ఇలా జరుగుతూ ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఏదిఏమైనా చదువు కెరీర్ తరువాతే పెళ్లి, పిల్లలు అంటున్న నేటి తరం అమ్మాయిలకు ఇది ఆనందాన్నిచ్చే వార్తగానే చెప్పాలి.

కన్యలనే అమ్మవారిగా భావించే నవమి



కన్యను అమ్మవారిగా పూజించడం అంటే మొత్తం విశ్వాన్నంతటినీ పూజించడంగా భావిస్తారు. అమ్మవారిలోనే ఈ విశ్వమంతా ఉందనే భావనే దీనికి కారణం. అందుకే ఆ అమ్మవారినే కన్యగా భావించి ఈ పూజ చేస్తారు. అంతేకాక దేవీ మాహాత్మ్యంలో అమ్మవారు తాను అందరు మహిళల్లో ఉంటానని చెప్పడం వల్ల ఒక కన్యను పూజించడం చేస్తారు.

శ్రావణమాస పూజలు

శ్రావణమాసంలో శుక్ల, కృష్ణ పక్షాలలో వచ్చే నవమి తిథుల్లో దుర్గాదేవి ఆరాధన చేస్తారు. ఇక్కడ దుర్గాదేవిని కుమారి దేవతగా ఆరాధిస్తారు. దీనికి ఒక పద్ధతి అనుసరించడం జరుగుతోంది. ఈ పూజలో అమ్మవారి వెండి ప్రతిమను ఉపయోగిస్తారు. గన్నేరు వంటి వాటితో పూజ చేస్తారు. క్షీరాన్నాన్ని నివేదిస్తారు. ఒక కన్యను కుమారిదేవిగా భావించి భోజనం పెట్టి, వస్త్రాదులు సమర్పించి సంతృప్తులను చేస్తారు. కన్యను అమ్మవారిగా పూజించడం అంటే మొత్తం విశ్వాన్నంతటినీ పూజించడంగా భావిస్తారు. అమ్మవారిలోనే ఈ విశ్వమంతా ఉందనే భావనే దీనికి కారణం. అందుకే ఆ అమ్మవారినే కన్యగా భావించి ఈ పూజ చేస్తారు. అంతేకాక దేవీ మాహాత్మ్యంలో అమ్మవారు తాను అందరు మహిళల్లో ఉంటానని చెప్పడం వల్ల ఒక కన్యను పూజించడం చేస్తారు. ఇక్కడ ఒక సందేహం రావచ్చు. ఒక మహిళను, ఒక ముత్తయిదువను పూజించవచ్చు కదా చిన్న కన్యనే ఎందుకు పూజించడం అనేదే ఆ సందేహం. దానికి కారణం రజస్వల కాని కన్యలలో ఎటువంటి రజో దోషాలు ఉండవు కనుక వారిని పూజించాలనే పద్ధతి విధించారు. అంతేకాక లౌకికంగా ఆలోచిస్తే చిన్నపిల్లల మనస్సులు అద్దంవంటివి. వారి అంతఃకరణ శుద్ధంగా ఉంటుంది. అంతేకాక చిన్న పిల్లలు దేవునితో సమానమనేది మాట చాలా మంది చెప్పే మాటే. ఇన్ని విధాలుగా ఆలోచించి కుమారిగా చిన్నపిల్లనే ఎంచుకుంటారు. ఈ కన్యలకు వారి వారి వయసును బట్టి వారికి వేర్వేరు పేర్లు కూడా ఏర్పాటు చేశారు. ఒక ఏడాది ఉన్న కన్యను సంధ్య అని, రెండేళ్ల ఆమెను సరస్వతి అని మూడేళ్ల కన్యను త్రిధా మూర్తి అని, నాలుగేళ్ళ ఆమెను కాళిక అని ఐదేళ్ళ అమ్మాయిని సుభగ అని ఆరేళ్ళ కన్యను ఉమ అని ఏడేళ్ల కన్యను మాలిని అని, ఎనిమిదేళ్ల అమ్మాయిని కుబ్జిక అని, తొమ్మిదేళ్ల అమ్మాయిని కాల సందర్భ, అని పదేళ్ల అమ్మాయిని అపరాజిత అని, పదకొండేళ్ల కన్యని రుద్రాణి అని. పన్నెండేళ్ళ అమ్మాయిని భైరవి అని పదమూడేళ్ల అమ్మాయిని మహాలక్ష్మి అని, పద్నాలుగేళ్ల అమ్మాయిని పీఠనాయిక అని పదిహేనేళ్ల అమ్మాయిని క్షేత్రజ్ఞ అని, పదహారేళ్ల అమ్మాయిని అంబిక అని పిలుస్తారు. పదహారేళ్లు, ఆ లోపు కన్యలే ఈ పూజకు అర్హులు. మొత్తమ్మీద మానవులందరిలో అమ్మవారు స్త్రీ కనుక ముఖ్యంగా వారిలో అమ్మవారిని చూడడమే ఈ పూజ లక్ష్యం. ఈ పూజను నవరాత్రుల్లో విశేషంగా చేస్తారు. ఈ మాసంలోనూ చేస్తారు. ఎప్పుడు చేసినా అమ్మ వారిని కన్యా రూపంగా భావించడమే దీనిలో పరమార్థం.



మనదేశంలోనే కాదు నేపాల్‌లో కూడా కుమారి పూజ చేసే సంప్రదాయం ఉంది. సాధారణంగా నవరాత్రి, దుర్గా పూజల్లో ఈ కుమారి పూజ జరుగుతూంటుంది. నేపాల్లో అక్కడి నెవారి వర్గానికి చెందిన బజ్రాచార్య తెగ లేదా శాక్య కులానికి చెందిన వారిని కుమారిలుగా ఎంపిక చేస్తారని తెలుస్తోంది. అక్కడి హిందువులే కాక నేపాలీ బౌద్ధులు కూడా ఈ పూజ నిర్వహిస్తారు. నేపాల్ రాజధాని ఖాట్మండులో అక్కడి రాజరికానికి చెందిన కుమారి ఉంది. ఆమె నగరం నడిబొడ్డున ఉన్న కుమారి ఘర్‌లో ఉంటుంది. ఆమెను ఎంపిక చేయడానికి ఒక సుదీర్ఘ ప్రక్రియను అనుసరిస్తారు. నేపాల్‌లో ఈ విధంగా ఎంపికైన కుమారిని నవరాత్రుల్లో ఒకరోజు ఆరాధించడం సాధారణంగా జరుగుతూంటుంది. ఈ కుమారిలను తలేజు అనే దేవత ప్రతిరూపాలుగా కూడా ఆరాధిస్తుంటారు. రజస్వల అయిన మరుక్షణం అమ్మవారు ఆ కన్యను విడిచిపోతుందని భావిస్తారు. తీవ్రమైన రోగానికి గురైనా, ఏదైనా గాయం కారణంగా ఎక్కువ పరిమాణంలో రక్తస్రావం జరిగినా వారి దేహం నుంచి దేవత తొలగి పోతుందనే భావన ఉంది.

అమ్మవారు అనేక రూపాలు ధరించిన వైనం తెలిసిందే. అందువల్ల అమ్మవారిని రకరకాలుగా పూజించే సంప్రదాయాలు మన దేశంలో ఉన్నాయి. ఒకే దేవత అనేక రూపాల్లో వ్యక్తమయింది. అన్ని రూపాలూ అందరికీ, అన్ని చోట్లా ఒకేలా ఉండాలనే నియమం లేదు. అలాగే ఆరాధనా విధానాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. స్వల్ప మార్పులతో ఉన్నవి కొన్నైతే తాంత్రిక విధానాలు వంటి వాటిలో ఎన్నో విధాలుగా, ఎన్నో రూపాల్లో అమ్మవారి ఆరాధన జరుగుతూంటుంది.

ధర్మం-మర్మం

భగవంతుని పూజకు ఏ పువ్వులు శ్రేష్ఠమైనవి?



మన ఇష్టదైవం అనుగ్రహం పొందడానికి మనకెంతో ఇష్టమైన పూలను అర్పించడం పరిపాటి. కానీ భగవంతుని చేరే భాగ్యం అన్ని పూలకు లేదు. పువ్వులకు ఉన్న భేదాలను దృష్టిలో పెట్టుకుని పూజకు పనికొచ్చే వాటిని వేరుగా చెప్పింది శాస్త్రం. వాసన లేని పూలను, మరీ ఎర్రగా ఉన్న పూలను, ముళ్లు ఉన్న పూలను పూజకు వాడరాదని సామాన్యశాస్త్రం. దేవతల సాత్విక, తామస, రాజస గుణాలకు అనుగుణంగా పూలతో పూజించాలి.

న తులస్యా గణాధిపం। న కేతస్య శివం। నాక్షతైః అర్చయేత్ విష్ణుః।


అనగా తులసితో గణపతిని, మొగలిపూలతో శంకరుడిని, అక్షతలతో విష్ణువును పూజించరాదు. గన్నేరుతో సాత్విక దేవతలను పూజించరాదన్నది నియమం. శివుని వలె తన వద్ద కూడా పాములున్నాయని అహంకరించినది కేతకి (మొగలి పువ్వు). కావున మొగలిపూలతో శివుని పూజించరాదు. అక్షతలు పసుపు రాసిన బియ్యం. పసుపు అనగా లక్ష్మీదేవి, తన వద్దకాక లక్ష్మీదేవి మరొకరి వద్ద ఉండడం విష్ణుమూర్తి సహించడు కావున అక్షతలతో విష్ణువును పూజించరాదు. ఏనుగుకు తులసి వాసన మత్తెక్కిస్తుంది కావున గణనాథుని పూజకు తులసి పనికిరాదు. నిజమైన భక్తి పారవశ్యంలో ఉన్న వారికి ఏ శాస్త్రం, ఏ క్రమంతో పనిలేదు.



- డా॥ కందాడై రామానుజాచార్య

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

నల్ల ఆవు



శ్రీ రమణాశ్రమం
27-4-46

నేటికి మూడు రోజుల నుంచి గోశాలలో వున్న నల్ల ఆవు ఏదో వ్యాధితో బాధపడుతూ ఉండగా దూడలకు గట్టిన ఇంటికి ప్రక్కనున్న చెట్లల్లో ఒకదానికి దాన్ని కట్టేశారు. మూడు నాళ్లుగ వ్యాధిపీడితయై వున్నా భగవంతులటు తిరిగి చూడలేదు. నిన్న నది మరణవేదనలో పడ్డది. ప్రొద్దుటి నుంచీ ఎంత వేదన అనుభవిస్తున్నా సాయంత్రం అయిదింటి వరకు ప్రాణం పోలేదు. నాలుగు ముప్పావుకు లేచిన భగవాన్ గోశాల వెనుకకు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు ఆ ఆవు ఉన్నవైపు తిరిగి, దూడల నిమిత్తం కట్టిన కట్టడం దగ్గర నిలిచి, దాని వేదన ఇంచుక పరిశీలించి చూచారు. కరుణయే స్వరూపంగా ఉన్న భగవాన్ ఆర్ద్రహృదయులగుట సహజమే గదా? బంధవిమోచకమగు దృష్టితో ఆ గోవు నను గ్రహించి, తిరిగి వచ్చి యథాప్రకారం సోఫా నలంకరించారు.

శ్రీవారి దృష్టిప్రసారమైన పిదప అయిదు నిమిషాలే ఆ జీవి ఆ శరీరంలో వుంది. వారి కరుణకై ఎదురుచూచి, చూచి, అది లభించిన వెంటనే అస్తమించింది. మరణ సమయంలో భగవచ్చింత కలిగితే చాలు బంధ విమోచనమౌతుందని పెద్దల వాక్యం గదా? ఆ గోవు ఎంత పుణ్యశాలిని గాకుంటే సాక్షాత్తు భగవంతుల పవిత్ర కృపాదృష్టిచే బంధ విమోచనం కలిగి మరణించగలదో చెప్పు? పూర్వం అనేక జంతువులు వ్యాధితో ఎన్నాళ్లు బాధపడుతున్నా చూతామన్న సంకల్పం తమకు కలిగేది కాదనీ, చరమదశలో ఏదో స్ఫురణ గల్గి భగవత్కృపకై కనిపెట్టుకొని వున్నట్లు తాము చూచిన వెంటనే వేదన తొలగి మరణించుట కద్దనీ భగవాన్ ఎన్నిసార్లో చెప్పారు. దానికిది ప్రత్యక్షప్రమాణంగా చూచాను.

- సూరినాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

ఒక్క రాత్రి నిర్మితమైన దేవాలయాలు!

మనదేశం దేవాలయాలకు నిధి వంటిదని చెప్పవచ్చు. రకరకాల ఆలయాలు, ఒక్కొక్క దానికి ఒక్కో ప్రత్యేకత. కొన్నింటిలో శిల్ప కళ, కొన్నిటిలో వైజ్ఞానిక రహస్యాలు, కొన్నిటిలో వాటి మహత్తు వివరించే పురాణ కథలు, స్థల పురాణం (నమ్మినా, నమ్మకపోయినా), మరికొన్నిటికి చరిత్రతో సంబంధం ఇలా ఎన్నో ఉంటాయి. ఒక్కో ఆలయం కట్టాలంటే ఎంతో మంది, ఎన్నో ఏళ్లు కష్టపడి నిర్మించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడే రాత్రికి రాత్రే నిర్మితమైన ఆలయాలూ ఉన్నాయని చెబుతారు. అవేమిటో తెలుసుకుందాం.

గోవింద్ దేవ్‌జీ మందిర్


ఇది ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో ఉంది. దీన్ని పూర్వం ఒకప్పుడు దేవతలు, రాక్షసులు కలిసి ఒక రాత్రిలో నిర్మించారని చెబుతారు. వారు రాత్రంతా ఆలయం నిర్మిస్తూ సమయం



చూసుకోలేదు. దీంతో తెల్లారిపోయింది. ఇక జనం తమను చూస్తారని భావించి దాన్ని అలాగే వదలి వెళ్ళారని చెబుతారు. ఆ ఆలయం ఇప్పటికీ అసంపూర్తిగానే ఉందని చెబుతారు.

దేవ్‌ఘర్ మందిర్

జార్ఖండ్‌లో ఈ ఆలయం ఉంది. దీన్ని సాక్షాత్తూ దేవ శిల్పి విశ్వకర్మే నిర్మించాడని పేర్కొంటారు. ఈ ఆలయం ఆవరణలో మొత్తం మూడు ఆలయాలు ఉంటాయి. వాటిలో ఒకటి



విష్ణ్వాలయం, రెండోది శివాలయం, మూడవది పార్వతి దేవిది. విశ్వకర్మ వీటిని ఒక రాత్రిలోనే నిర్మించాడని ప్రతీతి. ఆయన ముందుగా విష్ణువు, శివుడి ఆలయాలను కట్టాడని వాటికి ఎక్కువ సమయం పట్టడంతో ఇక తెల్లారిపోతుందని, తొందరగా పూర్తి చేయాలని పార్వతి దేవి ఆలయాన్ని చిన్నదిగా నిర్మించాడని అంటారు. ఇప్పటికీ అక్కడ పార్వతీ దేవి ఆలయం చిన్నదిగా ఉంటుంది.

కంకణ్ మఠ్



మధ్యప్రదేశ్‌లోని మురైనాలో ఈ ఆలయం ఉంది. కొంత మంది శివభక్తులు, కొన్ని ఆత్మలు కలిసి ఈ ఆలయాన్ని ఒక రాత్రిలో నిర్మించాయని చెబుతారు.


హథియా దేవాల్

ఉత్తరాఖండ్‌లోని పితోరాఘర్‌లో ఈ ఆలయం ఉంది. దీన్ని ఒక చేయి మాత్రమే ఉన్న ఒక వ్యక్తి ఒకే రాత్రిలో



నిర్మించాడని చెబుతారు. అయితే ఈ ఆలయంలో ఉన్న శివలింగం దక్షిణ దిక్కుగా ఉన్నందువల్ల అది ఆగమ శాస్త్రానికి విరుద్ధమని, అక్కడికి ఎవరూ వెళ్ళరు. అయితే అది కూడా ఒక్క రాత్రిలో నిర్మితమైనదిగా చెబుతారు.

భోజేశ్వర్ మందిర్



ఇది మధ్యప్రదేశ్‌లో ఉంది. పాండవులు దీనిని ఒకే రాత్రిలో నిర్మించారని స్థల పురాణం. కుంతీదేవి కోరడంతో పాండవులు ఈ ఆలయాన్ని ఒక్క రాత్రిలో నిర్మించారని పురాణాలు చెబుతున్నాయి.

చింతన

శ్రీ కృష్ణస్తుతి

బీజము, మూలము నీవే,
భూజము నేనూ, సర్వులమూపున మోసే
భుజమువు నీవే! మధురక
ర్భూజము నీవే మమ్ముల నూపే ఊయల కృష్ణా॥

నాదము, వాదము, మోదము,
కదనము, రదనము, భేదము, అదనము నీవే!
ఛేదము, వాదన, వేదము
సదనము, లోకాలేలే సారథి కృష్ణా॥

అందము, చందము, కందము,
బందువు, బిందువు, ఛందము, కందువు నీవే!
బంధము, వందన, చందన
గంధము, యోగానందము, గాయక కృష్ణా॥



మేరు సమానవు! ధీరా!
వరదా! వీరా! సారము! వారము నీవే!
నిబుతివి, కరుణా వారిధి!
పారా వారము, పరివారమురా కృష్ణా॥

కోశము, పాశము, మా, ఆ
వేశము, ఉపవేశము మా జీవము నీవే!
కూసము, మోసము, వేషము,
ప్రాసము, కన్నము, సున్నము, అన్నము కృష్ణా॥

భానుడు, భగవానుడవే!
వేనుడుల కృతులను పాడెదమురా!
మానుడులనువిని, మమ్ముల
మన్నించుమురా మా యభిమానివి కృష్ణా॥

- ఊటుకూరి సుహాసిని

భగవద్గీత



అధ్యాయం 4
శ్లోకం 17:

కర్మణ్యకర్మ యః పశ్యేత్
అకర్మణి చ కర్మ యః।
స బుద్ధిమాన్ మనుష్యేషు
స యుక్తః కృత్స్నకర్మకృత్॥

తాత్పర్యము : కర్మ యందు ఆకర్మను మరియు అకర్మ యందు కర్మను గాంచువాడు మనుజులలో బుద్ధిమంతుడైనవాడు. అట్టి వాడు అన్ని రకముల కర్మల యందు నియుక్తుడైనను దివ్యస్థితి యందున్నవాడే యగును.


భాష్యము : కృష్ణ చైతన్యము కలిగిన వ్యక్తి సహజముగానే అన్ని కర్మ బంధనముల నుండి ముక్తుడైయుండును. కర్మలన్నీ శ్రీ కృష్ణుని ప్రీత్యర్థమే చేయబడి ఉండుటచే అతడు కర్మ ఫలితముగా వచ్చు సుఖ దుఃఖాలకు లోనుకాడు. కాబట్టి కృష్ణుని కొరకు అన్ని రకాల కర్మల యందు నిమగ్నమై ఉన్నా బుద్ధిమంతుడు గానే పరిగణింపబడును. కొందరు కర్మ ఫలితాలకు భయపడి కర్మలనే త్యజించును. అట్లు కాక కృష్ణుని కొరకే కార్యములు చేయుట వలన లేదా సేవా తత్పరత వలన దివ్యానందము పొందవచ్చును. వీరే నిజమైన నిష్కాములు. శ్రీ కృష్ణుని యెడ గల నిత్యదాస్యస్వభావమే సర్వ విధములైన కర్మ ఫలములనుండి మనుజుని ముక్తుని చేయగలదు.

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీ శ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యధాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

ఆంధ్రప్రభ యాప్‌లో శ్రావ్యమైన ఆడియోతో...

android Google play iOS iTunes

కల్కి పలుకు



When the opportunity or impulse is there act.


అవకాశాలు ఉన్నప్పుడు వాటిని వెంటనే సద్వినియోగ పరచుకోవాలి.

Sri Amma Bhagavan

వివరణ: కూనపురెడ్డి అరుణ్ కుమార్

కులాసా

మనం తీసుకున ఆహారం, కాలుష్యం, ఒత్తిడి, ఆధునిక జీవన విధానం. ఇవన్నీ క్యాన్సర్ కేసులు పెరగడానికి దోహదపడుతున్నాయి. ప్రతీ ఏటా హైదరాబాద్‌లో 2,400 కొత్త కేసులు వస్తున్నాయి. 2025 కల్లా క్యాన్సర్‌కు పెద్ద దేశం అయిపోతుందని అంచనా. జీవక్రియ గతి తప్పడమే వ్యాధికి దారి తీస్తుంది. కణాలు సాధారణత నుంచి పక్కకి మళ్లీ అసాధరణంగా మారడమే క్యాన్సర్‌కు మూలం. ఇందుకు దోహదపడేవి జన్యు స్థాయిలో జరిగే మార్పులు. ఈ మార్పులు జరగకుండా నిలుపుదల చేసేవే న్యూట్రియెంట్ ఎనర్జీ. ప్రాచీన ఆయుర్వేద చికిత్సలు, ఆయుర్వేదం మూలం మీద పనిచేస్తుంది. అందుకే వీటి ద్వారా శరీర వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది. జన్యు మార్పులను బ్లాక్ చేయడం వల్ల మ్యుటేషన్ల రేటు(జన్యుమార్పులు) తగ్గుతుంది. ఆరోగ్యకరమైన సాధారణ కణాల సంఖ్య పెరుగుతుంది. తద్వారా క్యాన్సర్ కణాల చుట్టూ ఉన్న భౌతిక వాతారరణం వాటి పెరుగుదలకు సహకరించదు. ఫలితంగా క్యాన్సర్ కణాల సంఖ్య తగ్గుతుంది. అనుకూల వాతావరణం లేకపోవడం వల్ల క్యాన్సర్ మళ్లీ వచ్చే అవకాశం కూడా తగ్గిపోతుంది. క్యాన్సర్ చివరి దశలో ఉన్నవారిలో కూడా అద్భుతమైన ఫలితాలు వస్తాయి. వారి జీవితకాలాన్ని పొడిగించడం సాధ్యమవుతుంది.



ఆయుర్వేదంతో... క్యాన్సర్ జయించొచ్చు

ఉరుకులు పరుగుల జీవితం అయితేనేమి, మరే కారణం అయితేనేమి మనం తీసుకునే ఆహారంలో ఫాస్ట్‌ఫుడ్ వాడకం పెరిగింది. పిల్లలకి కూడా అవే అలవాటుచేస్తున్నాం. దీనికితోడు విపరీతమైన ఒత్తిడి, కాలుష్యం... వెరసీ అనేక రోగాలు. వాటిలో క్యాన్సర్ ఒకటి. క్యాన్సర్ రాకుండా నివారించడానికి మన ఆహార పద్ధతుల్లో కొన్ని మార్పులు చేసుకుంటే చాలావరకు మంచి ఫలితం ఉంటుంది. ఉదాహరణకు మనం ఉదయం లేవగానే పరగడపున కాఫీ లేదా టీ తాగుతాం. కానీ ఇది ఆకలిని చంపేస్తుంది. అసిడిటీ ఉన్నవాళ్లయితే కాఫీ, టీలే కాదు..గ్రీన్ టీ, బ్లాక్ టీ కూడా పరగడపున అసలే తాగొద్దు. కొద్దిగా ఏదో ఒక ఆహారం తీసుకున్నాక తాగాలి.

ఎప్పుడూ చలాకీగా, ఆరోగ్యంగా ఉండే దయాశంకర్ తివారీ అకస్మాత్తుగా కూలబడిపోయాడు. ఎనిమిది రోజుల వ్యవధిలోనే కన్ను మూశాడు. వ్యాధి ఏంటో స్పష్టం కాలేదు. దాంతో సరైన చికిత్స కూడా అందలేదు. సోదరుడి మరణం డాక్టర్ ఉమాశంకర్ తివారీ, ప్రొఫెసర్ శివ్ శంకర్‌ల త్రివేదిల లక్ష్యానికి రూపునిచ్చింది. వైద్యరంగంలో పరిశోధనల వైపు మళ్లించింది.

రైతు అయిన తమ తండ్రి చెప్పిన ప్రకృతి సూత్రం వారి పరిశోధనలకు ఒక మార్గాన్ని చూపింది. ఆరోగ్యంగా ఉన్న విత్తనాలను పురుగులు తినవు. ఇవి బయటి వాతావరణంలో ఎక్కడి నుంచో రావు. పరిణితి చెందని విత్తను లేదా గింజ లేదా ఇతర భాగం ఏదైనా ఆరోగ్యకరంగా ఎదగనప్పుడు దానిలో నుంచే పురుగు పుడుతుంది. అది ఆరోగ్యంగా ఉన్న మిగిలిన భాగాన్ని కూడా తినేస్తుంది. అంటే బలహీనంగా ఉండే గింజలే వ్యాధికారక జీవుల ఉత్పత్తికి దోహదపడుతుందన్నమాట. మనం కూడా సహజసిద్ధమైన ఆహారాన్ని తీసుకుంటే మనలోపల ఎటువంటి పురుగు చేరదు. అందుకే సహజసిద్ధమైన బలమైన ఆహారాన్ని అందిస్తే శరీర శరీర కణాలు బలోపేతం అవుతాయి. తద్వారా వ్యాధి బారినపడవు. ఇలా ఆహార పదార్థాలతో తయారైన మన శరీరాన్ని అదే ఆహారంతో చక్కదిద్దవచ్చని నమ్మారు తివారీ బ్రదర్. దీనికి ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానం బలాన్నిచ్చింది. పరిశోధనలు పుంజుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నయం కాని రోగాలుగా పరిగణింపబడి ఉన్న కొన్ని ప్రాణాంతక వ్యాధులపై ప్రాచీన ఆయుర్వేద అస్త్రాలను సంధించారు. దశాబ్దాలుగా సాగుతున్న పరిశోధనలు ఫలించాయి. ఆహార దినుసుల నుంచి సేకరించిన పోషకశక్తి క్యాన్సర్‌ను ఎదుర్కోగలదని నిర్ధారించారు. మొండివ్యాధుల్లో ఒకటిగా ఉన్న క్యాన్సర్ నుంచి చాలామంది రోగులను బయటపడేశారు. మరణశయ్యపైకి చేరిన క్యాన్సర్ రోగులను కూడా తిరిగి మామూలు మనుషులుగా మార్చారు. క్యాన్సర్‌తో క్రమంగా క్షీణించిపోతున్నవారి జీవిత కాలాన్ని పెంచగలిగారు.

న్యూట్రియంట్ ఎనర్జీ ట్రీట్‌మెంట్


రోగనిరోధానికి, రోగ నివారణోపాయానికి సహజ ఆహార పద్ధతులే శరణ్యం. అవే తరగని నిధులు. ఈ విప్లవాత్మక చికిత్సా విధానం ద్వారా చాలా ప్రాణాంతక వ్యాధులను నయం చేయవచ్చని పరిశోధనలో రుజువైంది. ఆయుర్వేదంలో ఆహారం, విహారం, ఔషధి అనే ప్రాధాన్యతలున్నాయి. వీటిలో మనం తీసుకునే ఆహారం మరింత ముఖ్యం. మన వాతావరణానికి తగ్గట్టుగా ఆహార పదార్థాలను తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. ఈ సూత్రం ఆధారంగానే న్యూట్రియెంట్ ఎనర్జీ ట్రీట్‌మెంట్ (పోషకశక్తి చికిత్స) పనిచేస్తుంది. వార్బర్గ్ ఎఫెక్ట్ అనేది చాలా క్యాన్సర్ల లక్షణం. అంటే అవి గ్లైకాలసిస్ ప్రక్రియ మీద ఆధారపడి శక్తిని పొందుతాయి. క్యాన్సర్ కణాలు జీవక్రియల్లో అతి చురుకుగా ఉంటాయి. శక్తిని ఇచ్చే గ్లూకోజ్‌ను అధికంగా వినియోగించుకుంటాయి. ఆరోగ్యకరమైన కణాలకు తగినంత శక్తి అందకుండా చేస్తాయి. ఈ లక్షణాన్నే వార్బర్గ్ ఎఫెక్ట్ అంటారు. ఆరోగ్యంగా ఉన్న సాధారణ కణాలకు సరైన విధంగా పోషకాలను అందజేయగలిగితే అవి సహజమైన శక్తిని సంతరించుకుంటాయి. ఒత్తిడిని ఎదుర్కోగలుగుతాయి. తేజోవంతం అవుతాయి. కణాలకు సరైన స్థాయిలో సరైన విధంగా పోషకాలను అందజేస్తే వాటికి ఇక పోషకాల లేమి ఉండదు. కొన్ని నెలల్లోనే కణస్థాయిలో పోషకాల స్థాయి సరైన విధంగా సరిచేయబడుతుంది. ఇలాంటి పోషణ ప్రక్రియ ద్వారా సాధారణ కణాలు పెంపొంది, వాటి సంఖ్య పెరుగుతుంది. అప్పుడు ఆటోమేటిగ్గా క్యాన్సర్ కణాలకు తగినంత శక్తి అందక, అవి తగ్గిపోతాయి.

ప్రాచీన ఆయుర్వేదం

ప్రాచీన ఆయుర్వేదం 3,500 సంవత్సరాల నాటి శాస్త్రం. ఆయుర్వేదంలో రెండు రకాల చికిత్సలుంటాయి. ఒకటి వాత, పిత్త, కఫాలను బట్టి మనిషి ప్రవృత్తిని బట్టి ఇచ్చే చికిత్స అయితే రెండోది రసాయన చికిత్సలు. ప్రాచీన ఆయర్వేదంలోని రసాయన చికిత్సలను ఉపయోగించి క్యాన్సర్ చికిత్స చేస్తారు. ఈ చికిత్సలు క్యాన్సర్ కణాలను చంపడానికి బదులుగా ఆరోగ్యకరమైన కణాలను పెంచుతాయి. తద్వారా క్యాన్సర్ కణాలు వాటికవే చనిపోతాయి. ప్రాచీన ఆయుర్వేద చికిత్స కీమోథెరపీ, రేడియేషన్లకు ప్రత్యామ్నాయంగా కూడా పనిచేస్తుంది. క్యాన్సర్ రోగులకు ఇచ్చే ఔషధాలన్నీ మొక్కల నుంచి తీసినవే. ఇందుకోసం 1621 రకాల మొక్కలు, మనం వాడే ఆహార పదార్థాల నుంచి తీసిన పదార్థాలనే ప్రాసెస్ చేసి ఔషధాలను తయారు చేస్తారు. పసుపు, దాల్చిన చెక్క, ఇతర సుగంధ ద్రవ్యాలు, కొన్ని కూరగాయలు, ఇలా చాలా రకాల ఆహార పదార్థాలు క్యాన్సర్‌కు చికిత్సలో పరోక్షంగా ఉపయోగపడతాయి. త్రిఫల, ఆమ్ల, అశ్వగంధ, శతావరి వంటి ఆయుర్వేద మందులు బాగా పనిచేస్తాయి. ఆయుర్వేద ఔషధాలు అంటే అవేవో చేదుగా, తినలేకుండా ఉంటాయని భయపడతారు. కానీ ఈ మందులు చేదుగా ఉండవు. ఇవి ఏ రకమైన రుచినీ కలిగి ఉండవు. పథ్యం అవసరం లేదు. కొందరికి ఆయుర్వేదం పడదంటారు. అది కూడా నిజం కాదు. ఈ చికిత్స వల్ల అలాంటి దుష్ఫలితాలుండవు. అల్లోపతి చికిత్సలతో పాటుగా ఈ ఆయుర్వేద చికిత్సలు తీసుకోవచ్చు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదు. నిజానికి కీమో, రేడియేషన్ వల్ల కలిగే దుష్ఫలితాలను కూడా ఇవి తగ్గిస్తాయి.



డాక్టర్ బి. దివ్యశ్రీ లక్ష్మి
ఆయుర్వేద వైద్య నిపుణులు
డిఎస్ రీసెర్చి సెంటర్
హైదరాబాద్



తినే విధానం



✷ఉదయం ఐదు నుంచి ఆరు గంటల మధ్యలో లేవాలి. పరగడపున రెండు గ్లాసుల నీళ్లు తాగితే శరీరంలోని అవయవాలన్నీ చురుగ్గా అవుతాయి. తర్వాత కనీసం ఓ అరగంట పాటు వ్యాయామం చేయాలి.

ఉదయం 7.00-7:30 గం అంబలి, బార్లీ జావ, రాగి జావలాంటివి తీసుకోవాలి.

✷ ఉదయం 8.30-9.00 గం సులువుగా జీర్ణమయ్యే బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి. ఇడ్లీ, దోసె, ఉప్మాలాంటివి. వీటికి పోషకాలు మరిన్ని ఇవ్వడానికి పాలకూర, ఇడ్లీ, క్యారట్ ఇడ్లీ చేసుకోవచ్చు. ఇడ్లీ, దోసె పిండిలో రాగి పిండి కలుపుకోవచ్చు. గింజలు మొలకెత్తినవి తీసుకోవాలి. పెసరట్టుకు మామూలు విసుర్లు నానబెట్టి పిండి చేసే కన్నా మొలకెత్తినసెసర్లు పిండి రుబ్బి అట్టు చేసుకోవడం మంచిది. మరింత ఆరోగ్యకరం. గింజలను మొలకెత్తిస్తే సులభంగా జీర్ణం అవుతాయి కూడా. గ్యాస్ సమస్యలు కూడా ఉండవు. మొలకెత్తిన విత్తనాలకు మెంతి మొలకలు, టమాట, క్యారట్, కీరా, నిమ్మరసం కలుపు కోవచ్చు. గ్యాస్టిక్ సమస్యలున్న వాళ్లు మొలకెత్తిన గింజలను కొద్దిగా స్టీమ్ మీద ఉడికించి తినొచ్చు. క్యారట్ రసం కూడా మంచి పోషకాహారం. ఆ తర్వాత పాలు లేదా రాగి జావ తీసుకోవచ్చు. ఆవు పాలు శ్రేష్టం.

✷ ఉదయం 11.00-11.30 గం: టీ లేదా కాఫీ తీసుకోవచ్చు. గుప్పెడు గింజలు తీసుకోవాలి. ఒక బౌల్ అన్ని పండ్ల ముక్కలు తీసుకోవాలి. విదేశీ పండ్ల కన్నా మన దగ్గర దొరికే సీజనల్ పండ్లు తీసుకోవడమే మేలు.

✷మ 1.00-1.30 గం: కప్పు అన్నం, కప్పు రాగి సంకటి, ఏదో ఒక రకమైన పప్పు లేదా బీన్స్ లేదా రాజ్‌మా, 3-4 సర్వింగ్స్ కూర, ఒక గ్లాసు మజ్జిగ లేదా పెరుగు

సాయంత్రం 4.00-4.30 గం: ఒక కప్పు గ్రీన్ టీ మేలు, లేదా కాఫీ గానీ, టీగాని తాగవచ్చు. అయితే ఇవి తీసుకోవడానికి ముందుగానీ, తర్వాత గానీ 15-20 నిమిషాల పాటు గ్యాప్ ఉండాలి. టీలోని యాంటీ ఆక్సిడెంట్స్ కొన్నిసార్లు తీసుకున్న ఆహారంలోని పోషకాలను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. అందుకే వెంటనే తీసుకోవద్దు.

- రాత్రి 7.00-8.00 గం: డిన్నర్ ఎప్పుడూ చాలా తేలిగ్గా ఉండాలి. అన్నం తిన్నా సరే గాని చాలా తక్కువ మోతాదులో తీసుకోవాలి. జొన్న లేదా రాగి రొట్టె మంచిది. వీటిలోకి ఆకుకూర, పన్నీర్ తురుము లాంటివి కలుపుకోవచ్చు. పడుకునేటప్పుడు ఒక గ్లాసు పాలు లేదా పాలలో పసుపు, మిరియాలపొడి కలుపుకొని తాగాలి. ప్రతి రోజూ 8-10 గ్లాసుల నీరు తాగాలి. ఈ సీజన్‌లో అయితే గోరువెచ్చని నీరు తాగడం మంచిది. జీర్ణవ్యవస్థ మెరుగ్గా ఉంటుంది.

డాక్టర్ కల్పనారాణి పెడగోవు
డైటీషియన్



కీళ్ల నొప్పులతో అప్రమత్తం

వర్షాలు వస్తూనే తమతో పాటుగా ఎంతటి ఆనందాన్ని తీసుకువస్తాయో అంతటి ఇబ్బందులనూ సృష్టిస్తాయి. అదే సమయంలో ఈ కాలంలో వచ్చే జలుబు, దగ్గు, మలేరియా, డయేరియా మరీ ముఖ్యంగా పెద్దవారిలో కీళ్ల నొప్పులకు సంబంధించి మరింత అప్రమత్తంగా ఉండాలి. కీళ్లనొప్పులు పెద్ద వయసు వారిని మాత్రమే కాదు ఇతర వయసుల వారిపైనా ప్రభావం చూపుతున్నాయి. అతి ప్రమాదకరమైన వ్యాధులు సోకడానికి సూచనగా కూడా ఈ కీళ్లనొప్పులు నిలిచే అవకాశాలూ లేకపోలేదు. ఎవరైనా వ్యక్తి అతి తీవ్రమైన కీళ్ల నొప్పులు లేదా స్థిరంగా జ్వరం లేదా ఇతర లక్షణాలతో బాధపడుతుంటే మలేరియా లేదంటే డయేరియా వారికి సోకినట్లుగా గుర్తించవచ్చు.

సంప్రదాయ చికిత్సలకు అత్యుత్తమంగా ప్రత్యామ్నాయంగా హోమియోపతి నిలుస్తుంది. ఇది సమస్యకు మూలకారణం పరీక్షించడంతో పాటుగా ప్రతి మనిషికీ అవసరమైన రీతిలో ప్రత్యేకమైన చికిత్సను అందిస్తుంది. ఈ చికిత్సలో అతి ముఖ్యమైన ప్రయోజనాలలో కీలకమైన అంశమేమిటంటే మందుల తయారీలో ఉపయోగించే అన్ని ఉత్పత్తులు/ మూలకాలు ప్రకృతి సహజసిద్ధమైన అంశాల నుంచి రూపుదిద్దుకున్నవే కావడం, శరీరానికి నష్టం కలిగించే ఎలాంటి కెమికల్స్‌నూ దీనిలో ఆస్కారం లేదు. ఓ వ్యక్తికి సంపూర్ణమైన చికిత్సను అందించే పూర్తి సహజసిద్ధమైన విధానం ఇది.

అది ఎలాంటి సమస్య అయినప్పటికీ, పూర్తిగా ఈ మందులతో కొంతకాలానికి నయం అవుతుంది. మీరు అత్యంత బాధాకరమైన శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం కూడా ఉండదు. హోమియో చికిత్సా విధానంలో స్వీకరించిన పద్ధతులన్నీ నొప్పి లేనటువంటివి, మీ ఆరోగ్య లక్ష్యాలను ప్రభావవంతంగా చేరుకోవడంలో సహాయపడుతుంది. ఈ మందులన్నీ కూడా ఎక్కువ కాలం నిల్వ ఉంచవచ్చు. ఒక వర్గపు ప్రజలకు పరిమితం చేయబడినది కూడా కాదు. గర్భం దాల్చిన మహిళలు, చిన్నారులు, శిశువులు, పెద్దవారు.. అందరూ ఎలాంటి భయం లేకుండా హోమియోమందులను వాడవచ్చు. అతి తీవ్రమైన ఆరోగ్య సమస్య అయినప్పటికీ లేదంటే దీర్ఘకాల వ్యాధులైనప్పటికీ ఈ మందులు చక్కటి ప్రభావం చూపడంతో పాటుగా పూర్తిగా నయం కావడానికి సహాయపడతాయి.

ఈ దిగువ సూచించిన అతి సులభమైన విధానాలను అనుసరించడంతో పాటుగా పారిశుద్ధ్యం కూడా వ్యాధులను నియంత్రించడంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. నీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటుగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలలో బ్యాక్టీరియా, కీటకాలు వేగంగా పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల ఎదురయ్యే ప్రమాదం నుంచి కాపాడుకోవడానికి తీసుకునే ఆహారంలో సమూలమైన మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. సరి అయిన ఆహారం తీసుకోవడం ద్వారా శరీరాన్ని పూర్తి ఆరోగ్యంగా ఉంచుకోగలం. ఈ తరహా పరిస్థితుల్లో ఎంతగా డైట్ పట్ల అప్రమత్తతో ఉన్నప్పటికీ ఒకటి లేదంటే అంతకన్నా ఎక్కువ ఇన్‌ఫెక్షన్లతో బాధపడే అవకాశాలున్నాయి. ఈ వర్షాకాలంలో మీరు ఆహారం తీసుకునే ముందు మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి పాటించాల్సిన సురక్షిత విధానాలు:

-సాధారణ మంచినీటిని తాగడం కన్నా ఫిల్టర్ చేసిన లేదంటే కాచి చల్లార్చిన నీటిని తాగడానికి ప్రయత్నించాలి. ఈ కాలంలో గాలిలోని తేమ, ఉక్కబోత వాతవారణం కారణంగా పట్టే చెమట కారణంగా డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలున్నాయి. కాబట్టి ఎక్కువగా నీటిని తాగుతుండాలి. కొబ్బరి నీళ్లు లేదంటే మినరల్ వాటర్ తాగడానికి కూడా ప్రయత్నించవచ్చు.



ఈ సీజన్‌కు సంబంధించి నేను ప్రతి ఒక్కరికీ ఇచ్చే ప్రధాన సూచన మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, సురక్షితంగా ఉంచుకోవడం. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులేవీ వ్యాప్తి చెందవు. హోమియోపతి ద్వారా కీళ్లనొప్పులు లాంటి లక్షణాలకు సైతం సంపూర్ణమైన చికిత్స లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలామంది కీళ్ల నొప్పులతో బాధపడుతుంటారు. మందులు వాడటం ద్వారా ఇతర వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి.


డాక్టర్ కిరణ్‌కుమార్
డైరెక్టర్
పాజిటివ్ హోమియోపతి



శరీరాకృతికి టమ్మి టక్ సర్జరీ

టమ్మీ టక్ సర్జరీ చేయించుకోవాలంటే ఎంత బరువు ఉండాలి? సన్నని నడుం కోసం ఈ సర్జరీ ఉపయోగపడుతుందా? టమ్మీ టక్ అనే పదాన్ని సాధారణంగా ఎడ్యుకేటెడ్ పర్సన్స్ మాత్రమే వాడుతుంటారు. సాధారణంగా మా దగ్గరకి వచ్చే పేషెంట్స్ పొట్ట భాగం చాలా లావుగా ఉంది. ఆ భాగాన్ని ఏమైనా తక్కువ చేయొచ్చా అని అడుగుతారు. నడుం సైజ్‌ని తగ్గించుకోవచ్చా అనే ఉద్దేశ్యంతో మా వద్దకు వస్తారు.

ఈ సమస్యకు చికిత్సా విధానం ఉంది. టమ్మీటక్‌ని ఎబ్‌డామన్ ప్లాస్టీ సర్జరీ ద్వారా మంచి ఫలితాలు పొందొచ్చు. టమ్మీటక్ ఆపరేషన్ కోసం ఇంత బరువు ఉండాలనేమి లేదు. కొన్ని కాస్మోటిక్ సర్జరీ ప్రొసీజర్స్ అనేవి వెయిట్ రెడ్యూసింగ్ ఆపరేషన్‌లా కాకుండా



ఎక్కడైతే ఒక పర్టిక్యులర్ శరీరభాగంలో కొవ్వు పేరుకుపోయిందో ఆ కొవ్వుని మనం తీసేస్తే శరీరాకృతి బాగా ఇంప్రూమెంట్ అవుతుంది. స్పెషల్‌గా పొట్ట కింద భాగంలో కొవ్వు ఎక్కువ పేరుకుపోయి అది లూజ్ లూజ్ స్కిన్‌లా ఫామ్ అయి చూడటానికి అంత బాగుండదు. కొంతమందికి యుక్తవయసులో కూడా ఒబిసిటి వల్ల సరైన డ్రెస్‌లు వేసుకోకపోవడం, పదిమందితో కలిసి తిరగలేకపోవడం, క్రీడలు లేదా ఏదైనా ఎంటర్‌టైన్‌మెంట్ విషయంలో పాల్గొనలేకపోవడం లాంటి ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఇటువంటి వాళ్లకి మనం లైపోసెక్షన్ అనే టెక్నిక్ ద్వారా పొట్టలో కూరుకుపోయిన కొవ్వు లైపోసక్షన్ అనే టెక్నిక్ ద్వారా ఈజీగా తీసేయవచ్చు. లైపోసక్షన్ అంటే లోకలైజ్‌డ్ ఎక్యూమ్‌లైజ్డ్ ఫ్యాట్‌ని ఒక సిరంజెస్ అండ్ సక్షన్ మిషన్ అనే ప్రక్రియ ద్వారా చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. శరీరంలో ఎక్కడైతే అధికంగా ఫ్యాట్ ఉందో దాన్ని తీసివేస్తాం. దాన్ని వల్ల శరీర ఆకృతి బాగుంటుంది. ఇది కాకుండా కొంతమందికి పొట్ట కింది భాగంలో చర్మం, దానికింద ఉన్న కొవ్వు లూజ్‌గా హ్యాంగ్ అవుతుంది. దాన్ని మాత్రం కట్‌చేసి సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. దీన్ని మనం ఎబ్‌డానమల్ ప్లాస్టీ అంటాం. ఈ ఆపరేషన్‌లో కేవలం లైపోసక్షన్ ద్వారా మాత్రమే ఇంప్రూమెంట్ కంప్లీట్‌గా చేయలేం కాబట్టి ఎక్కువ స్కిన్ ఏదైతే ఉందో దాన్ని కూడా కట్ చేసి తీసేసి దాన్ని మళ్లీ బొడ్డు భాగాన్ని రీప్లేస్ చేసి ఆ పేషెంట్‌కి మంచి శరీరాకృతిని ఇచ్చే అవకాశం ఉంటుంది. ఈ ఆపరేషన్ని చాలా సేఫ్‌గా చేయవచ్చు. దీని గురించి పెద్దగా అపోహలు పెట్టుకునే అవసరం ఏమి లేదు. ఈ ఆపరేషన్ చేసిన తర్వాత సరైన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ..మితమైన ఆహారాన్ని భుజిస్తూ, జంక్‌ఫుడ్‌కి దూరంగా ఉంటే వారి శరీరాకృతి చాలా బాగా ఉండే అవకాశం ఉంది. ఎప్పుడైతే వాళ్ల ఫుడ్ మారిపోతుందో, ఎక్సర్‌సైజ్‌లు అవి చేయకుండా ఉంటే మళ్లీ పొట్టలో కొవ్వు పేరుకుపోయే అవకాశం ఉంది. ఈ ఆపరేషన్ చేయించుకున్న తర్వాత సక్సెస్ రిజల్ట్ రావడానికి ఒక నెల సమయం పడుతుంది. ఈ టిష్యూస్ అన్ని సెటిల్ అయిన తర్వాత మంచి ఆరోగ్యకరజీవనశైలిని అలవరచుకుంటే అదే శరీరాకృతి కొనసాగుతుంది. సరైన ఆహారనియమాలు పాటించకుండా, వ్యాయామాలు చేయకుండా ఉంటే శరీరాకృతి మళ్ళీ లావయ్యే అవకాశం ఉంది.

ప్రొఫెసర్ డాక్టర్ నాగ ప్రసాద్
ఉస్మానియా ప్లాస్టిక్ సర్జరీ విభాగం అధిపతి
ఉస్మానియా హాస్పిటల్
హైదరాబాద్



ప్రభాస్

మీరు ఊహించేలా ఉండదు

నటుడు ప్రతి చిత్రానికి స్థాయి పెంచుకుంటూ ఉండాలి. ఒక్కో మెట్టూ ఎక్కుతుండాలి. యంగ్ రెబల్‌స్టార్ ఆలోచన ఇలాగే సాగుతోంది. బాహుబలి సినిమాల తర్వాత వాటికి తగినట్లే తదుపరి సినిమా 'సాహో' ఎంచుకున్నాడు. బాహుబలి చిత్రీకరణ సమయంలోనే ఈ చిత్రం అంగీకరించినా....ఈ రెండు సినిమాల బాక్సాఫీస్ సంచలనాల తర్వాత ఇంకాస్త ధైర్యంతో 'సాహో' కు అడుగులు వేస్తున్నాడు. సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. బాలీవుడ్ నటుడు నీల్ నితిన్ ముఖేష్ ప్రతి నాయకుడిగా నటిస్తున్నారు. ఈయనపై కొన్ని సన్నివేశాలను రూపొందిస్తున్నారు. ప్రభాస్ చిత్రీకరణలో పాల్గొనాల్సి ఉంది. 150 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో యూవీ క్రియేషన్స్ సంస్థ 'సాహో'ను నిర్మిస్తోంది. తన భారీ బడ్జెట్ చిత్రం ఎలా ఉంటుందనే విషయాలను తాజాగా ప్రభాస్ వివరించారు. ప్రభాస్ మాట్లాడుతూ...'ఇది వర్తమానంలో జరిగే కథే. 'సాహో' టీజర్ చూసి ఇది సైన్స్ ఫిక్షన్ కథని భావించారు. సైన్స్ ఫిక్షన్ సినిమా కాదు. యాక్షన్ ప్రధానంగా సాగే చిత్రం. ఇందులో ఇప్పటిదాకా చూడని విధంగా పోరాట దృశ్యాలను తెరకెక్కిస్తున్నాం. సినిమా అంతా కొత్తగా, భారీగా వచ్చేలా ప్రయత్నిస్తున్నాం. హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ కెన్నీ బేట్స్ యాక్షన్ సీక్వెన్సులు రూపొందిస్తున్నారు.' అన్నారు. ఈ చిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులతో పాటు దేశంలోని ప్రముఖ నటులు భాగమవుతున్నారు. తాజాగా తమిళ నటుడు అరుణ్ విజయ్‌ను 'సాహో'లో ఓ ముఖ్య పాత్రకు ఎంపిక చేశారు. ఇక ప్రభాస్ సరసన నటించే నాయిక ఎవరన్నది ఇంకా నిర్ణయించలేదు.



తమ అభిరుచికి అనుగుణంగా తొలుత దర్శకత్వశాఖలోకి సహాయ దర్శకులుగా ప్రవేశించి ఆ తర్వాత హీరో అవతారం ఎత్తిన వారెందరో ఉన్నారు. ఆ కోవలో అశోక్ కూడా తానేంటో నిరూపించుకోవాలని అనుకుంటున్నారు. ఇంతకీ అశోక్ ఎవరో కాదు ప్రముఖ దర్శకుడు సుకుమార్ అన్న కుమారుడు. ఆయన హీరోగా పరిచయమవుతున్న చిత్రం దర్శకుడు. సుకుమార్ రైటింగ్స్ పతాకంపై హరిప్రసాద్ జక్కా దర్శకత్వంలో సుకుమార్, విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి, రవిచంద్ర సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంవిడుదలకు సిద్ధమైంది ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని పాత్రికేయులతో హీరో అశోక్ కొద్దిసేపు ముచ్చటించారు. ఆ వివరాలేమిటో ఆయన మాటల్లో...

వాళ్లిద్దరి వల్లే హీరోనయ్యా: అశోక్

బాబాయ్ దగ్గర సహాయ దర్శకుడిగా పనిచేశా

ఎం.ఎస్.సి. ఫిజిక్స్ పూర్తిచేసిన తర్వాత అభిరుచితో సినిమారంగంలోనికి ప్రవేశించాను. తొలుత ఆర్య-2 సినిమాకు దర్శకత్వశాఖలో పనిచేయాలని అనుకున్నప్పటికీ బాబాయ్ సుకుమార్‌గారు అంగీకరించలేదు. అటుపిమ్మట1- నేనొక్కడినే చిత్రానికి పనిచేయాలనుకున్నప్పుడు బాబాయ్ ఓ వెర్షన్ రాసి చూపమన్నారు. నేను రాసిన వెర్షన్ నచ్చి, నాకు ఆయన దగ్గరే సహాయ దర్శకుడిగా పనిచేసే అవకాశం కల్పించారు.

హీరో అవకాశం అలా వచ్చింది

హరిప్రసాద్ జక్కా, బాబాయ్ మంచి స్నేహితులు. హరిప్రసాద్ రాసిన దర్శకుడు చిత్రకథను బాబాయ్‌కి వినిపించగా, అది ఆయనకెంతో నచ్చింది. తననే దర్శకత్వం వహించమని బాబాయ్ ఆయనకు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రకథకు కొత్తవాళ్లయితేనే బావుంటారని అనుకున్నారు. ఆ మేరకు హీరోగా నన్ను తీసుకుంటే బావుంటుందని హరిప్రసాద్ మా బాబాయ్‌తో చెప్పారు. అయితే తొలుత బాబాయ్ నేను చేయగలనో..లేదో అనుకున్నారు. కానీ ఎలాగైనా అశోక్‌తో నాకు కావల్సిన నటనను రాబట్టుకుంటానని చెప్పడంతో బాబాయ్ కూడా తన బేనర్‌లో సినిమా చేసేందుకు అంగీకరించడంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కింది. నటన, సహాయ దర్శకత్వంలో ఏది కష్టమని అంటే నటనే కష్టమని అంటాను. పైన అన్నీ చూసుకునేందుకు ధర్శకుడు ఉంటాడు కాబట్టి సహాయ దర్శకుడి ఫని కొంతవరకే ఉంటుంది. అదే నటన విషయానికి వచ్చేటప్పటికి డైరెక్ట్‌గా తెరపై కనిపించాల్సి ఉండటంతో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను.

దర్శకుడు ఏం చెబితే అది చేశా

దర్శకత్వం, నటన చూడటానికి వేరుగా అనిపిస్తాయే కానీ రెండూ ఒకే నాణెం లాంటివి. నటనాపరంగా నాకు అంత అనుభవం లేకున్నా దర్శకుడి విజన్‌కు దగ్గరగా నటిస్తే సరిపోతుందనుకుని భావించి ఆయన ఏం చెబితే అది చేశా. ప్రతీ సన్నివేశాన్ని మమ్మల్ని చేయమని స్వేచ్ఛనిచ్చేవారు. అది ఆయనకు నచ్చకపోతే తానే చేసి చూపించేవారు. కేవలం నేను దాన్ని కాపీ చేసేవాడిని. మొత్తంమీద నేను హీరో కావడానికి సుకుమార్ బాబాయ్, హరిప్రసాద్‌లే కారణం. నా మీద నమ్మకంతో వారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని అనుకుంటున్నాను.

బాబాయ్‌కి సినిమా నచ్చింది

ఓ నిర్మాతగా ఈ సినిమా సుకుమార్ బాబాయ్ కి ఎంతో నచ్చింది. ఆయనెంతో నమ్మకంగా ఉన్నారు. నటనతో పాటు నా వాయిస్, డబ్బింగ్, డైలాగ్స్ బావున్నాయని బాబాయ్ మెచ్చుకున్నారు. నూతన హీరో కావడం చేత సినిమాను ప్రేక్షకులను ఎలా ఆస్వాదిస్తారోనని నేను కొంత టెన్షన్‌తో ఉన్నప్పటికీ సినిమా బావుందంటూ బాబాయ్ చెప్పిన మాట నా నమ్మకాన్ని మరింత పెంచింది.

క్యూట్ ప్రేమకథ

క్యూట్ ప్రేమకథాచిత్రమిది. ప్రేమ అన్నది నేరుగా ఉంటుంది తప్ప ఎలాంటి ట్విస్ట్‌లు ఉండవు. అలాగే సినీ నేపథ్యం కూడా ఉంటుంది. ఇందు లో ఓ సినిమాను రూపొందించే దర్శకుడి పాత్రలో కనిపిస్తా. కొరియోగ్రా ఫర్లు ప్రేమ్‌రక్షిత్, శేఖర్‌ల సంపూర్ణ సహకారంతో మంచి డ్యాన్సులు చేయగలిగాను. ఐదు పాటలకు సాయికార్తీక్ అందించిన సంగీతం అలరిస్తోంది. ప్రవీణ్ కెమెరా పనితనం కనువిందు చేస్తుంది.

తదుపరి చిత్రంపై ఇంకా ఆలోచించలేదు

దీని తర్వాత తదుపరి చిత్రం గురించి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ సినిమా విడుదల తర్వాతే కొత్త చిత్రం గురించి ఆలోచిస్తా. భవిష్యత్‌లో తప్పకుండా ఓ సినిమాకు దర్శకత్వం వహిస్తా అంటూ ఇంటర్వ్యూ ముగించారు.



మహేష్‌బాబు

మొదలవుతున్న స్పైడర్ సందడి

మహేష్‌బాబు తాజా చిత్రం స్పైడర్ తొలి పాటను బుధవారం విడుదల చేయనున్నారు. బూమ్ బూమ్ అంటూ సాగే ఈ పాట ప్రేక్షకాభిమానులను ఎంతగానో అలరింపజేస్తుందన్న అభిప్రాయాన్ని చిత్రబృందం వ్యక్తంచేసింది. దీని తర్వాత ఆగస్టు 9న మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వారు తెలిపారు. కాగా ప్రస్తుతం ఒక పాట చిత్రీకరణ మినహా మిగతా షూటింగ్ అంతా పూర్తయింది. ముంబాయి, చెన్నై, వియత్నాం, హైదరాబాద్‌లలో అధిక శాతం చిత్రీకరణ జరిపారు. కాగా ఇటీవలే మహేష్, ప్రతినాయకుడు ఎస్.జె.సూర్యల మధ్య పోరాట సన్నివేశాలను చిత్రీకరించారు. వీరిద్దరిపై సాగే ఆ సన్నివేశాలు సినిమాకే ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, దీనికోసం అధిక వ్యయం చేసినట్లు పరిశ్రమలో చెప్పుకుంటున్నారు.

ఇక ఈ చిత్రానికి సంబంధించి మిగిలివున్న ఒకేఒక పాటను మహేష్, కథానాయిక రకుల్‌పై రుమేనియాలోచిత్రీకరించనున్నట్లు, ప్రస్తుతం అందుకు సంబంధించిన వీసా పనుల్లో చిత్రబృందం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద ఆగస్టులోనే ఆ పాటను తీయాలని నిర్ణయించుకున్నారట. ఇదిలావుండగా, తెలుగు, తమిళ భాషలలో రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేష్ తమిళంలో నేరుగా నటిస్తున్న చిత్రం కావడంతో పాటు మురుగదాస్‌కు ఉన్న గుర్తింపుతో అక్కడ ప్రేక్షకలోకం కూడా సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఎన్.వి.ఆర్. సినిమా పతాకంపై ఎన్.వి.ప్రసాద్, ఠాగూర్ మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ స్పై థ్రిల్లర్ కథా చిత్రాన్ని దసరా సందర్భంగా సెప్టెంబర్ 27న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సంతోష్ శివన్, సంగీతం: హేరిస్‌జైరాజ్, ఎడిటింగ్: శ్రీకర్‌ప్రసాద్.



త్రిష

టాలీవుడ్‌లో నిల్... కోలీవుడ్‌లో ఫుల్

లోగడ తెలుగు సినీరంగంలో ఓ వెలుగువెలిగిన త్రిషకు ఇక్కడ సినిమాలు లేకపోయినప్పటికీ, తమిళంలో మాత్రం చేతినిండా సినిమాలున్నాయి. తెలుగులో లైన్, నాయక చిత్రాల తర్వాత ఆమె నూతన చిత్రమేదీ చేయలేదు. ఆ రెండు చిత్రాలు తగినంతగా ప్రేక్షకాదరణ చూరగొనకపోవడం త్రిషనెంతో నిరాశకు గురిచేసింది. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాకపోవడంతో కోలీవుడ్‌పైనే ఆమె గురిపెట్టింది. అక్కడ ఓ వైపు హీరోల సరసన నటిస్తూనే మహిళా ప్రధానపాత్రల చిత్రాలు చేయడం మొదలుపెట్టిన ఆమెకు ఆ తరహా చిత్రాలు కూడా క్యూ కట్టాయి. ప్రస్తుతం మోహిని, గర్జనీ, 1818 వంటి చిత్రాలలో ఆమే ప్రధాన పాత్రధారి. ఇక అరవిందస్వామి సరసన శతురంగన్‌వేట్టై-2లోనూ, విజయ్‌సేతుపతి సరసన 96 చిత్రంలోనూ ఆమె నటిస్తోంది. అయితే వీటిలో కొన్ని చిత్రాలను తెలుగులో కూడా విడుదలచేసే అవకాశాలున్నాయి. 1818 చిత్రాన్ని తమిళంతో పాటు తెలుగు వెర్షన్‌లో కూడా రూపొందించనున్నట్లు, ఇందులో పలువురు తెలుగు నటులు కూడా నటిస్తున్నట్లు తెలిసింది. సినీరంగంలో దాదాపు పదిహేడేళ్ల కెరీర్‌ను పూర్తిచేసుకున్న ఆమె నేటికీ ఇన్ని సినిమాలతో బిజీగా ఉండటాన్ని విశేషంగా అభివర్ణిస్తున్నాయి సినీవర్గాలు.

తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షులుగా పి.కిరణ్ ఎన్నికైన సందర్భంగా ఆయనకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలియజేశారు. పరిశ్రమ మంచి, చెడులపై అవగాహన ఉన్న కిరణ్ ఆ పదవిలో ఉండటం పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడుతుందని చిరంజీవి ఆకాంక్షించారు.



పెళ్లి వద్దని చైనా వెళ్తుందట

మరికొద్ది సేపట్లో పెళ్లి....వేదిక అంతా సందడిగా ఉంది. ముహూర్తం కోసం అంతా వేచి చూస్తున్నారు. ఇంతలో పిడుగులాంటి వార్త. ప్రేమించిన అబ్బాయితో పెళ్లి కూతురు లేచిపోయిందని. ఇక మొదలైంది అమ్మాయిని వెతికే కార్యక్రమం. తీరా చూస్తే పెళ్లి కూతురు మరో దేశంలో ఉందని తెలుస్తుంది. ఈ కథతో దర్శకుడు అజీజ్ రూపొందించిన చిత్రం 'హ్యాపీ భాగ్ జాయెగీ'. దియానా పెంటీ నాయికగా నటించింది. గతేడాది ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం విజయవంతమైంది. ప్రస్తుతం ఈ సినిమాకు సీక్వెల్‌ను రూపొందిస్తున్నారు. నాయికగా సోనాక్షీ సిన్హాను ఎంచుకున్నారు. కొనసాగింపు కథ ప్రకారం నాయిక ఈసారి పెద్దలు కుదిర్చిన పెళ్లి నచ్చక చైనాకు పారిపోతుంది. త్వరలో నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం సోనాక్షీ సరదాగా లాస్ ఏంజెలిస్ వెళ్లి సెలవులు గడుపుతోంది. అక్కడి హాలీవుడ్ స్టూడియోల దగ్గర సందడి చేస్తోంది.



సోనాక్షీ సిన్హా